# క్రీస్తు అనంత ప్రేమకు సాక్షులు



సేకరణ : శ్రీమతి గ్రేస్ విజయ

# శ్రీ డాక్టర్ సుందర రావు, గ్రేస్ విజయ గారు 2019 ఆంధ్ర ప్రదేశ్‌లో కొన్ని సంఘాలలో దేవుని మహిమార్థం జరిగించిన సేవా పరిచర్య







పుస్తక పరిచర్యలో సన్నిహితులైన శ్రేయోభిలాషులతో

పెనుయేలు ప్రార్థనా గుంపులో వార్షికోత్సవం




























# క్రీస్తు అనంత ప్రేమకు సాక్షులు

సేకరణ :

శ్రీమతి గ్రేస్ విజయ

ప్రధమ ముద్రణ
డిసెంబర్ **2019**

ప్రతులు
**1000 కాపీలు**

సంకలనం
**సిస్టర్. గ్రేస్ విజయ**
**విజయవాడ, అమెరికా**

# విషయసూచిక


నా మనసులో మాట 9

అంకితం 11

ముందుమాట 13

అభినందన– రెవ. డా॥ హరీష్ రెడ్డి 14

అభినందన– కరుణాకర్ 15

అభినందన– జాయ్ మనోరమ 16

క్రీస్తు అనంత ప్రేమకు సాక్షుల పరిచయం 18–27

స్వీయ సాక్ష్యాలు:

1. కన్నీటి లోయలో కష్టాల నిశిలో కీర్తించి క్రీస్తు సాక్షులముగా నిలిపిన క్రీస్తు కీర్తనీయుడు – రెవరెండ్ శ్రీనివాస్ నాయక్ 28
2. అకస్మాత్తుగా సంభవించిన భయంకర వ్యాధిలో క్రీస్తు విశ్వాసుల ప్రేమ పొందాను – శ్రీమతి మల్లిక కార్నర్ స్టోన్ చర్చి, సింగపూర్ 38
3. .క్రైస్తవ స్నేహితుల సత్ప్రవర్తన, సువార్త బోధ నా జీవితాన్ని ప్రభావితం చేయగా నిజరక్షకుని కనుగొన్నాను – మేరి శిరీష, ఏలూరు 43
4. నేనెరిగిన క్రీస్తు సజీవుడని నమ్మి రక్షణ పొంది ఆత్మల జాలరిగా నిలబెట్టిన క్రీస్తుకు మహిమ కలుగును గాక – శ్రీ వేణుగోపాల్ రెడ్డి, హైదరాబాదు 52
5. ఒంటరినై విభిన్న బాధలతో కృంగిన నన్ను ప్రియ రక్షకుడు చేరదీసి ఉన్నత స్థలంలో ఘనమైన సాక్షిగా నిలిపారు – శ్రీమతి స్వాతి శ్రీనివాస్, అమెరికా 62
6. యేసు క్రీస్తు ఏకైక దేవుడని దర్శనం పొంది క్రీస్తును రక్షకునిగా అంగీకరించి సాక్షిగా జీవిస్తున్నాను. – కరుణాకర్, కూకట్‌పల్లి, హైదరాబాద్. 67
7. అద్భుత స్వస్థత, గొప్ప రక్షణను ప్రసాదించిన క్రీస్తుకే ఘనత మహిమ కలుగు గాక. – శ్రీమతి ధనలక్ష్మి శ్రీనివాసరావు 73
8. ప్రభువు గొప్ప ఆదరణకర్తగా నా జీవితాన్ని నడిపించి ఆత్మల జాలరిగా సేవ కొరకు సిద్ధపరిచారు – శ్రీమతి అబిగయీలు, హైదరాబాదు 82

9. అయోగ్యుడను అనామకుడను, అందరిచే తృణీకరించబడిన నన్ను, నా రక్షకుడు విలువైన సేవకునిగా తీర్చిదిద్దాడు - బ్రదర్ భరత్, అస్సాం 90
10. దిక్కులేని స్థితిలో చనిపోవాలని తలంచగా యేసు కనిపించి ఆదరించి అవసరాలు తీర్చి గొప్ప స్థితిని ఇచ్చి ఆత్మల జాలరిగా మార్చారు - శ్రీమతి కళ, టెక్సాస్ 101
11. క్రీస్తు మాత్రమే నమ్మదగిన దేవుడని తెలిసికొని ఆయనే నా సర్వమని నమ్ముకున్నాను - శ్రీమతి సత్యవల్లి 111
12. సజీవుడైన క్రీస్తు ప్రత్యక్షత ద్వారా సజీవుడనై సాక్షిగా జీవించు ధన్యత పొందాను - బిషప్ గోవింద సత్యా 114
13. మరణము నుండి జీవములోనికి నన్ను లేవనెత్తిన నా రక్షకుడైన క్రీస్తును సదా కీర్తిస్తాను - శ్రీమతి ఆషాలత కిశోర్ 119
14. తల్లిదండ్రులు క్రీస్తును నమ్మి సేవకై అర్పించగా పాపిగా జీవించే నన్ను క్రీస్తు రక్షించారు. - బాబురావు 124
15. దేవుని మహా కృప నన్ను బాల్యంలో మరణము నుండి తప్పించి గొప్పగా దీవించి 16వ యేట పాస్టరుగా సాక్షిగా నిలిపారు - కిరణ్ బాబు, మాచర్ల 127
16. చావుగోతి నుండి నా భర్తను లేవనెత్తి దయను కృపను కనుపర్చి నామాకార్థ జీవితాన్ని మార్చి గొప్ప విశ్వాసిగా మార్చిన క్రీస్తుకే మహిమ –సరళ మోజెస్ 131
17. బాల్యంలో తల్లి ద్వారా క్రీస్తు ప్రేమను కనుగొనగా ఆ ప్రేమ నన్ను ఉన్నత స్థలములలో నిలిపి సాక్షిగా మార్చింది. - ఉమ, అమెరికా 138
18. మరవలేని మహామనీషి - ఎలీషా సామవేదంగారు, హైదరాబాద్ 142
19. షికారి ప్రాంతంలో చదువు రాని నక్కల వాళ్ళనే జాతిలో క్రీస్తు ప్రేమను పొందాము. ఆత్మల జాలరులుగా మార్చారు - శ్రీమతి గ్రేస్ మరియు హేమలత 146

20. క్రీస్తును నమ్మినందున స్వకీయులకు దూరమయ్యాను, క్రీస్తు ప్రేమ నన్ను గొప్పగా ఆదరించింది - శ్రీమతి రేవతి, కర్నూలు 152

21. ఎన్నికలేని నన్ను అమెరికాలో తెలుగు వారిమధ్య ఒక సంస్థను ఆరంభించు స్థాయికి ప్రభువు మలచారు - విజయ్, డబ్లిన్, కాలిఫోర్నియా, అమెరికా157

22. శ్రమలో ఆదరించిన క్రీస్తు విశ్వాసి నమ్మిన క్రీస్తే నిజదేవుడని నేను నమ్మి సాక్షిగానున్నాను. - రఘు, రాజమండ్రి 162

23. క్రీస్తు రక్తము యొక్క శక్తి నా శరీరంలో ప్రవేశించగా అద్భుత స్వస్థత లభించింది.దేవునికి స్తుతి కల్గుగాక - కిరణ్మయి రఘు, రాజమండ్రి 165

24. రక్షణనిచ్చేది రక్షకుడగు క్రీస్తనియు స్వస్థత ద్వారా సజీవుడని మాట్లాడి సంరక్షించు ప్రభువని తెలిసికున్నాను - శ్రీమతి సుభాషిణి, కొత్తపల్లి 170

25. రక్షణనిచ్చేది రక్షకుడగు క్రీస్తనియు స్వస్థత ద్వారా సజీవుడని మాట్లాడి సంరక్షించు ప్రభువని తెలిసికున్నాను - రాజకుమార్, మద్రాసు 177

26. కుగ్రామములో పూజారి కుటుంబంలో జన్మించి సత్యమైన క్రీస్తును తెలుసుకొని ఏకైక దైవమని నమ్మాను - జి. శ్రీనివాసన్, ఢిల్లీ 181

27. దీన స్థితిలో క్రీస్తు నన్ను దొంగ ఊబి నుండి లేపి బండపై నా అడుగులు స్థిరపరచి గొప్ప సాక్షిగా మార్చారు
- డా॥ రెవ. మాత్యూ, కొచ్చిన్, కేరళ 186

28. రక్షణ అనే అమూల్య వరం క్రీస్తు రక్తము ద్వారా లభించునని తెలుసుకొని క్రీస్తును వెంబడించుచున్నాను - అక్మల్ రెడ్డి 191

29. నా రక్షకుడగు క్రీస్తు దుర్మార్గుడనైన నన్ను వెదకి రక్షించి విలువైన సాక్షిగా మార్చారు. - ఆనంద్ ప్రభుదాస్, ఎర్నాకులం, కేరళ 197

30. ఉన్నత విద్యకై ఐ.ఎ.యస్. ఆశయంగా శ్రమించి శ్రమలలో దేవునివైపు త్రిప్పబడి ప్రభువు సేవలో కొనసాగు ధన్యత ఇచ్చారు
- ప్రభాకర్, చీరాల 205

31. నేనే మార్గము, సత్యము, జీవము అని చెప్పిన క్రీస్తును కనుగొన్నారు
- డి.వి. నారాయణ రెడ్డి 214

32. జీవితంలో స్థిరపడాలని ఆశించగా క్రీస్తుపరిచారకునిగా దీవించారు
– డేవిడ్ సామ్యేల్, బెంగళూర్ 218
33. అగ్ర కులంలో జన్మించి పూజలు చేసే మేము క్రీస్తు ఏకైక దేవుడు అని
తెలుసుకున్నాము. ఆత్మల జాలరిగా మార్చాడు
– యం. హేమలత, మంతెన 223
34. క్రీస్తే సర్వాధికారి పాప విమోచకుడు మార్గం, సత్యం జీవం అయినవాడని
తెలుసుకున్నాను. – డాక్టరు ఆమోసు గారు 227
35. నమ్మదగిన దేవుడు నెమ్మదినిచ్చిన ప్రభువు.
– కోటేశ్వరమ్మ, రామిరెడ్డి పాలెం 229
36. క్రైస్తవ్యము మతం కాదు మంచిగా జీవించే మార్గమని నేర్పిన సర్వ సృషికర్త
– బ్రదర్ షేక్ అమీర్ జాన్ 234
37. ప్రభువు సజీవుడు, ప్రేమించువాడు తన మహిమలో ప్రతి అవసరము
తీర్చునని సాక్ష్యమిస్తున్నాను – డాక్టరు పూర్ణచంద్ర రావు, చీరాల 241
38. సుదీర్ఘ రోగంతో బాధలో ఉండగా క్రీస్తు ప్రేమ నన్ను తాకింది. క్రీస్తుకు
సాక్షిగా మారాను –శ్రీమతి షారోన్ రోజా, కాటూరు కొండ, కర్నూలు 246
39. ఎన్నికలేని పేద ముస్లింగా జీవించిన నన్ను క్రీస్తు రక్షించి విశ్వాసిని భార్యగా
ఇచ్చి సేవలో నిలిపారు – అబ్రహాము, దుబాయి 252
40. నేను నమ్మిన నా రక్షకుడు క్యాన్సరు నుండి స్వస్థతనిచ్చాడు.
– భాను సత్యం, కోదాడ 257
41. అద్భుత స్వస్థత ఇచ్చిన రక్షకుడు సైతాను శక్తులపై జయమిచ్చి పడకలో
నున్న నన్ను రక్షించాడు – యం. సాత్వీకము, ఉయ్యూరు 261

# నా మనసులో మాట



# నా మనసులో మాట

ఆ దేవదేవునికి సదాస్తుతి కల్గుగాక.

ప్రభుని పాదసన్నిధిలో నిలిచి ఆయన చిత్తములో నా దీనపరిచర్య ఎట్టిదో అవగాహన కల్గింది గనుక పుస్తక పరిచర్యలో ముఖ్యంగా విభిన్న విశ్వాసుల సాక్ష్యాలు సేకరించుట ఎన్నుకున్నాను. అమెరికాలో న్యూజెర్సీలో నివసిస్తూ ఎవరినీ కలసికొనే సదవకాశాలు లేనప్పుడు యూట్యూబ్ ద్వారా ఇమెయిల్ ద్వారా ఫోను ద్వారా అందిన సాక్ష్యానుభవాలు ప్రభువు ప్రేరణ ద్వారా అందినవని నమ్మి గతంలో ఆరంభించిన ఈ పనిని ప్రభువే 14 సుదీర్ఘ సంవత్సరాలలో 46 పుస్తకాలు ముగించి 47వ పుస్తకముగా క్రీస్తు అనంత ప్రేమకు సాక్షులు పేరున ప్రచురించే భాగ్యమిచ్చిన నా రక్షకునికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

నేను కొన్ని ప్రార్థనా సెల్ సభ్యులతో పరిచయము కల్గి వారితో ఏకీభవిస్తూ, ప్రార్థిస్తూ నా విశ్వాస జీవితాన్ని కొనసాగిస్తున్నాను. ఈ పరిచర్య కాలములో

విశ్వాసికి వెలుగైన యేసు క్రీస్తు అడగుజాడల్ని వెంబడించడానికి అంకితమైన ఆత్మజాలరులుగా కొందరు పరిచయమగుట ప్రభువు చిత్తమని నమ్మి స్తుతిస్తున్నాను. అందరి సాక్ష్యానుభవాలు క్రీస్తుకు పరిమళ సువాసనగా ఎందరినో చైతన్య వంతుల్ని చేసాయి. యీ అనుభవాలన్నీ యేసు కాంతిపధంలో ఎందరినో నడిపించి కాంతి కిరణములో ఆశాకిరణంగా చదువరుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్ష.

ఈ సాక్షులలో అనామకులున్నారు ఉన్నత విద్యావంతులున్నారు. వ్యక్తి వ్యక్తిత్వాన్ని బట్టి కాక క్రీస్తు శక్తిని బట్టి, సహనంలో సమాధానంలో క్రీస్తు లక్షణాలను అనుకరిస్తూ జీవించే గొప్ప భాగ్యాన్ని అందరూ పొందాలనేదే నా జీవిత ధ్యేయమై యుండి, సాగిపోతున్నాను.

ఎన్నో పుస్తకాలకు, ఈ పుస్తకానికి ఆర్థికంగా సహాయపడిన వారికి నా ధన్యవాదములు. ఎన్నో ఆటంకాలు, నిరాశలు, అనారోగ్యాలు ఎదుర్కొన్న ఈ సంవత్సరంలో ముళ్ళ మధ్య సువాసన గల అందమైన గులాబి పువ్వులా ప్రజ్వరిల్లిన క్రీస్తు అనంత ప్రేమకు సాక్షులంతా గులాబీలో యిమిడిన సున్నిత రేకులై నిండుదనములో వింత అందాలతో ఎందరో వ్యక్తుల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ ఆత్మీయ యాత్రలో నా రక్షకుడైన ప్రభుయేసు “భయపడకు నీకు తోడైయున్నాను. నీ చేయి పట్టుకొనుచున్నానన్న అభయం అందుకొని మరలా కాపాడి, గొప్పకాపరి, ప్రధాన కాపరిగా నున్న క్రీస్తు నిత్యత్వం వరకు మనలనందరిని నడిపించగా శృంగారపురం చేరి, కన్నీరు కష్టాలులేక ఆనంద తరంగాలలో స్తుతి గీతములు ఆలపిస్తూ కొనసాగాలన్న ఆకాంక్షలతో నిరంతరము ప్రార్ధిస్తు,

సదా మీసేవలో

**సోదరి గ్రేస్ విజయ**

# అంకితం



ప్రభువు నామములో శుభములు. ప్రముఖ విశ్వాసుల బృందము నేను అత్యంత గౌరవ మర్యాదలందించగల ఆప్తులు ఆత్మీయులైన ఐదు మందికి పుస్తకాన్ని సహృదయముతో అంకిత మిస్తున్నాను.




మొదటగా ప్రొఫేసర్ యం.డి.కె. ప్రసాద్ గారు, అఖండ ప్రజ్ఞశాలి అందరి బంధువు, అనేక వ్యక్తుల సాక్ష్యాలను దైవ మార్గము యూటుబ్ చానల్‌లో పొందు పరచి ప్రోత్సహించే ఆత్మీయులు, రేడియో పరిచర్య మంగళవారాలు బహిరంగ సేవకు వెన్నెముకగా నిలిచారు.



రెండవ వ్యక్తి వేణు గోపాల్ రెడ్డి గారు వీరి ప్రజ్ఞ విశ్వాసులను వివిధ ప్రాంతాలలో సాక్ష్యమిచ్చుటకు పరిచయం చేయు భారం వహించే స్నేహ శీలి అనామకంగా ఉంటూ అవోట సేవలందిస్తున్నారు.




మూడవదిగా హరిష్ రెడ్డి గారు వీరు గొప్ప సాక్ష్యం గలవారు. విద్యావంతులు క్రీస్తు సేవకు అంకితమై ఆత్మల జాలరిగా నిలిచారు.




నాలుగవ వ్యక్తి జడ్సన్ గారు వీరి సతిమణి సాక్ష్యం మండే గుండెలను ఉజ్జీవంతో నింపగల సమర్థులు వీరి పరిచర్య వివరాలన్ని వీరి పరిచర్య సంగీత తలాంతులు ఉన్న కుటుంబం.



సిస్టర్ జాయ్ పీటర్ గారు నా పుస్తక పరిచర్యకు పునాదిగా నిలిచి నా రచనలన్ని పర్య వేక్షణ చేస్తూ పాస్టరు వృత్తిలో భర్తకు సహకారంగా సమర్థవంతంగా నడిపించే ప్రజ్ఞ, ప్రతిభ, ఓర్పు నేర్పు గల విశ్వాసి. ఆధ్యాత్మిక జీవిత విధానంలో అందరు అభివృద్ధి చెందడానికి ఆరాటపడుతూ తిరుగు లేని విశ్వాసంతో ఎందరో జీవితాల్లో వెలుగు రేఖల్ని వ్యాపింపజేస్తున్న వీరికి నా అభినందనలతో అంకిత సుమాంజలి సమర్పిస్తున్నాను.

**శ్రీమతి గ్రేస్ విజయ గారు**
**విజయవాడ**

# ముందు మాట

దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక !




శ్రీమతి గ్రేస్ విజయగారు అనేకమంది యొక్క దీవెన కొరకు ఇదివరకే ఎంతో ప్రయాసతో అందించిన పుస్తకాలు 'శూరులైన క్రీస్తు శిష్యులు' 'సౌశీల్య సాక్షులు' క్రీస్తు వెలిగించిన రక్షణ దీపాలు అనే గ్రంధాలు ఇదివరకే చదివి ఆశీర్వదించబడ్డాము. వీరి కుటుంబం అంతా దైవభక్తి కల్గి దేవుని సేవ చేయువారని తెలియజేయుటకు సంతోషించుచున్నాను.

దైవజనులు కీ.శే. పాస్టర్ పీటర్ సింగ్ గారు క్రైస్తవ లోకానికి సుపరిచితులు. కుమ్మరి, కుమ్మరి జగదుత్పత్తిధారి, సందేహమేల సంఘాలలో నిత్యం పాడుకునే పాటల రచయిత శ్రీమతి గ్రేస్ విజయ గారి పెద్దన్నయ్య గారని నాకు సుపరిచితులని తెలియజేయుటకు సంతోషించి దేవుని స్తుతిస్తున్నాను.

శ్రీమతి గ్రేస్ విజయ గారు వారి భర్త గారైన సుందర్ రావు గారు గొప్ప రచయితలు అవ్వడం దేవుడు వారికి ఇచ్చిన గొప్ప కృప. ఈమెకు ప్రభువిచ్చిన గొప్ప తలాంతులను బట్టి పరిశుద్ధాత్మ ప్రేరణతో పుస్తకములు వ్రాసి క్రైస్తవులకు సంఘ కాపరులకు దీవెనకరంగా మారారు. అనేక మందికి మాదిరిగా ఉన్నారు. వారి కలము నుండి మరో శ్రేష్టమైన పుస్తకములో ముందు మాట రాయటం దేవుడు నాకిచ్చిన అవకాశం, కృపను బట్టి ఆయనకే కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాను. వారు దీర్ఘాయువు కల్గి, మంచి ఆరోగ్యముతో ఉంటూ ఇంకా అనేకమైన గ్రంథాలు వ్రాసి అందించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. దేవుడు వారిని, వారి కుటుంబాన్ని దీవించును గాక.

**రెవ. జడ్సన్ పి, కుమార్**

హోలి ఫైర్ పవర్ మినిస్ట్రీస్, ఉప్పల్, హైదరాబాద్

# అభినందన




ప్రభువు నామములో శుభములు నా జీవిత సాక్ష్యాన్ని గత సంవత్సరము సాక్ష్యములలో పొందు పరచగా అనేకులతో పరిచయం కల్గింది. గొప్ప విశ్వాసుల సహవాసంలో ఆత్మీయంగా బలపడ్డాను. అనేకులకు గ్రేస్ విజయ గారి పుస్తకాలు మేలుకరంగా ఉంటాయని తెల్పుటకు చాలా ఆనందిస్తున్నాను. అతి క్లిష్టమైన పని సాక్ష్యముల సేకరణ ద్వారా క్రీస్తును మహిమ పరిచే దిశగా ఈ పుస్తకాల సారాంశము కొనసాగుతుంది. అనేక విశ్వాసుల సాక్ష్యములు అనేకులకు స్ఫూర్తినిస్తూ ఆత్మీయ లోతుల్లోకి నడిపిస్తూ కొత్త పుస్తకము 'క్రీస్తు అనంత ప్రేమకు సాక్షులు' గొప్పగా చదువరులకు ఆత్మీయ జ్ఞానావగాహన కల్గించాలని దేవుని ప్రార్థిస్తూ దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను.

దేవుడు వీరిని, పుస్తక పరిచర్యను, కుటుంబాన్ని బహుగా దీవించును గాక.

**రెవ. డా॥ హరీష్ రెడ్డిగారు**
హైదరాబాద్

# అభినందన



మన ప్రభువైన యేసుక్రీస్తు రక్తము ద్వారా పాప లోకము నుండి విమోచింపబడి పరలోక యాత్రలో పాలు పొందుచున్న తోటి విశ్వాసులకు నా హృదయపూర్వక వందనములు.

ఈ భూమి మీద మనం విశ్వాస యాత్ర చేస్తున్నపుడు అనేకసార్లు మనలను బలపరచి నిలువబెట్టేది ఏమిటంటే ప్రభువు తన మహిమార్థం ఆయనను ఎరుగని వారి యెడల చూపించిన అమితమైన కృప ఆకర్షించిన విధానమే.

డినామినేషన్ విద్వేషాలు లేకుండా క్రైస్తవ సమాజం అంతా ఒక శరీరం అన్న అవగాహనతో తేనెటీగలు అనేక పుష్పాల నుండి తేనెను సేకరించినట్లు గ్రేస్ విజయ గారు ఎంతో ప్రయాసతో అనేక సంఘాలలో చెదిరి ఉన్న మరుగైయున్న విశ్వాసుల సాక్ష్యములను సేకరించి ఒక పుస్తకంగా ప్రచురించారు.

ఈ పుస్తకం రక్షణ పొందనివారికే కాకుండా, కొత్తగా రక్షణ పొందిన వారికి, విశ్వాస యాత్రలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న వారికి ఉపయోగకరంగా ఉంటుంది.

**కరుణాకర్ గారు**

**హైదరాబాద్**

# అభినందనలు



"మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు." ఇది మీ వలన కలిగినది కాదు దేవుని వరమే" ఎఫేసి 2:8

ప్రభువైన యేసు క్రీస్తును రక్షకునిగా అంగీకరించినవారు గంటా జాన్ గారు శ్రీమతి సంతోషమ్మ గారు మార్గము, సత్యము, జీవము అయిన యేసు ప్రభువును బాల్యం నుండి స్మరణ చేయుట తమ బిడ్డలకు నేర్పిన ధన్యులు ఆ దంపతులు. దేవుడు వారికనుగ్రహించిన నవ రత్నాలలో 5వ రత్నం సహోదరి గ్రేస్ విజయగారు. తాను గర్భ ఫలంగా పొందిన ముగ్గురు బిడ్డల పెంపకంలోను స్కూల్ టీచరుగా ఉద్యోగ ధర్మ నిర్వహణలోనూ సంసార సాగరాన్ని ఈదుతూ తన ఐహిక బాధ్యతలను విజయవంతంగా నెరవేర్చారు. పదవీ విరమణ తరువాత కాలక్షేపం కోసం ఎంతో మంది చేస్తున్నట్లు విలాస యాత్రలు, వినోద కార్యక్రమాలు ఆమె ఎంచుకోలేదు. "మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్ క్రియలు చేయుటకై మనము క్రీస్తు యేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియై యున్నాము". ఎఫెసి 2:10 అన్న వాక్యాన్ని తన జీవితానికి అన్వయించుకోవడానికి సిద్ధపడ్డారు.

"నీ పాద కమల సేవయు, నీ పాదార్చకులతోడి నెయ్యమును నితాంతాపార భూతదయయు తాపసమందార నాకు దయచేయగదే" అని ఒక కవి ప్రార్థించాడు.

వీటిని దేవుడు ఆమె జీవితంలో అక్షరాల నెరవేర్చాడు. యేసు ప్రభువు సేవ వివిధ రీతులుగా చేయడము ఆయన పాదార్చన చేస్తున్న పలు జాతుల స్త్రీ పురుషులతో స్నేహం పెంచుకొని వారి అనుభవ సాక్ష్యాలను తన వనరులతో ముద్రించడము అపార భూత దయకు రుజువుగా అనేక మంది నిస్సహాయుల అవసరతను తీర్చడము తన జీవిత పరమావధిగా ఎంచుకున్న భాగ్యశాలి సోదరి గ్రేస్ విజయ.

ప్రభువు పట్ల తమ ప్రేమను ప్రదర్శిస్తూ ఈ 47వ సుమాంజలితో యేసు క్రీస్తు పాదార్చన చేస్తున్న సోదరి గ్రేస్ విజయ గారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తనకు ఈ మహత్కార్యంలో సహకరించిన వారినందరిని ప్రభువు దీవించును గాక ! లోక రక్షకుడైన యేసు క్రీస్తు తనను శారీరకంగా, ఆత్మీయంగా, ఆర్థికంగా, మానసికంగా బలపరచి మరిన్ని అద్భుత సాక్ష్యములు మనకు అందించడానికి సమర్థతను అనుగ్రహించును గాక. ఆమెన్

**జాయ్ మనోరమ**

సంజీవ రెడ్డి నగర్, హైదరాబాద్

# క్రీస్తు అనంత ప్రేమకు సాక్షులు పరిచయం

1. **రెవ॥ శ్రీనివాస్ నాయక్ గారు:** బంజార జాతికి చెందినవారు. లంబాడీ లంటాము. ఆ దేవతల పూజలో బాల్యం గడిపారు. విద్యాభ్యాస సమయంలో విశ్వాసి జయశీల గారు క్రీస్తును పరిచయము చేసారు. బైబిలు బహుమతిగా యిచ్చారు. జాన్‌గారు, గోడె సామ్యూలు గారు ఆత్మీయంగా బలపార్చరు. సంపూర్ణ సువార్త సేవ చేస్తూ శారోను, ఆరోను, జోయి బిడ్డలను పొందారు. కొంత శత్రు భయము వల్ల బిడ్డలను అమెరికాలో చదివించదలచి క్రెడియేట్ కుటుంబముతో గడిపే క్రిస్మస్ సమయములో 2018 సంవత్సరము 24 వ తేదీ క్రిస్మస్ చెట్టు వద్ద అగ్ని ప్రమాదానికి గురి అయి కారీ గారు కూడ నలుగురు ప్రభువు చెంత చేరారు. మేము నమ్మిన దేవుడు పరదైసుచేరి బిడ్డల గూర్చి అనేక వేల విశ్వాసులు చూపిన ఆదరణతో ఆదరణ పొంది ప్రభువు సేవ కొనసాగిస్తున్నారు. వీరి పరిచర్యకై ప్రార్థించాలి.
   **ఫోన్ నెంబరు : 9908079097.**

2. **మల్లిక గారు:** సింగపూరులో దైవసేవకుని భార్యగా జీవిస్తూ అనేక నూతన విశ్వాసులను బలపర్చి గొప్ప పరిచర్యలతోయున్నారు. కంటిలో వింతైన వ్యాధి క్యాన్సరుగా మారి తీవ్ర మానసిక ఒత్తిడికి శారీరక బాధకు గురైననూ, చివరకు విశ్వాసిగా ఆమె విశ్వాసయాత్ర ఉత్కంఠతో చదివే సాక్ష్యముగా అనేకులను ఆకర్షిస్తుంది.

3. **మేరీ ఎలిషా గారు:** భగవద్గీత జ్ఞానము బ్రహ్మ జ్ఞానము గూర్చి 10 గ్రంథాలు పఠించింది. కాలేజీలో సదస్సులో పాల్గొంది. ఏలూరు క్రైస్తవ సంస్థలో క్రీస్తు ఔన్నత్యాన్ని తెలుసుకోగల్గింది. అంచెలంచలుగా క్రీస్తు విశ్వాసిగా మారింది. ఎన్నో అద్భుత అనుభవాల్ని చవిచూచింది. పిన్ని దగ్గర పూజలలో బలవంతంగా పాల్గొని తీవ్ర రోగంతో సంతాపంతో తిరిగి క్రీస్తును వెంబడించింది. చౌదరీ కుటుంబాలలో గొప్ప సాక్షిగా విశ్వాస భరిత దైవ సేవలో లీనమయింది.

4 **వేణు గోపాలరెడ్డిగారు:** వీరు గొప్ప జ్ఞాని, అన్ని శాస్త్రాలు తెలిసినవారు ఉన్నత ఉద్యోగిగా నిలిచారు. సంగీత ప్రావీణ్యం కలవారు విద్యాభ్యాసం

కొరకు దూర ప్రాంతంలోను నుండేవారు. ఉద్యోగంలో అకిల్ అనే క్రైస్తవ విశ్వాసి పరిచయం ద్వారా ఆయన హిందువుగా నుండి క్రైస్తవుడయ్యాడని ఆయన నిజాయితీ భక్తి, ప్రేమ ఆకర్షించగా మందిరానికి వెళ్ళి వాక్యం వినగా ఆ వాక్యం హృదయాన్ని తాకింది రక్షణానందంలో తేలియాడి నేడు అనేకులకు స్ఫూర్తిగా ఆత్మజాలరిగా నిలిచారు.

5. **స్వాతి:** రాజమండ్రిలో జన్మించి, తల్లిదండ్రులను బాల్యంలో కోల్పోయింది. బంధువుల ప్రేమతో గుండెలో లోపంతో గడిపి మామయ్య దగ్గర అమెరికాలో కొంతకాలము చదివి, ఇండియాలో పెద్దమ్మ దగ్గర డిగ్రీ వరకు చదివే రోజుల్లో శ్రీను గారితో వివాహమయింది. పెద్దమ్మ మామయ్యల ద్వేషంతో భయంకర పరిస్థితుల్లో దేవుడి సహకారంతో అమెరికా చేరగా మామయ్య భర్తను ఆహ్వానించగా అమెరికాలో స్థిరపడి గొప్ప సాక్షులయ్యారు.

6. **కరుణాకర్ గారు:** గొప్ప మేధావి ఇంజనీర్లకు విద్య చెప్పగల ఔన్నత్యం కల్గి పి.హెచ్.డి పూర్తి చేసారు. బహువినయ సంపద కలవారు స్వచ్ఛందంగా పసిపిల్లల మధ్య పరిచర్యపై అభిలాష అధికం. స్నేహితులలో ఒకరు హిందువు ముస్లిం, క్రైస్తవునిగా నుండగా వారి వాదనలలో బైబిలు చదివి దాని ప్రత్యేకత గ్రహించి క్రీస్తును రక్షకునిగ స్వీకరించారు. తల తిరిగే బలహీనతను క్రీస్తు స్వస్థ పర్చారు. పాస్టరు గారి ప్రార్ధన సలహా పాటించారు. పేదల అవసరాలు తీరుస్తుంటారు. పిల్లల ఆత్మీయత పట్ల భారంతో సేవ ఉంది.

7. **ధనలక్ష్మి:** అద్భుత స్వస్థత, సాక్ష్యములు ద్వారా గొప్ప అనుభవాల్ని పొందిన హిందూ స్త్రీ ధనలక్ష్మి క్రీస్తును ద్వేషించింది. బంధువులు పరిచయం చేసిన క్రీస్తు ద్వారా భయంకర రోగిగా మారిన భర్తను రక్షించుకోగల్గింది. ఆమె వెళ్ళిన కన్నీటి లోయ మార్గము వివరణ క్రైస్తవ విశ్వాసికి ఆసక్తి కల్గించి విశ్వాసంలో స్థిరపర్చగలదు. ఆర్ధికంగా శూన్యం నుండి ఉన్నత స్థానానికి తీసుకొచ్చి దీవించారు.

8. **అబీగయీలు:** ఆమె అసలు పేరు శ్రీమాధవి. ముగ్గురు తోబుట్టువులు ఆడపిల్లతో అతిగారాబంగా పెరిగారు యింటి ప్రక్క క్రైస్తవ సోదరుడు

క్రీస్తును నమ్మితే నరకం తప్పించుకొని మోక్షం చేరగలమన్న మాట ఆమెకు క్రీస్తుపై నమ్మకం ఏర్పడింది. అతి దారుణంగా తల్లిదండ్రులు ద్వేషించారు. ఓర్పుతో సహించింది. భక్తిసింగుగారి సాక్ష్యం తనను ప్రభావితం చేసింది. ఆమె సాక్షి జీవితము వల్ల అక్క చెల్లెలు క్రీస్తును నమ్మారు. భక్తి గల భర్త లభించారు. క్రీస్తు పరిచర్యకు అంకితమయింది. నేడు హైదరాబాదులో హోరేబు ప్రార్ధనా మందిరంలో సేవ చేస్తూ క్రీస్తును సేవిస్తున్నారు.

9. **భరత్:** చాల ధైర్యం గల విశ్వాసి. అనేక శ్రమలు ఆర్థిక యిబ్బందులు తట్టుకొని అస్సాము ప్రాంతములో సేవ దేవ చిత్తమని వెళ్ళి అష్టకష్టాలు పడి క్రీస్తును ముస్లింల మధ్య ప్రకటించాడు. నేడు భార్యతో గొప్పగా దైవ పరిచర్యలో లీనమయ్యాడు.

10. **కళ :** అసలు పేరు శకుంతల కమ్యూనిస్టు నమ్మకంలో బాల్యం గడిచింది. తోటివారు అవసరాలకు, మంచి మార్కులకు అన్య దేవతలను పూజించుట చూచి ఆమె కూడ చాటుగా బొమ్మలు పెట్టుకొని పూజలు చేసేది. వివాహమయింది ఫార్మసీ కోర్సు చేసింది. బిడ్డలు యిద్దరు అబ్బాయిలే కల్గారు. 10 సంవత్సరాల వయస్సున్న పెద్ద బాబు తండ్రిని కోల్పోయాడు. భర్త వల్ల కళ చాలా ఇబ్బందులు పడింది. మరణాన్ని ఆశ్రయించింది. ప్రభువు మాట ముస్లిం వనిత ద్వారా విని క్రీస్తును నమ్మింది. రెండవ వివాహం ద్వారా అమెరికా చేరింది. బిడ్డలను చదివించుటలో అతి భయంకర కష్టాలు ఎదుర్కొనగా క్రీస్తు కనబడి ఓదార్చి బలపర్చారు నేడు భర్తతో బిడ్డలతో సాక్షిగా జీవిస్తుంది.

11. **సత్యవల్లి :** క్రీస్తే నమ్మదగిన దేవుడని నమ్మిన సత్యవల్లి గారు క్రైస్తవ సంఘమును ఆసక్తితో దర్శించిన హిందూ స్త్రీగా క్రీస్తు వాగ్దాన మందుకున్నారు. ప్రభువు మాట్లాడిన అనుభవంతో భర్తను రక్షించుకొన్నది. భయంకర వ్యాధి నుండి విశ్వాసం ద్వారా స్వస్థత కల్గి నేడు సాక్షిగా జీవిస్తుంది.

12. **బిషప్ గోవిందా సత్యగారు:** తమిళ హిందూ మతస్తుడు. అన్ని విద్యలు తెలిసిన వ్యక్తి. ప్రకృతిలో శక్తి దైవమును నమ్మి ధ్యానించగా క్రీస్తు కన్పించారు. ఎన్నో అవమానాలు భరించారు. బైబిలు పొందారు. గొప్ప వెలుగును చూచారు. ఆత్మీయంగా స్థిరపడ్డారు. 144 దేశాలలో సాక్షిగా

నిలిచారు. క్రీస్తును వెదికితే వారికి దొరుకునని నమ్మి సంఘ స్థాపనలో తీవ్రంగా కృషి చేస్తూ క్రీస్తును వెంబడిస్తున్నారు.

13. **శ్రీమతి ఆశాలత:** నామకార్థ క్రైస్తవురాలు. క్యాన్సరు వ్యాధితో తీవ్రంగా బాధపడ్డారు. ప్రభువును ప్రార్థించగా ఆయన స్వస్థపర్చారు. దర్శన మిచ్చారు. ఆదరించారు. ఆత్మీయ నేత్రాలతో చూడగల్గిన వ్యక్తిని భర్తగా పొందింది. అనేక అద్భుతాలు చవిచూచింది. దేవుని స్తుతిస్తూ సాక్షిగా జీవిస్తుంది.

14. **బాబూరావు గారు:** హిందూ పూజలు చేస్తూ గడిపేవారు. తల్లదుములో అతని వ్యాధి కోసం ప్రార్థించగా పాస్టరు గారు దారిలో చూచి ఆదరించి ప్రార్థించారు. అద్భుత స్వస్థత పొందారు. తన జీవితము వ్యసనాలకు గురి అయింది. మరలా వ్యాధి సోకగా అతని భార్య నగలమ్మి స్వస్థతకై ప్రయత్నించింది. క్రీస్తు దర్శించారు. ఆత్మలజాలరిగా నేడు అనేకులకు ఆశీర్వాదంగానున్నారు.

15. **కిరణ్ బాబు:** బాల్యం అద్భుతమైనది. 8వ ఏట క్రీస్తు దర్శించాడు. చాకలిగా వృత్తి చేసేవారు. గుండెలో వ్యాధి వల్ల 70వేలు అప్పు చేసి వైద్యం చేయించుకున్నారు. పెద్దమ్మ విశ్వాసి. రోడ్డు పైనిలిచి అతను బాగుపడితే సేవకిస్తానని వాగ్దానం చేసింది. హిజ్కియా పొందిన స్వస్థత పొందాడు. యితరుల సమన్వయము కొరకు ప్రార్థించేవాడు. పొలాల కొరకు ప్రార్థన కోరేవారు 2018 నుండి సమర్థవంతంగా క్రీస్తు సేవ చేస్తున్నారు.

16. **సరళా మోజెస్ గారు:** అసాధారణ అద్భుతాన్ని సుదీర్ఘ వ్యాధి నుండి విముక్తి పొందిన వివరణ చాలా ఆసక్తికరమై ప్రతి వ్యక్తి విశ్వాసాన్ని పెంచగలదు. ఆమె భర్త ప్రమాదం వల్ల మరణానికి చేరువయ్యారు. వాక్యాన్ని నమ్మి రక్షణ పొందిన వీరు శ్లాఘనీయులు.

17. **ఉమ:** అమెరికాలో నివసించే ఉమ అమ్మగారు హిందూ ఆచారాలలో నుండి స్నేహితుల ద్వారా క్రీస్తును  నమ్మింది. ఆమె ప్రభావం ఉమలో పని చేసింది. క్రీస్తును నమ్మి అద్భుతంగా క్రీస్తులో ఔన్నత్యం కనుగొంచి అన్నయ్య రక్షణకై ప్రార్థించి అందరూ నేడు క్రీస్తును వెంబడించుట అభినందనీయము.

18. **ఎలీషా సామవేదం గారు:** గొప్ప దైవజనులు. ఏకైక బిడ్డగా గొప్ప వంశంలో హిందువుగా జన్మించారు. బోదకాలుతో బాధపడిన తల్లి ప్రార్థన ద్వారా స్వస్థత పొందింది. బిడ్డలను భక్తితో పెంచింది. అందరూ సమర్థవంతులైన ఉద్యోగులై విశ్వాసులుగా దైవసేవలోనున్నారు. జంటనగరాలలో 4 సార్లు సెక్రటరీగా చైర్మనుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెద్ద క్రుసేడులను నిర్వహించేవారు. అవినీతి క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించలేక పోయారు. ఒక పరిశుద్ధ వివాహము జరిగించే రోజు 2019 లో మే 22వ తేదీ వేదికపైనే మరణం పొంది ధన్యులయ్యారు.

19. **గ్రేస్:** ఒక దేశ దిమ్మరులైన షికారీ జాతికి చెందిన అనాగరికంగా తిరిగే జాతి నుండి దైవ శక్తి ద్వారా దయ్యాల బారి నుండి రక్షణానుభవం పొందింది. ఎన్నో బాధలు అనారోగ్యం ఎదుర్కున్నది. క్రీస్తు శక్తిని పరిచయము చేయగా గొప్ప విశ్వాసముతో నమ్మింది. నంద్యాలలో సంఘం స్థాపించి ఆత్మజాలరిగా జీవిస్తుంది.

20. **రేవతి:** ఒక సంప్రదాయ హిందూ కుటుంబములో జన్మించిన విద్యాభ్యాస సమయంలో టీచరు గారు క్రీస్తును పరిచయం చేసారు. చర్చి ప్రసంగాలలో నరకం గూర్చి విని భయంతో క్రీస్తును నమ్మింది. యింట్లో వ్యతిరేకత వల్ల హెబ్రోనుకు పారిపోయి వెళ్ళి అక్కడే చాలా కాలము గడిపింది. తగ్గిన విశ్వాసిని విశ్వాసుల ద్వారా భర్తగా పొందింది. ఒంటరి జీవితం నిరాదరణతో నలిగిపోయింది. వెలివేయబడిన ఆదరణ లేని జీవితం ఓర్పుతో భరించి ఆత్మ జాలరిగా జీవిస్తుంది.

21. **విజయ్:** అమెరికాలో నివసించే విజయ్‌గారు హిందూ సాంప్రదాయాలను గౌరవిస్తూ చిన్న స్వామి అని పిలువబడేవారు. దేవుళ్ళకు తలనీలాలు సమర్పించేవారు. బైబిలు ఎలా చదవాలి రక్షణా పరలోకం అందించేది క్రీస్తేనని స్నేహితుల ద్వారా తెలిసికొని నమ్మారు. ఉద్యోగ ప్రయత్నాల్లో విజయం సాధించారు. ఎలిజబెత్ ఆంటీ సేవకై అమెరికాలో ప్రార్థించగా సేవ ఘనంగా విదేశంలో ఆరంభించి ఎందరో విశ్వాసులకు ఆ విద్య నేడు అందిస్తున్నారు.

22. **రఘు:** రాజమండ్రిలో నివసించేవారు. ఒక దుర్ఘటన ద్వారా అన్నయ్య మరణించారు. క్రీస్తును పరిచయం చేసిన ఒక విశ్వాసి తల్లి గారు చూపిన ప్రేమ ఆకర్షించింది. ప్రేమ రూపంలో ఒకసారి ప్రార్ధించగా రక్షించిన క్రీస్తును వెంబడించారు. క్రీస్తు ముఖ దర్శనం పొందారు. కిరణ్మయితో వివాహం ద్వారా క్రీస్తును హత్తుకొని జీవిస్తున్నాడు.

23. **కిరణ్మయి:** రఘు భార్య వింతైన వ్యాధి కోమాకు చేర్చింది. ప్రభువు రక్తం మనస్సులో ధ్యానించగా అద్భుత స్వస్థత పొంది ఘనంగా సాక్ష్యమిస్తుంది.

24. **సుభాషిణి:** వీరు నామకార్ధ క్రైస్తవులు. హాస్టలులో చదివే రోజుల్లో ప్రమాదంలో నుండి ప్రభువు బ్రతికించారు. హిందూ స్నేహితుల ప్రభావంతో పూజలు చేసేది. దేవుడు తన బిడ్డలను దగ్గరకు చేర్చుటకు శ్రమ ద్వారా పరీక్షిస్తారని సంభవించిన రోగం బట్టి తెలుసుకొన్నది. వాక్యం ద్వారా  బలపడ్డారు. దేవుడు ఆమెను సాక్షిగా ఎన్నుకున్నారు. ఎన్నో అద్భుతాలను చవిచూచింది. ప్రతి సమస్యలో ప్రార్ధించుటకు అభ్యాసము చేసుకొని జవాబు పొందుకున్నది. క్రీస్తుకు సాక్షిగా జీవిస్తున్నది.

25. **రాజ్ కుమార్:** ఈయన పూజలు చేసేవాడు. హిందూ మత ప్రీతి గలవాడు. తల్లి చాలా గారాబముగా పెంచింది. దైవ ప్రీతి మెండుగా నుండేది. సృష్టిని గమనించేవాడు ఆకాశంలో నక్షత్రాలను ఎవరు సృష్టించారు అని ప్రశ్నించేవాడు. అన్ని మత గ్రంధాలతో పాటు బైబిలు కూడా చదువు అని మిత్రుడు సలహా యిచ్చాడు. ఆదికాండంలో ఆరంభవాక్యాలు యోహానులో ఆరంభవాక్యాల ద్వారా క్రీస్తు మార్గము సృష్టికర్త అని తెలుసుకున్నాడు. వాగ్దాన విలువనిచ్చి రక్షణ నిచ్చి సేవలో నడిపిస్తున్న దేవునిని నమ్మకంగా సేవిస్తున్నాడు.

26. **శ్రీనివాస్:** వీరు తమిళ ప్రాంతమునకు చెందినవారు. అన్ని వేదాలు చదివారు మంత్రాలన్నీ వల్లించేవారు. డబ్బు సమృద్ధిగా ఉండేది. విలాస జీవితాన్ని గడిపారు క్రమంగా శ్రమలు ఆరంభమయ్యాయి అమ్మను సైతాను శక్తులు పీడించు అనుభవంలో బట్టలు పీక్కుంటూ అన్నం ఒలకపోస్తూ పిచ్చిదయింది. తన తల్లి స్థితి తెలిసికొన్నవారిలో ఒక క్రైస్తవ బాలుడి ద్వారా క్రీస్తును పరిచయం చేసికొని ప్రార్ధన ద్వారా అద్భుత స్వస్థత పొందింది అందరూ క్రీస్తును నమ్మమని బోధిస్తున్నారు. ఢిల్లీలో

మందిర సహవాస మిచ్చి క్రీస్తు సేవలో తరించు భాగ్యమిచ్చారు.

27. **రెవరెండు మాత్యు:** వీరు మంచి కుటుంబములో జన్మించారు. గొప్ప విద్య అభ్యసించి ఉన్నత ఉద్యోగాన్ని పొందారు. మాఫియా వారు తన సంపాదన దోచుకోవాలని దాడి చేసి తప్పుడు డాక్యుమెంట్సు పెట్టి ఆస్తిని దోచుకొని బికారిని చేసారు. భార్య ఆత్మహత్యతో బిడ్డలను చూచుట కష్టమయింది. క్రీస్తు క్షమించి ఒక అపరిచితుని ద్వారా ప్రవచన మిచ్చి రక్షించి పోగొట్టుకున్నదంతా పొందారు. నేడు పాస్టరుగా యేసును సేవిస్తున్నారు.

28. **అక్మల్ రెడ్డి:** అమాయకంగా, అవివేకంగా ఏది చెప్పినా నమ్మే వారిగా అన్య కుటుంబంలో నుండి వచ్చిన వారు. తండ్రి విగ్రహారాధికుడుగా, మాంత్రికుడుగా వుండగా, తన 12వ యేటనే తండ్రిని కోల్పోయాడు. దేవుని మహాకృపను బట్టి ఆయన చూపిన అనంత ప్రేమను గుర్తెరిగి ఆయన వాగ్దానాలను పొందుకొని, ప్రస్తుతం మనుష్యులను పట్టు జాలరిగా ఉన్నారు.

29. **ఆనంద్ ప్రభుదాస్:** కేరళ నివాసి. గుడిలో పూజలు చేయు వంశంలో జన్మించారు. అమ్మకు 4గురు బిడ్డలు తర్వాత పిల్లలు లేకుండా ఆపరేషన్ చేయించినారు కానీ అవి ఫెయిలయ్యి ఆనంద్ జన్మించారు. తల్లికి పాలు లేనందున ఒక క్రైస్తవ విశ్వాసి పాలిచ్చి బ్రతికించింది. బాల్యంలో చెడు అలవాట్లుకు బానిసగా మారాడు. దొంగతనాలు చేసాడు తోబుట్టువులంతా గజిటెడ్ ఆఫీసర్లుగా నుండగా ఇతనికి చదువు రాలేదు. క్రైస్తవులు ఆరాధించే కాథలిక్ చర్చి వారితో పరిచయాల వల్ల క్రీస్తును నమ్మాడు దైవజనుల నడిపింపుతో నమ్మకమైన విశ్వాసంలో నిలిచి క్రీస్తును స్వీకరించుటకు ముందు పశ్చాత్తాప ప్రార్ధన చేసారు. భక్త సింగు గారి ఉపదేశాలు బల పర్చాయి. ఆయనకు ఉపచారం చేయు భాగ్యం లభించింది.

30. **ప్రభాకర్:** వీరు చీరాలలో ఉండేవారు గొప్ప విద్యనభ్యసించి ఐ.ఎ.ఎస్. ఆఫీసరు కావాలని కలలు కన్నారు. ఆర్థిక యిబ్బందులెదుర్కొన్నారు. అవివాహితునిగా క్రీస్తును నమ్మి సేవిస్తూ ఆత్మలజాలరిగా ఉన్నారు.

31. **డి.వి. నారాయణ్:** వీరు YSR జిల్లా వేంపల్లి మండలం మిట్టపల్లి గ్రామంలో జన్మించారు. ప్రశ్నలకు నిలయమైన టీచరు వృత్తిలో కొనసాగుచూ, అన్ని

మత విశ్వాసాలను ప్రశ్నిస్తూ చివరకు యేసే మార్గము, సత్యము, జీవమని నమ్మి, ఆయనను వెంబడిస్తున్నారు.

32. **దేవిడ్ సామ్యేల్:** ఈయన బెంగుళూరులో క్రైస్తవ కుటుంబంలో జన్మించారు. ఉన్నత విద్య పొంది సాఫ్ట్‌వేరు ఉద్యోగంలో లక్షకు పైగా జీతం పొందేవారు. ఒక సంఘటన సేవ చేయు ధన్యత కల్గించింది. బాల్యంలో వ్యాధివల్ల కిడ్నీలు పాడయ్యాయి. నాన్నగారి మందిర శంఖుస్థాపనతో పాటు ఆయన కొరకు ప్రార్ధించగా స్వస్థత ప్రారంభ మయింది. బస్సు ప్రమాదంలో దేవుడు రక్షించగా తన విలువైన జీవితం దేవుని కంకితం చేసి నేడు కాకినాడలో గొప్ప ఆత్మలజాలరిగా జీవిస్తున్నారు.

33. **హేమలత:** ఈమె సాక్ష్యము యూట్యూబు ద్వారా సేకరించాను. అమ్మగారైన కమల గారి సాక్ష్యముంది. కొన్ని శ్రమలలో అమ్మ మరణించదలచగా తాత రక్షించారు. ఒక క్రైస్తవ విశ్వాసి ఆశీర్వదించారు. అమ్మకు క్రీస్తును పరిచయం చేసారు. వీరిది పూజారుల వంశం, థామస్ అనే క్రైస్తవుడు అమ్మ ప్రసూతి సమయంలో సహాయపడ్డారు. అమ్మ క్రీస్తును నమ్మి ఆత్మజాలరిగా మారింది. హేమలత భక్తుల సహవాసం చాల యిష్టపడింది. నాన్న కూడా క్రీస్తును నమ్మారు. పేద స్థితిలో ఆదుకొని రక్షణనొందించిన క్రీస్తునే సేవిస్తున్నారు.

34. **డాక్టరు ఆమోసు:** గీతారామాయణం పారాయణం చేసే హిందూ మతంలో భక్తుడు. డాక్టరు కోర్సు పూర్తి చేసారు. చెడు అలవాట్లుకు లోనయ్యారు. అమ్మాయిలు దొరుకుతారని చర్చికి వెళ్ళారు. స్నేహితుడు ఆహ్వానం అందుకొని వెళ్లగా అక్కడ పాటలు ఆరాధన ఆకర్షణీయంగా నుండేవి. క్రీస్తు జీవితం ఆయనను రక్షకునిగా అంగీకరింపజేసింది. భార్య నమ్మలేదు. ఆయన ప్రార్ధనా ఫలితంలో భార్యతో పాటు ఆయన నాన్న గారు ప్రభువైన యేసును సజీవుడు నిజదేవుడని నమ్మి సాక్ష్యమిస్తున్నారు.

35. **కోటేశ్వరమ్మ:** కోటేశ్వరమ్మ గారు రామిరెడ్డి పాలెంలో నివసించేవారు. అధిక పూజలు చేసేవారు. ఆమె చిన్నాయన గారు ప్రభువును నమ్మిన వారు. మీటింగుల్లో పాల్గొనేవారు. స్నేహితురాలు కెజియాతో కలిసి ప్రార్ధించేది. హిందూ వివాహము జరిగింది. కొంత ఆత్మీయ స్థితిలో

వెనక బడినందున నెమ్మది కోల్పోయింది. మరలా క్రీస్తును చేరి స్థిరపడింది. భర్త కాలేజీలో లెక్చరరు. ఆమె టీచరుగా విద్యార్థులకు క్రీస్తును పరిచయం చేసేది. ఎన్నో మేలులు చేసిన క్రీస్తును వెంబడిస్తున్నారు.

36. **షేక్ అమీర్ జాన్:** ఈయన ముస్లిం మతం నుండి మంచి క్రైస్తవునిగా మారాడు. వీధి ప్రసంగాల ప్రభావము వల్ల క్రీస్తు గూర్చి తెలిసికోగల్గాడు. తన భార్య చాల మంచి వ్యక్తి గనుక సహకరించింది. ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొని విశ్వాస జీవితాన్ని కాపాడుకున్నాడు. కిడ్నీలు రెండూ పాడయిననూ ప్రార్థన ద్వారా స్వస్థత పొందాడు వాక్యం ద్వారా ప్రభువు తరుచూగా బోధించే వారు. ఇహలోకము కన్నా క్రీస్తు ప్రేమ మిన్న అని సాక్ష్యం చెప్పుటలో ఆనందిస్తున్నాడు.

37. **పూర్ణ చంద్ర రావు:** వీరు చీరాల వాస్తవ్యులు. హిందూ కుటుంబం నుండి వచ్చి యేసుక్రీస్తు బోధలకు ఆకర్షితులై క్రీస్తు జీవితం ద్వారా ప్రభావితులయ్యారు. ఆర్థిక ఇబ్బందుల వలన పొలములో పనికి వెళ్ళి కూలిగా జీవించిన వీరిని దేవుడాశీర్వదించి పెద్ద ఉద్యోగిగా ఎయిర్ కండిషన్ గదిలో ఉండే భాగ్యం ఇచ్చారు. వారి సాక్ష్యం ఎంతో స్ఫూర్తిదాయకం.

38. **షారోను రోజా:** ఈమె నామకార్థ క్రైస్తవురాలు, క్రీస్తు ఆమెను సాక్షిగా మార్చుటకు పరీక్షించి భయంకర రోగం ద్వారా తీవ్ర బాధలు పొంది చివరకు రక్షణ పొంది, బైబిలు ధ్యానం విలువ తెలిసికొని గొప్ప సాక్షిగా మారింది. తనకు కలిగిన వ్యాధిలో స్వస్థత లభించింది. క్రైస్తవ దేవుడు స్వస్థపర్చి రక్షణనిచ్చువాడని సాక్ష్యం చెప్పుచున్నది.

39. **అబ్రహాం:** వీరు ఎన్నిక లేని పేద ముస్లింగా జీవించిన వీరిని, ప్రభువైన యేసుక్రీస్తు రక్షించుట మాత్రమేగాక, విశ్వాసియైన భార్యనిచ్చి కలిసి ఆయన సేవలో కొనసాగుతున్న వీరు అభినందనీయులు.

40. **భాను సత్యం:** వీరు యేసును రక్షకునిగా స్వీకరించి హిందూ ధర్మాలన్ని వదిలి విశ్వాస యాత్ర కొనసాగించే రోజుల్లో భయంకర కేన్సరు వ్యాధి వల్ల చాలా బాధలో నుండేవారు. తగినఆర్థిక సహాయం లేదు. చివరకు

దేవుని పై ఆధారపడి ఆస్పత్రి చికిత్స వదులుకొని విశ్వాసంతో ప్రార్థించి గొప్ప అద్భుత స్వస్థత పొందారు. గొప్ప సాక్షిగా నేడు జీవించి దేవుని మహిమపర్చుచున్నారు.

41. **సాత్వీకము:** వీరు భక్తి గల తల్లిదండ్రులకు ఆఖరి కుమార్తెగా జన్మించింది తండ్రి పేరున్న పాస్టరుగా బాప్టిస్టు సంఘములో చాలా కాలము ఉయ్యూరులో పనిచేసారు. ఇంత వరకు ఆరోగ్యంగా ఆనందంగా ఉన్న సాత్వీకం, స్నేహితురాలి పూజ వస్తువులవల్ల సైతాను శక్తులు ఆవరించగా 15 సంవత్సరాలకు పైగా మంచమునకే పరిమితమయింది. పడకపై రేడియో సందేశాలు విని విశ్వాసిగా మారి క్రీస్తును స్వయంగా దర్శించగా అనేకులకు ఆశ్చర్యం కల్గించింది. గ్రేస్ విజయ అనే నేను ఆమె బాల్య స్నేహితురాలిగా దర్శించి సాక్ష్యం సేకరించు ధన్యత పొందాను.

# 1. కన్నీటి లోయలో కష్టాల నిశిలో కీర్తించి క్రీస్తు సాక్షులముగా నిలిపిన క్రీస్తు కీర్తనీయుడు

**రెవరెండ్ శ్రీనివాస్ నాయక్ గారు**

**"మనలో ఎవడును తన కోసమే బ్రదుకడు, ఎవడును తన కోసమే చనిపోడు. మనము బ్రదికినను ప్రభువు కోసమే బ్రదుకుచున్నాము, చనిపోయినను ప్రభువు కోసమే చనిపోవుచున్నాము. కాబట్టి మనము బ్రదికినను చనిపోయినను ప్రభువువారమై యున్నాము. " రోమా 14:7, 8**

**పరిచయం :** ప్రభువు దివ్య నామములో మీకు సదా శుభము కలుగును గాక. కన్నీటి గాధ అనుభవాన్ని అందించగలుగు తరుణమిచ్చిన నా ప్రియ రక్షకునికే మా జీవితాల ద్వారా సంపూర్ణ మహిమ కలుగును గాక.



**నా బాల్యము, విద్యాభ్యాసమునకు ఆరంభము :** ఆంధ్ర రాష్ట్రంలో మారు మూల గ్రామములో బంజారా జాతిలో పుట్టి పెరిగాను. పెద్ద జనాభా కల్గిన జనాంగంగా బంజారాలని పిలువబడే తండగా నిలిచాము. నా తోబుట్టువులు నలుగురిని కోల్పోయినందున నా పెంపకము క్లిష్టమైనది. నా తల్లిదండ్రులు గుర్రపుతండ అనే చిన్న గ్రామంలో నివసించేవారు. నాన్న పేరు లాలు నాయక్, తాత పేరు సత్య నాయక్, చాలా పేరున్న వ్యక్తి మాత్రమే కాదు, గొప్పవాడుగా చాలా భూ సంపద కల్గి ఉండేవాడు. ఆ గ్రామానికి నాయకుడుగా పేరుంది. ఆ రోజులలో గుర్రాలపై సవారీ చేసేవారు. గనుక గుర్రాల తండగా పేరు వచ్చింది. నామకార్థంగా 400 ఎకరాలకు ఆసామీ అయిననూ రిజిస్టరు చేయబడని పొలాలు అయినందున చదువు లేదు, నాగరికత లేదు గనుక స్వాతంత్ర్యం తరువాత గవర్నమెంటు స్వాధీనపరచుకున్న తరువాత తాతగారు తన కుమారులకు ఒక్కొక్కరికి 10 ఎకరాల భూమినందించగలిగారు. మా నాన్న లాలు నాయక్, అమ్మ రోనీ బాయి పెద్ద కుటుంబ భారాన్ని స్వీకరించారు.

వారికి నాయకత్వ లక్షణాలతో పాటు విగ్రహ పూజలు చేస్తూ ఆధ్యాత్మికతలో నిండుగా జీవించారు. ప్రజలందరిని అభిమానిస్తూ అవసరాలను గమనించి సమకూర్చేవారు. మేము 10 మంది సంతానముగా ఒకే కుటుంబంలో సనాతనాచారాలతో పెరిగాము. నాన్న మరణించి 1998 నవంబరు 20వ తేదిన మరియు అమ్మ మరణించి 2003 జూలై 2వ తేదిన దేవుని చేరారు.

**క్రీస్తుతో పరిచయం, విద్యాభ్యాసం :** నేను బంజారా దేవతలను కొలిచేవాడిని, బంజారా దేవతలు కాని వాటిని కూడ ఆరాధించాను. 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు నల్గొండ జిల్లా గుడిపల్లిలో చదివాను, ఆ తరువాత గవర్నమెంటు రెసిడెన్సియల్ కాలేజిలో 10వ తరగతి వరకు చదివాను చాలా మంచి మార్కులతో ఉత్తీర్ణుడయ్యాను. ఇంటరు చదువుటకు హైదరాబాద్ ఆలియా జూనియర్ కాలేజిలో ప్రవేశము లభించింది. ఆ తరువాత ఎక్కడ నివసించాలో, భోజన సదుపాయం గురించి సమస్యగా ఉండేది.

మనలను సృజించిన దేవునికి మన జీవితాన్ని నిర్దేశించుట తెలుసు గనుక నా జీవితాన్ని సక్రమ మార్గంలో నడిపించదలచి గొప్ప విశ్వాసిని సిద్ధపరిచారు. ఆమె ఒక క్రైస్తవ విశ్వాసి దైవజనురాలు సేవా దృక్పథము కలిగి ఆత్మల జాలరిగా ఉండేది. ఆమె పేరు జయశీల ఆలేటి. దయాదాక్షిణ్యాలు కలిగి క్రైస్తవ ప్రేమను క్రియా రూపంగా చూపించగలిగిన వనిత. ఆమె తన గృహాన్ని తెరచి నాకు ఆశ్రయము కలిగించింది. యేసు క్రీస్తును ఆరాధించే హైదరాబాదు బాప్టిస్టు చర్చి సభ్యురాలు. ఒక విశ్వాసిలో తపన కేవలము విశ్వాస బీజమును ప్రతి వ్యక్తిలో అంకురింపచేయాలని ఆశయమే ఆమెది. నా చదువుకు ఆర్థిక సహాయం అవసరం గనుక నా బంధువును ఆశ్రయించి చిన్న ఉద్యోగము చేస్తూ చదువుకోవాలని ఆశించే క్లిష్ట సమయంలో జయశీల ఆంటీగారు నా అవసరాలు తీర్చి ఆదుకున్నారు. నేను విగ్రహారాధికుడిని గనుక క్రీస్తును అనుసరించేవారు పరదేశీయుల మతమని ఇష్టపడేవాడిని కాదు. మా జాతివారంతా నమ్మిన ముక్కోటి దేవతలను వదలి క్రీస్తును అనుసరించవల్సి వస్తుందని భయపడ్డాను. జయశీల ఆంటీగారు తాను నమ్మిన క్రీస్తును నా రక్షణ కొరకే సదా ప్రార్థించేవారు. ఆమె భక్తి ప్రభావంలో పడకుండా అతి జాగ్రత్తలు తీసుకునేవాడిని ఆమె నాకు పరిశుద్ధ గ్రంథాన్ని బహుకరించారు. ఆమె నిర్వహించే కుటుంబ ప్రార్థనలకు ఆహ్వానించేది. ఆమె వెళ్ళే సంఘ

ఆరాధనలకు నన్ను తీసుకొని వెళ్ళేది. నాకు అయిష్టమైననూ ఆమె చేస్తున్న సహాయానికి లోబడి వెళ్ళేవాడిని. ప్రతి రోజు బైబిలు చదువుకున్నావా అని ప్రశ్నించగా నేను రోజు ఆదికాండం మొదటి అధ్యాయం చదివి ముగించేవాడిని. ఆ రోజుల్లో సెప్టెంబరు నెలలో ఉజ్జీవ సభలు నిర్వహించగా చివరి ప్రార్థన సమయంలో బోధకుని వాక్కులు నా హృదయాన్ని సూటిగా తాకాయి. ఆ దైవ జనుడు ఆమెరికా నుండి వచ్చినవాడు.

విగ్రహాలలో జీవం లేదు క్రీస్తు సజీవుడు, రక్షకుడు అన్నాడు ఎంతో దూరం నుండి వచ్చిన ఆయన విగ్రహాల గురించి విమర్శిస్తున్నాడా అనుకున్నాను మౌనంగా ఆ రాత్రి ఇల్లు చేరాను. ఆ భక్తుని మాటలు నా హృదయంలో ప్రతి ధ్వనించసాగాయి. ఎందరో విధ్యావంతులు, నా తల్లి దండ్రులు మహా భారతం వంటి గ్రంథాల సారాన్ని నమ్మారు. అవన్నీ జీవము లేని విగ్రహారాధనగా పరిగణించి క్రీస్తు గురించి ఆలోచించసాగాను. క్రీస్తులో విస్పోటన శక్తి ఉందని నమ్మాను. ప్రతి ఆదివారము ఆరాధనలో జయశీల గారికి కోపం తెప్పించరాదని చర్చికి వచ్చి ఆసక్తితో చివరి బెంచిలో కూర్చునేవాడిని. ఒకసారి ఆంటీ లేని సమయంలో ఏదో ప్రేరేపణ వల్ల చర్చికి వచ్చి ముందు వరుసలో కూర్చున్నాను. ఆ బోధకుని వాక్కులు శ్రద్ధగా విన్నాను. దేవుడు నిర్ణయించిన రెండు దారులలో ఒక మార్గము నరకము రెండవది పరలోకం మా బంజారాల్లో మంచి కార్యాలు చేస్తే పరలోకం వెళ్తారని తెలుసుకొని అందరం ఆ మార్గం అనుసరించుట తెలుసు. గతంలో బ్రిటీష్ వారి పాలనలో క్రైస్తవ మతం వర్థిల్లింది. క్రైస్తవులకు క్రైస్తవ మతం అని ముస్లీంలకు అల్లా అని మాకు దేవుళ్ళు ఉన్నారని భ్రమపడ్డాను గానీ డా॥ జాన్ బిన్నిసాన్ని ప్రసంగం విన్న తరువాత నాలో పశ్చాత్తాపం కలిగి క్రీస్తును ఆశ్రయించాను. రక్షణ పొందిన వారిని వేదికకు ఆహ్వానించగా అప్రయత్నంగా లేచి ముందుకు వెళ్ళి క్రీస్తును స్వీయ రక్షకునిగా అంగీకరించాను. హల్లెలూయ పూర్తి సమర్పణ రాలేదు, ఆ తరువాత తీవ్రంగా పరిశీలించి, ఆలోచించి బైబిలులో విగ్రహారాధన గురించి తరచి గ్రహించిన సారాన్ని బట్టి క్రీస్తే పరిపూర్ణ దేవుడు రక్షకుడనియు ఏ దేవతలు దేవుళ్ళలో పరిపూర్ణతను కనుగొనలేక పోయాను. క్రమంగా ఆరాధనలలో పాల్గొన సాగాను. నేను బాగా చదివే విధ్యార్థిని గనుక ఇంజనీరుగా

నిలిచి తల్లిదండ్రులకు అండ దండగా నిలిచాను. ఒక ప్రసంగంలో బాప్టిస్టు చర్చి పాస్టరు సామ్యేల్ గారి సూటి ప్రశ్న నన్ను కలవరపరిచింది. నీవు చనిపోతే ఏం చేస్తావు? ఎక్కడికి వెళ్తావు? రక్షణ సువార్త సంపూర్ణంగా గ్రహించాక మారుమనసు అనుభవం పొందాను.

మొదటిగా క్రీస్తుతో పరిచయం కల్గింది. జయశీలాంటీ గారు ఆ తరువాత టెక్సాస్ నుండి విచ్చేసిన జాన్ గారు మూడవదిగా గోడే సామ్యుల్ పాస్టర్ గారు వీరి ద్వారా అంచెలంచెలుగా పశ్చాత్తాపంతో స్థిరమనస్సుతో క్రీస్తును ప్రభువుగా రక్షకునిగా స్వీకరించాను. పాపములను క్షమించి రక్షించగలవాడు. క్రీస్తేనని నమ్మాను. అదే నెలలో ఆ చర్చిలోనే బాప్తిస్మం పొంది దేవునిని వెంబడించసాగాను. నేను నా స్వంత ప్రాంతం చేరినపుడు నా బైబిలును తీసుకొని వెళ్ళి నా ప్రార్ధనానుభవాన్ని దాచలేకపోయాను. క్రైస్తవ్యాన్ని అనుసరిస్తున్నందుకు స్వకీయులంతా తిరుగబడ్డారు. ద్వేషించారు, దూషించారు. బంజార ప్రజలలో మొదటిగా క్రీస్తును విశ్వసించిన వాడను నేనే. విస్తారమైన శ్రమలలో ఆయన కట్టడలను నేర్చుకొనుట మేలాయెను అనే స్థిరమైన మనస్సుతో విశ్వాసం కల్గి క్రీస్తును ప్రేమించాను. ఆ తరువాత వేదాంత విద్యనభ్యసించి క్రీస్తు కొరకు సాక్ష్యమివ్వాలన్న ఆసక్తి తపన నాలో కల్గగా బి.టి. హెచ్, బి.డి. చదువుకై పాస్టర్లు సహకరించారు.

నా హృదయ వాంఛ ఒక్కటే బంజారా ప్రజలను క్రైస్తవులుగా మార్చుటకై సువార్త నా సాక్షము ద్వారా దేవుని ప్రేమ నన్ను బల వంతం చేయ సాగింది . అప్పటివరకు రహస్యంగా క్రీస్తు పట్ల విశ్వాసంగా నుండగా అన్నయ్య శక్రు నాయక్ మరల సమయంలో మా గ్రామం ధర్శించి నా విశ్వాసము ను బహిరంగ పర్చుట జరిగి వారి అత్మహత్యకు కారణం అయ్యాను ఒంటరి గా విశ్వాసుల ఆదరణ లో సేవను ఆరంభించాను.

## 3) సుజాతతో నా వివాహము – పరిచర్య

నేను వివాహము చేసి కొనిన నా భార్య పేరు సుజాత. నా భార్య 10 మంది సభ్యులు గల కుటుంబములో తొమ్మిదవ వ్యక్తి . తల్లిదండ్రులు భద్రమా, సోమని నాయకి 1983వ సంవత్సరము జులై 5న జన్మించింది. బాల్యంలోనే ముగ్గురు సోదరులు ఒక సోదరి మరణించారు. యీ మరణము వల్ల నిరాశలో

తండ్రి తాగుబోతు అయ్యారు . తండ్రి ప్రవర్తన తన తల్లిని నిరాదరణ లో చూచుట బాధించేది. తండ్రి వలె కాక నీతి ప్రవర్తన గల మంచి వ్యక్తిని వివాహము చేసుకోదలచింది. తనకు కాబోవు భర్త మంచివాడిగా నుండి తన జీవిత భాగస్వామిగా రావాలని ప్రార్థించింది. ఆమెకు నా వలె గతంలో క్రీస్తును గూర్చి తెలియదు గాని, ప్రేమగల వాడని గ్రహించింది. ఆమె స్నేహితురాలు నన్ను పరిచయము చేసింది. అప్పటికైనను బంజారా ప్రజలలో గొప్ప సేవ కొనసాగించి ప్రముఖ బంజారా క్రైస్తవులకు నాయకునిగా నుండగా సుజాత కు రక్షణ సువార్త నందించి ఆమె రక్షణానుభవంలో ఆనందించే ధన్యత కల్గించాను. ఆమె నన్ను భర్తగా స్వీకరించుట తన స్నేహితురాలి ద్వారా సంభవించింది గాని ఆమె తల్లిదండ్రులు సమ్మతించలేదు. సుజాత అక్క బావ గార్లు సమ్మతించి తల్లిదండ్రులను ఒప్పించగా 2001 మార్చి 28న వివాహమైయింది. “గర్భ ఫలము యెహోవా యిచ్చు బహుమానము” దేవుడు మా వివాహ జీవితాన్ని దీవించి ఫలింపచేసి అందమైన సుబుద్ధి గల విధేయత గల ముగ్గురు సంతానాన్ని ముచ్చటగా అందించి మమ్ములను పరమానంద భరితులని చేసారు.

**4 ) సంపూర్ణ సువార్తకు సిద్ధపాటు** : ఒక రోజు మా గ్రామములో వాడని బావి వద్ద యిద్దరు బాలురు ఆడుచూ ఎంత లోతుందోనని ఎగిరి చూస్తూ బావిలో పడిపోయి ప్రమాదాన్ని ఎదురుకొన్నారు. గజఈత గాడిని పిలిచి లోపలి బాలురను బయటకు తెప్పించాలనగా డబ్బు బేరమాడాడు. సరేనని ఒప్పుకున్న బాలురలో ఒకరు చనిపోయారు. చివరకు గమనిస్తే అతని స్వంత కుమారుడు మరణించగా చాల దుఃఖించాడు. నేను సేవ పట్ల బేర మాడదలిచానా అని అలోచించి చివరకు సేవలో ఉండాలని ధృఢంగా నిర్ణయించుకున్నాను. యీ సంఘటన నన్ను వేదాంత విద్యకు సహకరించగా డాక్టరు విలియం కేరీ సంస్థలో చదివి బి.డి డిగ్రీ పొందాను. నన్ను జనరల్ సెక్రటరీగా నియమించారు. బంజారా ప్రజల పాస్టరుగా సిద్ధపడ్డాను. 1997 ఏప్రిల్ లో ఘనమైన సేవఆరంభమైనది నా స్వకీయుల మధ్య రక్షణకార్యం జరిగించుభారము కలిగింది. ఎంతో మంది సువార్తికులను సిద్ధపర్చాలన్న తపనతో సేవ కొనసాగించాను. అపో 26:19 ఆ వాక్యం నన్ను బలపరిచి

సిద్ధపరచింది. "ఆకాశము నుండి నాకు కలిగిన దర్శనమునకు నేను అవిధేయుడను కాక మొదట దమస్కులోని వారికిని, యెరూషలేములోను, యూదయ దేశమంతటను తరువాత అన్యజనులకు, వారు మారుమనస్సు పొంది దేవుని తట్టు తిరిగి మారుమనసుకు తగిన క్రియలు చేయవలెనని ప్రకటించుచుంటిని "దేవుని చిత్తానికి అవిధేయుడను కాలేదు. అనేకులను పాస్టర్లుగా తర్ఫీదునిచ్చి బంజారా ప్రజలలో క్రీస్తును ప్రకటించాలనే ప్రగాఢ వాంఛలో కొనసాగాను.

మాకు కలిగిన బిడ్డలు శారోను, ఆరోను , మరియు జోయ్ జీవితాలు అతి పిన్న వయసులో యేసుక్రీస్తును ఎరుగుట నాకెంతో సంతోషం. నేనైతే నా 17వ యేట క్రీస్తును అంగీకరించాను. కొద్ది మందికే క్రీస్తును గూర్చి బంజారా ప్రజలకు తెలియును. ఎంతో ఆసక్తితో కొనసాగుతూ ఉన్న బంజారా ప్రజల మధ్య సేవ సమయంలో 2008 వ సంవత్సరంలో క్రైస్తవులను ద్వేషించుగుంపు అబద్ధ సాక్ష్యాలు సృష్టించి జైలుపాలు చేశారు. 6 రోజులు గడిపాను. ప్రతి 3 సంవత్సరాలకొకసారి రిపోర్టు ఇయ్యమన్నారు. 2014, 2016 సంవత్సరాలలో యిద్దరు నా స్నేహితులు సహచరులపై దాడిచేసి గాయపర్చారు. చాలసార్లు మరణము తప్పదని బెదిరించేవారు. ఎన్నో ప్రయత్నాలు చేసినను దేవుడే తోడుగా నిలిచి ఆపాయాలనుంచి వాగ్ధానము ఆధారంగా తప్పించి రక్షించారు. నేను నా భార్య నా బిడ్డల ప్రాణ భద్రతకై చాలా శ్రద్ధవహిస్తూ ప్రార్థించేవారము. మూడు సంవత్సరాల సుదీర్ఘ ప్రార్థనల ఫలితంగా 2017 వ సంవత్సరంలో దేవుడు మార్గం తెరచాడు. ఫ్రెంచ్ క్యాంపు అకాడమీవారు అమెరికాలో 100% స్కాలర్షిప్ ఇస్తూ వారి విద్యాభ్యాసం కొరకు స్థలం సిద్ధం చేసారు. 2001 సెప్టెంబర్ 11 నుంచి విదేశీ విద్యార్థులకు ప్రవేశం ఉండేది కాదు. నేను నా భార్య చాల రాత్రులు ఉపవాసంతో గడిపాము.

ముగ్గురు బిడ్డలు మిస్సిసిపీ, ఆనందంతో ధైర్యంగా అమెరికా చేరారు ఘనమైన వీడ్కోలు ఆ తరువాత అమెరికావారి ఆహ్వానం వారిని పరమానంద భరితుల్ని చేసింది. కొంత కాలం గడిచిన తరువాత 2018లో ఇండియాకు వచ్చారు. ఆగష్టు 6 నా బంధువుల వివాహమునకు హాజరు అయ్యి ప్రియులందరితో చాల ఆనందంగా గడిపారు మేము సేవలో మునిగి

యున్నాము. వారు తిరిగి అమెరికా చేరారు. బంజారా సేవలకు సహకరించే విశ్వాసులు కొందరు మా బిడ్డలను సెలవులలో వారి ఇంటికి ఆహ్వానించి, ఆదరించి, ప్రేమించి తిరిగి వారి విద్యాలయానికి పంపుట పరిపాటి నవంబర్‌లో 16 నుండి 25 తేదీలలో దానియేలు కారిక్రెడియేట్ గార్లతో గడిపారు, వారి మధ్య అత్యంత గాఢ ప్రేమ నిలిచింది.

ఆ తరువాత డిసెంబరులో క్రిస్టమస్ సెలవులకు క్రెడియేట్ కుటుంబీకులతో గడపాలని ఆశించి 21వ తేది 2018 డిసెంబరు వారి నివాసస్థలం చేరారు. 23వ తేది డిసెంబరు ఆదివారం ఆరాధనలలో ఆనందంగా పాల్గొన్నారు. వారంతా అత్యానందంతో క్రిస్మస్ బహుమతులు ప్యాకింగ్ చేసస్తూ సంతోషించారు. ఆ రోజు మరణానికి కొన్ని గంటల ముందు 9.30 నుండి 10 గంటల సమయంలో వారి ఆనందాన్ని మాతో పంచుకున్నారు. అది ఇండియాలో 24 డిసెంబరు 2018 సూర్యాపేట్‌లో వాక్య పరిచర్య కొరకు వెళ్ళుటకు సిద్ధపడు  సమయం ఎక్కువ విరామం లేనందున బిడ్డలతో ఎక్కువగా మాట్లాడలేకపోయాము. సరిగ్గా రాత్రి 1.30 నిమిషాలకు అమెరికా నుండి ఫోను అందుకున్నాము. ఆ ప్రాంతంలోని నిక్ పాస్టర్ గారు మాట్లాడారు. శ్రీనివాస్ గారు మీ బిడ్డలున్న ఇంట్లో నిప్పు అంటుకున్న ప్రమాదంలో మీ బిడ్డలు ముగ్గురితో పాటు కారి గారు కూడ ప్రభువు చెంతకు చేరారు. క్రిస్మస్ చెట్టు దగ్గర ఉన్న చిన్న మంట వల్ల ఈ ప్రమాదం సంభవించి నలుగురు మరణించారు. నిజానికి ఆ ఇంట్లో యజమాని దానియేల్ కుమారుడు కోల్, నా బిడ్డలు ముగ్గురు దానియేలు గారి భార్య కలిసి ఆరు మంది ఉండగా అది సరిగ్గా రాత్రి 11.30 అమెరికా సమయంలో బిడ్డలు నిద్రిస్తున్నారు. నేను అవాక్కయ్యాను నా భార్యను సంప్రదించలేదు. మౌనంగా దు:ఖించాను, ప్రమాదమని తెలిపారని నా భార్యకు తెలుపగా ప్రార్థించసాగింది. రెండు దేశాలలో  ఈ వార్త త్వరగా అందుకున్నది. ఇండియాకు సహాయపడు బృందము నా బిడ్డల మృత దేహాలు బాగా కాలి ఉంటాయని తలంచి ఇండియా పంపుటకు నిరాకరించగా వారిని తరలించి అందమైన సమాధి పెట్టెలో ఉంచు ఫ్యూనరల్ హెూమ్‌వారు గమనించిన సత్యం అందరిని ఆశ్చర్యపరిచింది. వారు కాలిపోయి వికారంగా లేరు. షద్రక్, మెషక్, అబెద్నెగోలతో దేవుడు నాలుగవ వాడుగా ఉండి కాపాడినట్లు ఆతిథ్యమిచ్చిన తల్లి తన భర్తను బాబును వెళ్ళి పోయి రక్షించుకోమని బిడ్డలను కౌగిటిలో నుంచుకొని వీర మరణం

పొందిన ధన్యత పొందారు. వారి వెంట్రుకలు కాలలేదు. మంట తీవ్రతకు ముఖంపై రంగు మారింది. వెంటనే వారి భూస్థాపన ఇండియాలో జరుపుటకు నిర్ణయమైంది. జనవరి 18 2019 తేది అతి వైభవంగా కొన్ని వేల మంది సమక్షంలో మారు మూల ప్రాంతాల నుండి తరలివచ్చారు. వారి స్వంత గ్రామం గుట్టపు తాండలోనే భూస్థాపన జరిగింది. బిషప్ లాజరస్ గారు జ్ఞాపకార్థ కూటము నిర్వహించారు. ప్రముఖులు రాజేశ్వర రావుగారు, డాక్టర్ విద్యా స్రవంతి కార్పోరేటరు గారు గొప్ప లీడర్లు, రిపోర్టర్లు నా బిడ్డలకు మాతో పాటు అశ్రుతాంజలి ఘటించారు. దేవుడు మహిమపర్చబడ్డారు. ఫ్రెంచ్ క్యాంపు అకాడమి డైరెక్టర్ మరియు పాస్టర్ గారు వాక్య పరిచర్య చేశారు. వాక్యం అనేకులను ఆదరించింది.

మీ దేవుడేమాయెనని అన్యులు ప్రశ్నించవచ్చు సర్వశక్తిమంతుడు ఉన్నవాడు అనువాడగు దేవుని అనుచరులముగా దేవుడిచ్చిన ఆదరణ అనుభవిస్తున్నాము. గతంలో ఎందరినో ఆదరించి ఓదార్చిన సందేశాలు పతనమైన నాపై పరివర్తనం చెంది నాకు ఆత్మీయంగా బలాన్నందించాయి. నా బిడ్డలు వాడిన బైబిలు కాలిపోలేదు. శరీరము కాలలేదు గొప్ప అద్భుతమైన సాక్షులుగా నా బిడ్డల మరణాన్ని దేవుడు ఘనపరిచాడు.

**సేవా ఫలితాలు ముగింపు:**

ప్రస్తుతము నా బంజారా తండా వారికి చేయు సేవలో 25 బంజారా పాస్టర్లు ఉన్నారు. 2500 మందికి నీటి బాప్తిస్మము ఇచ్చాము. ప్రతి గ్రామంలో నేడు ఒక బంజారా విశ్వాసి సభ్యుడుగా ఉన్నాడు. నా హృదయము కృతజ్ఞతతో నిండి నా భార్యతో కలిసి ప్రార్థించి స్తుతించిన విషయమేమనగా నా బిడ్డలు ముగ్గురు క్రీస్తును ఎరిగి రక్షణ పొంది నీటి బాప్తిస్మం పొందారు.

స్తెఫను మరణించినపుడు క్రీస్తు లేచి నిలిచి దూతలతో ఆహ్వానించిన రీతిగా మా చిన్నారులను ఘనంగా ఆహ్వానించి నిత్యత్వంలో చేర్చుకొన్నారని తృప్తి ఉంది. పిల్లలకు బాల్యంలోనే మంచి ఆధ్యాత్మికతను బైబిలు సత్యాలను బోధించాము. మా సేవను గమనించారు. అతి చిన్న వయసులో మాకు దూరమయ్యారనే బాధ తప్పదు గానీ ఎందరో తెలియని వ్యక్తులు చూపు ప్రేమ, ఆదరణ ద్వారా ఊరట పొందుచున్నాము. రక్షణ భాగ్యమునకు మించినదేమి లేదు. నా భార్యకు మరణ వార్త తెలుపుటకు ఆందోళన చెంది

ప్రార్థించాను. నాకు యోసేపు, యోబు జీవితాలను ప్రభువు జ్ఞాపకం చేశారు. యోసేపును అన్నలు అమ్మి వేశారు, పోతీఫరు భార్య అన్యాయంగా నేరం మోపి జైలు పాలు చేసింది. జైలులో తోటివాడు మరచి సహాయం చేయలేదు అయినా ఒంటరిగా ఉన్ననూ దేవునిని నిందించలేదు. దేవుడే అనుమతించి ఆయన సంకల్పంలో శ్రమను అందించారు. రేపేమి సంభవించునో మనకు తెలియదు. మాకు ముగ్గురు బిడ్డలు ఒకేసారి మరణించుట సంభవిస్తే యోబుకు 10 మంది బిడ్డలు ఒకే సారి మరణించుట, ఆస్తి అంతా పోవుటతోపాటు రోగం మొదలైంది. నా విమోచకుడు సజీవుడు దేవుడిచ్చాడు దేవుడే తీసుకున్నాడు ఆయనకే మహిమ అన్నాడు. నా భార్యకు ప్రభువిచ్చిన ఆదరణతో నేను యోబు భార్యలా ఉండను అన్నది నాకు ఆదరణ కలిగింది. ధైర్యానిచ్చింది. విమోచకుడగు దేవుని మేమిద్దరము యోబువలె యెరిగియున్నాము.

ప్రియ చదువరీ, మీ సమయాన్ని పనిలో కాక కొంచెం పసి బిడ్డల ఆత్మల రక్షణ కొరకై పాటు పడండి. గొప్ప ఆస్తి, ఇళ్ళు, డిగ్రీలు, సంపదలు నిత్యత్వం ఇవ్వలేవు. నా బిడ్డలు పొందారు హల్లెలూయా. అనేక ప్రాంతాలలో సాక్ష్యమిస్తూ సాగిపోతున్నాము. మా కొరకు, మా సేవ కొరకు ప్రార్థించండి. ఈ సాక్ష్యం చదివిన వారిని దేవుడు సదా దీవించును గాక. ఆమెన్.










AMBULANCE
AMBULANCE SERVICES

# ౨. అకస్మాత్తుగా సంభవించిన భయంకర వ్యాధిలో క్రీస్తు విశ్వాసుల ప్రేమ పొందాను.

శ్రీమతి మల్లిక కార్నర్ స్టోన్ చర్చి, సింగపూర్

**"నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము. నా అంతరంగమున నున్న సమస్తమా, ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము. నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు నీ సంకటము లన్నిటిని కుదుర్చువాడు." కీర్తనలు 103:1-3**



ప్రభువు నామమునకు సదా మహిమ కలుగును గాక. మీకు శుభములు. నా పేరు మల్లిక మెడికల్ కోర్సులో గుండె డాక్టర్లు ఇయన్.టి డాక్టర్లు, కంటి డాక్టర్లకుసహకరించే కోర్సు చదివి సమర్ధవంతంగా ఇండియాలో సింగపూర్‌లో గుర్తింపు పొందిన వ్యక్తిగా జీవిస్తున్నాను. నా భర్త సింగపూర్ తెలుగు సహవాసంలో పాస్టరుగా సేవ చేస్తున్నారు. నేను వారికి అన్ని రీతులుగా సహకరిస్తూ అందరికి ఉపకారిగా జీవిస్తున్నాను. నాకు ఇద్దరు బిడ్డలున్నారు. వారు చిన్నవారే. సవ్యంగా సాగే నా జీవితంలో తుపాను వంటి శ్రమను ఎదుర్కొనవల్సి వచ్చింది. ప్రతి రోజు వాక్య ధ్యానం చేస్తూ ప్రార్థించాక నా దినచర్య ఆరంభించుట పరిపాటి. ఒకరోజు యధావిధిగా సహవాస కూడికలో ఉండగా మా సంఘ సభ్యుడు సహకరించే విశ్వాసి నన్ను చేరి అక్కా, నీ కంటిలో ఏదో లోపం కనిపిస్తుంది ఇంటికి వెళ్ళి చూచుకో అవసరమైతే ఆసుపత్రిలో చూపించు అని ఉచిత సలహా ఇచ్చాడు. అతడు స్వంత తమ్ముని కంటే ఎక్కువగా ప్రేమగా ఉంటాడు.

**కంటి పరీక్షలో ప్రమాదమెదుర్కొనుట :**

ఎందరో డాక్టర్లతో రోజు సన్నిహితంగా డ్యూటిలో సమయము గడుపుతున్న నన్ను ఎవరు గమనించలేదు. దేవుని బిడ్డగా ఉన్న రాజా గుర్తించాడు. మేము సేవ చేయువారమని అపవాది మమ్ములను కృంగదీయుటకు ప్రయత్నము

చేయబోవుతున్నదా? నేను ఆరంభం నుండి మంచి విశ్వాసిగా జీవిస్తూ నన్ను పిండముగా ఉండగా చూచు దేవుడు అండగా ఉన్నాడని చాలా అతిశయముగా నా ఆధారము ప్రభువేనని నమ్మి జీవితాన్ని కొనసాగిస్తుండగా సరిగ్గా 2016 జూలైలో ఒక సోమవారము కంటి డాక్టరుకు సహకరించవలసిఉన్నది అన్ని సమయాల్లో సమర్థతతో ముగించే రోజుల్లో నా కంటి విషయము డాక్టరుకు చూపవలెనని కోరి గురువారం డాక్టరు గారిని సంప్రదించాను. ఆమె ఒక ఇండియన్ డాక్టరు నాకు నిబ్బరమైన మనస్సు ప్రభువిచ్చారు.

దేవుడు తన్ను ప్రేమించు వారికి సమస్తము సమకూడి జరుగునని పూర్తిగా నమ్మాను. కళ్ళు చూడగానే ఏమి లేదమ్మ అన్నారు. పెద్ద పరీక్షల కొరకు రాశారు. శుక్రవారం రమ్మన్నారు. ఆ రోజు విద్యార్థి గ్రాడ్యుయేషన్ వేడుక నేను డాక్టరుకు చూపించి వస్తానని పాస్టరు గారికి చెప్పాను. ఆ రోజు ఉదయం దేవుని స్వరం వినేవారికి మాట్లాడే ప్రభువు వాక్యం ద్వారా మాట్లాడగల ప్రేమామయుడు అబ్రహాముకు రాబోవు విషయాల గురించి తెలిపినట్లు నాకు కూడ తెలిపారు.

మీరు స్వాధీనపరచుకొనబోవు దేశము మీరు బయలుదేరి వచ్చిన ఐగుప్తు దేశము వంటిది కాదు. అక్కడ నీవు విత్తనములు విత్తి కూరతోటకు నీరు కట్టినట్లు నీ కాళ్లతో నీ చేలకు నీరు కట్టితివి. మీరు నది దాటి స్వాధీన పరచుకొనుటకు వెళ్లుచున్న దేశము కొండలు లోయలు గల దేశము. అది ఆకాశవర్షజలము త్రాగును. అది నీ దేవుడైన యెహోవా లక్ష్యపెట్టు దేశము. నీ దేవుడైన యెహోవా కన్నులు సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతము వరకు ఎల్లప్పుడు దానిమీద ఉండును. ద్వితి 11:10

ఆ వాక్య భాగంలో కొండలు లోయలు గల దేశము దేవుడు లక్ష్యపెట్టువాడు కనుదృష్టి ఉంచే దేవుడు గతంలో ఎన్నో సార్లు నాకు తోడుగా ఉన్నాడు. విజయమిచ్చాడు. ఆ వాక్యం విని చాలా ఆనందించాను. మనుష్యుల దయ, ప్రేమ తృప్తినివ్వదు. దేవుడిచ్చు వర్ష జలంతోనే తృప్తి పడగలము. ఆయన దృష్టి నాపై ఉంటుందని ప్రార్థించుకున్నాను. మరొక వాక్య భాగము దేవుని వాక్య శక్తిని సూచించగా నమ్మాను.

వర్షమును హిమమును ఆకాశమునుండి వచ్చి అక్కడికి ఏలాగు

మరలక భూమిని తడిపి విత్తువానికి విత్తనమును భుజించువానికి ఆహారమును కలుగుటకై అది చిగిర్చి వర్ధిల్లునట్లు చేయునో ఆలాగే నా నోటనుండి వచ్చువచనమును ఉండును. యెష 55:10

నా జీవితంలో ఏదో గొప్ప ప్రమాదము పొంచియున్నదనియు ఈ సంవత్సరమంతా దేవుని కనుదృష్టి నాపై ఉంటుందని పూర్తిగా నమ్మాను. శుక్రవారం సాయంత్రం క్లినిక్‌కు వెళ్ళాను. అపాయింట్‌మెంట్ లేదు పాత లెటర్ ఉందా అని అడిగారు ఉన్నదని చెప్పగా వెంటనే పరీక్షించారు. మల్లికా ఇదేమి అని అలింగనము చేసుకున్నారు. నాకు వీల్ ఛైర్ తెప్పించి సి.టి.స్కాన్ తీసిన నర్సు నన్ను జాలిగా చూస్తు ఆదరించుటకారంభించింది. ఏమి ఆలోచించవద్దన్నారు. నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. నాలో దేవుని వాక్యం ఉంది. నాకేమి సంభవించినది చెప్పలేదు. నా కళ్ళు సరిలేవని చెప్పిన తమ్ముడు నాకు తోడుగా ఉంటానన్నాడు. డాక్టర్లు నాకు ఆ రోగం ఎలా చెప్పాలో వారికి అర్థం కావడం లేదు. గాఢాంధకారపు లోయలోనున్నానని నాకు అర్థమయింది. నా హృదయంలో నిబ్బరము దేవుడే ఇచ్చారు. డాక్టర్ నా రోగం చెప్పదలిచినపుడు అపుడే రాజా తమ్ముడు కూడ వచ్చాడు. బాబు డాక్టరు చెప్పు ప్రతి మాట రికార్డు చేయి అని చెప్పాను. నా మెదడులో ట్యూమర్ ఉందని వెంటనే ఆపరేషన్ చేయాలని చేయనిచో ఆ రాత్రికే మరణము తప్పదని భయం కలిగించారు. దేవుని నమ్మినవారు దుర్వార్తకు జడియరు కదా! నాలో వింత ధైర్యం దాగి ఉంది. డాక్టరు గారు వెంటనే ఆసుపత్రిలో చేరిపోవాలి అన్నారు. వెంటనే మీటింగుకువెళ్ళాలి అని చెప్పి వచ్చేశాను. ఒకవేళ ఆపరేషన్ జరిగితే నడిచే స్థితి రాదన్నారు. లేదా పక్షవాతం రావచ్చు అన్నారు. చాలా అనుభవం గల డాక్టర్ల మాటలు విన్నాను. నా దినచర్యను వాక్యం ప్రార్థనతో ఆరంభించి ప్రార్థనతో ముగిస్తాను. నీ వాక్యమే నన్ను బ్రతికించెను బాధలో నెమ్మదినిచ్చెను. ఏ రోజు ఎవరికి శ్రమలు ఆవరిస్తాయో తెలియదు. నాతో పాటు 19 సంవత్సరాల బాబుకు నావలె తలలో ట్యూమరు ఆపరేషన్ సమయంలో ఎంతో దు:ఖంతో ఉన్నాడు. నేను ఆపరేషన్‌కు సిద్ధపడి నా సమ్మతితో వెళ్తున్నానని పత్రం వ్రాసి ఇచ్చాను. రాజు నాతో ఉన్నాడు. నేరుగా ప్రార్థనా సమావేశంలో పాల్గొన్నాము. 11.30 నుండి 1 గంట వరకు పార్టి

ఆనందంగా కొనసాగింది. 30 మంది కొత్త సభ్యులు బైబిలు కోర్సులో చేరనై యున్నారు. వారి ఆత్మీయ స్థితిని అభివృద్ధి చేయు బాధ్యత పాదిరమ్మగా నాకుంది. పాస్టరు గారు బాధతో కృంగిపోతారని వ్యాధి గురించి చెప్పలేదు. రాజు తన ఉద్యోగానికి సెలవు పెట్టి నాతోనే ఉన్నాడు. ఆదివారం ఆరాధనకు డాక్టరు చూ వచ్చారు. ఆయన నా ముఖం తేరి చూచాడు ముఖానికి పక్షవాతం వచ్చిందన్నాడు. రేపు తప్పక ఆస్పత్రిలో కలుస్తాను అన్నాడు. ఇంటికి వచ్చాక నా నగలన్ని తగిన స్థానంలో లేవు. బట్టలు కూడ క్రమంలో సర్దాను నా భర్తకేమి అర్థం కాలేదు. డాక్టరు చూశారు నాతోనే ఉన్నారు. నా భర్తకు డాక్టరుగారు మాట్లాడిన మాటలు వినిపించగా అవాక్కయిపోయి మౌనంగా నిలిచాడు. నోటి మాట రాలేదు బాధతో కుప్ప కూలిపోయాడు. డాక్టరు చూశారు, నా భర్తను పట్టుకొని ఓదార్చారు. తరువాత రోజు ఆసుపత్రికి వెళ్ళాము. అందరు డాక్టర్లు నా గురించి శ్రద్ధ తీసుకున్నారు. మొదట చూచిన జాయ్ డాక్టరు నా వద్ద ఉన్నారు. యు.కె. డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు నా దగ్గర ఉన్నారు. నా వీలునామా వ్రాయదలిచాను.

దేవునికసాధ్యమేదైనా కలదా? నా పట్ల దేవుడు శ్రద్ధ తీసుకొని బ్రతుకనిస్తారని నిరీక్షణ విడువలేదు. నా బిడ్డలు పరిస్థితి తెలుసుకొని గట్టిగా ఏడుస్తున్నారు. నేనే వారికి ధైర్యం చెప్పాను మనమందరం కలిసి బర్డ్ పార్కుకు వెళ్దాం అని చెప్పాను. ఆపరేషన్ సమయం వచ్చింది బాగా ప్రేమించేవారు నా చుట్టు ఉన్నారు అద్భుతంగా చిన్న దోమ కుట్టినంత బాధ తప్ప గాయం బాధ తెలియకుండా దేవుడు నన్ను ఆదుకొని ఆదరించాడు. నా శ్రమను ఆశీర్వాదకరంగా మార్చాడు. మా సంఘమంతా అత్యాసక్తితో ఉపవాసం ఉండి ప్రార్థించారు. పిల్లలు, పాస్టరుగారు నా దగ్గర ఉన్నారు. 24 గంటలు ట్యూబ్ ద్వారా ఆక్సిజన్ తీసుకున్నాను. డాక్టర్లు నా ముందే ఉన్నారు. నేను ధైర్యంగా బాగున్నానని బయటనుండి బోర్డు తెప్పించి నా భర్త బిడ్డలకు ఐ.లవ్.యు అని వ్రాసాను. వారింకా భయంతో ఏడుస్తున్నారు. దేవుని స్తుతించాను.

**శ్రమ కొనసాగుట :** నా మెదడులో ట్యూమరు ఆపరేషన్ చేశారు గాని శరీరంలో మూడు రక్తపు గడ్డలున్నాయని అవి గుండెకు చేరితే ప్రమాదమన్నారు.

రక్త నాళాలు ఫిల్టర్ చేసి మందులు మార్చాలని డాక్టర్లు తెలిపారు. చిన్న ఆపరేషన్ అన్నారు కానీ భయం కల్గించింది. నా బాధ ఎవరితో చెప్పలేదు నేనే లోలోపల భరించాను. యెషయా 53 అధ్యాయం నా కళ్ళముందుంచారు మరలా సిటి స్కాన్ తీసారు. ఆయన గాయాల ద్వారా నాకు స్వస్థత దాచి ఉంచిన భావం నన్ను ఆదరించి ధైర్యపరచింది. ఆయన నాకై చేసిన త్యాగమునకు మించినది ఉన్నదా? నా కళ్ళనిండా నీరుంది ప్రార్థిస్తునే ఉన్నాను. ఆ తరువాత నన్ను పరీక్షించగా నాలో ఏ విధమైన బ్లడ్ క్లాట్ కనిపించలేదు. దేవుని హస్తం నాపై ఉందని నమ్మాను.

"మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవున వియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తు యేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను". రోమా 8:38

దేవుని ప్రేమ అంతటి ప్రభావం గలది. నన్ను ఆసుపత్రి నుండి ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేయగా ఆనందంగా ఇల్లు చేరాను. వెంటనే ఇల్లు చేరి నా భర్తకు పిల్లలకు ఇష్టమైన వంటలు చేసి పెట్టాను. నేను నమ్మిన దేవుడు నమ్మదగినవాడు, ఆశ్చర్యకరుడు. 2016 జూలై నుండి నేటి వరకు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నాను.

"యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు వారు పక్షిరాజువలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడిచిపోవుదురు". యెషయా 40:31

వాక్యంపై ఆధారపడి జీవిస్తే ఎన్నటికీ విజేతలమే.

అందరిని దేవుడు ఆదరించి దీవించును గాక. ఆమెన్

# 3. క్రైస్తవ స్నేహితుల సత్ప్రవర్తన, సువార్త బోధ నా జీవితాన్ని ప్రభావితం చేయగా నిజరక్షకుని కనుగొన్నాను

**మేరి శిరీష, ఏలూరు**

**"ఆలోచించుము, దేవుడు శక్తిమంతుడై ఘనత వహించిన వాడుఆయనను పోలిన బోధకుడెవడు? ఆయనకు మార్గము నియమించినవాడెవడు? నీవు దుర్మార్గపు పనులు చేయుచున్నావని ఆయనతో ఎవడు పలుక తెగించును?" - యోబు 36:22,23**



ప్రభువు పాదములకు నమస్కరించి కృతజ్ఞతలు తెలుపుచూ బ్యూలా మినిస్ట్రీ వారు నిర్వహించిన కూడికలో నేను సాక్ష్యము పంచుకునే ధన్యతకై ఆనందిస్తున్నాను. నా భర్త అక్కగారు ప్రేమతో ఆహ్వానించిన తీరుకై కృతజ్ఞతలు. హైందవ సాంప్రదాయాలను గౌరవించు కుటుంబంలో జన్మించాను. మాది మధ్య తరగతి కుటుంబం. బాల్యం నుండి నాలో వింత భావాలు కల్గి సత్యాన్వేషణలో కాలం గడిపే అలవాటుండేది. జీవితమంటే  పుట్టుట, పెరుగుట, ఏదో ఉద్యోగం చేసి బ్రతుకుట పెండ్లి చేసుకొనుట, పిల్లలు వారి పెంపకం, మరణముతో ముగింపు. ఇదేనా జీవితం అని ఆలోచించేదానిని.

అందరి జీవితాలు ఇంతేనా? మానవ జీవితం ఉన్నతమైనది, ఉత్కృష్టమైనది. కానీ పశు పక్షాదుల వలె జీవిస్తున్నామా? కాలేజి చదువుకై ఏలూరు క్రైస్తవ సంస్థ సెయింట్ థెరెస్సా కాలేజిలో చేరాను. నా సహ విద్యార్థినులంతా క్రీస్తు అనుచరులే. వారంటే నాకసలు ఇష్టం ఉండేది కాదు మా దేవుడే గొప్ప అని పొగడడం నాకసలు ఇష్టం ఉండేది కాదు. నేను మొదటి సంవత్సరంలో ఉండగా నా సీనియర్ అక్క నన్ను గమనించి సమీపించింది. ఏమి శిరీష నీవు అందరితో కలిసిమెలసి ఉండడం లేదు, అని ప్రశ్నించింది. నాలో చాలా ప్రశ్నలుండేవి. ఆమె కొన్ని ప్రశ్నలకు జవాబు చెప్పిన తరువాత నేను నమ్మిన క్రీస్తు బైబిలులో ఉన్న క్రీస్తు అన్ని సమయాలలో అన్ని సమస్యలకు జవాబు

అందించు సమర్థుడు అని తెలిపింది. బైబిలు చదువుకో అని హెచ్చరించింది. నాగదిలో రూమ్మేట్స్ బయటికి వెళ్ళారు, ఖాళీగా ఉన్న గదిలో ఒక మంచము మీద బైబిలు తీసుకొని తెరిచాను ఒక వాక్యం కనిపించింది

"అక్రమముగా నడుచుకొనువారికి బుద్ధిచెప్పుడి, ధైర్యము చెడినవారిని ధైర్యపరచుడి, బలహీనులకు ఊతనియ్యుడి, అందరియెడల దీర్ఘ శాంతము గలవారై యుండుడి". 1 థెస్స 5:14

**2. ఆధ్యాత్మిక ధ్యానం ఆరంభమగుట :** ఆ తరువాత ఒక సంవత్సరం వరకు బైబిలు ముట్టుకోలేదు. ఆ కాలేజిలో దైవ సేవకులను పిలిపించి పర్సనాలిటీ డెవలప్మెంట్ అంశం మీద విద్యార్థినులలో దైవాత్మక భావాలు చిగురింపచేసి ఉత్తమ ఆశయాలు కల్గి భావి జీవితంలో రాణించాలనే సదుద్దేశంతో రిట్రీటు జరుపుట పరిపాటి. జాగ్రత్తగా ఆలోచించండి దేవుడు సజీవుడు వాక్యం ద్వారా మాట్లాడుతారు కానీ పామును దైవంగా పూజిస్తారు ఇంట్లోకి వస్తే చంపేస్తారు, దేవుడు పశుపక్షాదుల రూపంలో ఉండరు. ఆ మాట విని హిందువుగా ఆవేశంలో అయ్యా పావురం క్రీస్తుపై వాలింది అంటారు అదేమి అన్నాను. కాథలిక్ బైబిలులో పావురం రూపంలో పరిశుద్ధాత్మ వచ్చిందని చెప్పారు. పరిశుద్ధాత్మ సౌమ్యంగా ఉంటుందనే గుర్తు మాత్రమేనని స్పష్టీకరించారు. నా పరిధిలో నవలలు, రచనలు చేసే అలవాటు ఉండేది. బైబిలులో "ఆత్మను ఆర్పకుడి" 1 థెస్స 5:19 అనే మాటను చదివి ఆగిపోయాను.

"సమస్తమును పరీక్షించి మేలైనదానిని చేపట్టుడి. ప్రతి విధమైన కీడుకు దూరంగా ఉండుడి". గతంలో చాలా పుస్తకాలు చదివాను. అర్థసహిత భగవద్గీత, వివేకానందుని 'ఆల్ వర్క్స్' అనే 10 పుస్తకములు జ్ఞానయోగం, కర్మయోగం భక్తి యోగము, అద్వైత సిద్ధాంతము, బ్రహ్మ జ్ఞానము ఈ భావాలన్ని జ్ఞాపకం వచ్చాయి.

మనలను మనమే మోసగించుకుంటున్నామా? మోసం, అబద్ధం, అసత్యం మనలో నిండుగా ఉన్నాయి. మాట మార్చే తత్వముంది. సణిగే తత్వం కూడ ఉంటుంది. కాని నరుని ఆత్మ దేవుడు పెట్టిన దీపము. మనస్సాక్షిని చంపుకోరాదు. ఇక నాకు వచ్చిన రచన చేయాలనిపించింది. ముత్తంగి

సెంటరులో పని చేసే జెర్రి ఫాదర్ మాకు రిట్రీటు నడిపిస్తూ మధ్యలో హల్లెలూయ స్తోత్రం అనేవారు. అందరితో చెప్పించేవారు. ఈ రకంగా చెప్పించడం ఒక రకమైన ఆధ్యాత్మిక శక్తి గా ఎంచగలరు. దానిని కుండలినీ శక్తి రాజయోగము అంటారు. అది ఉద్రేకపూరితమైనది. ఆ దైవజనుడు క్రీస్తు గురించి వివరించి మన పాపాలకై మరణించాడు. మన ప్రార్థనాలకించి జవాబిస్తాడు, మోక్షము ప్రసాదిస్తాడని చెప్పాడు. ఎన్నో యోగాలు మా హిందూ మతంలో ఉన్నాయని చెప్పాను. ఆయన వెంటనే అమ్మా శిరీష నీ కోసం భారంతో ప్రార్థిస్తున్నాను సరిగ్గా వచ్చే సంవత్సరం రిట్రీటుకు వచ్చునపుడు నిన్ను ప్రభువు దర్శించి తన బిడ్డగా మార్చగలరని నేను నమ్ముచున్నానని ప్రవచనాత్మకంగా తెలిపారు. రిట్రీటు తరువాత సెలవులిచ్చారు. అమ్మమ్మ గారి ఊరు వెళ్ళాను.

మా మామయ్య భక్తితో అయ్యప్ప మాల వేసుకున్నారు. గీతా మందిరములో భగవద్గీత చదివించి భక్తిని ప్రోత్సహిస్తారు. కొందరిని స్వంత ఖర్చులతో పుణ్యక్షేత్రాలకు తీసుకొని వెళ్ళేవారు. శ్రీశైలం యాత్ర సప్తాహము అంటారు. ఏడు రోజులు అఖండ దీపంతో భజన చేసి అక్కడికి వెళ్ళినవారు ఆ దీపం వదిలి రావాలి. యాత్రలో పాల్గొన్నవారంతా వృద్ధులే. నేను యుక్త వయసులో ఉన్నాను. నాకు దైవాన్వేషణలో కలవరంపోయి శాంతి రావాలని ఆశించి వెళ్ళాను. అది 1996వ సంవత్సరము ఆ గర్భగుడిలో ప్రవేశం లేదు శివలింగాన్ని ముట్టుకొని ప్రార్థించుటకు అనుమతినిస్తారు. నేను క్రైస్తవురాలిగా ఎన్నటికీ మారనని నిశ్చయించుకున్నాను. అక్కడ భైరవ విగ్రహముంటుంది. ఆ దారి క్లిష్టముగా ఉన్ననూ ఆసక్తితో వెళ్ళగా అక్కడున్న కొందరు యోగులు మాట్లాడారు. రాజయోగసాధన చేయదలిచాను. నీచు తినుట మానివేసాను. మా మామయ్య వలె అతని భార్య భక్తి చేసేది కాదు. నేనే ఆమెకు భక్తి దీపారాధన నేర్పించాను. ఆ యాత్ర ముగించాక తిరిగి హాస్టలుకు చేరాను. నా ఆధ్యాత్మిక అన్వేషణలో చాలా క్రమాలు నేర్చుకొని పాటించాను. ఇష్టదైవాన్ని ముందుంచుకొని ఉదయాన్నే 4 గంటలకు స్నానం చేసి సమాధి ముందు చేస్తారు. ఆ దేవుని గుణలక్షణాలు మనలోకి ఆవరిస్తాయని నమ్మకము. ఈ లోకాశలకతీతంగా ముక్తి పొందుకోవాలని కోరాను. నన్ను వెదకండి

కనుగొంటారు తట్టండి తీస్తాను అడగండి ఇస్తాను అని సిద్ధంగా ఉన్న ఆ ప్రభువు నన్ను గుర్తించారు. నా వయస్సులో ఉన్నవారు మంచి భర్త రావాలి, మంచి భవిష్యత్తు కావాలి అని ప్రార్థిస్తారు. కానీ నేను తీవ్రంగా భజనలు చేస్తూ చెప్పులు లేకుండా తిరిగితే పాపాలు పోవునని నడకతో, మంత్రోచ్చారణతో, నీటిలో గౌరిని ముంచి మంత్రాలు చదువుతూ 100 మెట్లు క్రిందికి దిగి నిర్మలమైన మనస్సాక్షితో శాంతి కావాలని పూజలుచేశాను. పూజల తరువాత నాలో ఏ మార్పు రాలేదు. అశాంతితో నిరాశతో దిగులుతో గడిపాను. ఆ స్థితిలో క్రైస్తవులు ఆరాధించి ధ్యానించే బైబిలు గ్రంథానికి ఎంత గొప్ప పేరు పెట్టుకున్నారు? పరిశుద్ధ గ్రంథంలో క్రీస్తుకు మంచి లక్షణాలున్నాయి. శాంత గుణం, క్షమించే గుణం, పాపమును సహించలేనివాడు అని విన్నాను గాని నేనే దేవుడనని అనవచ్చా? అందరి దేవుళ్ళలో ఒక దేవుడిని అని చెప్పవచ్చు కద అని తలంచాను. నా పితరులు ఆరాధించే దేవుళ్ళలో లోపాలున్నాయి. వెంటనే క్రీస్తు గుర్తుకు వచ్చారు. క్రీస్తు శిష్యులు ప్రభు రాత్రి భోజన సంస్కారంలో రొట్టె ద్రాక్షరసం తీసుకొని రొట్టె క్రీస్తు శరీరమని, ద్రాక్షరసం క్రీస్తు రక్తమునకు సంకేతమని చెప్పుట గమనించాను చాలా ఆలోచించాను. పరిశుద్ధత కలిగి పూజింపదగిన దేవుడు ఎవరు అని ఆలోచనలో నా ప్రక్కన ఉన్న బైబిలు చూచాను. నేను మా అక్క బాల్యంలో ప్రేమతో గడిపాము, అక్క విద్య ముగించక ముందే వివాహం చేసారు. అక్క డెలివరీ విషయంలో పాప పుట్టి చనిపోయింది నీవు బాధపడుతావని వెంటనే తెలుపలేదు అక్క క్షేమంగా ఉంది అన్నారు. ఈ ఆందోళనలో దు:ఖపడుట చూచి నా స్నేహితులు ఆదరించారు. మా స్నేహితులంతా 6 నుండి 7 గంటల వరకు చిన్న చాపెల్‌లో ప్రార్థించుకునేవారు. వారు లేని సమయంలో దగ్గర ఉన్న బైబిలు తెరిచాను క్రీస్తు చేసిన అద్భుతాలలో నలుగురు పక్షవాయువు గల వ్యక్తిని ఇంటి పెంకులు ఊడబెరికి క్రీస్తు కాళ్ళ వద్దకు చేర్చగా నీ పాపములు క్షమించబడినవి అని చెప్పారు. అది చదివి ఆశ్చర్యపడ్డాను. క్రీస్తుకు పాపాలు క్షమించే అధికారం ఉన్నదని నమ్మాను. నాతో మాట్లాడినట్లు భావించాను. ఆత్మకు శరీరానికి గొప్ప పోరాటముగా ఉండినది. శక్తిలేని వారిని నమ్ముట కంటే శక్తి కలిగిన వారిని నమ్మాలని ఆశించాను. కలవరమైన మనస్సుతో నా క్రైస్తవ స్నేహితులతో 6 గంటల సమయంలో చాపెల్‌లో అడుగు పెట్టాను ఎదురుగా క్రీస్తు బలియాగము

ఆయన సిలువలో వ్రేలాడుతూ కనిపించారు. ఆయన నిజమైన ఆహారము, నిత్య జీవమిస్తారని నమ్మాను గాని ఎన్నో సంశయాల వల్ల సమీపించలేక పోయాను. కాని వినయంతో తగ్గింపుతో తలవంచి దీనంగా పాపాలన్ని జ్ఞాపకము రాగా ఒప్పుకోలు ప్రార్ధన ద్వారా వింతైన రక్షణానందం లభించింది. చెప్పనశక్యమైన గొప్ప శాంతి నాలో నిలిచింది. నిర్మలమైన మనస్సుతో లేచాను. ఎందరో నన్ను చూచి ప్రశ్నించాలని ప్రయత్నించారు. నా శాంతిని ఎవరు తొలగించరాదనిపించింది. మాట్లాడలేదు హృదయం ఘోరమైన వ్యాధి గలది. దానిని గ్రహించువారెవరు? నా రక్షకుడే నన్ను గ్రహించి రక్షణ భాగ్యమిచ్చారు. హిందుత్వము వద్దు క్రైస్తవ్యము ముద్దు అని భావించి దేవుని స్తుతించాను.

**3. నిజమైన విశ్వాసిగా నా జీవితాన్ని ఆరంభించాను.** దయ్యాలుంటాయా అని ఆలోచించిన రాత్రి ఆ ఉనికి చూచి భయపడ్డాను. బైబిలు తెరచి చూడగా కీర్తనలు 91 ద్వారా గొప్ప ఆదరణ పొందాను. నాకు బొట్టు చాలా ఇష్టముగా ఉండేది. బొట్టు విగ్రహ సంబంధమైనది పెట్టుకోరాదని తెలిపారు. నాకు దేవుడు, రక్షణ, శాంతి ముందు ఈ బొట్టు ఎంత అని తీసివేశాను. ఆత్మీయంగా దేవుని ప్రేమలో ఎదుగు సమయంలో మరలా రిట్రీటు సమయం వచ్చేసింది. దైవజనుడు వచ్చారు. అమ్మా గత సంవత్సరం చెప్పిన మాట ప్రకారం దేవుడు నిన్ను తన బిడ్డగా మార్చారు కద అన్నారు. నా సాక్ష్యానుభవాన్ని నా స్నేహితులతో పంచుకొనగా వారంతా వ్యతిరేక భావంతో విరోధులయ్యారు. మనసు గాయపడింది, నేను వెనుకంజ వేస్తానన్న భయం కలిగింది. దేవా మంచి విశ్వాసంలో నిబ్బరమైన బుద్ధితో నీలో జీవించే ధన్యత దయచేయండి అని ప్రార్థించాను. వాక్యం ద్వారా మాట్లాడారు.

"నీకు క్రోధము పుట్టుచున్నది గనుక తిరస్కారము చేయుదువేమో జాగ్రత్త పడుము". యోబు 36:18. గొప్ప నెమ్మది కలిగింది. మరొక వాక్యం ఆదరణ కలిగించింది.

"దేవుడు ఆశ్చర్యముగా ఉరుము ధ్వని చేయును" మనము గ్రహింపలేని గొప్ప కార్యములకు ఎక్కువగా స్తుతించాలని నిర్ణయించుకున్నాను.

సృష్టిని గురించి గొప్ప సత్యాలు యోబు గ్రంథంలో చదివి ఆశ్చర్య పడ్డాను.

"మరుగుస్థానములోనుండి తుఫాను వచ్చును ఉత్తరదిక్కునుండి చలి

వచ్చును దేవుని ఊపిరివలన మంచు పుట్టును జలముల పైభాగమంతయు గట్టిపడును. మరియు ఆయన దట్టమైన మేఘమును జలముతో నింపును తన మెరుపుగల మేఘమును వ్యాపింపజేయును. ఆయన వలన నడిపింప బడినవై నరులకు నివాసయోగ్యమైన భూగోళము మీద మెరుపును మేఘములును సంచారము చేయును ఆయన వాటికి ఆజ్ఞాపించునది యావత్తును అవి నెరవేర్చును". యోబు 37:10-12

నా హృదయాలోచనలకు సరిపోయినది. అజ్ఞానంలో అటు ఇటు పరుగిడుతున్న స్థితిలో నుండి కాపాడ గల శక్తి గలది.

"మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు, ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు". ఎఫెసి 2:8, 9

"ఆ పట్టణమును దాని గుమ్మములను ప్రాకారమును కొలుచుటకై నాతో మాటలాడు వాని యొద్ద బంగారు కొలకర్ర యుండెను". ప్రక 21:15

పరలోకంలో బంగారు వీధులుంటాయి. మన విశ్వాస జీవితంలో నిరీక్షణ కలిగి ఉంటే నిత్య జీవం గడుపునపుడు పరలోకంలో బంగారు వీధులలో సంచరించే ధన్యత లభిస్తుంది. బంగారము కాళ్ళ మట్టితో సమానమని తలంచాను.

యెషయా 61:1-10 ధ్యానిస్తే దేవుని ఉనికి కెరూబులు, సెరాపుల మధ్య దూతలు స్తుతించుట ఆశ్చర్యం కలిగిస్తుంది.

యెష 11:1-2లో యెష్షయి మొద్దునుండి చిగురు పుట్టును అనే మాట నేను మొద్దుగా ఉండగా నాలో నూతన జీవితమనే చిగురు పవిత్రంగా పుట్టిందని తలంచాను.

4. బాప్తిస్మ అనుభవం విశ్వాస యాత్ర : మా హాస్టలులో శాంతి అనే అమ్మాయి సంఘానికి నన్ను పరిచయం చేసింది. ఆమె గొప్ప విశ్వాసి 9 మందిని బాప్తిస్మమునకు సిద్ధపరిచింది. నేను ఆమెతో చర్చికి వెళ్ళాను. పాస్టరు గారికి వారి సతీమణికి నన్ను పరిచయం చేసింది. బాప్తిస్మమునకు నేను సిద్ధమే అని తెలిపాను. ఈస్టరు రోజు నిర్ణయించి నన్ను ప్రశ్నలు వేసి వాక్యం ద్వారా బలపరచి బాప్తిస్మమిచ్చారు. ప్రభువు ప్రేరణ ద్వారా నన్ను చూచిన

వెంటనే పాస్టరమ్మ మనసులో వింత ఆనందం కలిగిందంట. ఈ అమ్మాయి నాకు పెద్ద కోడలగునని ప్రభువు సూటిగా తెలిపారట. ప్రభువు ఆత్మలో ఏకత్వం అనగా ఇదేనా అని తరువాత ఆశ్చర్య పడ్డాను. పాస్టరు గారు భార్యతో సంప్రదించలేదు గాని బాప్తిస్మం ఇచ్చు సమయంలో ఈమె నాకు ప్రియమైన కోడలు కాగలదని తలంచారట ఆ తరువాత నాకు వివరించారు. నేను కాలేజి ముగించుకొని అందరికి అడ్రస్ ఇచ్చి వెళ్ళిపోయాను. ఇల్లు చేరగానే నన్ను చూచి అమ్మ అవాక్కయ్యారు నేను గతంలో అమ్మకు చెప్పిన అబద్ధాలను ఒప్పుకొని క్షమాపణ కోరాను. అయిందేదో అయింది ఇక బొట్టు పెట్టుకోవాలి అని నిర్బంధించింది. నీ భక్తి నీ మనసులో పెట్టుకొని వివాహానికి సిద్ధం కావాలి అని మా తల్లి వివరించింది. నీ పెళ్ళి తరువాత నీ భర్తకు ఇష్టమైతే నీ భక్తి చేసుకో అని వివరించింది. నాకు కనీసం రెండు రోజులు కావాలి అని అడిగాను. ఆ వారంలో పాదిరమ్మగారు నాకు అమ్మకు ఎదురయ్యారు. మా అమ్మాయి మీ మతంలో చేరారండి అని చెప్పగా ఆమెనాతో విశ్వాసి అయిన భర్త కొరకు ప్రార్థించడమని చెప్పింది. ఆమె సలహా విని ఇంటికి వచ్చి మోకరించి ప్రార్థన చేశాను. ప్రతి సమస్యలో దేవుడు నాతో మాట్లాడుటకు ఆరంభించారు.

యెహోవా వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను ఈస్థల మందు నీకు కుమారులైనను కుమార్తెలైనను పుట్టకుండునట్లు నీవు వివాహము చేసికొన కూడదు. యిర్మీయా 16:1

ఈ వివాహము దేవుని చిత్తంలో లేదని గ్రహించాను. నా తల్లికి చాలా కలవరం కలిగింది. రక్తపోటు పెరిగింది. నాపై అలిగింది. ఎప్పుడు వారి అమ్మగారి ఇంటికి వెళ్ళనిది ఇపుడు అలిగి కోపంతో ఇల్లు వదలి వెళ్ళిపోయింది.

1 నెల రోజుల వరకు రాలేదు. నా స్నేహితులు యం.యస్సి కొరకు ప్రయత్ని స్తున్నారు. ఆ రోజుల్లో మా పిన్ని ఇంట్లో సత్యనారాయణ వ్రతం ఏర్పాటు చేసి అమ్మ నన్ను నగలు వేసుకొని బొట్టు పెట్టుకొని రమ్మన్నది. ఆవిధంగా రాకుంటే ఇంటికి రాను మిమ్ములను శాశ్వతంగా దూరం చేసుకోగలనని బెదిరించింది. భయంతో నేను వెళ్ళాను. మామామయ్యతో పాటు వేడుకకు వచ్చినవారు అందరు కోపపడ్డారు. గతంలో నాకు దీపారాధన నేర్పించింది అని పిన్ని చెప్పింది. క్రైస్తవ మతం నుండి ముస్లిం మతంకు

మారతావా? అని ప్రశ్నించింది. నాకు ఇష్టం లేకపోయినా నగలు పెట్టి, బొట్టు పెట్టి పూజ పదార్థాలు తినిపించింది నేను క్రీస్తునే నమ్ముతాను చనిపోయే వరకు వదలను అని ధైర్యంగా చెప్పాను. ప్రభువు వాక్శక్తిని ఇచ్చి సమయోచిత సహాయం చేస్తారని ఆ క్షణం గ్రహించాను. నేను తీసుకున్న విగ్రహారాధన పదార్థాలను బట్టి వెంటనే జ్వరం వచ్చింది.

నా బంధువులే నగలు పెట్టారు నా పరిస్థితి చూచి వారే తీసివేశారు. నీవు అంటరానివారితో కలిసిపోయావు నీ ప్లేటు, గ్లాసు, పడక వేరుగా ఉంచుకో అని అమ్మ వారించింది. నాతో ప్రేమగా ఉండేది ఇంతగా నన్ను తృణీకరించుట సహించలేకపోయాను. తిరిగి విగ్రహారాధన చేయలేను, ఇక నిర్ణయము ఇల్లు వదిలిపెట్టాలని అనుకున్నాను గనుక చర్చిలో పరిచర్య చేస్తే నాకు భోజనం పెట్టే స్థితి కలిగించుకోగలనని నమ్మి ప్రార్థించాను.

**ముగింపు**: ప్రభువు యందు నా హృదయం స్థిరమైనది గనుక అవసరాలన్ని ప్రభువు సిద్ధపరిచారు. ఆ రోజు పాదిరమ్మగారు కోడలుగా నన్ను తెలియపర్చారు గనుక నేను శ్రమలో ఉన్నట్లు ప్రేరణ కల్గి నా దగ్గరకు వచ్చేశారు సౌలు పౌలుగా మారినపుడు అననీయను దేవుడే సిద్ధపరచి ఆత్మీయంగా బలపరిచాడు. అననీయతో సౌలు గురించి చెప్పాడు. కాలేజి వదిలినపుడు ఇచ్చిన అడ్రస్ కనుగొని ఇంటికి వచ్చారు. నన్ను అలింగనం చేసుకున్నారు చాలా ఏడ్చాను. నీవు ఇల్లు విడిచి వెళ్ళరాదు దేవునికే అవమానం అని ధైర్యం చెప్పింది. మా అమ్మ ఆమెకు మర్యాదలు చేసింది. మాకు దగ్గర ఉన్న సంఘంలో చౌదరీ కుటుంబంవారు దేవుని నమ్ముకున్నారు. చాలా ధైర్యం కలిగింది. యం.సి.ఎ లో చేరాలంటే 50 వేలు కట్టాలన్నారు. నేను చదివిన కాలేజిలో తెలిసిన సిస్టరు గారు 20 వేలకు సీటు ఇప్పించారు. అది దేవుని ప్రేమించుటను బట్టి జరిగింది. నాకు ఆత్మీయ సహవాసం అవసరమని ప్రభువు చూపారు. హృదయాలు మండే వ్యక్తుల మధ్య ఉండి ప్రార్థించాలని నేర్పించారు.

నా కొరకు చదువు, కులం, ఆస్తులు ఏది ఆశించలేదు అందం కూడ కోరుకోలేదు. విశ్వాసిని కోరితే పరలోకం చేరగలమని నమ్మాను. నా చదువు పూర్తయింది. పాస్టరు గారి పెద్ద అబ్బాయితో నా వివాహం జరిగింది. సంపూర్ణంగా సువార్తకు అప్పగించుకున్నాను. క్రీస్తు పట్ల ప్రేమ విధేయతతో

పరిశుద్ధంగా జీవించుట నేర్పారు. మా తల్లి మా అత్త మామల వలన మార్పు చెందింది. మా నాన్న చాలా వ్యతిరేకత చూపారు. నాకు దర్శనంలో మా మామ గారికి బాప్తిస్మమిచ్చినట్టు చూపారు. నాన్న కూడ మారుమనస్సు బాప్తిస్మం పొందు కృపను ఇచ్చారు.

ఒక హిందువుగా జీవించిన నన్ను వెదకి రక్షించి సేవకు పిలిచి ఆత్మల జాలరిగా చేసిన నారక్షకుడు స్తుతి పాత్రుడు. దేవునికే మహిమ కలుగును గాక. ఆమెన్.

# 4. నేనెరిగిన క్రీస్తు సజీవుడని నమ్మి రక్షణ పొంది ఆత్మల జాలరిగా నిలబెట్టిన క్రీస్తుకు మహిమ కలుగును గాక

**శ్రీ వేణుగోపాల్ రెడ్డి గారు, హైదరాబాదు**

**"సంతుష్టిసహితమైన దైవభక్తి గొప్ప లాభదాయకమై యున్నది."**

**- 1తిమోతి 6:6**




**పరిచయం:** మనలను రక్షించి ప్రేమించిన క్రీస్తుకు సదా మహిమ కలుగును గాక. చదువరులకు వందనాలు. ప్రతి మనిషి జీవితంలో ఆశ్చర్యకరమైన అద్భుతమైన విషయాలు సంభవిస్తుంటాయి. క్రీస్తు విలువైన రక్తం చిందించి సిలువలో చూపిన ప్రేమ త్యాగం ద్వారా నాకందించిన రక్షణ భాగ్యమును బట్టి ఆ రోజు మరుపు రాని మనోజ్ఞమైన దినంగా భావించి స్తుతిస్తున్నాను. ప్రతి వ్యక్తిని గర్భంలో పిండముగా ఉన్నపుడే ఎరిగియున్నాడు.

**వాగ్దానములు ఇచ్చి నెరవేర్చు దేవుడని నమ్మాను. యిర్మియా 1:5**

**పుట్టుక బాల్యము :** కర్నూలు జిల్లా నంద్యాల సమీపాన మద్దూరు గ్రామంలో 1951వ సంవత్సరము ఏప్రిల్ 12వ తేదిన శ్రీ కొండా రెడ్డి, ఈశ్వరమ్మలకు జన్మించాను. మా నాన్నగారు రాజకీయాల పట్ల ఇష్టతతో ఉండేవారు. సమాజంలో గౌరవంగా ఉండేవారు.

**నీ బాల్య దినములందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము. ప్రసంగి 12:2**

నేను వాక్య విలువను గ్రహించకపూర్వము చాలా అల్లరిగా జీవించాను. బూతులు తిట్టేవాడిని, ఎదిరించేవాడిని గొడవలుపెట్టుకునేవాడిని, నా కంటే అధికులుగా ఎవరు ఉంటారో వారిని హింసించేవాడిని. పెద్దలు గద్దించగా నేను పెద్దయ్యాక భక్తిగా వివేకానందునివలె మారిపోతాను అని చెప్పేవాడిని. మామయ్య గారి ఊరు కానాలలో 6వ తరగతి చేరాను. తరువాత మా ఊరు మద్దూరు వచ్చి చదువు పూర్తి చేశాను.

నేను హైస్కూలులో ఉండగా ఒక క్రైస్తవ ఉపాధ్యాయునితో పరిచయం కలిగింది. ఆయన సంగీత ప్రావీణ్యము గలవాడు. నాకు పాటలంటే ఇష్టంగా ఉండేది. ఇద్దరము సంగీత సాధనలో కాలం గడిపేవారము. ఆయన ఆరాధించే క్రైస్తవ మందిరానికి రమ్మని ఆహ్వానించేవారు. ఆరాధనలో చాలా పాటలు పాడేవారు. చాలా శ్రావ్యంగా పాడిన పాటలు ఇష్టపడేవాడిని.

బాల్యంలో కొంచెం క్రీస్తు గురించి తెలుసుకున్నాను గాని నమ్మలేదు. క్రీస్తు కేవలం క్రైస్తవులకే పరిమితమైన దేవుడని తలంచేవాడిని. నాకు ముక్కోటి దేవతలు ఉన్నారు కద! క్రీస్తు పట్ల సరైన అవగాహన లేదు.

1తిమోతి 6:6 ప్రకారం దైవభక్తి ఒక్కటే సంతృప్తి కలిగించేది. ఈ వాక్యం విలువ ఆ రోజుల్లో అర్థం కాలేదు గాని గొప్ప సత్యము గలదని తరువాత తెలిసింది. హిందూ గ్రంథాలన్ని చాలా శ్రద్ధగా చదివేవాడిని. మా నాన్న గారు వేద పండితులు గనుక దాని అర్థం చెప్పేవారు. అన్నింటి సారాంశము నేను గ్రహించాను. అర్జునుడి పాత్ర నాకిష్టము. నాకు చదువు బాగా రావాలనియు ఉగాది పూజలు బాగా చేసేవారము. రాయిరప్ప సర్పాలను పూజించేవారము. సమస్త విషయాల్లో వ్యర్థంగా పూజలు చేసాము.

“పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయవస్తువులచేత మీరు విమోచింపబడలేదుగాని అమూల్యమైన రక్తముచేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తముచేత, విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా”. 1పేతురు 1:18

నా బాల్యంలో అందరు ఆచరించే మూఢ సిద్ధాంతాలు ద్వేషించేవాడిని. ఈ ఆచారాలు మనుషులు కల్పించినవని నమ్మేవాడిని. బాల్యంలో నాకు తీవ్రంగా జ్వరం వచ్చి బాధపడ్డాను. నా తల్లి అన్ని దేవతలకు పూజలు చేసింది. సమీపంలో ఉన్న మహానంది దర్శించాలని మ్రొక్కుబడి చేసుకున్నది. కార్తిక మాసంలో గర్భ గుడిలో నగ్నంగా నేను పూజించాలని మా తల్లి నాకు బదులుగా మొక్కుకున్నది నాకు ఇష్టం లేకపోయినా మా తల్లి కొరకు ఆపని చేశాను. మంత్రాలకు చింతకాయలు రాలవని తలంచేవాడిని.

“యెహోవా యందు భయభక్తులు గలిగి యుండుటయే జ్ఞానమునకు మూలము పరిశుద్ధ దేవునిగూర్చిన తెలివియే వివేచనకు ఆధారము. సామె

9:10

ఆ రోజుల్లో నేను ప్రత్యేక విద్యాభ్యాసం కొరకు మా సమీప బంధువు కందుల ఓబుల్ రెడ్డి గారు అగ్రి కల్చరల్ బి.యస్సి చదువుటకు సీటు ఇప్పించగలనని వాగ్ధానం చేసారు. అయితే ఆ సీటు పొందుటకు కాస్త ఆలస్యమయింది. వెంకటేశ్వర స్వామిని వేడుకున్నాను. ఆ మొక్కు తీర్చాను. తిరుపతి దర్శించిన అనుభవంలో చాలా దూరం ప్రయాణం చేసి గొప్ప దేవుని దర్శించానన్న ఆనందం కన్నా ఆశాభంగం కల్గింది. ఆ దేవుని గురించి అనేక కథలు విన్నాను గాని స్వయంగా చూచాను. అందరు దోపిడి చేసేవారుగా ఉన్నారు. దర్శించే యాత్రికులకు మాయ మాటలు చెప్పి యాత్రికులు లంచాలతో దర్శనం పొందుట నాకు నచ్చేది కాదు. మధ్యలో దళారులు ఎక్కువయ్యారు. స్నానమునకు తలనీలాలు ఇచ్చు సమయంలో, ఫలహారాల దగ్గర పరిస్థితులు సవ్యంగా లేవు. దేశ నలుమూలల నుండి గొప్ప దేవుడని దర్శనమునకు వచ్చినందుకు చాలా నిరాశ కలుగుట చూచాను. నాకు కూడ అట్టి అనుభవం కలిగింది. దేవుని పరిశుద్ధ స్థలంలో ఆధ్యాత్మిక ఆత్మీయత దైవత్వం ఏది కానరాలేదు. తరువాత 5 సార్లు దర్శించాను. అన్నిసార్లు నిరాశే మిగిలింది.

తిరుమల అనగా పవిత్రమైన కొండ అని అర్థం కాని వాతావరణం సంతృప్తికరంగా కనిపించలేదు.

**యవ్వన జీవితానుభవాలు :** "యవ్వనుడా, నీ యవనమందు సంతోషపడుము, నీ యవన కాలమందు నీ హృదయము సంతుష్టిగా ఉండనిమ్ము, నీ కోరికచొప్పునను నీ దృష్టియొక్క యిష్టము చొప్పునను ప్రవర్తింపుము, అయితే వీటన్నిటినిబట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపకముంచుకొనుము". ప్రసంగి 11:9

నాకు తెలిసిన సత్యం ఏదనగా "నేడే సంతోషించు మనసారా" ఈ ఆలోచనలతో నా యవ్వనాన్ని విచ్చల విడిగా గడిపాను. పైకి మంచి వాడిలా ప్రవర్తిస్తూ వేషధారణంగా జీవిస్తూ కనీసము 4 సంవత్సరాలుగా గమ్యం లేని వ్యర్థ జీవితం గడిపాను. తరువాత తిరుపతిలో జీవితానికి స్వస్తి పలికి చివరన పల్లెల్లో ఉద్యోగంలో చేరాను.

అపో. కార్యములలో తెలియబడని దేవునికి అని వ్రాయబడినట్లు ఏదో

గుడికి వెళ్ళి ప్రార్థనలు పూజలు చేసాను. అపొ 17:3 నేను మీకు ప్రచురము చేయు యేసు క్రీస్తు దేవుడని చెప్పుటకు విశ్వాసం కావాలి. నేను అగ్రికల్చరల్ బి.యస్సి. చదివే రోజుల్లో విజ్ఞాన యాత్రకు దక్షిణ భారత దేశమంతా తిరిగి చూచాను. మహానంది మొదలు సింహాచలం వరకు ప్రాంతాలన్ని దర్శించాను. అన్నమలై మొదలు కన్యాకుమారి వరకు ప్రాముఖ్యమైన పుణ్య క్షేత్రాలు దర్శించాను.

యం.యస్సి కోర్సు ఉత్తర భారత దేశంలో చదివే రోజుల్లో అలహాబాద్ త్రివేణి సంగమం మూడు నదుల కలయిక ప్రాంతాన్ని దర్శించాను. శరీర శుద్ధి లభించింది గాని ఆత్మ శుద్ధి లభించలేదు. చివరకు నిరాశ మిగిలింది. విద్యాభ్యాసం పూర్తి అయిన తరువాత నాకు వివాహం చేయాలని నిర్ణయించారు.

**వివాహము క్రీస్తుతో పరిచయం :** వివాహము అన్ని విషయములలో ఘనమైనది. వివాహాలు దేవుడే నిర్ణయిస్తాడని చాలా మంది నమ్మకము. నంద్యాల సమీపంలో చిన్ని భోగి రెడ్డి గారి నాలుగవ అమ్మాయి విశ్వేశ్వరిని మహానంది దేవాలయంలో ఫిబ్రవరి 28వ తేదిన వివాహమాడాను. ఉద్యోగ రీత్యా నంద్యాల బదిలీ అయ్యాను.

ఆ రోజుల్లో చాలా పూజలు చేసి విసుగెత్తి కమ్యూనిస్టు సిద్ధాంతాలకు లోనయ్యాను. తోటి వారికి సేవ చేయుటలో తృప్తి ఉంటుందని నమ్మాను.

మానవ సేవయే మాధవ సేవగా గుర్తించాను. దైవ దర్శనమని చెప్పుకుంటూ దోపిడి చేసే ప్రాంతాల కన్నా ఈ సిద్ధాంతాలు మెరుగని నమ్మాను. బైబిలు వాక్యం అర్థం తరువాత గ్రహించాను.

“తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్టుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను. మరియు ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను ఎవరిని పిలిచెనో వారిని నీతిమంతులుగా తీర్చెను, ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమ పరచెను”. రోమా 8:29-30

1977వ సంవత్సరంలో వ్యవసాయ శాఖాధికారిగా పని చేయు సమయంలో సుబ్బరాయుడనే వ్యక్తి మాతో పని చేసేవారు. ఆయన హిందువుగా ఉండి క్రీస్తును నమ్మి అకుల అని పేరు మార్చుకున్నాడు. అకుల ప్రిస్కిల్ల బైబిలులో

ఉంది. అకుల అనే వ్యక్తి మంచి విశ్వాసి. క్రీస్తు విశ్వాసి మౌనంగా ఉండలేడు. క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా సువార్త ప్రకటిస్తూ ఆత్మల జాలరిగా ఉండుటకు ప్రయాస పడుతూ క్రీస్తులో ఆనందిస్తాడు. విరామ సమయంలో సువార్త బోధించేవాడు. నాకు విసుగ్గా ఉండేది నేను హిందువుల దేవుళ్ళతో అలసిపోయాను నీ దేవుడు యేసు వివరాలు నాకెందుకయ్యా అని నిరాకరించాను. దానికి అకుల నాకు మంచి జవాబిచ్చాడు. అయ్యా లోకంలో అందరు చెడిపోయి పాపం చేసినవారే జాతి మత కుల బేధం లేదు. పాపం చేసి దేవుడి అనుగ్రహం పోగొట్టుకున్నవారు. ఒక వ్యక్తిని మీకు పరిచయం చేస్తాను. ఆయనను ప్రయత్నించి చూడండి, మీకు మంచి ఫలితం లభిస్తుంది. నేను కూడ మీ నమ్మకంలో వస్తానని సవాలు చేసేంత నమ్మకము అకులలో ఉండుట చూచాను. గతంలో ఎన్నో మత గ్రంథాలు చదివిన అనుభవం ఉన్న నేను అకుల చెప్పిన వ్యక్తి యేసు క్రీస్తు గనుక బైబిలులో ఆయన విషయాలు ఉంటాయి గనుక బైబిలు చదివి పరిశోధించాలని నిర్ణయించుకున్నాను. బైబిలులో విషయాలు తెలుసుకొనుటలో తప్పేమిటి అని తలంచి అది కావాలంటే బేతేలు మందిరంలో పాస్టర్ల వద్ద ఉంటుందని తెలిసి మందిరానికి ఇద్దరము వెళ్ళాము

ఆ మందిర ఆవరణమంతా ఎంతో ప్రశాంతంగా ఉంది. తెల్లని గోడలపై వాక్యాలు వ్రాయబడియున్నాయి. వాక్యాలు చదువుతుండగా దేవుడు నాతో మాట్లాడిన అనుభూతిని పొందాను. కారణమేమనగా ఆ వాక్యాలలో జీవం ఉట్టి పడింది. ఆ మందిరములో విశ్వాసులంతా అతి వినయంగా మోకాళ్ళపై మోకరించారు. శ్రావ్యంగా అర్థవంతమైన పాటలు పాడారు. ఆరాధించారు, పాస్టరు గారు దైవధ్యానం బోధించారు.

నేను ఎన్నో పుణ్య క్షేత్రాలు దర్శించాను, స్వయంగా సత్యాన్వేషణలో వేద గ్రంథ పఠనములో చాలా సమయం వెచ్చించాను. కాని ఇక్కడ ఎంతో నెమ్మది ప్రశాంతత నాకు లభించింది. పరిశుద్ధ వాతావరణం పవిత్రత స్పష్టంగా కనిపించింది. మా దేవాలయంలో గంట కొట్టి లెంపలేసుకొని కర్పూరం వెలిగించుట, కొబ్బరి కాయలు కొట్టుట పరిపాటి. క్రైస్తవ మందిరంలో ఉన్న

విశ్వాసులంతా ఆప్యాయంగా పలుకరించారు. వారంతా నేను బాగా సుపరిచితునిగా భావించి కరచాలనము చేస్తూ ప్రేమ కనబర్చుట ఆశ్చర్యం కలిగించింది. ఆ తరువాత క్రమంగా మందిరములో ఆరాధనలలో పాల్గొన్నాను 1977వ సం॥ యాజక వంశంలో నుండి క్రైస్తవునిగా మారిన వ్యక్తి రమణ రావు గారు డిసెంబరులో నంద్యాల విచ్చేశారు. అకుల పేరు గల స్నేహితుడు ఆయనను నాకు పరిచయం చేయాలని చాలా కోరాడు.

లూకా 18:35 వాక్య భాగంలో ఎరికో మార్గమున వెళ్ళి క్రీస్తును గురించి గ్రుడ్డివాడు "దావీదు కుమారుడా నన్ను కరుణించుమని" కేకలు వేసాడు. యేసు అతని ఆక్రందన విని ఆగిపోయాడు. అతనిని యేసు ప్రభువు ప్రేమతో పలుకరించి నేను నీకు ఏమి చేయగోరుతున్నావు అని అడిగారు. నేను పుట్టు గ్రుడ్డివాడిని కరుణించు ప్రభువా అని అడిగాడు.

యేసు అతని విశ్వాసాన్ని గుర్తించి నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచును గాక అని చెప్పిన వెంటనే దృష్టి పొందాడు.

ఆ ప్రసంగీకుడు అద్భుతము వివరించి మనం కూడ గ్రుడ్డివారమే ఎందుకనగా సృష్టికర్తను వదలి సృష్టిని పూజిస్తున్నాము. మన మనో నేత్రాలు వెలిగించి సత్యమును తెలుసుకొను కృపనీయమని ఆ క్రీస్తును ప్రార్థించాలని బోధించారు. ఆ తరువాత నేను ఇంటికి వెళ్ళిన వెంటనే నా హృదయంలో ఘర్షణ ఆరంభమయింది. నేను చదివిన హిందూ గ్రంథాలు జ్ఞాపకం వచ్చాయి. పాపులను రక్షించడానికి క్రీస్తు లోకమునకు వచ్చారు. నీతిమంతుల కొరకు రాలేదు. యోహాను చక్కగా తెలిపారు. క్రీస్తు పాపములను మోసుకొని పోవు దేవుని గొఱ్ఱెపిల్ల క్రీస్తు ప్రేమను వివరించే వాక్యాలు యోహాను వ్రాసారు.

**దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. యోహాను 3:16**

పాపంలోనే తల్లి గర్భం ధరించింది. పాపిని కరుణించుమని అర్థిస్తే రక్షణనిస్తారని గ్రహించాను. జన్మ పాపము, కర్మ పాపము, పాపమునకు జీతము మరణమే అని బైబిలు చెప్తుంది. పాపాన్ని క్షమించువారెవరు? పాపం నుండి తప్పించు వారెవరు? పిరికివారు, నరహంతకులు అగ్ని గుండములో

పడవేయ బడతారు. నరకములో పురుగు చావదు అగ్ని ఆరదు. పాపిని మరొక పాపి రక్షించలేడు. ఒక గ్రుడ్డివాడు మరొక గ్రుడ్డివానికి దారి చూపలేడు. పాపిని రక్షించాలంటే పాప రహితుడు కావాలి. ఎవరు తప్పుపట్టలేని త్రికరణ శుద్ధిగా క్రీస్తు జీవించాడు. యూదా ఇస్కరియోతు క్రీస్తు నిరపరాధి అని ఒప్పుకున్నాడు.

గవర్నరు ఏ దోషం లేనివాడని అన్నాడు. అతని భార్య నీతిమంతుని జోలికి పోరాదన్నది. శతాధిపతి నిజముగా దేవుని కుమారుడు అన్నాడు. క్రమంగా క్రీస్తు ఔన్నత్యాన్ని గుర్తించి ఆయనను నమ్ముటకు ఆరంభించి క్రమంగా మందిరానికి వెళ్తూ ఆత్మీయంగా ఎదుగుటకారంభించాను. ఆ రోజుల్లో భక్తసింగు గారు నంద్యాల వచ్చారు. ఆయన గొప్ప సువార్త సాక్ష్యం విని చాలా ప్రభావితుడనయ్యాను. క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాను. క్రీస్తు గురించి అనేక సత్యాలు వివరంగా తెలుసుకొని వాక్యాన్ని ధ్యానిస్తూ పరలోక ధ్యానంలో వివరాలన్ని స్పష్టంగా గ్రహించాను. పాప ఫలితము నరకమని తెలుసుకున్నాను.

పేతురు “మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు” అన్నాడు. అపొ 2:38

ప్రతి వ్యక్తి పాపాల కొరకు పశ్చాత్తాప పడాలి. క్రీస్తు పాపాల కొరకు చనిపోయి తిరిగి లేచాడని నమ్మాలి. క్రీస్తు రక్తం ద్వారా పాపాలు ప్రక్షాళన చెందాయని నమ్మాను. క్రొత్తగా బైబిలు కొనుకున్నాను. నంద్యాల బేతేలు మందిరములో సభ్యుడనయ్యాను. ఒకసారి మెలాంటిన్ గారు వచ్చి వాక్యం అందించగా ఆత్మీయంగా బలపడ్డాను. 1978 డిసెంబర్‌లో హైదరాబాదు వెళ్ళాను తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామమంలో నీటి బాప్తిస్మం తీసుకున్నాను. ప్రభువు ప్రేమలో నిలిచి పోయాను. బాప్తిస్మ అనుభవంలో దేవుడిచ్చిన వాగ్ధానమును బట్టి క్రొత్త ఆశీర్వాదాలనిచ్చారు.

నా నిమిత్తము నా నిమిత్తమే ఆలాగు చేసెదను నా నామము అపవిత్రపరచ బడనేల? నా మహిమను మరి ఎవరికిని నేనిచ్చువాడను కాను. యెషయా 48:11

1978లో కొత్త ఉద్యోగం ఇచ్చి ఆనందమిచ్చారు. అనంతపూర్ జిల్లాలో కదిరి అనే ఊరులో స్టేట్ బ్యాంక్ ఆఫీసరుగా ప్రభువు ఉన్నత ఉద్యోగం ఇచ్చారు. నేను నమ్మినందున నా ఇంటివారు దేవుని సేవించగలరని నా భార్య బిడ్డలను రక్షణలోకి నడిపాను. నేనును నా ఇంటివారును యెహోవాను సెవించెదము అన్న వాగ్దానము నెరవేర్చారు. నా రక్షణ తరువాత 9 సం॥లకు నా భార్య బిడ్డలు రక్షణ పొంది గొప్ప విశ్వాసులుగా ఉన్నారు.

నా కుమారుడికి ఉద్యోగం అమెరికాలో స్థిరపరిచారు. నేను కూడ అమెరికా పర్యటించి సువార్త బోధించే ధన్యత ఇచ్చారు. టి.వి. పరిచర్యలో ప్రభువు ప్రవేశం కల్పించారు. రాజ్య వార్త ప్రకటించు కృపనిచ్చారు. 2008లో శుభవార్తలో బోధ చేసాను. 2010లో ఆరాధనలో సువార్త ప్రకటించి దేవుని మహిమ పర్చాను. నూనె పల్లెలో ఆఫీసరు గా కొంత కాలము పని చేసాను. నా బిడ్డల వివాహాలు విశ్వాసుల బిడ్డలతో జరిగించాను. అమ్మాయి అల్లుడు హైదరాబాదులో ఉండగా వారిని దర్శించుటకు వెళ్ళి ఆరాధనలో పాల్గొన్నాను. శరీర బలహీనతను బట్టి అపొల్లోలో మెడికల్ పరీక్షలు చేయించుకున్నాను.

**అకస్మాత్తుగా అస్వస్థత సంభవించుట:** ఆ రోజుల్లో అనుకోని రీతిగా పక్షవాతము సంబవించగా శరీరములో ఒక భాగము నిర్జీవమై పోయింది. ఇంటికి రాగానే బ్యాధి చాలా విషమించింది. లాల జలము మింగలేని స్థితికి చేరాను. మందులన్నీ ఆహారము ట్యూబు ద్వారా అందించేవారు. ఊపిరితిత్తులలో వ్యాధి చేరి న్యూమోనియా వ్యాధి వచ్చింది. కేర్ ఆసుపత్రిలో చేరాను. 14 రోజులు కోమాలో ఉండిపోయి జీవచ్ఛవముగా నిలిచాను. నూనెపల్లెలో నా ఉద్యోగము వెరొక ఆఫిసరుకు ఇచ్చారు. 4 నెలలుగా ట్రీటుమెంటులోనే ఉన్నాను. నేను మౌనంగా మూల్గులతో హన్నావలె మొఱపెట్టాను. దయ గల దేవుడు నన్ను హిజ్కియా వలె బ్రతికించాడు. 2011వ సంవత్సరము వరకు ఆరోగ్యం పొంది నా ఉద్యోగము నిర్విరామంగా కొనసాగించే గొప్ప ధన్యతనిచ్చారు. నా ఆరోగ్య సమయంలో అనేక పరిశుద్ధులు విశ్వాసులు ప్రార్థించారు. చనిపోయిన స్థితిలో కోమాలో ఉన్న సమయంలో బలహీనంగా ఉన్న స్థితిలో నా భార్య ఓర్పుతో పరిచర్య చేసి కన్నీటితో దేవుని ప్రార్థించింది. ఒకని ప్రాణమిచ్చుటకు తీసివేయుటకు దేవునికి

అధికారం కలదని నాకు బైబిలు గ్రహింపు కలదు గనుక నా జీవితాన్ని పూర్తిగా దేవుని చేతికప్పగించాను.

కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని వెదకండి అపుడు అవన్నియు మీకు అనుగ్రహించబడును. ఆయన నమ్మదగినవాడు రాజ్యమును వెదకుట నేర్పాడు అవసరాలన్నీ తీర్చాడు.

యోహాను 11వ అధ్యాయంలో లాజరును బ్రతికించిన అద్భుతము నా పట్ల జరిగించారని నా నమ్మకము నేడు సజీవుడనై నేను వెళ్ళిన శ్రమల మార్గంలో అద్భుతంగా మాట్లాడిన దేవుని కృప గూర్చి ఎంతో ఆసక్తితో సాక్ష్యమిస్తూ దేవునిని ప్రతి చోట మహిమపరచుచూ దేవునిలో ఆనందిస్తున్నాను.

నా జీవితంలో పౌలు చెప్పినట్లు బ్రతుకుట క్రీస్తే చావైతే లాభము. ఫిలి 1:19

క్రీస్తు అనుగ్రహించిన రక్షణ ఉత్తమమైనది. క్రైస్తవ్యం మతం కాదు మార్గము అని అందరు నమ్మాలి. బైబిలులో 66 పుస్తకాలలో మతం అనే మాట లేదు. మతాతీతమైన సిద్ధాంతమును నేను గౌరవిస్తున్నాను.

"నేనే మార్గమును, సత్యమును జీవమునైయున్నాను" అని క్రీస్తు చెప్పారు.

యేసు చెప్పి ప్రతిష్టించిన మార్గము గొప్పది. ఇది మతం కాదు పరలోకానికి మార్గం చూపి నిత్యత్వంలో ఆనందించుటకై మనలను ఎన్నుకున్నారు.

మేము క్రైస్తవ్యంలో ఉన్నందుకు బిడ్డలకు ఎలా వివాహాలు చేస్తామని కనిపెట్టేవారు ప్రభువే గొప్పగా నిర్ణయించి సవ్యంగా జయకరంగా విశ్వాసులతో జరిపించి గొప్పగా మహిమ పొందారు. ఆ వివాహాలు విశ్వాసులందరికి ముందుగానే నిర్ణయించిన దేవుడు తగిన కాలంలో బయలుపర్చగల ఘనమైన దేవుడని మేము ఆరాధిస్తున్నాము. తగిన సమయంలో దేవుడు తన గుప్పిలి విప్పి ప్రతి జీవి కోరికను తీర్చగలడు. నేడు ఇంట్లో రేపు మంటిలో ఉండు తాత్కాలిక జీవితంలో గొప్ప రక్షణ స్వీకరించుట అత్యవసరమని అందరూ గ్రహించాలి.

జాతి మత కులానికి అతీతమైన ఈ రక్షణ ఇచ్చే యేసును ఆశ్రయించాలి. యేసు నిర్ధేశించిన మార్గంలో ప్రవేశించాలి. మనసారా ప్రార్థించాలి. అందరూ

అంతట మారుమనసు పొందాలని నా ప్రార్థన. అంతట రాజ్యవార్త ప్రకటించబడాలనేదే నా కోరిక అయిఉన్నది. పరిపూర్ణ రక్షణ స్వీకరించి పరలోకం అందరము చేరి నిత్యత్వంలో దేవునిలో సదాకాలము ఆనందించాలని నా ప్రార్థన. నేనెరిగిన సత్యమును సమయమనక, అసమయమనక సువార్త ప్రకటించే కృప నా రక్షకుడు నాకిచ్చారు. నిండు మనసుతో దేవునికి కృతజ్ఞత అర్పిస్తున్నాను. నా సేవ కొరకు ప్రార్థించండి. చదవరులందరు నా సాక్ష్యం చదివి ఆత్మీయ మేలులు పొందాలని నా ప్రార్థన.దేవుని దీవెన అందరికి తోడుగా ఉండును గాక.

# 5. ఒంటరినై విభిన్న బాధలతో కృంగిన నన్ను ప్రియ రక్షకుడు చేరదీసి ఉన్నత స్థలంలో ఘనమైన సాక్షిగా నిలిపారు.

**శ్రీమతి స్వాతి శ్రీనివాస్ అమెరికా**

**"యెహోవా నా మొరను నా విన్నపములను ఆలకించి యున్నాడు. కాగా నేనాయనను ప్రేమించుచున్నాను. కీర్తనలు 116:1**



పరిచయం: దేవుని నామమునకే సదా స్తుతి మహిమలు కల్గుగాక. ప్రభువు నన్ను రక్షించి సాక్షిగా నిలిపి ప్రార్థనా సెల్స్‌లో నా అనుభవం క్రీస్తుతో ఎంత ఆశ్చర్యకరమైనదో తెలుపు భాగ్యమిచ్చారు. దేవునికి కృతజ్ఞత కల్గియున్నాను. మీ అందరికి నా శుభాకాంక్షలు. నా బాల్యంలో చాలా చేదు అనుభవాల నెదుర్కొన్నాను. నా తల్లి నన్ను గర్భములో ధరించిన రోజులలోనే ఉద్యోగిగా ఉన్న నాన్న అకస్మాత్తుగా మరణించారు. మేము రాజమండ్రిలో నివసించాము నా అన్నయ్యకు 2 సం॥ల వయసులో నాన్న మరణించుట మేమిద్దరము తండ్రి ప్రేమ తెలియకుండా పెరిగాము. మా తల్లి కూడ చాలా బలహీనతతో గుండె జబ్బు వల్ల 5 సం॥లలోపే మరణించింది. మా తల్లికి ఇద్దరు అక్కలుముగ్గురు అన్నలు ఉన్నారు. అమ్మ ఆఖరి కుమార్తె, ఇద్దరు చనిపోయారు. నన్ను అన్నయ్యను దగ్గరకు తీసుకొని పోషించుటకు చివరకు చిన్న మామయ్య అండగా నిలిచారు. 7వ తరగతి వరకు ఇండియాలో చదివాను. చిన్న మామయ్య లండనులో డాక్టరుగా ఉండి తరువాత లండనులో స్థిరపడ్డారు. అన్నయ్య, నేను వారికున్న ఇద్దరు పిల్లలతో పాటు పెరిగాము. మమ్మ్మలను దత్తత తీసుకున్నారు. 1998 వరకు నేను 8, 9 తరగతులు చదివి ఇండియా వచ్చేసాను. పెద్దమ్మల దగ్గర ఉండేదానను. అన్నయ్య అమెరికాలో మిలట్రిలో చేరాడు. 10వ తరగతి, ఇంటరు ఇండియాలో చదివాను. మేము అగ్రజాతి కుటుంబంలో జన్మించాము. విగ్రహారాధనలో పాల్గొనేవారము. క్రైస్తవులను ఇంటిలోనికి రానిచ్చేవారు కాదు. క్రైస్తవులను ద్వేషించే కుటుంబీకులున్నారు. నా బాల్యంలో మా ఇంటి తోటకు ఆవల

క్రైస్తవులుండేవారు ఆ తోటలో నుండి మంచి రాగాలతో క్రైస్తవ పాటలు వినిపించేవి. ఆదివారం ఆరాధనలలో పాటలు నాకు చాలా ఇష్టంగా ఉండేవి. నేను ఆ తరువాత కాకినాడ హాస్టలులో ఉండి చదువుకున్నాను. ఆ హాస్టలులో కేరళ క్రైస్తవులు యం.సి.ఎ చదువు విద్యార్థినులు శ్రద్ధగా బైబిలు చదివి ప్రార్థించేవారు. పాటలు కూడ పాడేవారు. నాకు నా హిందూ విగ్రహాల వద్ద శ్లోకాలు రాగయుక్తంగా చదువుట పూజలు వినిపించేవి. ఆదివారం ఆరాధనలలో పాటలు పాడుతూ వారితో కలసి ప్రార్థనలో ఏకీభవించేదానిని. వారే నాకు ఆయన ప్రేమను పరిచయం చేసారు. నాకు తల్లిదండ్రులు లేరన్న లోటు చాలా బాధించేది. బంధువులు చూచేవారు గాని తల్లిదండ్రుల అరమరికలు లేని ప్రేమ అనుభవించ లేకపోయేదానను. వారి దగ్గర చేసిన ప్రార్థనను గమనించి స్వయంగా కన్నీటితో ప్రార్థించుకునేదానను. దేవుని ప్రేమను, సన్నిధిని అనుభవించాను. ఆ రోజు దేవుడు నాకిచ్చిన వాగ్దానాన్ని మరువలేను. "తల్లిదండ్రులు విడిచిననూ యెహోవా నన్ను చేరదీయును". మరలా బైబిలులో ఎన్నో వాగ్దానాలు స్వతంత్రించుకున్నాను. తల్లిలా లాలించేవాడు, తండ్రిలా ప్రేమించేవాడు ప్రభువేనని రుచి చూచి తెలుసుకోగల్గాను. గతంలో బాగా పాటలు పాడే దానిని. దేవుని నమ్మిన తరువాత ఆ పాటల ప్రేమ పోయింది. అందరు బంధువులు పూజించే సంతోషిమాత పూజలు తగ్గించి వేసాను. నేను దాచుకున్న బైబిలు పుస్తకాలు తగల బెట్టేవారు. బైబిలు చదువుచున్న ద్వేషించి తిట్టేవారు. పూజలు చేయించి నిర్బంధించేవారు. ప్రభువా నీ చిత్తములో ఉన్నాను. నా ఇష్టంతో పూజలు చేయుట లేదు గాని యాదృచ్ఛికంగా చేస్తూ నీ నామాన్నే స్మరిస్తున్నాను నాకు సహాయం చేయి అని వేడుకున్నాను. యేసు రక్తమే జయం అని ఉచ్చరించేదానిని. నెమ్మది కల్గెది. ఒక బానిసగా చూచినట్లు నన్ను ప్రేమ హీనంగా చూచేవారు. క్రీస్తు కొరకు నిందలు భరించుట మంచిదని ప్రభువు ఆదరణ అనుభవించేదానిని.

ఏలూరులో విద్య నా జీవితానికి గొప్ప మలుపుగా నిలిచింది. ఏలూరులో క్రైస్తవ కళాశాలలో చేరాను. సెయింట్ థెరెస్సా కాలేజిలో చేరాను. ఆ విద్య

కాలము ఆత్మీయంగా గొప్ప పునాదిగా నా జీవితంలో స్థిరపడిన విశ్వాసిగా మార్చింది. నా కజిన్ సిస్టర్లు చదివిన కాలేజి గనుక నన్ను చేర్పించారు. దేవుని చిత్తంలోనే ఆ నిర్ణయం జరిగింది. దేవుడే మంచి క్రైస్తవ విలువలు గల పునాది వేశాడు. ఆ కాలేజిలో రెండు రకాల గుంపులు ఉండేవి. ప్రొటెస్టెంటు వారితో కలిసి ప్రార్థనలో పాల్గొని గొప్ప ఆత్మీయ మేలులు పొందాను. ముఖ్యంగా నలుగురు విధ్యార్థినులు శ్రద్ధగా ప్రార్థన చేసేవారు. నా బంధువులు నా ప్రార్థనా జీవితాన్ని గుర్తించి హిందూ సిద్ధాంతాలకు దూరంగా ఉంటున్నాని తలంచి రింగు పూజ చేయించి నా వేలుకు పెట్టారు. సాతాను శక్తులు నన్ను వెన్నంటాయి. ఆ రాత్రి కలలో నా చుట్టు పాములు చేరాయి. చాలా బాధించుచుండగా ఒక పెద్ద వ్యక్తి తెల్లని వస్త్రాలు ధరించి నన్ను సమీపించారు. ఆ వ్యక్తి కర్రతో పాములన్ని చంపేశాడు. నా స్నేహితులు నా ఆత్మీయ స్థితి పట్ల శ్రద్ధ కల్గి ప్రోత్సహించేవారు. నేను డిగ్రీ ఆఖరి సంవత్సరములో ఉండగా నాకు తెలిసిన వ్యక్తి శ్రీనివాస్ గారు నన్ను వివాహం చేసుకొనుటకు ముందుకు వచ్చారు. ఆయన క్రైస్తవుడు కాదు. మా స్వకీయులకు ఇష్టం ఉండదు గనుక నేను దేవుని ప్రార్థించాను ప్రభువా నీవలె ప్రేమించే వ్యక్తిని నాకు భర్తగా దయచేయండి. అని చాలా భారంతో ప్రార్థించేదానను. నేను నమ్మిన క్రీస్తు సజీవుడు. సరైన జవాబునిస్తాడు. వివాహమాడుట దేవుని చిత్తములో ఉంటేనే సమ్మతించగలనని చెప్పాను. అబ్రహాము కుమారుడు ఇస్సాకు వివాహముకు ఒంటెలు కూడ ప్రార్థించాయి. స్పష్టమైన గుర్తులు చూపారు. నాకు అట్టి గుర్తులు కావాలని తెలిపాను. విశ్వాసికి అవిశ్వాసితో జోడు లేదు. నా స్నేహితురాలు రూబితో కలిసి ప్రార్థించాను. ఆ గది నిండా వింతైన కాంతి ఆవరించింది. ఆమె కూడా ఆ వెలుగును చూచింది. నాకు కాబోవు భర్తను కూడ చూచింది. వివరాలన్ని శ్రీను గారితో చెప్పాను. నా సినియర్ విశ్వాసులు నన్ను ప్రశ్నించారు. నీవు వివాహము చేసుకునే ప్రయత్నంలో ఉన్నావా? అని అడిగారు. వారికి కూడ దర్శనం ద్వారా ప్రభువు చూపారు. వీటిని బట్టి దేవుని చిత్తంలో ఉన్నారని నమ్మాను. మా పెద్దమ్మ అధిక పెత్తనము వహించి తాను చూపిన వ్యక్తిని వివాహం చేసుకోవాలని నిర్భంధం చేయసాగింది. అపుడే నా చెప్పుచేతలలో

ఉంటావని బెదిరించింది. నేను శ్రీను అమ్మ గారి సమక్షంలో మా పెద్దమ్మ ప్రమేయం లేకుండా హిందూ వివాహం చేసుకున్నాము. నా స్వకీయులంతా చాలా ఆక్షేపించారు. పెళ్ళి చేసుకున్నాము గాని ఎవరి ఇంటికి వారు వెళ్ళిపోయాము. 2005వ సంవత్సరంలో చంపాలని విష ప్రయోగం చేసింది. నేను అమెరికా సిటిజన్‌ను గనుక నా పాస్ పోర్టు, వీసా మొత్తం నా డిగ్రీ కాగితాలు వారు స్వాధీనం చేసుకున్నారు. ఏమి లేకుండా టికెట్ కొనుక్కొని

డుప్లికేట్ పాస్‌పోర్టుతో అమెరికా వచ్చేసాను. మెక్‌డొనాల్డ్ షాపులో పని చేసి బ్రతికాను. నేను శ్రీనుతో వివాహం చేసుకున్న సంగతి నా స్నేహితులకు కూడ తెలియదు. ఇండియాకుఫోను చేసి అమెరికా నుండి శ్రీనుతో మాట్లాడాను. నా సలహా మేరకు తుని వెళ్ళి సువార్త విని క్రీస్తును నమ్మి మంచి విశ్వాసిగా స్థిరపడుట దేవుని చిత్తమే. వారానికి ఒకసారి నేను మాట్లాడేదానను. దేవుని వాక్యం విషయంలో ఎక్కువగా మాట్లాడుట సంతోషంగా ఉండేది. దర్శనాలు, కలల ద్వారా మాట్లాడారు. ఒకసారి ముళ్ళదారి కనిపించింది. ఎలాగైనా నా భర్తను కలుసుకొనుటకు ఇండియా పంపండి అని ప్రార్థించాను. ఆస్తులు కోరి పెళ్ళి చేసుకోలేదు. స్వార్థ కోరికలతో అసలే కాదు. దర్శనంను బట్టి దేవుని చిత్తంలో వివాహం చేసుకున్నాము. నాకు విడాకులు ఇప్పించి మరలా వివాహం చేయాలని నా స్వకీయులంతా పట్టు పట్టారు. నా కొరకు పాసుపోర్టు పొందాలని చాలా ప్రయాస పడ్డాను. ఆదివారం చర్చికి వెళ్ళే అవకాశం లేదు. ఏదో ఒక చర్చికి వెళ్ళి ప్రార్థించుకునే దానిని. నేను ప్రార్థించుకునే చర్చి పాస్టరు గారితో నా బాధ చెప్పుకున్నాను. ఆయన పరిశుద్ధాత్మ పూర్ణుడైనందున మంచి సలహా ఇచ్చారు. పోస్టాపీసులో కనుగొని పాస్‌పోర్టు ప్రయత్నించ మన్నారు. నా సర్టిఫికెట్లు డుప్లికేట్లు దాచాను. ప్రభువు మాట్లాడారు సర్టిఫికెట్ ఒకసారి చూడు అని సూటిగా చెప్పారు. పుట్టిన రోజు సర్టిఫికెట్ దొరికింది. వెంటనే ఇండియా పాస్‌పోర్టు కావాలన్నారు. న్యూయార్కు వెళ్ళవలిసి వచ్చింది. అప్లికేషన్ తెప్పించి దానికి ప్రయత్నించే విధానం వివరించారు. ఆఫీసుకు వెళ్ళి క్యూలో నిలబడి కనిపెట్టుచుండగా చాలా మంది నా ముందు ఉన్నారు. ఒక స్త్రీ అర్జెంటు పని మీద వెళ్తు ఆమె టోకన్ నాకు ఇచ్చి వెళ్ళింది. ప్రతి విషయంలో దేవుడు తోడుగా ఉన్నారు. పని త్వరగా పూర్తి అయింది. త్వరపడి 2006 జనవరి

రక్షణానుభవం పొంది ఇద్దరము బాప్తిస్మము తీసుకున్నాము. 5 సంవత్సరాలు ఇండియాలోనే గడిపాము. మాకు ముందుగా దూతను పంపి మార్గము సరాళము చేసిన రీతిగా చిన్న మామయ్య నాకు నా భర్తకు వీసాలు సమకూర్చి ఆహ్వానించారు. నా ఇంటి వారి రక్షణ గురించి చాలా ప్రార్థించాము. అత్తయ్య మామయ్య రక్షణ పొందారు. నా స్వకీయులందరితో ఒంటరిగా రక్షణానుభవం పొందాను. 2011లో అమెరికా చేరాము. ప్రభువే మంచి ఉద్యోగాలిచ్చారు.

ఇద్దరు అమ్మాయిలను బహుమతిగా ఇచ్చాడు. సేవను చేస్తాను బాబు కావాలని ప్రార్థించాను. నేను ఏది అడిగితే అది ప్రభువిచ్చారు. పర్మనెంటు ఉద్యోగం కావాలని అడిగాను. ఒకవారం ఇంట్లో నుండి చేయుట ఒక వారం ఆఫీసుకు వెళ్ళుట అనుకూలత ఇచ్చారు. దేవుని ఉచిత కృపగా స్తుతించాను. మా పాస్టరు గారి భార్య మా బిడ్డలను చూచుకొనే ధన్యత లభించింది. మేము బాబును పొందక మునుపు స్వర్ణ కుమారి ఆంటీ ప్రార్థన చేసి బాబు పుడ్తారు అన్నారు. ఈ రీతిగా మా జీవితాలు అంచెలంచెలుగా దీవించి క్రీస్తుకై సాక్షిగా జీవించు ధన్యత పొంది దేవుని మహిమపర్చుచున్నాను. అందరికి దైవాశీస్సులు ఆమెన్ !

# 6. యేసు క్రీస్తు ఏకైక దేవుడని దర్శనం పొంది క్రీస్తును రక్షకునిగా అంగీకరించి సాక్షిగా జీవిస్తున్నాను.

**కరుణాకర్, కూకట్‌పల్లి, హైదరాబాద్**

**"దేవుడు పక్షపాతి కాడని నిజముగా గ్రహించి యున్నాను. ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొనువానిని ఆయన అంగీకరించును. యేసుక్రీస్తు అందరికి ప్రభువు." అపో. 10:34,36**



**పరిచయం :** నా దేవాధి దేవునికి నిండు వందనాలు చెల్లిస్తున్నాను. సాక్ష్యం వివరించడానికి ముందు చిన్న ప్రార్థన చేస్తాను.

"ప్రభువా నీవే పరిశుద్ధుడవు నీతి గలవాడవు, నీవు ఎందరినో దర్శించావు, నేను హిందువుగా ఉండగా వెదకి రక్షించావు ఆధునిక టెక్నాలజితో ఎందరికో సాక్ష్యం చెప్పే కృపను ఇచ్చినందుకు నీకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. నా యీ సాక్ష్యం ద్వారా దేవునికే మహిమ కలుగును గాక. ఆమెన్"

నా పేరు కరుణాకర్ రెడ్డి మా నాన్న గారి పేరు వీరా రెడ్డి అమ్మ పేరు శాంతమ్మ గారు. హిందూ సాంప్రదాయాలలో పెరిగాను. ఉన్నతమైన చదువు లేకున్ననూ నాన్న పొలిటికల్‌గా చాలా పరపతి సంపాదించి పెద్దరికంలో ఉండేవారు. మేము నివసించినది ఖమ్మం జిల్లాలో చిన్న గ్రామము. మా నాన్న కుటుంబంలో ఏడు మందిలో జ్యేష్ట పుత్రునిగా జన్మించాడు. నేను మా తల్లిదండ్రులకు ప్రథమ కుమారుడిగా పుట్టాను. మా కుటుంబీకులు క్రీస్తును గురించి వినలేదు. దేవుడు ఎలాంటి వారితోనైనా మాట్లాడేవారు. నేను మా అమ్మమ్మ ఊరిలో 7వ తరగతి వరకు చదివాను. దేవుడు రక్షకుడని విన్నాను గాని నమ్మలేదు. నా బాల్యంలో 7 సంవత్సరాల వయసులో సుపరిచితురాలైన అక్క ఇంట్లో పిల్లలందరిని చేరదీసి బైబిలు కథలు చెప్తూ అందమైన

అర్థవంతమైన పాటలు, ఆధ్యాత్మిక విషయాలు నేర్పించేది. తినుబండారాలు, భోజనాలు పెట్టేది. నాకు నేర్పిన పాట ఒకటి

'యెహోవా నాకు వెలుగాయే, యెహోవా నాకు రక్షణయే

నా ప్రాణ దుర్గమయే నేను ఎవరికి ఎన్నడు భయపడను'. నా విద్యాభ్యాసం ఇంటరు పూర్తయ్యాక ఇంజనీరింగు కాలేజిలో చేరుటకు కొత్త గూడెము వెళ్ళాను. యావరేజ్ స్టూడెంట్‌గా విద్య ముగించాక ఉద్యోగ ప్రయత్నాలలో గేట్ పరీక్ష రాయుటకు మంచి కోచింగు కావాలని హైదరబాదు వెళ్ళి ముగ్గరము స్నేహితులము కలిసి ఒక గది అద్దెకు తీసుకున్నాము.

ఒకరు రెడ్డి కులానికి చెందిన వారు ఒకరు కమ్మవారు మరొకడు క్రైస్తవుడు ముగ్గరము ప్రేమతో సాగిపోతున్నాము. క్రైస్తవుడు నమ్మిన విశ్వాసానికి జాలి పడేవారము.  అతడు మా విశ్వాసం చూచి జాలి పడేవాడు. చాలాసార్లు వాదోపవాదాలు జరిగాయి. కొన్ని సార్లు రాత్రి 2 గంటల వరకు సాగేది. సత్యము తెలుసుకునే ధన్యత ఇచ్చారు. క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాము. నేను ఏ రీతిగా నమ్మానో వివరిస్తున్నాను.

మా విశ్వాసులలో ఏది మేలైనదో కనుగొనవలెనని ఆశించాము. ఒకసారి క్రైస్తవుల చర్చిలో పాస్టరు గారి ద్వారా వివరాలు తెలుసుకొనుట తరువాత మా గ్రంథ సారాంశం తెలుసుకొని ఎవరు నిజమైన దేవుడో వారినే నమ్మాలను కున్నాము. 2×2=4 అన్నది ఎంత నిజమో క్రీస్తు నిజమైన దేవుడనేది అంత నిజం. హిందువులు జ్యోతిష్కుల దగ్గరికి వెళతారు, క్రైస్తవులు పాస్టరు గారి దగ్గరకు వెళతారు. పాస్టరు గారిని కలిసాము ఒక గంట మాట్లాడారు. మీరంతా ప్రాముఖ్యమైన విషయాలు తెలుసుకొనుటకు ఆసక్తి కల్గియున్నారు చాలా మంచిది నాకు ఆనందంగా ఉందన్నారు. నెల రోజులలోపు దేవుని గురించి తెలుసుకోవాలని నిర్ణయించుకున్నాము. పాస్టరు ప్రశాంతంగా కొన్ని విషయాలు వివరించాడు. రోజు ప్రార్థన చేయాలి దేవుడా నిన్ను తెలుసుకొనుటకు సహాయం చేయండి మేము ముగ్గరము సమ్మతించాము. ఈ ప్రపంచంలో 900 కోట్లు జనాభా ఉన్నారు. 200 దేశాల వారు వారి నమ్మకాలు ఆలోచనలను బట్టి రెండు రకాలుగా ఉన్నారు. నాస్తికులు, ఆస్తికులు అనగా దేవుని నమ్మనివారు, దేవుని నమ్మేవారు. హిందువులకు అనేక దేవుళ్ళు ఉన్నారు కదా. దేవుడొక్కడే

అని నమ్మితే ఎలా కనుగొనగలము ఆలోచనలో పడ్డాము.

ప్రతి నమ్మకాలకు ఆధారము మత గ్రంథాలతో పాటు అనుభవాలున్న పెద్దలు చెప్పే మాటలుంటాయి. ప్రార్థన ద్వారా తెలుసుకోవాలని ప్రార్థించి మమ్ములను పంపారు. మాలో దేవుని తెలుసుకోవాలన్న ఆసక్తిని పెంచారు. మేము 20 సంవత్సరాల వయసులో ఉన్నాము. పెద్దవారు చెప్పేది ఏమనగా దేవుడు ఉన్నాడు మనం నమ్మాలి అంతే. ప్రకృతిని బట్టి నమ్మాలని ఆలోచించాను. ఉదాహరణకు నీరు ఎలా అందుకోగలము దానికి పైపులైను ఉంటుంది. అది పైకి రావాలంటే కరెంటు కావాలి. ఒక చొక్కా కుట్టిన రీతిని బట్టి దేవుని నమ్మాలి. కారుకు ఉండే అద్దం బట్టి వెనుక వచ్చే వాహనాలు గమనించి జాగ్రత్తగా నడుపుతారు. కెమెరాను చూస్తే లెన్సు ఉండాలి. మానవుని అవయవాల అమరికలో కళ్ళు, కాళ్లు, చేతులు మొదలైనవి ఎవరో ఒకరు నిర్మించారని నమ్మాలి.

మానవ గుండెను గమనిస్తే 80 సం॥లకు పైగా అవిరామంగా పని చేసే శక్తి ఆశ్చర్యం కల్గించక మానదు. సోలార్ సిస్టంలో గ్రహాల ఉనికిని చూడగా విశ్వంలో ఏ కొంచెం తేడా కనబడినా వినాశనమవుతుంది. గొప్ప జ్ఞానం గలవాని చేతి పని తప్పక ఉంటుందని రూఢిగా నమ్మాను. దేవుడు లేడని తలంచేవారు విశ్వం, సృష్టి, మనుష్యులు దానంతట అదే వచ్చిందని వాదిస్తారు. దేవుడు సమస్తం కలుగచేశాడని నేను నమ్మాను. ఎన్నో అనుమానాలు వచ్చినా నా నిర్ణయము సడలించలేదు. స్పష్టంగా దేవుడున్నాడని నమ్మాను. బైబిలులో వాక్యం తెలుపుతున్నది. దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయంలో తలంచుందురు. ముస్లిములు నమ్మిన ఖురాన్ ఆధారంగా బైబిలు సత్యాలను అనుసరిస్తే దేవుడొక్కడే అని పూర్తిగా నమ్ముతారు. మరొక రీతిగా ఆలోచిస్తే నాకు తండ్రి ఒక్కడే ఉంటాడు కాని అనేక మంది తండ్రులు ఉండరు కదా.

**క్రీస్తును దేవునిగా నమ్ముట :**

దేవుడొక్కడే అనే భావన స్థిరపడిన తరువాత ఆ దేవుని కనుగొనుటెట్లు ఒక్కొక్కరు విభిన్న అభిప్రాయాలు తెలియచేస్తూ ఉంటారు. దేవుడనేవాడు ఎలా ఉండాలి? ఎట్టి లక్షణాలు కల్గి ఉండాలి అని ఆలోచించుటకు ఆరంభించాము

రెండు చేతులు కాళ్ళు ఉంటే మనిషి అవుతాడు. దేవునికి కొన్ని లక్షణాలుంటాయి వాటిని నమ్మించగల సత్తా దేవునికే చెందుతుంది.

క్రమంగా మందిరానికి వెళ్ళుట ఆరంభించాను దేవుళ్ళ గురించి వివరాలు సేకరించాను. దేవుని లక్షణాలలో ఒకటి భూత భవిష్యత్తులు తెలిసినవాడై యుండాలి. మరణము పుట్టుక ప్రత్యేకత కల్గి ఉండాలి. పాపానికి శిక్ష లభిస్తే అది ఖర్మ అని సరిపెట్టుకోవాలని అంటారు.

చాలా మంది దేవుళ్ళ పుట్టుక మరణం విషయాలలో అపజయం కల్గి యున్నారు. రెండవదిగా దేవుడు నీతిమంతుడైఉండాలి. నీతి అనగా నీచమైనవి తిరస్కరిస్తూ యధార్థంగా జీవిచాలి. ఒక మనిషికి 10 మంది పిల్లలుంటే అందరిని సమానంగా చూడాలి. ప్రేమించాలి సంరక్షించాలి.

మూడవ లక్షణము ప్రతి మత గ్రంథంలో పాప పరిహారార్థ బలి అర్పించుట పరిపాటి. అన్ని బలులు గమనిస్తే క్రీస్తు మన పాపముల నిమిత్తము బలి అయ్యాడని బైబిలులో స్పష్టంగా వ్రాయబడింది. క్రీస్తు పవిత్ర రక్తము ప్రతి పాపం నుండి విడుదల కల్గిస్తుందని నమ్మాను. చాలా దేవుళ్ళ గురించి కార్టూన్‌లు వేస్తారు గాని క్రీస్తును గురించి కార్టూన్‌లు వేయలేరు. కాస్త భయపడతారు

ఆయన గురించి విలువనిచ్చి మాట్లాడతారు. మత పిచ్చి గలవారు క్రైస్తవులను ద్వేషిస్తారు. క్రీస్తునే దేవునిగా స్వీకరించుటకు ఆరంభించి కొనసాగాను.

నాకు మారుమనసు స్థిరత కలుగక ముందే ప్రభువు విలువైన దర్శనాలతో నన్ను సంతోషపరచారు.

### 3. దర్శనం యొక్క వివరములు:

ఒకరోజు ఉదయకాలం నేను చూచిన దర్శనంలో ఎంతో కాంతితో నిండిన బంగారు రథాన్ని చూచాను. అందులో వ్యక్తి అందమైన పెద్ద కళ్ళతో చాలా సుందర రూపంగా ఉన్నారు. ఆ రథం వింత కాంతితో విరజిల్లుట చూచాను. ఆయనను చూడగానే డాడీ అని సంబోధించి కౌగలించుకున్నాను. ఆ రథాన్ని నన్ను నడిపించమన్నారు, దానిలో నన్ను కూర్చోమని చెప్పారు. దానిలో ప్రక్కన చిన్న సింహాసనం ఉంది. ఆకాశంలో ప్రయాణించుట చూచాను. దారి లేకున్నా ఆ రథం దూసుకొనిపోయింది.

ఆ రథం వెళ్ళుదారి దానికదే ఏర్పడి సవ్యంగా ప్రయాణించుట ఇరుకు మార్గాలలో మూసుకొని పోవుట గమనించాను. ఈ లోకంలో పేద వారికి శ్రమలు, ఆర్థిక ఇబ్బందులు, రోగాలు ఎందుకు అనుమతిస్తున్నారని ప్రశ్నించాను. ఆ రథంలో ఉన్న వ్యక్తి దేవుడయి ఉంటారని అర్థమయింది. అనంత జ్ఞానినైన నాకే ప్రశ్న వేస్తావా అని గద్దించారు. ఒక సముద్రము దాటుట అవసరమైనది అది దాటితే స్వర్గం చేరగలనని తలంచాను. రెండు చేతులు పట్టుకొని నన్ను దాటించి నా నోటిలో ముక్కులో జీవవాయువును ఊదారు. అప్పటికి నా కల పూర్తయింది అంతే కాదు దేవుని స్వరాన్ని స్పష్టంగా విన్నాను. చాలా సార్లు వింతైన ధన్యత ఇచ్చారు. ఆయన స్వరం కూడ విన్నాను

ఒకసారి వింతైన ఫోను వచ్చింది. అనంత విశ్వానికి యేసు ఒక్కడే దేవుడు అని. అనారోగ్యంగా ఉన్నపుడు ఒక చేయి వచ్చి నన్ను తాకింది తల నిమరగా వెంటనే స్వస్థత లభించింది. మనిషిని, సృష్టిని దేవుడే కలుగచేశాడు. క్రీస్తు దేవుడని నమ్మాను. దేవుడు చాలా అద్భుతాలు చేశాడు. హిందు దేవుళ్ళు కూడ అద్భుతాలు చేయగలరు కానీ వాటిని మాత్రమే నమ్మడం సరి కాదు ఆత్మీయంగా బలహీనులమవుతాము. మోషే దగ్గర మాంత్రికులున్నారు అద్భుతాలు చేశారు దేవునికి అతీత శక్తి ఉన్నదని మోషే ఋజువు చేశాడు. మోషే కంటే ఎక్కువ అద్భుతాలు క్రీస్తు చేశాడు. బాల్యంలో నా చెల్లి చాలా విపరీతంగా ఏడ్చేది భూత వైద్యుల దగ్గరకు తీసుకొని వెళ్లగా 100 మంది ఉన్న చోట కుంకుమ పెట్టగా ఏడుపు ఆపింది.

“పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువులచేత మీరు విమోచింపబడలేదుగాని అమూల్యమైన రక్తముచేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తముచేత, విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా”. 1పేతురు 1:18

మన రక్షకుడైన క్రీస్తు వాక్యం ద్వారా మాట్లాడ గలడు. నేటికి 15 సంవత్సరాల క్రితమే రక్షణానుభవం పొందాను. ఎన్నో పోరాటాలు సమస్యల గుండా వెళ్ళాను. దేవుడిచ్చిన ఆలోచన ఫలితంగా విజయం సాధించాను. ఇంజనీరింగు తరువాత ఉద్యోగంలో నియమించబడి నేను పిహెచ్‌డి చేయు

గొప్ప కృపను ఇచ్చారు. నా తల్లిదండ్రులు తోబుట్టువులు ఇంకను నా ప్రవర్తనను గౌరవిస్తారు. నా నమ్మకాన్ని అంగీకరించలేదు. నేను మంచి విశ్వాసిని వివాహం చేసుకోదలచి కులాలకతీతంగా వివాహం చేసుకోవాలని తలంచగా నా తల్లిదండ్రులు బాధపడేవారు. మా కులంలోనే దేవుని నమ్మిన గ్రేస్‌ను వివాహం చేసుకున్నాను. 10 సం॥లుగా వివాహం కొరకు కనిపెట్టాను. 2011లో క్రైస్తవ పద్ధతిలో వివాహం చేసుకున్నాను. నన్ను తన ప్రేమలో రక్షించి తన సేవలో స్థిరపరచి చిన్న పిల్లల మధ్య సేవ చేయు కృపను ఇచ్చారు. దేవుడు మాకు ఒక కుమారుని ఇచ్చాడు. దేవునికే మా జీవితం ద్వారా మహిమ కలుగును గాక. ఆమెన్.

# 7. అద్భుత స్వస్థత, గొప్ప రక్షణను ప్రసాదించిన క్రీస్తుకే ఘనత మహిమ కలుగు గాక.

**శ్రీమతి ధనలక్ష్మి శ్రీనివాసరావు గారు**

**ఆకాశపక్షులను చూడుడి, అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు, అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించు చున్నాడు, మీరు వాటికంటె బహు శ్రేష్టులుకారా? మత్తయి 6:26**



**పరిచయం :** ప్రభువును ప్రియరక్షకుడైన క్రీస్తు నామములో మీకు వందనములు నేను హిందూ సంప్రదాయాలన్ని క్రమంగా పాటించే కుటుంబంలో నా తల్లి దండ్రులగు వెంకట్ రావుగారు, మల్లెశ్వరి గార్లకు జన్మించాను. నాన్నగారు అతి గారాబం చేస్తూ అడిగినదెల్లా అందజేసేవారు. నా ఇష్ట దైవము నారాయణుడు నాకు ఎంత ప్రీతి పాత్రమనగా బాల్యంలో చిన్న దెబ్బ తగిలినా అమ్మా అని అరిచే బదులు నారాయణ అని పిలిచేదాన్ని. దేవాలయానికి క్రమంగా వెళ్తూ వారిచ్చే పసుపు ముద్ద, అక్షింతలు తీసుకొనుట గొప్ప భాగ్యమని తలంచేదానను. తిరుపతికి వెళ్లి ఆరాధించేవారము. నాన్న క్రమంగా 18 సంవత్సరాలుగా అయ్యప్ప సేవ చేశారు. ఆ సమయంలో భజనలు జరిగేవి. ఆ సమయంలో భక్తి పాటలు పాడుట చాలా ఇష్టంగా ఉండేది. మా గ్రామము కొరికిపాడు నేను నా బాల్యంలో విద్యాభ్యాసం క్రైస్తవ సంస్థలో చదివాను సెయింట్ జోసప్ స్కూల్లో ప్రార్థన పాటలు ఆరాధనలు జరిగిననూ పట్టించుకునే దాన్ని కాదు. మా ఊరికి కొందరు క్రైస్తవులు ముఖ్యంగా తలపై స్త్రీలు ముసుగు వేసుకొని సువార్త సేవ చేయుటకు వచ్చేవారు. అన్యులు కొందరు ఆసక్తిగా ఆలకించేవారు. నాకా మాటలు నచ్చేవి కావు. చదువంటే చాలా ఇష్టము యం.యస్సి వరకు చదువుకున్నాను. నాకు నా తల్లిదండ్రులు వివాహ ప్రయత్నాలు ఆరంభించారు. శ్రీనివాస్ గారితో వివాహం నిర్ణయించారు. మంచి మనస్సు గల సివిల్ ఇంజనీరుగా బొంబాయిలో ఉద్యోగం చేసేవారు. అక్కడే స్థిరపడ్డాము. మేము చాలా ప్రేమగా జీవించుట చూచినవారు ప్రేమించి వివాహం చేసుకొన్నామని తలంచెడివారు. నన్ను చాలా జాగ్రత్తగా కనిపెట్టి చూచుకొనేవారి కన్నా

ప్రేమించేవారంటే మంచిది. నా భర్త తల్లిదండ్రులు చనిపోయారు గనుక నా తల్లిదండ్రులను తన స్వంత తల్లిదండ్రులవలె ప్రేమించేవారు. 2001 నుండి 2013 వరకు మా వివాహ జీవితం ఆహ్లాదంగా నడిచింది. చాలా మంచి జీతము సంపాదించేవారు దర్జాగా ఖర్చు పెట్టేవారము. రెండు లక్షల 25వేలు జీతం, ప్రేమించే భర్త మాకు నిహారి అనే పాప జన్మించడం వల్ల నావంటి అదృష్టవంతులు ఈ ప్రపంచంలో ఉండరు అన్నంత ఆనందంగా గడిపాను.

**2. భయంకరమైన వ్యాధితో నా భర్త కృంగిపోవుట :**

ఫిబ్రవరి 21 2013 న మా జీవితాల్లో మరువలేని రోజు మా జీవితాలను తలక్రిందులుగా మార్చిన రోజు. మావారు నాగపూర్‌లో పని చేసే రోజుల్లో ఒక డిప్యూటి కలెక్టరు మా ఆయనతో మాట్లాడు సంధర్భంలో "శ్రీనివాస్ గారు మీనడకలో కాస్త మార్పు ఉందండి అని ప్రశ్నించారు, ఆ తరువాత స్నేహితులు కూడ త్రాగి తూలుతున్నావా అని ప్రశ్నించారు. నా భర్త వెంటనే ఆసుపత్రికి వెళ్ళి చూపించుకుందాం అన్నాడు. గెట్ వెల్ ఆసుపత్రిలో చేరి యం.ఆర్.ఐ స్కానింగు వ్రాసినందున 'ఏమండి జబ్బులేకపోయినా బోలెడు పరీక్షలు చేసి డబ్బులు పోగుచేసుకునే ఆసుపత్రులు ఉన్నాయి' అని జోక్స్ వేసి నవ్వుకున్నాము. ఏదైనా లోపం ఉన్ననూ మంచి ఆసుపత్రులున్నాయి డబ్బులు ఉన్నాయి అనుకున్నాము. ధైర్యంతో ఉన్నాము. పరీక్ష పూర్తి అయిన వెంటనే పెద్దవారిని పిలవండి వివరాలు చెప్పాలి అన్నారు. మీరు బ్రతికి ఉన్నారంటే ఆశ్చర్యముగా ఉంది అది మీ అదృష్టము రెండు లేక మూడు నెలలు మాత్రమే జీవిస్తారు. మెదడులో వ్యాధి తీవ్రంగా ఉందన్నారు. నేను చాలా గారాబంగా పెరిగాను మంచి భర్త దగ్గర ఠీవిగా పొగరుగా గర్వంగా ఉండేదాన్ని గనుక సరిగ్గా రిపోర్టు చూసి మాట్లాడండి మార్పు చేసిన రిపోర్టు చెప్తున్నారా? అని అడిగాను. ఆ రిపోర్టుపై మీ భర్తగారి పేరు చూడండి. ఇది పచ్చి నిజం అని చెప్పి వినయంగా అంగీకరించండి అని మీరు నమ్మకపోతే మీకు తెలిసిన వారిని పిలవండి అని మరలా ఆదేశించారు. మీ భర్తగారి మెదడులో చాలా అస్పష్టత చూశాము గనుక బయాప్సి తీయాలి అన్నారు. మీకు అనుమానం ఉంది గనుక మరొక డాక్టరుతో సంప్రదించండి అన్నారు.ఆ క్షణం వాస్తవం గ్రహించాక కుప్పకూలిపోయాను. భూమి నా కాళ్ళ కింద కదిలిపోతుందని

భయం వేసింది. వెంటనే అమ్మ నాన్నలకు ఫోను చేశాను. నా మనసులో భక్తితో నారాయణుడిని వేడుకున్నాను. నా బంగారం నిలువున ఇస్తాను నా భర్తకు ఇష్టమైన బెల్లంతో తులాభారం దానం చేస్తానని దేవునికి మ్రొక్కుకొని ఏడ్చాను. దేవుని గుడి చుట్టు ఏడుసార్లు ప్రదక్షిణ చేస్తానని ఒప్పుకున్నాను. అన్ని పరీక్షలకు లోబడ్డాము. సరిగ్గా నెల రోజులకు మార్చి 20వ తేదిన ఆధారం లేక నడవలేని స్థితికి వచ్చారు. పక్షవాతం వస్తుందని వివరించారు. ప్రతి పూజ చేస్తూ దారిలో ఆంజనేయ స్వామి గుడిలో ప్రార్థన చేశాను. ఆంజనేయ తోక నుండి వచ్చే నీరు శక్తిగలవని అందరు చెప్పినందుకు ఆ నీరు త్రాగించాను నా భర్త తల వాల్చలేనంత నీరస స్థితికి చేరారు. పక్షవాతం వల్ల నోటి నుండి సొంగ కారసాగింది. అప్పటికే చాలా ఖర్చు అయింది. మూడున్నర లక్షలు ఖర్చు చేశాము. మీ ఊరు తీసుకొని వెళ్లండని చెప్పగా గుంటూరులోని మేము నిర్మించుకున్న గృహంలో గడపాలని కారులో బయలు దేరాము. అక్కడ ఏదో ఒక ఆసుపత్రిలో చేర్పించి ఐ.సి.యులో ఉంచాలని డాక్టర్లు సలహా ఇచ్చారు. నా భర్త ఆసుపత్రి వద్దు ఇంటికి వెళ్దాం అన్నారు.

**3. క్రీస్తును ఆశ్రయించుటకారంభము :** గతంలో మా పిన్ని యేసు ప్రభువును నమ్మిన విశ్వాసి ఇంట్లోనే మందిరము ఏర్పరచుకున్నది. నా పరిస్థితి తెలుసుకొని ధన నీవు నూనె వ్రాసి సిలువ గుర్తు ఉంచు అని సలహా ఇచ్చింది. నేను క్రైస్తవ్యాన్ని అసహ్యించుకునే వ్యక్తిని నా భర్తకు కూడ క్రైస్తవులంటే ఇష్టంలేదు. నా కొరకు అమ్మ అక్క కూడ క్రీస్తును నమ్మినందున ప్రార్థిస్తునే ఉన్నారు. రెండు రోజులు ఇంటిలో గడిపి న్యూరో ఆసుపత్రికి చేర్పించాను. వారు కూడ పరిస్థితి చేయి దాటింది అన్నారు. పిన్ని సంఘంలో విశ్వాసులు నా భర్త దగ్గరకు వచ్చి కన్నీటితో ప్రార్థించేవారు. మా బంధువు విశ్వాసి నా భర్త కొరకు ప్రార్థించారు

"విశ్వాససహితమైన ప్రార్థన రోగిని స్వస్థపరచును" నేను అయిష్టంగానే ఆ వాక్యం విన్నాను. ఆసుపత్రిలో వారానికి లక్ష రూపాయల బిల్లు వేసేవారు. డబ్బు ఖర్చు ఎక్కువ అని వేరే ఆసుపత్రికి వద్దు అన్నారు. ఇక మరణం తప్పదని ఆయన గ్రహించారు. రిపోర్టులు పట్టుకొని దీన స్థితిలో దేవుని ప్రార్థించాను. యేసయ్యా నీవు నిజమైన దేవుడవైతే నేను నమ్మిన నారాయణుడితో

నిన్ను పెట్టుకొని పూజిస్తాను. నా భర్తను బ్రతికిస్తే తప్పకుండా నిన్ను నమ్ముకుంటాను అని ఇంటిలో నుండి మరో న్యూరో ఆసుపత్రికి తీసుకొని వెళ్ళాను. నీ భర్త బ్రతికే ఉన్నారా? అని అడుగగా బ్రతికే ఉన్నారు బ్రతికించండి అని కాళ్ళపై పడి అడిగి ఏడ్చాను. కేవలం బెనిడ్రిల్ సిరప్ వాడు అని చెప్పి వైద్యం చేయకుండా పంపివేశారు. ఇదేమి అని ప్రశ్నించగా ప్రశాంతంగా నిద్రలో చనిపోతారని ఇచ్చామన్నారు.

మే నెల 4వ తేది సిరప్ త్రాగించాను. కాస్త నెమ్మది కలిగింది. మే 13వ తేది మా పెండ్లి రోజు నా భర్త కాస్త బాధతో నిన్ను బాగా చూచుకోవాలని ఉంది అన్నారు. బాగా సిద్దపడి కాస్త దు:ఖంతో ఆయనను సమీపించగానే బొట్టు నాకిష్టం అది పెట్టుకున్నాను గాని గుడిలో నన్ను చూస్తున్న వారిని బట్టి ఇబ్బంది పడ్డాను నా భర్త కొరకు కన్నీటితో ప్రార్థించిన పిన్ని సంఘాన్ని దర్శించాలనిపించింది. ఆ రోజు ఉపవాస ప్రార్ధన గనుక విలువైన ప్రార్ధనలు చేస్తున్న సమయంలో నా భర్త పేరుతో ప్రభువా బ్రదర్ శ్రీనివాస్ గారిని బ్రతికించండి అని ప్రార్థించడం చూచి ఆశ్చర్యపోయాను.

లోకస్తుల ప్రేమకు విశ్వాసులు వెక్కిళ్ళు పెట్టి కన్నీళ్ళతో ప్రార్థించిన వారి ప్రేమకు తేడా స్పష్టంగా చూచాను. గతంలో నా భర్త పరిస్థితిని బట్టి నా తల్లిని పట్టుకొని గట్టిగా ఏడ్చాను. నా భర్త నాతో ధనా, నా జీవితాన్ని నాశనం చేశావు. నేను నాగపూర్‌లో ఉండి చనిపోతే నా ఉద్యోగం నీకు ఇచ్చేవారు. చాలా డబ్బు ఖర్చు అయింది అన్న మాటను బట్టి చాలా బాధపడ్డాను. ఇంగ్లీషు మీడియంలో విద్యాభ్యాసం చేయడం వల్ల నాకు తెలుగు సరిగా రాదు. కాస్త ఓపికగా చదివితే గ్రహించగలను. కన్నీటితో మరోసారి ప్రార్థించాను.

"ప్రభువా నన్ను క్షమించి నా భర్తను బ్రతికించు నీవు మాట్లాడతావని పిన్ని చెప్పింది. నాతో సూటిగా మాట్లాడండి అని వెంటనే బైబిలు తెరచి చూచాను.

"ఆకాశపక్షులను చూడుడి, అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు, అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించు చున్నాడు, మీరు వాటికంటె బహు శ్రేష్టులుకారా?" మత్తయి 6:26

దేవుని వాగ్దానం చూచి ధైర్యం తెచ్చుకున్నాను. నా భర్త పని చేసే ఆఫీసులో ఒక ఆఫీసరు ఫోను చేసి నీ భర్తకు నెలకు లక్ష రూపాయలు జీతముగా

ఇస్తాము అన్నారు. అది డిసెంబరు 13వ తేది నీ కష్టార్జితము అనుభవిస్తావు అన్న వాగ్దానం నెరవేరింది. మంచి జీతం లేని రోజుల్లో అది దేవుని దయ అని స్తుతించాను. ఆ రోజుల్లో ధన సహాయత లేని రోజుల్లో ఆత్మహత్య ప్రయత్నం చేశాను కానీ బైబిలు తెరచి చూడాలనిపించింది. ఆ రోజు వాక్యం ఆశ్చర్యపరచింది. బుద్ధిహీనముగా తిరుగవద్దు నీ కాలమునకు ముందుగా నీవేల చనిపోవుదువు ప్రసంగి 7:17

నేను ఉన్న గది పూర్తిగా మూసి ఉంది నా భర్తకు 14వేల జీతముతో ఉద్యోగము లభించింది. నాకు చిన్న జీతముతో ఉద్యోగము ప్రభువే ఇచ్చాడు. ఒక్క సంవత్సరములో ఫిబ్రవరి నెలలో తిరిగి సామాన్య జీవితాన్ని ఆరంభించాము. నేను నా భర్త క్రీస్తు ప్రేమలో విశ్వాసంలో ఎదుగుట కారంభించాము. వాక్యానుసారముగా నీటి బాప్తిస్మము కొరకు సంసిద్ధమయ్యాను.

**గతంలో ప్రమాదములో కాపాడినది క్రీస్తేనని తెలిపారు :**

2011 వ సంవత్సరములో నేను నా కుటుంబము అమ్మ నాన్నలతో ప్రయాణం చేయు వేళలో ఒక లారి మా కారును గుద్దింది. ఆ లారి డ్రైవరు నిద్ర మత్తులో డ్రైవ్ చేయడం వల్ల సంభవించింది. నా ఇష్ట దైవము నారాయణ అని బిగ్గరగా అరిచాను. మా నాన్న గారికి పళ్ళు గుచ్చుకున్నందున రక్తము కారసాగింది. రెండు టైర్లు విడిపోయి ప్రక్కన ఉన్న పొలంలో పడిపోయాయి. ముందున్న గ్లాసు పగిలింది. ఆ గ్లాస్ పెంకుల వల్ల నా డ్రస్ చినిగిపోయింది. నాకు ఫ్రాక్చర్ అయింది. నాన్నకు స్వల్ప గాయాలయ్యాయి. నా భర్త ఆ కారులో లేరు.బొమ్మ పడిపోలేదు. నాకున్న మూఢ భక్తిని బట్టి వెంకటేశ్వర స్వామి కాపాడారని నమ్మాను. నేను క్రీస్తును నమ్మి బాప్తిస్మం ద్వారా క్రైస్తవురాలిగా మారితే నా బంధువులు స్నేహితుల ముందు ఎట్టి జవాబు ఇవ్వగలను? గతంలో హిందూ దేవుడు రక్షించాడు కదా ఇపుడు నీ భర్తను కాపాడినది యేసేనని ఎలా చెప్పగలవు అని ప్రశ్నించవచ్చు. ఈ కలవరంతో పాపను స్కూలుకు తీసుకొని వెళ్ళే సమయంలో అకస్మాత్తుగా పైకి చూచాను. పెద్ద స్క్రీన్ కనిపించింది. గతంలో యాక్సిడెంట్ లారి గుద్దడం గాయపడు దృశ్యాన్ని చూచాను. ఒక తెల్లని వస్త్రాలతో ఉన్న వ్యక్తి నవ్వుతూ కనిపించారు. మరలా

శబ్ధంతో ఇటు చూడు ధనా, ఆ లారిని చేతితో తప్పించింది నేనే ప్రాణాలను కాపాడానని క్రీస్తు స్పష్టం చేశారు. దేవుడు స్పష్టంగా మాతో మాట్లాడి బాప్తిస్మమునకు సిద్ధపరిచారు. బొట్టు నాకు ఇష్టము గనుక బొట్టు తీయనని పాస్టరు గారికి చెప్పాను.

**క్రీస్తు ప్రేమలో మా పయనం :** మేము వాక్యము, ప్రార్థన, సహవాసము, రొట్టె విరచుటలో ఎడతెగక పాల్గొంటూ శరీర పరంగా ఆత్మీయంగా సజీవంగా ఉంచిన రీతిని బట్టి అద్భుతంగా ప్రార్థన ద్వారా స్వస్థత నిచ్చారు. దీని ద్వారా మతం మార్చుకోలేదు. క్రీస్తు ప్రేమ నడిపింపు ఆయన సజీవుడని మాట్లాడే దేవుడని అడిగినవాటికి స్వరం గాని వాక్యంద్వారా గాని జవాబు ఇచ్చాడు. దేవుడని దృఢంగా చెప్పగా నాకొక స్వరం వినబడింది.

“ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను” ఈ వాక్యము నిజమా అని ఆలోచించగా వింతైన అనుభవం కలిగింది. ఈ అనుభవం బాప్తిస్మ అనుభవానికి తగిన సిద్ధపాటు నమ్మిక నాకు నా భర్తకు కలిగించింది. గతంలో ఇద్దరికి కుల పిచ్చితో పాటు క్రైస్తవులంటే అయిష్టత ఉండేది. ప్రసంగ సారాంశంలో ప్రకటనలో వ్రాయబడినట్లు క్రీస్తు తలుపు తట్టిన తరువాత మన అనుమతితో లోపలికి ప్రవేశిస్తారనియు, మనతో ప్రేమతో భోజనం చేస్తారనియు బైబిలులో ఉందని పాస్టరు తెలిపారు. మేము ముగ్గురముగా బల్లపై కూర్చుని భోజనం చేస్తూ నాలుగవ వ్యక్తి క్రీస్తు కాగలరా? ఆ వాక్యం నిజమా? అని ఆలోచించాను. ఆ రోజు 6 గంటలకు బయటికి వెళ్ళి 10 గంటలకు తిరిగి వచ్చి డిన్నరు పూర్తి చేసుకొని ఒక గదిలో తలుపు మూసి పడుకున్నాము. నిద్రపట్టలేదు. అంతలో మా తలుపు గట్టిగా కొడుతున్నట్లు వినిపించింది. దొంగ కావచ్చు అని గ్రహించాము. వాచ్‌మెన్‌కు ఫోను చేసినా రింగు అవుతుంది కాని తీయలేదు. తలుపు బయట చీకటిలో గొప్ప వెలుగుతో నిండిన మనిషి పాదాలు తెల్లగా మెరుస్తున్నాయి. దొంగ అనుకున్నాము. పాదాల కదలిక చూచి భయపడ్డాను. మొదట దయ్యమని తలంచాను.

ముగ్గరము కలిసి తలుపు తీద్దామని రాత్రి 11.20 నిమిషాల వరకు ఆగాము. తరువాత తలుపు తట్టుట ఆగిపోయింది. తీరా తలుపు తీసి చూడగా ఎవరు కనిపించలేదు. వెంటనే నేను అనుమానపడిన వాక్యభాగం జ్ఞాపకం

వచ్చింది. ఈ సంఘటన ద్వారా క్రీస్తు సజీవుడై వెలిగే పాదాలతో నడిచి నా ఇల్లు చేరి తలుపు తట్టారని నమ్మాను. నా భర్త ఆరోగ్యము సరైన వెంటనే న్యూరాలజి ఆసుపత్రిలో వైద్యం చేయించండి అని సలహా ఇచ్చారు. గతంలో పిన్ని మేము క్రొత్త ఇల్లు కొన్నపుడు బైబిలు బహుమతిగా ఇచ్చింది. ఆ రోజుల్లో నాకు నమ్మకము లేనందున అటకపై అట్టపెట్టెలో ఉంచి మరచిపోయాను. సామాన్లు సర్దుచూ బైబిలు అట్టపెట్టె పడవేయు వేళలో బైబిలు కనిపించగా తెరచి చదివాను. ప్రతి అవసరంలో బైబిలు నుండి తగిన వాగ్ధానములు లభించి ఊరట కలిగించి భయం పోగొట్టుట గమనించాను. మీరు నడచుమార్గములో యెహోవా మీకు తోడుగా ఉంటాడు. తగిన సమయంలో తగిన రీతిగా పరిశుద్ధాత్ముడే అందిస్తాడని కూడా చదివాను. గొప్ప ధైర్యంతో బెంగళూరు ప్రయాణమై డాక్టరును సంప్రదించగా ఉచితముగా మాకు 15 రోజులు వైద్యం చేస్తామని అభయమిచ్చారు. గతంలో దయ్యాలు లేవని చెప్పేవారంతా అబద్దాలు చెప్పుచున్నారని అపోహను తొలగించుటకు ఆస్పత్రిలో ఒక సంఘటన ద్వారా దేవుడు నా అనుమానమును తీర్చాడు. గతంలో నా భర్తకు నీరస స్థితిలో ఉండి గుంటూరు చేరినపుడు కాకానితోట దేవదాసయ్యగారు స్థాపించిన మందిరము మహిమ గలదనియు సోమవారములు ప్రత్యేక ప్రార్థనలు జరుగునని ఎవరో చెప్పగానే అక్కడికి వెళ్ళాము. 2013వ సం॥ ఆ రోజు భక్తుల ప్రవాహం చూచి ఎంత పిచ్చిలో ఉన్నారు. త్రాడు కట్టిన వేదిక దగ్గర వ్యక్తులు దయ్యాలు పట్టిన వారనియు యేసు నామంలో ఆఖరి సమయంలో యేసు రక్తములో నూనె రాసి ప్రార్థిస్తారని తెలిపారు. అలాగైతే డబ్బులు ఇచ్చి ఆకర్షణకై వ్యక్తులను పిలిచి అందరు నమ్ముట కొరకు ఏర్పాటు చేశారని భ్రమపడ్డాను. ఆ తరువాత బెంగళూరు ఆస్పత్రిలో నేను నా భర్త క్రీస్తును విశ్వసించి బాప్తిస్మము తీసుకొని ఎక్కడికి వెళ్ళినా బైబిలును చేతబట్టుకొని వెళ్ళేదానిని. నన్ను చూచిన ఒక నర్సు అమ్మా మీరు క్రీస్తును నమ్ముకున్నారా? అని ప్రశ్నించింది. నేను కూడ హిందూ మతంలో జీవించాను. నా చెల్లికి దయ్యం పట్టింది ప్రార్థన ద్వారా విడుదల పొందింది అని చెప్పి, కట్టు బట్టలతో వచ్చిన మాకు రెండు దుప్పట్లు ఇచ్చింది. నా భర్త బెడ్ మీద పండుకొనగా నేను క్రింద పడుకున్నాను. నా ముఖంలో ముఖం పెట్టి చూస్తున్న నల్లని

ఆకారాన్ని చూచి భయపడ్డాను. కళ్ళు మూసుకున్నాను తెరిచి చూడగా నన్నే చూస్తుంది. నేను లేచి కూర్చున్నాను అది కూడ లేచి కూర్చుంది. బైబిలును తీసుకొని నా గుండెపై ఉంచాను. దయ్యములు ఉన్నాయి యేసునామములో విడుదల పొందగలమని ధైర్యంగా నమ్మాను. మా పెద్దమ్మ కూడ ప్రభువును నమ్మింది. ఆమె క్రమంగా ప్రార్థనకు వెళ్ళే బెతెస్థ ప్రార్థనా మందిరము చోడవరంలో ఉండేది. ముస్లిం మతం నుండి రక్షించబడిన పాస్టర్ మార్కు గారు చేతులుంచి ప్రార్థన చేయగా క్రింద పడిపోవుట చాలా చూచాను. దాసరి పాలెంలో నేడు పని చేస్తున్నారు. ఆయన నాపై చేతులుంచి ప్రార్థన చేయగా పడిపోసాగాము. శక్తితో పని చేస్తే పరిశుద్ధాత్మ పని చేస్తుందని స్వయంగా నమ్మి సంశయం పోగొట్టుకున్నాను. ఈ విషయాలన్ని గమనించముందే బాప్తిస్మం కొరకు పేరు ఇచ్చాము. మా నాన్న గారికి మేము ఇద్దరము అంటే చాలా ఇష్టము. బాప్తిస్మము తీసుకొనకముందు ఆయనతో సంప్రదించి అనుమతితో తీసుకోవాలని వ్యతిరేకిస్తారన్న భయం ఉన్ననూ ప్రార్థించి నాన్న అనుమతి కోరాను. ఆ దేవుడు మీకు మేలు చేశాడు కదా మీ ఇష్టం అన్నారు. మా నాన్న బాప్తిస్మం కై సమ్మతించిననూ కొన్ని నిబంధనలు పాటించాలని చెప్పారు. మొదటిగా బొట్టు తీయరాదు, మా ఇంట పూజలకు నీవు రావాలి, అన్నారు సమ్మతించాను. ఆ తరువాత బాప్తిస్మం దగ్గర ఉండాలి అని అడిగాను ఆయన కూడ వచ్చారు అది 2014 ఫిబ్రవరి 27 వ తేది గనుక బాగా ప్రార్థించుకున్న రోజులలో 20వ తేది బొట్టు పదే పదే జారిపోతుంది. బొట్టు అందమిస్తుందని నా నమ్మకము. ఆ రోజు నా హృదయాంతరంగం నుండి ఒక మూగ స్వరం విన్నాను.

అమ్మా, నేనే లేకపోతే నీకు అందం ఎక్కడిది, నా భర్త నాకేమి ఆటంకం పెట్టలేదు. బొట్టు ఉన్నా లేకపోయినా నీవు నాకు నచ్చుతావు అన్నారు. ప్రతి రోజు పాపను స్కూలు నుండి ఇంటికి చేర్చు సమయంలో పుట్టింటికి వెళ్ళేదాన్ని ఆ రోజు నాన్న నీ ముఖంపై బొట్టులేదే జారిపోయిందా అన్నారు. అప్పటికి సరిగ్గా 3 నెలలు బొట్టు పెట్టుకోలేదు. మా నాన్న గమనించకుండా దేవుడే కాపాడారు. మా తల్లి బొట్టు మానివేసి 3 నెలలు అయింది అని చెప్పింది.

**వ్యాధి నయమయిన తరువాత ఉద్యోగము అద్భుతంగా లభించుట :**

నా భర్త చాలా సమర్థవంతంగా పెద్ద ఉద్యోగం చేసేవారు. కాస్త ఆరోగ్యం కుదుట పడగా ఏదైనా చిన్న ఉద్యోగంలో చేరితే మనసు బాగా ఉంటుందని చాలా మంది సలహా ఇచ్చారు. ఉద్యోగ ప్రయత్నం చేయాలంటే నడక సరిగా లేదు. క్రొత్త యవ్వనస్తులను ఎన్నుకునే ఈ రోజుల్లో ఉద్యోగం సాధ్యమా అనుకున్నాము. మేము నమ్మిన దేవుడు అసాధ్యాలను సుసాధ్యం చేయగలడు కద! ఒక చిన్న ఉద్యోగం 14 వేల జీతంతో దేవుడు ఇప్పించాడు. నాకు 3000 రూపాయలకు చిన్న ఉద్యోగం లభించింది. గతంలో 40 వేలు సరదాగా ఖర్చు పెట్టేవారము. ఇపుడు ఇంట్లో ఏమి సరిగా లేక నా భర్తకు పచ్చడి అన్నం పెట్టి బాధపడేవారము. ప్రభువా 40 వేలు గల జీతం ఇప్పించండి అని కన్నీటితో ప్రార్థన చేశాను. అడుగుడి మీకియ్యబడును అనే వాగ్దానాన్ని నమ్మి 5వ బెంజ్ సర్కిల్ మేనేజరు పోస్టును దయ చేశారు. లక్ష 40 వేల జీతం దయచేశారు. ఫ్లై ఓవర్ నిర్మాణం బాధ్యతను ఇచ్చారు. యెహోయాకీను చెరపట్టబడిన 5వ సంవత్సరం, 5వ నెల 5వ దినమున యెహోవా వాక్కు ప్రత్యేక్షమాయెను. సరిగ్గా మేనెల 5వ తేది ఉద్యోగంలో చేరారు. ఆ ముందు కాలంలో అపాయింట్‌మెంటు లెటర్ చేతికి రానందున ప్రార్థన చేశాను అదే రోజు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు మెయిల్ వచ్చింది. దేవునిని మహిమ పర్చాము. మమ్ములను శ్రమ ద్వారా రక్షించుకొని గొప్ప సాక్షులుగా నిలిపిన క్రీస్తుకే ఘనత, మహిమ కలుగును గాక. ఆమెన్.

# 8. ప్రభువు గొప్ప ఆదరణ కర్తగా నా జీవితాన్ని నడిపించి ఆత్మల జాలరిగా సేవ కొరకు సిద్ధపరిచారు.

**అబిగయేలు, హైదరాబాదు**

**"మీరు నన్ను ఏర్పరచుకొనలేదు మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీకనుగ్రహించునట్లు మీరు వెళ్లి ఫలించుటకును, మీ ఫలము నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని." యోహాను 15:16**



**పరిచయం:** ప్రభువు నామముకు మహిమ కలుగును గాక. చదువరులకు నా శుభాకాంక్షలు. నా ప్రియమైన రక్షకుడు మొదటిగా మనలను ఏర్పరచుకున్నాడు. నేను నిన్ను ఏర్పరచుకొన్నాను అని తెలిపాడు. తన సేవలో నడిపిస్తున్నారు. ఆయన తన పనికై నియమించుకున్నారు. నా అసలు పేరు మాధవి నిష్టగల హిందూ కుటుంబంలో జన్మించాను. పూజలు నోములు వ్రతాలు ఆచారముల మధ్య పెరిగాను. మా నాన్నమ్మ మడి కట్టు కొని నిలబడి రోజు శ్రద్ధగా పూజలు చేస్తుండగా గమనించేదాన్ని. నేను కూడ ఆమెలాగ పూజలు చేయాలని మక్కువ ఉండేది. నేను బాల్యంలో ఆడుకొనుటకు ఇష్టపడేదానిని. చదువుకొనుట కూడ చాలా ఇష్టంగా ఉండేది. ఇంటరు 2వ సంవత్సరం చదివే వరకు చాలా పూజలు చేసే దాన్ని అప్పటి నుండి నా ఆలోచన మారింది. యేసు గురించి తెలుసుకొనుటకు ఆసక్తి లేదు. నా స్నేహితురాలు పెర్సిస్ నాతో స్నేహం చేయగా చాలా సమయం క్రీస్తు గురించి మాట్లాడేది సండే స్కూలు పాటలు నేర్పించేది. తను మా ఇంటికి వచ్చినపుడు విగ్రహాలు చూచి చాలా బాధపడింది. నేను నిజ దేవుని తెలుసుకోవాలని నా కొరకు భారంతో ప్రార్థన చేసేది.

ఆమె ప్రార్థించిన 6 సంవత్సరాల తరువాత నాలో క్రీస్తు పని చేసారు. రక్షణ కార్యం సఫలత లభించింది. నేను 10వ తరగతిలో ఉండగా క్రీస్తు గురించి క్లుప్త సువార్త వినుట సంభవించింది. అతని పేరు శేఖర్ మా కుటుంబానికి స్నేహితుని కుమారుడు. మా ఇంటి ప్రక్కన నివసించేవారు.

బయటకు వెళ్ళు తరుణంలో వాళ్ళ తాళం చెవి మా ఇంట్లో పెట్టి తరువాత తీసుకునేవారు. మా ఇంట్లో విగ్రహాలు చూచి ఎక్కడి నుండి వచ్చాయో ఎక్కడికి వెళతాయో తెలియదు గాని క్రీస్తు శకము అని పిలువబడే క్రీస్తును గూర్చి సోషల్ స్టడీ పుస్తకంలో చదువగలము. క్రీస్తు ఈ లోకంలో పుట్టాడు, జీవించాడు, చనిపోయి తిరిగి లేచాడని సువార్త చెప్పాడు. అది అతి సాధారణ సంభాషణ మాత్రమే. నాకయితే అతను చెప్పినదంతా నమ్మాలనిపించింది. అమ్మతో వివరంగా చెప్పాను అమ్మ కొట్టిపారేసింది. ఏ మతానికి తగిన నియమాలు వాటికున్నాయి అంది. ఇంటరు రెండవ సంవత్సరంలో ప్రవేశించాను. ఇష్టమైన పని ఆరంభించి పూర్తి చేయడం ఇష్టంగా ఉండేది. ఒక ఆదివారం యధావిధిగా పూజ చేస్తుండగా నా మనసులో వింత ఆలోచనలు చెలరేగాయి. నేను తప్పుచేస్తున్నానా? అర్థం లేకుండా విగ్రహాల పూజ చేస్తున్నానా? మనం మోస్తేనే అవి కదులుతాయి వాటికి చలనం లేదు. ఈ రీతిగా ఆలోచించి పూజ చేయుట ఆపేసాను. ఎన్నో సంవత్సరాలుగా చేసిన పూజలు మాని వేసాను. 10 రోజులుగా ఎవరికీ చెప్పకుండానే మానివేసాను. ఎదురింట్లో నివసించే అంకుల్ గారు మా నాన్న గారితో చనువుగా ఉండేవారు. మా నాన్నగారితో రాజుల కథలు సువార్తగా చెప్పేవారు. అంతే కాదు బైబిలును బహుమతిగా ఇచ్చారు. ఒకరోజు ఆ బైబిలు చూడగానే ఆసక్తితో కవరు తీసి ప్రారంభం చదివాను. అశ్చర్యపడే విధంగా సృష్టి వివరణ ఉంది. నా మనస్సును హత్తుకొన్నది. చిన్న పార్టులన్ని కలిపి సమకూర్చగా అందమైన గడియారం కాగలదు. సృష్టి వివరాలన్ని సమకూర్చగా సృష్టికర్త ఎవరో తెలుసుకోగలము. అసలు దేవుడనేవారు ఎవరు? త్రిమూర్తులంటే ఎవరు? కొందరు దేవుడు లేడంటారు కొందరు మనిషి కోతి నుండి వచ్చాడంటారు, ఇవన్ని నా ఆలోచనలే.

మా నాన్న యధావిధిగా బైబిలు పెట్టి వదిలేసారు. నాన్న క్రైస్తవుల గురించి చెప్పినపుడు చిరాకు పడేవాడు. ఆ స్నేహితులు గ్రహించి దూరమయ్యారు. భక్తసింగు గారి సాక్ష్యము చిన్న పుస్తకము దొరికింది. ఆయన సాక్ష్యమును ధ్యానిస్తూ 6 నెలలు గడిపాను. అది నన్ను చాలా ప్రభావితం చేసింది. సృష్టి గురించిన ఆయన ప్రభావం నాలో కొత్త నమ్మకం కల్గించింది. గొప్ప దేవుడున్నాడు నేను ఎక్కడి నుండి వచ్చాను చనిపోతే ఎక్కడికి వెళతాను. గతంలో నా స్నేహితుని కొడుకు "యేసుని నమ్మితే మోక్షం లేకుంటే నరకం తప్పదు" అని యేసును గురించి సువార్త చెప్పాడు. ఆయన మన పాపాల

కొరకు చనిపోయాడు మనం ఆహ్వానిస్తే మన హృదయంలోకి వస్తాడు రక్షణ దయచేస్తాడని వివరించాడు. నా హృదయంలో ఆ మాటలు పని చేసాయి. నా పాపాలన్ని క్షమించమని ప్రార్థించాను. బైబిలు చదువుటకారంభించాను. మత్తయి సువార్తలో 22 అధ్యాయాలు చదివాను. నేను బైబిలు చదువుట చూచి సి.యస్.ఐ చర్చిలో ఇవ్వమని చెల్లెలుకు చెప్పాడు. ఇంటరు 2వ సం॥లో విశ్వాస యాత్ర ఆరంభమయింది. నన్ను ఆత్మీయంగా బలపర్చువారెవరూ లేరు. భక్త సింగు గారి పుస్తకములో శ్రమలో ఉన్న ఉద్దేశ్యము దేవునికే తెలుసు. శ్రమలో ఆనందించి దేవుని స్తుతించాలని ఆయన అనుభవం ద్వారా నేర్చుకున్నాను. నేను పండుగలలో పాల్గొనకపోవుట వల్ల కొట్టి బాధించేవారు తిట్టేవారు. చాలా బాధపెట్టి క్రీస్తును నమ్మవద్దు అనేవారు.

బాధలో దేవుని స్తుతించి నెమ్మది పొందాను. నన్ను డాక్టరుగా చూడాలని చాలా ఆశించారు. క్రీస్తును నమ్మినందుకు దగ్గరలో ఉన్న కాలేజిలోనే చేర్పించారు. మంచి కాలేజిలో సీటు వచ్చింది కాని వద్దన్నారు. ఆ కాలేజిలో చేర్పించినందున క్రైస్తవ స్నేహితురాలు పరిచయమయింది. ఫార్మసీలో సీటు వచ్చేంత వరకు ఒక నెల నాతో ఉన్నపుడు నన్ను ఆత్మీయంగా బలపర్చింది.

బాప్టిస్టు చర్చి పాస్టరుగారు నా స్నేహితురాలు ప్రీతికి బంధువు గనుక ప్రీతి వెళ్ళునపుడు నాకు బాధ్యతలు అప్పగించి ఆత్మీయంగా బలపర్చింది.

ఆ పాస్టరు గారి భార్య నన్ను చాలా ప్రేమతో చూచుకునేవారు. కాలేజి సమీపంగా ఉండుట వల్ల నా అనుకూల సమయంలో స్వేచ్ఛగా వెళ్ళి ప్రార్థించే అవకాశమిచ్చారు. నా తల్లిదండ్రుల రక్షణ కొరకు సోమవారం నుండి శుక్రవారం వరకు ఖాళీ సమయంలో చర్చికి వెళ్ళే అవకాశమిచ్చారు భారంతో ప్రార్థించేదాన్ని ఆత్మీయంగా బలపడసాగాను. 1997వ సం॥ జనవరి 1వ తేదిన వాగ్దానం యెషయా 54:11 వాక్యాలనందించారు. చాలా ఆదరణ పొందాను. "ప్రయాసపడి గాలివానచేత కొట్టబడి ఆదరణలేక యున్నదానా, నేను నీలాంజనములతో నీ కట్టడమును కట్టుదును నీలములతో నీ పునాదులను వేయుదును. మాణిక్యమణులతో నీ కోటకొమ్ములను సూర్యకాంతములతో నీ గుమ్మములను కట్టుదును ప్రశస్తమైన రత్నములతో నీకు సరిహద్దులు ఏర్పరచుదును". యెషయా 54:11

దేవుని కొరకు నాకు ఆకలి దప్పులుండేవి. నేను చర్చికి వెళ్ళకుండా చాలా కట్టుదిట్టం చేశారు. కనీసం పెన్ను, పెన్సిలు కూడ స్వయంగా కొనే స్థితి లేదు.

నాకిచ్చిన వాగ్దానం గురించి గ్రహింపు లేదు. ఆ ప్రాంతాలలో ఉన్న యూత్ డైరెక్టర్ గారిని సంప్రదించాను. అమ్మా, నీ జీవితాన్ని ఆత్మీయంగా కట్టబోతున్నారు. వాగ్దానం ఎత్తిపెట్టి ప్రార్థించు అదే రోజుల్లో కాలేజిలో కెమిస్ట్రి లెక్చరరుగా ప్రత్యేక క్లాసు ఉందన్నారు. నాకు చాలా అనుకూల సమయంగా తోచింది. ఒంటరిగా చర్చికి వెళ్ళి ప్రార్థించుకోవచ్చు అనుకొని ఆశించాను. నేను కోరినట్లే ఆ సమయమంతా చర్చిలో గడిపి తిరిగి వచ్చే సమయంలో మా అక్క, చెల్లి ఎదురయ్యారు. చర్చికి వెళ్ళానని తెలిసిపోయింది. నేను కాలేజిలో లేనని తెలుసుకున్నారు. ఇంట్లో అమ్మ నాన్నలకు చెప్పినపుడు యుద్ధం జరుగు తుందనుకున్నాను. వెంటనే ప్రభువును ప్రార్థించాను. ప్రభువా శ్రమలో ఆనందించాలని భక్తసింగు గారి సాక్ష్యంలో తెలిపారు కద! శ్రమలు ఎదుర్కొవడానికి ధైర్యం కావాలని అడిగాను. ఇంట్లో అందరూ నాతో మాట్లాడడం తగ్గించారు. అమ్మ నన్ను పిలిచి ఎక్కడికి వెళ్ళావు అని అడిగింది స్నేహితురాలి ఇంటికి వెళ్ళానని చెప్పాను. నాన్న కోపపడుచుండగా నాన్న

నేను నిజమైన దేవుని నమ్ముతున్నాను అని చెప్పాను. సరే, మా ఇంటిలో హిందువుగా ఉండాలి లేదా గన్నవరంలో తాతగారి ఇంటిలో వదిలిపెడ్తాను అన్నారు. క్రీస్తును నమ్మినవారు అక్కడ ఉంటారు. నేను ఇల్లు వదలి ఉండాలంటే బాధగా ఉంది. గన్నవరంలో తాతయ్య నాన్నగారి కంటే కఠినంగా ఉంటారు. నాకు దారి లేక పాస్టరుగారి ఇంటికి వెళ్ళాను.

దేవునికి ప్రార్థన చేశాను ప్రభువా నా పరిస్థితి నీకు తెలుసు నా జీవితంలో నీ చిత్తం నెరవేరాలి అని కట్టుబట్టలతో పాస్టరు గారి ఇల్లు చేరాను. పరిచర్య చేసే సంజీవమ్మ పాస్టరుగారిని కలువడానికి వారింటికి వచ్చారు. ఆమెతో పరిచయం కల్గింది. ఆమె నా కొరకు ప్రార్థన చేసింది. అమ్మా నీవు ఇల్లు వదలి రాకూడదు . తగిన సమయం కొరకు కనిపెట్టు అని నన్ను మా ఇంటికి చేర్చింది. ఆ తరువాత రోజు కాలేజికి వెళ్ళాను. వీలు చూచుకొని పాస్టరుగారితో మాట్లాడాను ఆయన ప్రార్థన చేసి దేవుడే తగిన సహాయం చేస్తారని ప్రార్థించారు. ఆదరించారు. దేవుడు మా నాన్నలో మార్పు తెచ్చాడు. బైబిలును నాకు బహుమతిగా పేరు రాసి ఇచ్చాడు. నా బైబిలు పాస్టరు గారికి ఇచ్చారని బాధపడ్డాను. నాన్నగారే స్వయంగా బైబిలు నాకిచ్చినందుకు ఆనందించాను.

నేను బైబిలు చదువుటకు అనుమతించారు. నేను ప్రార్థించుటకు ఇంట్లో అనుమతి ఇచ్చారు. రేడియో కార్యక్రమాలు విశ్వవాణి, ప్రేమధార ప్రతి దినం వినేదాన్ని. హెబ్రోను మందిరానికి వెళ్ళాను. 20 నిమిషాల దూరంలో ఉన్నది. సంజీవక్క సహాయపడింది. ఫిబ్రవరిలో అక్కడికి వెళ్ళాను మార్చిలో బాప్తిస్మం తీసుకొనుటకు సిద్ధపడ్డాను. నేను ఒక్క డ్రస్సు మాత్రమే ఉండగా నాకు వేరే డ్రస్సు ఇచ్చారు. బాప్తిస్మం తీసుకొని నా వస్త్రములతో ఇంటికి చేరాను. బాప్తిస్మం రహస్యంగా తీసుకున్నాను ప్రభువు నాకు మంచి వాగ్దానమిచ్చారు.

బాప్తిస్మం తీసుకున్న కొన్ని రోజులకు మార్చి 10 తేదిన దేవునిలో ఆనందించగా మార్చి 26వ తేదిన ప్రమాదానికి గురయ్యాను. నేను నమ్మిన దేవుడు రక్షించారని అమ్మ సాక్ష్యమిచ్చింది. దేవుని నమ్మినందుకు ఇలా జరిగిందని నిందిస్తారని బాధపడ్డాను. నా కన్ను పోకుండా దేవుడే కాపాడారు. నా కుటుంబ రక్షణకై ప్రార్థిస్తునే ఉన్నాను. ప్రభువు వాగ్దానాల ద్వారా ధైర్యమిచ్చారు.

అందుకు వారు "ప్రభువైన యేసు నందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురని చెప్పి అతనికిని అతని ఇంట నున్న వారికందరికిని దేవుని వాక్యము బోధించిరి. అపొ 16:31

**నా సోదరి భార్గవి రక్షణానందం :**

రోజు నేను విశ్వవాణి ప్రసంగాలు వినేదాన్ని. నా చెల్లి రక్షించబడుటకు ముందు నేను కూడ సందేశాలు వింటాను అన్నది. నా చెల్లెలుకు బైబిలు సందేశాల పట్ల ఆసక్తి ప్రభువే కల్గించారు. మా తల్లి ఇంట్లో లేనపుడు వాక్య సందేశాలు వినుట వలన ప్రభువు తన హృదయాన్ని కదిలించారు. ఆమె రక్షణ ద్వారా సత్యం నిరూపించబడింది. మిక్కిలి అనుకూల సమయమును బట్టి పాప ప్రాయశ్చిత్త ప్రార్థన చేసుకున్నది. పాపం ఒప్పుకొని రక్షణ పొందింది. మా తల్లి చెల్లిలో ఆసక్తిని గమనించింది. నీవు నమ్మేది కాక చెల్లిని కూడ మార్చావా అని బాధపడింది. అక్క కూడ మారాలని ప్రార్థించాను. నా ప్రార్థన, సంఘ ప్రార్థన మూలంగా అక్కలో కూడ మార్పు కల్గింది. దేవుడు ఆమెను దర్శించాడు. ఆమె రోజు 22 అధ్యాయాలు చదివేది. పూజలు చేసేది. నీలో ఉన్న ఆనందం నాలో లేదు ఎందుకు అని ప్రశ్నించింది. క్రీస్తును నమ్మితే

సంతోషమిస్తారని చెప్పాను. క్రీస్తు గురించి సువార్త చెప్పాను పాపాలు ఒప్పుకొని రక్షణానుభవం పొందింది. చాలా నెమ్మది కల్గిందని ఆనందించింది. ముగ్గురము క్రీస్తును నమ్మాము. మూడు దీపాలు మా ఇంట్లో వెలిగాయి. అమ్మ నాన్న వెలిగించబడాలని భారంతో ప్రార్థించాము.

ఆ తరువాత అమ్మ నాన్న హైదరాబాదు వెళ్ళి తిరిగి వచ్చారు. అక్క పూజలు మానింది. అమ్మ, నాన్న ఇద్దరు దు:ఖపడ్డారు. మనకు విరోధంగా వేరే మతంలోకి వెళ్ళిపోయారు అని బాధపడ్డారు. అక్క ఇంజనీరింగు ఆఖరి సంవత్సరంలో ఉన్నపుడు సంబంధం వచ్చింది. అన్ని మంచిగా ఉన్నాయి గాని రక్షణ లేదు ముగ్గురం భారంగా ప్రార్థించాము. సంబంధం వారు అక్కను చూడటానికి వచ్చారు. ఈ సంబంధం తప్పకుండా ఒప్పుకోవాలని నాన్నగారు సూచించారు.

మేము ముగ్గురము బాగా ప్రార్థించాము. సువార్త బోధించాలని ప్రార్థించాము దేవుడు వాక్యం ద్వారా సూటిగా మాట్లాడారు. భయపడక మాట్లాడుము మౌనంగా ఉండవద్దు. ఆ మాట ఆధారంగా అక్క కాబోవు భర్తతో మాట్లాడాలని అడిగి దీనముగా తన నమ్మకాన్ని గురించి చెప్పింది. యేసు నిజమైన దేవుడు నేను ఆయనను నమ్ముకున్నాను అని చెప్పగా విన్నారు. ఆ అమెరికా ఇంజనీరు ప్రశాంతంగా విని, నా తల్లిదండ్రులు సమ్మతించినచో నాకేమి అభ్యంతరము లేదన్నారు. మా నాన్న మా సంభాషణ చాటుగా విన్నారు. యేసు గురించి చెప్పినందుకు వారు వెళ్ళిపోయారని నాన్న బాధపడ్డారు. నాన్న ఆఫీసులో సంబంధం వారు వచ్చి వెళ్ళారని తెలిస్తే చాలా అవమానంగా భావించి ఆత్మహత్య ప్రయత్నం చేశారు. యేసును చాలా దూషించేవారు. మీ ముగ్గురికి నా ఆస్తిని పంచను అని విసుగ్గా చెప్పారు. మేము భారంతో ప్రార్థించాము. మేము అమ్మ నాన్నలతో కలిసి జీవించుట అసాధ్యమని యేసునే వెంబడించాలని నిర్ణయించు కున్నాము. అమ్మ మనసులో గలిబిలి చెలరేగింది. బాధతో నలిగిపోయినపుడు విశ్వాసులైన స్త్రీలు అమ్మను దర్శించారు. వారంతా క్రీస్తు గురించి సువార్త బోధించారు. ఆమె మనస్సులో ప్రశ్నలు తలెత్తగా నేను వివరించి చెప్పాను. అమ్మ ఎంతో ప్రశాంతంగా రక్షణానుభవం పొందింది. నాన్నకు సందేహం కల్గింది అమ్మ పూజ చేయలేదని ఆలోచించసాగాడు.

నలుగురము భారంతో నాన్న గారి కొరకు ప్రార్థన చేశాము. సరిగ్గా 15

రోజులలో ఒక క్రైస్తవ వివాహానికి వచ్చి వివాహంలో దైవజనుని సందేశం విన్నారు. “ఏ బేధము లేదు అందరూ పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు” అన్న వాక్యం నాన్నగారిలో పని చేసింది. అమ్మా, నేను కూడ పరలోకం చేరాలనే ఆశ ఉందని చెప్పుటకు ఆశించినాడు

గొఱ్ఱెపిల్ల మహోత్సవంలో పాలు పొందాలనే ఆశ ఉందన్నాడు. ఆ మాట విని దేవుని స్తుతించాము. పాపాలన్ని ఒప్పుకున్నారు. క్షమించమని కోరి క్రీస్తు బిడ్డగా మారారు. యెహోషువ చెప్పినట్లు నేనును నా ఇంటివారును యెహోవాను సేవిస్తామని నిర్ణయించుకున్నాము.

“అందుకు వారు ప్రభువైన యేసు నందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురని చెప్పి అతనికిని అతని ఇంటనున్న వారికందరికిని దేవుని వాక్యము బోధించిరి”. ఆ వాక్యం మా పట్ల నెరవేరింది. మేము క్రీస్తును నమ్ముటను బట్టి వివాహాలు ఎలా జరుగుతాయని ఆలోచించసాగారు. అమ్మ నాన్న నీటి బాప్తిస్మం తీసుకున్నారు. అక్క ఎవరిని వివాహం చేసకోవాలో చూపించి ఘనంగా వివాహం జరిపించారు. బావగారు దేవుని సేవలో ఉన్నందున 2000 మంది హజరయ్యారు. మొదటి క్రైస్తవ వివాహము ఘనంగా జరిగించారు. నాన్నమ్మ కూడ దేవుని నమ్మింది. నన్ను ప్రభువు సేవకు పిలుస్తున్నారని గ్రహించాను. అయినా నా ఆశను బట్టి నా హృదయంలో నుండి వస్తుందా అని కనిపెట్టాను. దైవజనుని ద్వారా నిర్ణయము స్థిరపరిచారు. ఉద్యోగ ప్రయత్నము చేసి 3 నెలలు మాత్రమే చేశాను. నేను సేవ చేయుట దేవుని చిత్తమా కాదా? వాక్యం ద్వారా మాట్లాడమని ప్రార్థన చేసాను.

వాక్యం ద్వారా నా నిర్ణయాన్ని స్థిరపరిచారు. ఆయన “నిశ్చయముగా నేను నీకు తోడై యుందును, నేను నిన్ను పంపితిననుటకు ఇది నీకు సూచన, నీవు ఆ ప్రజలను ఐగుప్తులోనుండి తోడు కొని వచ్చిన తరువాత మీరు ఈ పర్వతముమీద దేవుని సేవించెదరనెను”. నిర్గమ 3:12

అయితే యాకోబూ, నిన్ను సృజించినవాడగు యెహోవా ఇశ్రాయేలూ, నిన్ను నిర్మించినవాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు నేను నిన్ను విమోచించియున్నాను భయపడకుము, పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను నీవు

నా సొత్తు. యెషయా 43:1

దైవ సేవకునితో వివాహము తరువాత ఇద్దరు బిడ్డలనిచ్చారు. మెదక్‌లో ఒక్క సంవత్సరం, హైదరాబాదు కూకట్‌పల్లిలో 15 సం॥లు సేవించాము. హెూరేబు ప్రార్థన మందిరములో సేవిస్తున్నాము. మానసిక ప్రతి కూలతలో ఆత్మీయ పోరాటాలలో ఎన్నో సమస్యలు శ్రమలో తర్ఫీదునిచ్చి విలువైన పాఠాలు నేర్పారు. మరణించే పరిస్థితుల నుండి విడిపించారు. నా భర్తకు భయంకర యాక్సిడెంటు సంభవించగా నాలుగు చోట్ల ఫ్రాక్చర్ల ద్వారా చాలా బాధపడవల్సి వచ్చింది. ఇంటికి తెచ్చిన 10 రోజులలో ఊపిరితిత్తులలో రక్తం గడ్డ కట్టిందట డాక్టర్లకే అర్థం కాలేదు. దేవుడు కష్టాల్లో స్తుతించుట నేర్పారు. దేవుని అనుమతి లేకుండా మాకు ఏది జరుగదు అనే నమ్మకంతో ఉండి దేవుని స్తుతించాను. ఒక నెల ఆసుపత్రిలో ఉంచారు. రక్తం పల్చన చేయు మందులు ఇచ్చారు. ఒక నెల ఆక్సిజను ద్వారా జీవంతో ఉండగలిగారు. ఆ తరువాత ఊపిరి సాధ్యమయింది. దేవునికి అసాధ్యమేదైనా కలదా? డాక్టరు నర్సులు మా పరిస్థితి గమనించి మీ దేవుడు గొప్పవాడు, శక్తిమంతుడు అని చెప్పేవారు. గాయం చేయువాడు గాయం మాన్పువాడు క్రీస్తు ఈ అనుభవాలనిచ్చాడు. ఎంతో ప్రభావము చూపాడు. 1 సం॥ 6 నెలలు మందులు వాడారు. నిన్ను సృజించినవాడను, నిర్మించినవాడను నేనే అని వాక్యంద్వారా మాట్లాడి, గొప్ప విశ్వాసంతో నిలిపారు. సి.యమ్.సి వెల్లూరులో పరీక్షలు చేయించగా 2008లో సంపూర్ణ స్వస్థత లభించిందన్నారు రెండవ బిడ్డను డెంగ్యు జ్వరం నుండి బాగు చేశారు. నేను జాయింట్ పెయిన్స్ వల్ల 2 సం॥ మందులు వాడాను ఉన్నత స్థలంలో ఉంచగలనని వాగ్దానమిచ్చారు. వినూత్న అవకాశాలు అందించి మహిమ పొందుకున్నారు. చివరిగా ఎవరినైనా ఉపేక్షించుకొని క్రీస్తును వెంబడించే ధన్యతనిచ్చారు. కృప ద్వారా సిలువను మోసే ధన్యత అంతులేని ఆశీర్వాద మిస్తుంది. దేవునికే మహిమ కలుగును గాక. ఆమెన్

# 9. అయోగ్యుడను అనామకుడను, అందరిచే తృణీకరించబడిన నన్ను నా రక్షకుడు విలువైన సేవకునిగా తీర్చిదిద్దాడు

బ్రదర్ భరత్, అస్సాం

**"అతి శ్రేష్ఠమైన గోధుమలననుగ్రహించి వారిని పోషించెదను, కొండ తేనెతో నిన్ను తృప్తిపరచెదను." - కీర్తనలు 81:16**



**పరిచయం :** ప్రభువు నామములో అందరికి వందనాలు. ఈ సాక్ష్యమును అమెరికాలో ఉన్న సీయోను ప్రార్థనా సహవాసంలో పంచుకొనే ధన్యత ప్రభువు నాకిచ్చారు. నన్ను మరణానికి అప్పగించక సజీవంగా నిలిపి ఆత్మల జాలరిగా నన్ను సిద్ధపరచిన నా రక్షకుని సదా స్తుతించి మహిమపరచగలను. నా సాక్ష్యాన్ని అందరికి పంచుటకు సహకరించినవారికి నా నిండు కృతజ్ఞతలు. నా పేరు భరత్ నేను తెలంగాణలో ఒక చిన్న గ్రామంలో జన్మించాను. నా తల్లిదండ్రులు కూలి పని చేసి జీవించేవారు. ఆ పేద కుటుంబంలో పుట్టినందుకు నేను దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించగలను. బాల్యం నుండి నా జీవితం అద్భుతాల నిలయంగా గడిచింది. బాల్యంలో నేను అందరి బాలుర వలె ఉండేవాడిని కాదు. జన సంచారము లేని ప్రాంతాలలో గుట్టలు, అడవి ప్రాంతాలలో ఒంటరిగా తిరిగేవాడిని. నేను చేస్తున్న పని నాకే అర్థమయ్యేది కాదు. అయోమయంగా ఉండి ప్రయత్నించే వాడిని. ఇతరులు కూడ నన్ను అర్థం చేసుకొనలేకపోయారు. నా ప్రవర్తనను బట్టి తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు చాలా తిట్టేవారు. మనిషి లక్షణాలు నాలో లేవని జంతువు లక్షణాలున్నాయని విమర్శించేవారు

నా తోటి స్నేహితులతో ఆడుకొనుటకు వెళ్ళునపుడు వారంతా నన్ను పిచ్చివాడని జంగ్లీ అని పిలిచేవారు. నా ప్రవర్తన వింతగా ఉండుట వల్ల నా తల్లిదండ్రులు ఒక రోజు చిలక పంచాంగము చూపించారు. అక్కడ కూడ నాకు అవమానం ఎదురైంది.

ఇప్పటికీ అది చూపించుకొనేవారున్నారు. అతను చిలకతో ఒక అట్టను ముక్కుతో లాగినపుడు నా భవిష్యత్తు ఎట్లుంటుందో చెప్పగలడు. నా చేయి కూడ చూచాడు. మీవాడు పూర్తిగా పిచ్చివాడయిపోతాడు. రాళ్ళతో బాధించుకుంటూ రోడ్డుపై కాగితాలేరుతూ జీవిస్తాడు. ఈ మాటలు నాకు చాలా కోపం కల్గించాయి. మేము నామకార్థ క్రైస్తవ కుటుంబంలోనే బ్రతికాము. మా నాన్న తప్ప అందరము చర్చికి వెళ్ళేవారము. స్కూలుకు పంపగా నాలుగవ తరగతి వరకు చదువుచున్నట్లు నటించాను. గాని ఒక్క అక్షరం కూడ నాకు వంట బట్టలేదు. ఎంత ప్రోత్సహించిననూ చదువు రానందున నా తల్లిదండ్రులు పేదవారైననూ ప్రైవేటు స్కూలులో చేర్పించగా నేను 4వ తరగతికి పనికి రానని 1వ తరగతిలో ఉంచారు. నాకు చాలా బాధ కలిగింది. ఆ తరువాత అతి త్వరగా అక్షరాలు నేర్చుకొని తెలివిగా గ్రహింపుతో నాల్గవ తరగతికి కావాల్సిన స్టాండర్డ్ పొంది రాణించాను. తరువాత రోజులలో చాలా తెలివిగా ఉండుట వల్ల గర్వం కలిగి తోటివారిని హింసించుట కారంభించాను. టీచర్లను బెదిరించే వాడను. 5, 6 తరగతులలో చాలా గొప్పగా మార్కులు పొందాను. మా హెచ్.యం గారు టీచర్లు నా తల్లిదండ్రులను పిలిచి నాపై చాలా ఫిర్యాదులు చెప్పేవారు. నేను వాళ్ళ మోటరు సైకిళ్ళు పాడుచేసి ఆనందించేవాడిని. నన్ను స్కూలు నుండి ఇంటికి పంపేవారు. అట్టి పరిస్థితుల్లో నా బాల్యం గడిచింది. నేను అధికారులను టీచర్లను బెదిరించేవాడిని. నాకు టి.సి ఇచ్చి బాధిస్తే మీ పేరు చెడగొట్టి మీ వల్ల బాధపడ్డానని అందరికి చెప్పి అల్లరి చేస్తానని చెప్పేవాడిని. ఆదివారాలు సండేస్కూలుకు వెళ్ళి కంఠత వాక్యాలు నేర్చుకొనలేక పోయేవాడిని. 10వ తరగతి దాటి ఇంటరులో కాలేజిలో ప్రవేశించాను. నాలో ప్రతిభను గుర్తించి ఆర్.యస్. యస్ వంటి ఆర్గనైజేషన్‌లో నాయకునిగా నియమించారు. ముస్లిం విద్యార్థులను బాధించేవాడిని. విశ్వహిందూ పరిషత్‌లో మీటింగులు నడిపించి ఇతరులను బాధించే పద్ధతులు వ్యతిరేకించే విధానాల గూర్చి తర్ఫీదు ఇచ్చేవారు. నేను ఒక క్రైస్తవుడినని తెలిసి కూడ చర్చికి వెళ్ళువాడనని నలుగురిని బెదిరించగల సామర్థ్యం గలదని నన్ను వాడుకొని నాయకుడిగా మార్చారు. ఆచార రీత్యా చర్చికి వెళ్ళి వాక్యము వినేవాడిని గాని హృదయం లోనికి పోనిచ్చే ప్రయత్నం చేయలేదు. ఒక వాక్యం నా హృదయాన్ని సూటిగా తాకింది. అదే వాక్యం టివి ప్రోగ్రాములో వివరించారు. ఏదో ఒక మీటింగుకు వెళ్ళిననూ

అదే వాక్యం సామెతలు 29:1 నన్ను వెంటాడింది.

"ఎన్ని సార్లు గద్దించినను లోబడనివాడు మరి తిరుగులేకుండా హఠాత్తుగా నాశనమగును". నా జీవితానికి కదలిక ఇచ్చిన వాక్యము. ఆ వాక్యం నాలో భయాన్ని కలవరాన్ని రేపింది. నేను పాపిని రౌడిగా బ్రతుకుతున్నాను. పాపం వల్ల జీతం మరణం గనుక నేను మరణించగలననే భయం కలిగింది. ఏదో రూపంలో మరణం రావచ్చు రోడ్డుపై కారు ప్రమాదము వలన గాని పాము కాటు వలన గాని నేను మరణిస్తే నాకు నరకం తప్పదని భావించి భయపడే వాడిని. ఒక రోజు సంఘ కాపరి అయిన ఇ. థామస్ గారు అదే వాక్యం సామెతలు 29:1 వివరించారు. అప్పుడే అదే వాక్యం అనగా పాపము గురించి వివరించారు. పాపాలు చేయుట మాని నా పాపాలకై పశ్చాత్తాపపడి తిరిగి ఎప్పటికీ పాపము చేయను అని నిర్ణయించుకొని కన్నీటితో క్రీస్తును క్షమాపణ కోరాను. ప్రేమ గల ప్రభువు నన్ను క్షమించి క్రీస్తు రక్తము సమస్త పాపములనుండి రక్షిస్తుందని నమ్మాను మారుమనసు అనుభవం కల్గింది. స్థిర నిశ్చయత తరువాత పరమానంద భరితుడనయ్యాను. క్రీస్తు ప్రేమ అంతులేనిది అపారమైనది. నేను దేవుని బిడ్డనై ఆయననే వెంబడించుట కారంభించాను. విద్యార్థిగా ఎలక్ట్రికల్ డిప్లమాలో చేరిన రోజుల్లో యు.ఇ.యస్.ఐ పరిచర్య ద్వారా వాక్యాన్ని సరిగ్గా చదవడం, వాక్యాన్ని సరిగ్గా అర్థం చేసుకోవడం, యేసు క్రీస్తు శిష్యుడుగా ఎలా ఉండాలో నేర్చుకున్నాను. నా ఆత్మీయ ఎదుగుదలకు యు.ఇ.యస్.ఐ ఒక పునాదిగా మారింది. నా మార్పు పొందిన జీవితాన్ని గమనించిన నా స్నేహితులు నమ్మలేకపోయేవారు. నేను గతంలో హింసిస్తున్న వారి రీతి చూచిన వారంతా నేను మారిపోయానని చెప్పినా ఇంకను భయం కల్గి ఉండేవారు. కొందరిని కొట్టి ఆనందించిన జ్ఞాపకం వారిని వదలిపోలేదు. మా ఇంటిలో నేను పెద్ద కొడుకును చెల్లి రోజ్ లీనా, తమ్ముడు సుమన్ కుమార్ ఉన్నారు. మారుమనస్సు పొంది క్రీస్తులో జీవిస్తున్నారు. నా తండ్రి మాత్రం నాకన్ని తెలుసులే రక్షణ పొందనవసరం లేదనే నిర్లక్ష్య ధోరణిలో జీవిస్తున్నాడు. ఎంతో గొప్ప రక్షణను ఈరీతిగా నిర్లక్ష్యం చేసే క్రైస్తవులున్నారని భక్తిగలవారముగా ఉంటూ శక్తిని ఆశ్రయించని స్థితిని బట్టి నేటికి నా ప్రార్థన వలన వారిలో మారుమనసు కల్గి క్రీస్తు రక్తమును

ఆశ్రయించాలనే నా భారమైయున్నది. నేను ఇంటరులో మంచి మార్కులతో ఉత్తీర్ణుడనై డిప్లొమాలో ఎలక్ట్రికల్‌లో చేరాను. నా ఆత్మీయ జీవితం పట్ల శ్రద్ధతో ఉన్నాను. ఉదయం ప్రార్థన సమయం మరువను. వాక్య పఠనంలో ప్రభువు తన చిత్తాన్ని స్పష్టంగా ప్రతి రోజు తెలియజేసేవారు. నాకొక మంచి ఉద్యోగం కావాలని వినయంతో దేవుని ప్రతిరోజు ప్రార్థించాను. క్రైస్తవులు యధార్థత కల్గి నీతిగా బ్రతకాలి గనుక నా సర్టిఫికెట్‌లో హిందువుగా ఉండగా క్రైస్తవునిగా నమోదు చేయించుకొనుటకు యం.ఆర్.ఒ ఆఫీసరును ఆశ్రయించాను. 18 సం॥లు దాటినందున లభించింది. ఒక రోజు ఉదయకాలం మత్తయి 8:2లో వాక్యధ్యానంలో కుష్టువానికి లభించిన స్వస్థతలో యేసు ప్రభువు పలికిన మాట నీవు స్వస్థత పొందగోరుచున్నావా? ఎవరైనా ఆ మాట అడిగితే కావాలనే అంటారు కదా, ఆ గ్రుడ్డివాని జవాబులో నీ చిత్తమైతే నన్ను శుద్ధునిగా చేయగలవన్నాడు. జవాబులో నీ చిత్తమైతే అనే మాట సవాలుగా మారింది. నా ప్రార్థనా వైఖరి పూర్తిగా మారింది. నేను మొండి వైఖరి మార్చుకున్నాను. ప్రభువా నీ చిత్తమైతే నాకు ఉద్యోగం దయచేయుము అని ప్రార్థించాను యు.ఇ.యస్.ఐ పరిచర్య ద్వారా విద్యార్థుల ప్రార్థనా సమావేశాల్లో చాలా చురుగ్గా పాల్గొనేవాడిని స్టేట్ లెవెల్ మిషనరీ క్యాంపుకు నన్ను పంపుటకు నిర్ణయించారు. నిజానికి నా దగ్గర డబ్బు లేదు. ఆ తరువాత ఆలోచించాను నేను వెళ్ళుట మానుకోవాలని తలంచాను ఆ నెల మ్యాగజైన్‌లో వ్రాయబడిన అంశం యెషయా 6:8 ఆకర్షించి తట్టి లేపింది. చిత్తగించుము నేనున్నాను నన్ను పంపుము. ఒక్కసారిగా నా శరీరములోని రోమాలు నిక్కబొడుచుకొని దేవుడు నాతో మాట్లాడుతున్న భావం కల్గింది. దేవుని చిత్తం నాపట్ల ఆయన సేవ చేయాలని ఆదేశిస్తున్నట్లుగా భావించాను. అరకువేలి, ఒరిస్సా బార్డరుకు నన్ను పంపదలిచారు. ఆ మిషన్ క్యాంపునకు నేను ఒంటరిగా వెళ్ళవలసి వచ్చింది. మిషన్ క్యాంప్‌కు వెళ్తే దేవుడు సేవ చేయమంటాడని అర్థమయింది. ఎలాగైనా యస్.యం.టి.సి క్యాంపస్‌కు వెళ్ళకూడదని నిర్ణయించుకున్నాను. కానీ యేసుదాసు అన్న నాకు ఫోన్ చేసి క్యాంప్‌కు సిద్ధపడుతున్నావా? అని అడిగేవాడు. కాని నేను ఎదో ఒక వంక చెప్పి తప్పించుకోవాలని ప్రయత్నించే వాడిని అయినా కాని అన్నగారు నన్ను వదిలిపెట్టలేదు. ఆఖరికి వెళ్ళక తప్పలేదు.

నిజామాబాద్ నుండి అరకు విలేజ్‌కి ప్రయాణమయ్యాను. రైళ్ళో నా మనస్సాక్షికి ఒక మాట చెప్తూ వచ్చాను ఎట్టి పరిస్థితుల్లో భావోద్రేకాలతో దేవుని సేవ చేస్తాను అని నిర్ణయం తీసుకోవద్దు అని మిషన్ క్యాంపుకు ప్రయాణమయ్యాను. నాకిష్టం లేక పోతే ట్రైన్ మధ్య దారిలో దిగిపోవచ్చుననే భావం కల్గింది. ఎప్పటికీ భావోద్రేకాలతో నిర్ణయాలు తీసుకోరాదని తలంచాను. డిప్లొమా కోర్సులో కొన్ని సబ్జెక్టులు మిగిలాయి ఉత్తీర్ణుడను కానందువల్ల దేవుడు తన సేవకు నన్ను ఉపయోగించుకోలేడని భావించాను. ప్రతి రోజు బైబిలు ధ్యానాల ద్వారా చాలా ఆదరించి అభయమిచ్చేవారు. ఆ తరువాత రోజు మిషన్ క్యాంపులో జాన్ విక్టర్ అన్న ప్రసంగం తరువాత మీలో ఎవరితోనైనా దేవుడు మాట్లాడితే సేవకు పిలిస్తే మీ కుడి హస్తాన్ని పైకి ఎత్తండి అని తెలిపారు. నాలో అంతరాత్మ ప్రబోధమును బట్టి భరత్ నీ చేయిని పైకి లేపకు సేవ చేయమంటారు అనే మెల్లని స్వరం వినిపించింది. కాళ్ళు కూడ నా ఆధీనంలో ఉంచుకున్నాను. కొందరు ప్రేరేపించబడినవారు చేతులెత్తి సేవకు సమర్పించుకున్నారు. తరువాత రోజు అక్కడ వాక్యం బోధిస్తున్న ప్రభు వరకుమార్ అన్నను నేను కలిసాను. అన్న విద్యలో ఫేయిల్ అయినవారు దేవుని సేవకు అర్హులు కాదు కదా అని మెల్లగా అన్నాను. అపుడు అన్న నా భుజం మీద చేయి వేసి తమ్ముడు నేను ఫేయిల్ అయినప్పుడే నన్ను సేవకు పిలిచాడు అని బదులిచ్చాడు. ఇక నా ప్రయత్నాలు పనికి రావని నిర్ణయించుకొని దేవుని వాక్యం దగ్గరకు వచ్చాను. ఆ రోజు ఉదయ కాలం వాక్య ధ్యానంలో దేవుడు నాతో మాట్లాడినాడు. లూకా 22:30 ద్వారా దేవుని మాట వినాలని నిర్ణయం తీసుకున్నాను. ఆ దైవ జనునితో నేను సంప్రదించాను. అన్నా నా వలే ఫెయిల్ అయిన వారు దేవుని సేవకు అర్హులేనా? అని అడుగగా ఆయన తమ్ముడా నేను కూడ నీవలె ఫేయిల్ అయినవాడినే దేవుడు ఇష్టపడితే అందుబాటులో ఉంటే ఎవరినైనా వాడుకోగలడు అని చెప్పి ధైర్యం చెప్పాడు. ఆ తరువాత రోజు యధావిధిగా ఉదయకాల ధ్యానంలో సూటిగా మాట్లాడారు

"ఈయన నాప్రియ కుమారుడు ఆయనయందు నేనానందించుచున్నాను". మత్తయి 3:17

ఆయన మాట వినాలనే భావం గ్రహించాను. ప్రభువా నీ ఆలోచనలు

గంభీరమైనవి. ఆనాడు ప్రవక్త ద్వారా పలికిన మాట నాకు స్ఫూర్తినిచ్చింది. బండ సందులలో నుండి విజ్ఞాపనచేయువారి కొరకు దేవుడు కనిపెడుతున్నాడు నేనున్నానని చెప్పాలని ఆశించాను. నా కాలు చేతిని సేవకు సమ్మతించి వెళ్ళుటకు ఆపగల్గాను గాని నా మనస్సును ఆపలేకపోయాను. గతంలో నీ సేవ చేస్తానన్న సమర్పణ వాగ్ధానం నన్ను తట్టి లేపింది. కన్నీరు నా కంటిలో ప్రవహించసాగింది.

"ప్రభువా నీవు నా కొరకు వెదకుచునే ఉన్నావు నీ చిత్తము ప్రభువా నా జీవితాన్ని నీకేసమర్పిస్తున్నానయ్యా" అని తెలిపాను.

**నా ఇంటి పరిస్థితులు బాధ కల్గించుట :**

నా చెల్లి పెళ్లి అప్పు చేసి ముగించాము గాని ఆ అప్పు తీర్చాలంటే నా తల్లి పెద్ద కుమారుడిగా బాధ్యత అని అది తీరే వరకు ఏ సేవా భారాన్ని మీద వేసుకోరాదని తెలిపింది. విలియం కేరి గారి కాలేజిలో చేరి వేదాంత విద్య నభ్యసించాలని చాలా ఆశించాను. నా ప్రభువు నాకు అండగా ఉంటారన్న ఆశతో ప్రభువా, నాకు సేవ పట్ల ఆశ ఉంది కాని ఆర్థికంగా అప్పు తీర్చు భారముంది అని ప్రార్థించాను. ఈ సమస్యతో నీ చిత్తం జరిగించు ప్రభువా అని భారంతో ప్రార్థించాను. ఉద్యోగ ప్రయత్నాలు మానివేశాను. ప్రభువు చిత్తంలో నా ఆర్థిక భారము దేవుడే వహిస్తూ నా కొరకు ఉద్యోగాలు వెతుక్కుంటు వచ్చి ఆశ్చర్యం కల్గించాయి. కాంట్రాక్టరుగా పని చేసి ఉద్యోగం పొందగలిగాను. కాని ఆ ఉద్యోగంలో అబద్దాలు చెప్పవల్సి వచ్చేది దేవుని చిత్తంలో అబద్దాలు చెప్పలేక ఆ పని మానుకొని 3 నెలలుగా కనిపెట్టాను. నేను చదివిన ఎలక్ట్రికల్ సబ్జెక్టుకు తగిన ఉద్యోగం లభించింది. డబ్బు లభించి అప్పులు తీర్చాను. కాని నా సంపాదన చిల్లు సంచిగా అనారోగ్యాలకు, అవసరాలకు వినియోగిస్తూ రిక్తుడనయ్యాను. ఇంట్లో తినడానికి కూరగాయలు లేని స్థితికి వచ్చాము. అప్పట్లో మా చెల్లి గర్భవతిగా ఉండగా పుట్టింటికి తెచ్చాము. కడుపునిండా కూరలతో భోజనం పెట్టలేని అసహాయ స్థితి ఎదుర్కొన్నాము.

నా చెల్లి కూరలు లేక గొడ్డు కారంతో అన్నం తినగా కడుపు నొప్పితో బాధపడుట చూచాను. అమ్మ నేను చాలా దు:ఖ పడ్డాము. నాన్నకేమి బాధ్యత లేదు, తాగి వచ్చేవాడు. మంచి బట్టలు ధరించే స్థితి లేదు. నా చిన్న సంపాదన

చాలేది కాదు.

**విశ్వాసంతో ప్రార్థించి ఎదుర్కొన్న మొదటి అద్భుతము.**

ఒకసారి అమ్మ బాబు ఇంట్లో సరుకులు లేవు కూరగాయలు లేవు కేవలం 100 రూపాయలు నాదగ్గర ఉంది ఏ చేద్దాం అని ప్రశ్నించింది. అమ్మా నీవు నేను 100 రూపాయలు పట్టుకొని విశ్వాసంతో ప్రార్థన చేద్దాం అన్నాను ప్రార్థన చేసి ముగించి ఇద్దరము 100 రూపాయలు పట్టుకొని బజారుకు వెళ్ళాము. ప్రభువు కృపలో కూరగాయలు ధరలు తక్కువయ్యాయి. సంచినిండా కూరగాయలు, బియ్యం కొనుటకు సరిపోయాయి. దేవుడు మాకిచ్చిన విశ్వాసం ద్వారా ప్రార్థనా ఫలితం మాలో మరింత ధైర్యం కల్గించింది. ప్రతి చిన్న విషయాలకు ప్రార్థించుట అలవాటు చేసుకున్నాము.

**రెండవ అద్భుతము :**

మా తల్లి గర్భ సంచిలో వ్యాధి వల్ల విపరీతమైన నొప్పితో బాధపడగా ఆస్పత్రిలో చూపించాము. 30 వేలు కావాలి ఆపరేషన్ చేస్తామన్నారు. డాక్టరు గారు అంచెలంచెలుగా తీర్చమన్నా తీర్చగలిగే స్థితిలో లేమని తిరిగి ఇంటికి వచ్చాము. స్నేహితులు, బంధువులు నా తల్లికి వైద్యం చేయించే మనస్సు లేదని మరణానికి బాధ్యుడనని నిందించారు. దు:ఖంతో ప్రార్థించి రెండవ డాక్టరును చేరగా 200 రూపాయలతో పూర్తి ఉపశమనం కల్గి సంపూర్ణంగా ఆరోగ్యమిచ్చిన నా రక్షకునికి కృతజ్ఞత తెల్పి స్తుతించాము.

మరొక గొప్ప శోధన ఎదురైంది. నేనొక పర్మనెంటు ఉద్యోగం పొందాలంటే 30 లక్షలు అడిగారు. మా నాన్న బంధువులు 2 లక్షలు సమకూర్చి ఉద్యోగంలో చేరమని ఇల్లు పేరట లక్ష అప్పుగా తేవాలని బయటకు వెళ్ళి నాన్నకు డబ్బు అందరాదని ప్రార్థించాను. ఈ లంచంతో ఉద్యోగం నాకు ఇష్టం లేదు. అస్సాం సేవకు వెళ్ళాలని తపన అధికమైంది. దేవుడు జోక్యం చేసుకొని డబ్బు అందనీయలేదు. అది ఆగిపోయింది. ప్రభువు వాక్యం ద్వారా నాతో స్పష్టంగా మాట్లాడారు. అననీయ సప్పిరాలు పరిశుద్ధాత్మను మోసం చేయుట అబద్ధమాడుట తగదు. సేవ చేయు దృక్పథం నాలో ఉండగా శాశ్వతంగా లంచంతో ఉద్యోగమెట్లు నిర్ణయించగలను. వెంటనే మా తల్లితో చెప్పాను

అమ్మా దేవునికి సేవ చేస్తానని మాట ఇచ్చాను. ఉద్యోగము చేయను అన్నాను ఆ మాట నాన్నకు చాలా కోపం తెప్పించింది. కాంట్రాక్టు పని చేస్తూ సేవ చేయవచ్చు అని సలహా ఇచ్చారు. ఇంట్లో అందరికి ఆరోగ్యం బాలేక డబ్బులు మందులకే ఖర్చు అవుతున్నాయి. దేవుని చిత్తంలో లేమని నమ్మాను. మరలా దేవుని వాక్యం నన్ను హెచ్చరించింది. కీర్తనలు 81:16 ఆధారంగా నా భావి జీవితంలో నన్ను ఆహారమిచ్చి పోషిస్తాడని నమ్మాను. గోధుమలు, కొండతేనె ఇస్తానన్న మాట నాకు చాలా ఆదరణ ధైర్యం తెచ్చింది. నన్ను తృప్తిపరిచే దేవుడిని ఆశ్రయించాను. ఒకరోజు నేను ఫోన్‌లో ముస్లిం జనాభా ఎక్కడ ఎక్కువగా ఉందని చూస్తున్నాను. ఎక్కువగా కాశ్మీర్ మరియు ఉత్తర ప్రదేశ్‌లో ఉన్నారు కాని పెరుగుదల మాత్రం అస్సాంలో కనిపించింది. ఇంత పెరుగుదల ఎందుకు అని ఆలోచించి ప్రభువా వీలైతే అస్సాం చూడడానికి పంపుతావా అని ఆ రాత్రి ప్రార్థించాను. తరువాత వెళ్లాలి అని ఆలోచించాను. అపుడు నాకు యఫ్.యం. పి.బిలో సేవ చేస్తున్న జాని అన్న గుర్తుకు వచ్చాడు. అన్నకు ఫోన్ చేసి అడిగాను. అన్న నేను అస్సాం చూడాలనుకుంటున్నాను అని చెప్పాను. వెంటనే అన్న రావచ్చు అని చెప్పాడు. అస్సాం వెళ్ళడానికి దేవుడు మార్గం తెరిచాడు. డబ్బు కోసం రాత్రి పగలు పని చేసి డబ్బులు సంపాదించాను. అలా దేవుని సహాయంతో అస్సాం వెళ్ళాను. అక్కడికి వెళ్ళి చూడగా పరిస్థితులు ఏమి బాగలేవు. నేను లక్కింపూర్ పట్టణం నుండి లోపలి గ్రామంలోకి వెళ్ళాను. అక్కడ నీరు ఎర్రగా ఉండడం చూడగానే భయమేసింది. ఆ నీరు వల్ల విష జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారు. బ్రైన్ మలేరియా వస్తే మూడు గంటల్లో మనిషి చనిపోతాడు. ఇక్కడ ర్యాట్ ఫివర్ వస్తుంది. ఇక్కడ సూర్యుడు దగ్గర ఉ ండడం వలన సూర్య కిరణాల తాకిడికి కంటి క్యాన్సర్‌కు లోనవుతున్నారు. ఇక్కడి నిస్సి జాతి ప్రజలు ఎప్పుడు కత్తులు ధరించి తిరుగుతారు. వారిని చూస్తూ ఉంటే భయం వేసింది. అక్కడ ముస్లింలు ఇక్కడ ప్రజలను బాధించి దోచుకుంటారు అని నేను విన్నాను. ముస్టిమ్ టెర్రరిస్టులుగా బంగ్లాదేశ్ నుండి పారిపోయి వచ్చిన వారు. రోంగ్యా జాతివారు మాంత్రిక విద్యలో ప్రవీణులు. వారి మతం కోసం క్రైస్తవులను కొట్టి చంపడానికి సిద్ధంగా ఉంటారు. అది విని నాకు భయం వేసింది. చూడటానికి వచ్చాను చూసి వెళ్తాను అని నిర్ణయం

తీసుకున్నాను. అపుడు జాన్ అన్న ఇక్కడి పరిస్థితులు ఏమి బాగా లేవు ఇక నీ ఇష్టం ఈ ప్రాంతం గురించి ఏమి ఆలోచిస్తావో ఇక్కడ సేవ చేస్తే నీకు నాకు ఎటువంటి సంబంధం ఉండదు. నీకు ఎటువంటి సహాయం చేయలేను అన్నాడు. సరే అని ఇంటికి వచ్చేసాను. మరుసటి రోజు ఉదయకాలం నా వాక్య ధ్యానంలో లూకా 9:24 ద్వారా తన ప్రాణం రక్షించుకొనగోరువాడు దానిని పోగొట్టుకుంటాడు నా నిమిత్తము తన ప్రాణము పొగొట్టుకొనువాడు దానిని దక్కించుకుంటాడు అని దేవుడు నాతో మాట్లాడాడు. నాకు కోపం వచ్చింది ప్రాణం పొగొట్టుకోమంటున్నావు ఏమిటి ప్రభువా అని ప్రశ్నించాను. బైబిలులో అందరిని ఆశీర్వదిస్తాను, సహాయం చేస్తాను, గొప్పగా చేస్తాను అని పిలుపునిచ్చావు నన్ను మాత్రం ఎందుకు ప్రాణం పెట్టమంటున్నావు అని వాదన జరిగింది. కొద్ది సమయం తరువాత మెల్లగా మాటాడుతూ వచ్చాడు. నీవు తెలంగాణలో బ్రతికినా ఏదో ఒకరోజు చస్తావు. అస్సాంలో ఉన్నా ఏదో ఒకరోజు చస్తావు. చావు ఖాయం తెలుసా అన్నాడు. అవును ప్రభువా అని అపుడు నేను అస్సాం కోసం చావడానికి నేను సిద్ధం ప్రభువా అని అదే రొజు ముస్లిములలో ఎక్కువ జనాభా గల ప్రాంతాలను వెదికా. వారి మధ్య సేవ చేయాలని నిర్ణయించుకున్నాను. ఫ్రెండ్స్ ఫెలోషిప్ సంస్థలో పని చేయాలని జాన్ అన్నయ్యతో సంప్రదించాను. అస్సాం సేవలో ఉండగా తమ్ముడు ఈ ప్రాంతం వారు చాలా కఠినం, నక్సలైట్లుంటారు, దయ్యాలు, చేతబడి, నరబలి ఎక్కువ. సేవకు శ్రేష్టమైన స్థలం కాదని తెలిపాడు.

బండ సందులలో విజ్ఞాపన చేయువారికై ప్రభువు ఎదురు చూస్తున్నారన్న సందేశం నాలో నిలిచిపోయింది. అస్సాంలోనైనా, ఆంధ్రాలోనైనా మరణం సంభవిస్తే తప్పించుకోలేను కద! అస్సాం వెళ్ళి సేవ చేసి మరణం ఎదుర్కొంటే ప్రభువా నీ దగ్గరకు వస్తాను అని ప్రార్థించి ధైర్యం తెచ్చుకున్నాను. హైదరాబాదులో కొందరు సేవకులతో సంప్రదిస్తే వారు సమ్మతించలేదు. ఒక మంచి సంస్థ ద్వారా వెళ్ళాలని ప్రార్థించాను. దైవజనులు పి.ఎ. స్వామి గారి ప్రసంగం నన్ను ఆత్మీయంగా మేల్కొల్పింది. గతంలో యెరికో గోడలు కూల్చిన సందర్భంలో దేవదూత ఎవరి పక్షంగా యుద్ధం చేయదలిచారని ప్రశ్నిస్తూ యుద్ధము యెహోవాదే నాదే అని అర్థమయింది. దేవుని వాగ్ధానం

నమ్మిసాగిపోయాను. అబ్రహాం వలె తెలియని ప్రాంతం వెళ్తున్నావా అని అడిగారు.

**విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.**

ఆ రోజు బైబిలు పఠనంలో నోవహు గురించి బోధించారు. నోవహుకు ఓడ కొలతలు ఇచ్చిన దేవుడు ఆర్థిక వనరులు ఇవ్వలేదు. నోవహు లోబడి ధైర్యంగా ఆరంభించి విజేతగా మారాడు. నేను కూడ వెళ్ళి ఆహారము దొరికితే తింటాను లేదా ఉపవాసముంటానని చెప్పాను. దేవుని చిత్తంలో అస్సాం వెళ్ళి పరిచర్య ఆరంభించాను. నాకు తెలిసిన వారు భోజనం ఎలా వడ్డిస్తారో వేచి చూస్తున్నాను. నేను అస్సాం ప్రయాణానికై రైల్వేస్టేషన్ చేరు సమయంలో మా నాన్న తాగి గొడవపడి పోలీస్ స్టేషన్ చేరాడని విన్నాను. నాన్న కొరకు ప్రయాణం వదులుకోవాలా లేదా అస్సాం ప్రయాణం కొనసాగించాలా? అని ఆలోచించి నాన్నను మీరే చూసుకోండి ప్రభువా అని అస్సాం ప్రయాణం కొనసాగించాను. నేను అస్సాం చేరాను, మా నాన్న తరువాత రోజు ఇల్లు చేరారు. నా దగ్గర బట్టలు మాత్రమే ఉన్నాయి. ఒక తల్లి రూము అద్దెకు 1000 లకు ఇచ్చింది. క్రమంగా అద్దె కట్టలేను అని చెప్పాను సమ్మతించింది. ఏలియాను పోషించిన రీతిగా దేవుడు ప్రతిదినం పోషించి ఆశ్చర్యపరిచేవారు. పరిచయం లేనివారు భోజనం తెచ్చి ఇచ్చేవారు లేదా ఇంటికి ఆహ్వానించేవారు ఒకసారి ఒక వ్యక్తి కూరగాయలు తెచ్చి ఇస్తేనే తనకు కడుపునొప్పి తగ్గుతుందని సహాయపడ్డాడు. మరొక వ్యక్తి సరుకులు అందించేవాడు. ముస్లింవారు నాతో ప్రార్థనలు చేయించుకొని స్వస్థతలు పొందేవారు. ఆనందంతో దేవుని స్తుతించేవాడిని. ఆ ప్రాంతంలో కాంతి కిరణాల ప్రభావం వల్ల కొందరికి క్యాన్సరు వ్యాధి వచ్చేది. నాకు కంటికి టి.బి. వచ్చింది. హైదరాబాదులో ఆపరేషన్ చేస్తామన్నారు దేవుని సేవకుల దగ్గర డబ్బులుంటాయి కద! అని అడిగారు. ఒక కన్ను పని చేయలేదు చివరకు ఉచితంగా ఆపరేషన్ చేశారు. అక్కడ డాక్టర్లు నా భక్తిని చూచి ప్రార్థించమని కోరారు. ఒక డాక్టరుకు పెండ్లి కుదరాలని ప్రార్థించగా వివాహం కుదిరింది దేవుని స్తుతించాము. స్వల్పకాలంలో ఆపరేషన్ విజయవంతమైనదని ఆశ్చర్యపడ్డారు. నా దేవుడు అసాధ్యాలు సుసాధ్యం చేయగల దేవుడని చెప్పాను. ఒక కన్ను ద్వారా ఎంతో దేవుని సేవ

చేయగల్గాను కద! ఏదైనా వ్యాధి సంభవిస్తే గొప్ప సేవ చేయగలనని ఆశించేవాడిని. అంతగా ప్రభువు పట్ల, సేవ పట్ల ఆసక్తి ఉండేది. ముస్లిం కుటుంబం వారు క్రైస్తవులను కొట్టి హింసించారట. నేను ప్రార్థన చేయగా వారు పశ్చాత్తాపపడి క్రీస్తును అంగీకరించారు. అద్భుతాలు దేవుడు జరిగించారు. నా అనుదిన జీవితంలో అనేక అద్భుతకార్యాలు చూచేవాడిని. వంట కొరకు అడవికి కట్టెల కొరకు వెళ్ళవద్దని చెప్పేవారు. ఏనుగులుంటాయని చెప్పేవారు. ధైర్యంగా ప్రార్థించి వెళ్ళినపుడు దేవుడు కట్టెల చెట్టు దయచేసాడు. నాకు 25 సంవత్సరాలు వచ్చినపుడు ఒక మంచి భార్యను తోడుగా ఉండుటకు వివాహం జరిపించారు. మా సేవ నిర్విరామంగా కొనసాగునట్లు ప్రార్థన చేయండి. దేవుడు మిమ్మును దీవించును గాక ఆమెన్.

# 10. దిక్కులేని స్థితిలో చనిపోవాలని తలంచగా యేసు కనిపించి ఆదరించి అవసరాలు తీర్చి గొప్ప స్థితిని ఇచ్చి ఆత్మల జాలరిగా మార్చారు

శ్రీమతి కళ, టెక్సాస్, అమెరికా +1 9254780283

**"దేవునియందు భయభక్తులు గలవారలారా వచ్చి ఆలకించుడి ఆయన నా కొరకు చేసిన కార్యములను వినిపించెదను" కీర్తనలు 66:16**



**పరిచయం:** ప్రభువు నామములో మీకు నా శుభాకాంక్షలు. నాకీగొప్ప అవకాశమిచ్చిన నా రక్షకునికి నా నిండు కృతజ్ఞతలు. నేను హిందువుగా జన్మించాను. మా తండ్రి కమ్యూనిస్టు నమ్మకంలో ఉండి దేవతా విగ్రహాలను పూజించలేదు. లెనిన్, స్టాలిన్ ఫోటోలు మా ఇంట్లో ఉండేవి. నేను నా చదువులో లెక్కలు సరిగా రానందున వేదనతో ఉండగా మా బంధువులు, హిందువులు పూజలు చేయుట చూచాను. వారిని పూజిస్తే నాకు సత్ఫలితాలు వస్తాయని తలంచాను. నా తల్లిదండ్రులకు తెలియకుండానే దేవతల ఫోటోలు కత్తిరించి సేకరించి గదిలో పటాలన్ని పెట్టుకొనేదానను. టెంకాయలు కొడుతూ పూజలు చేస్తూ నాకు లెక్కలలో జ్ఞానమిమ్మని కోరుకునేదానిని. చాలా భక్తితో పూజ చేసే దానిని. భక్తి అలవాటయింది. మేము నలుగురము ఆడపిల్లలము ఒక తమ్ముడు ఉన్నారు. నాకు వివాహమయింది. నాకు ఇద్దరు పిల్లలను ఇచ్చాడు వారికి దేవుళ్ళ పేర్లు పెట్టాను. నేను వెళ్ళని గుడి లేదు. నా పిల్లలు 10 సం॥లోపు వయసులో ఉన్న సమయంలో నాకు ఉద్యోగం లేని రోజుల్లో నా భర్తకు భయంకరమైన ప్రమాదంలో ఆ క్షణములో మరణం సంభవించింది. నా బ్రతుకు భయంకర స్థితికి చేరింది. కుప్ప కూలిపోయి కృంగిపోయాను. నాకు నివసించుటకు ఇల్లు లేదు. కనీస అవసరాలు తీర్చుకునే స్థితి లేదు. నావారెవరు నన్ను ఆదుకోలేదు. చాలా ఒంటరినయ్యాను నన్ను నేను పోషించుకొనుట క్లిష్టముగా తోచింది. నా బిడ్డలను నేను పోషించలేనని తలంచి కూల్ డ్రింకులో విషం కలిపి ముగ్గరము తాగాలని నిర్ణయించుకున్నాము. పెద్ద బాబు వెంటనే అమ్మా,

నేను బ్రతకాలని ఏడ్చాడు. ఒక వేళ పిల్లలను ఎవరైనా పెంచుకోగలరని తలంచి నేను మాత్రమే మరణించాలని నిర్ణయించుకున్నాను. ఒక నిర్ణయ సమయంలో మరణించదలిచాను. నేను చనిపోవాలనుకున్న సమయానికి న్యూస్ పేపరులో జాబ్‌లకు సంబంధించి ప్రకటన వచ్చింది. అది ప్రయత్నించి ఉ ద్యోగం వస్తే బ్రతుకుతాను లేదా మరణించాలని అనుకున్నాను. ఇదే మాట దేవుళ్ళముందు పూజ చేసి చెప్పుకున్నాను. ఇంటర్వ్యూ కొరకు వేరే ఊరుకు వెళ్ళాను ఫేయిల్ అయి ఇంటికి వస్తుండగా బస్సులో ఒక ముస్లిం యువతి నా పక్కన కూర్చున్నది, తాను దిగిపోతూ మేము ముస్లిం యేసును నమ్ముకున్నాము నీకు రావాలనిపిస్తే మందిరానికి రండి అని చర్చి చూపింది. ఆమె ముస్లిం అయిం ఉండి యేసును నమ్మి నాకు చెప్తుందా అని నా మనసులో తిట్టుకున్నాను. ఇంటికి వెళ్ళి విషం ముందుకు పెట్టుకొని చనిపోవాలనుకున్నాను. ఎలాగూ చనిపోవాలనుకున్నావు కదా ఈ ఒక్క దేవుడి దగ్గరకు వెళ్ళి చనిపో అని అని ప్రేరేపణ రావడం వలన మరుసటి రోజు మందిరానికి వెళ్ళాను. అక్కడ నాగురించి ఏమి చెప్ప లేదు గాని వారు నా గురించి ప్రార్థించారు. ఇంటికి వచ్చిన తరువాత విషం ముందు పెట్టుకొని విగ్రహాల దగ్గరకు వెళ్ళి నాతో ఒక్కసారి నా పిల్లలను చూసుకుంటా అని చెబితే నేను చనిపోతాను అని ప్రతి విగ్రహాన్ని అడుగుతున్నాను. ఒక్క విగ్రహము కూడ నాతో మాట్లాడుట లేదు. ఏడుస్తున్నాను, తల గోడకేసి బాదుకుంటున్నాను, ముక్కోటి దేవతలను అడుగుతున్నాను ఒక్కరైనా నాతో మాట్లాడండి అని అడుగుతున్నాను. కాని ఒక్క విగ్రహం కూడా నాతో మాట్లాడుట లేదు. నాలో సహనం చనిపోయి బూతులు తిట్టడం మొదలు పెట్టాను. అసలు దేవుళ్ళేనా అని తిడుతూ మీకు కళ్ళున్నాయా, చెవులున్నాయా, నోరుందా అని తిట్టసాగాను. నిజమైన దేవుడు ఉన్నాడా, అని అడిగాను.

తెలవారు సమయం 3 గంటలకు గది నిండా గొప్ప వెలుగు కనిపించింది. ఆప్యాయతతో మెల్లని స్వరం వినిపించింది. ఆ అపరిచిత వ్యక్తి అమ్మా అని నన్ను పిలిచారు. అంత ప్రేమగా పిలిచిన స్నేహితులు గాని, బంధువులు గాని లేరు.

అమ్మా, నేనే నిజమైన దేవుడను కళ్ళున్నాయా, చెవులున్నాయా అని అడిగావు

కదా, నేనే నిజమైన దేవుడను కన్నులు ఉన్న చెవులు ఉన్న నిజమైన దేవుడను. ఎందుకు చనిపోవాలనుకుంటున్నావు అని ప్రశ్నించారు. అపుడు ప్రభువుకు బదులిచ్చాను

నేనే భర్త చాటున, తల్లి చాటున పెరిగిన దానిని. నేనెలా బ్రతకాలి నా పిల్లలను ఎలా బ్రతింకించుకోవాలి అని చనిపోవాలనుకున్నాను. నా భర్త యాక్సిడెంటులో మరణించాడు నాకు ఆధారమేమి లేదు. నేను నా బిడ్డలు ఎలా బ్రతకాలి అని అడిగాను.

ప్రభువు అమ్మా, నీ బిడ్డలను నేను పోషిస్తాను నీ కొరకు దిగివచ్చాను. నిన్ను ఆదరించగలను అని జవాబిచ్చారు. ఆయన నన్ను ఓదార్చారు. ఆయన నా తలను తన ఒడిలో పెట్టకొని లాలించారు ఆయన దర్శించిన తరువాత చెప్పనశక్యముగాని సంతోషంతో పక్షివలె నా హృదయం ఎగిరిపోసాగింది. లేచి స్నానం చేసి, భోజనం చేసుకుని ఆకలి తీర్చుకున్నాను. నా అంతరంగం నుండి చావు అనే స్వరం వినిపించి భయం కల్గేది. దర్శనం తరువాత మెల్లని స్వరం వినిపించసాగింది. పరిశుద్ధాత్మ స్వరం అని గ్రహించి లోబడ్డాను. ఏదైనా ఒకటి ప్రయత్నించాలని ఒక స్కూలుకు వెళితే పోస్టు లభించగలదని ఆశించాను. ఆశ్చర్యకరంగా హిందీ టీచరు కావాలన్నారు. నాకు నిజానికి హిందీ అక్షరాలు కూడ రావు. కాని హిందీ పాఠాలు చెప్తాను అన్నాను. అద్భుతంగా పరిశు ద్ధాత్మ శక్తి ద్వారా బోధించాను. అంతే కాదు నా బిడ్డలిద్దరికి ఉచితంగా విద్య చెప్పుటకు నిర్ణయించారు. అందరికి 500 జీతం ఇస్తున్నారు, నాకు 700 జీతం లభించుట చూచి నాతో పాటు పని చేయు టీచర్ల ఆశ్చర్యపడ్డారు.

ప్రభువు చేసిన అద్భుతాలు చనిపోయిన వారిని బ్రతికించుట, 5 వేల మందికి 5 రొట్టెలు, 2 చేపలు వడ్డించుట, నీళ్ళను ద్రాక్షరసముగా మార్చుట చదివాము గాని జీవితంలో అద్భుతాన్ని అనుభవించుట చూచి దేవుని స్తుతించి ఘనపరుస్తున్నాను. బిడ్డలను దివ్యంగా పోషించగలిగాను. ఆసక్తితో చర్చికి వెళ్ళాను. ఆరాధనలో పాల్గొన్నాను. క్యాలెండరు అమ్ముతున్న వ్యక్తి ఒక క్యాలెండరు ఇచ్చాడు. గతంలో హిందూ శ్లోకాలు చదివేదాన్ని ఇపుడు క్యాలెండరు వాక్యాలు చదువుచున్నాను.

ఒక రోజు క్యాలెండరులో వాక్యం మార్కు 16:16 వచ్చింది

“మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి”.

“నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును నమ్మని వానికి శిక్ష విధింప బడును”. మార్కు 16:16

నేను చర్చి దగ్గరకు వెళ్ళి నాకు బాప్తిస్మము కావాలని అడిగాను. బాప్తిస్మము అనగా పాత జీవితానికి స్వస్థి చెప్పి కొత్త జీవితానికి ఆహ్వానం పలుకుట తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామంలో బాప్తిస్మం పొందాను. బాప్తిస్మము పక్క ఊరిలో పొందాను. ప్రతి ఆదివారము చర్చికి వెళ్ళేదానను. చాలా మంది అనుభవ రక్షణ సాక్ష్యాలు చెప్పుట విన్నాను. ఉపవాసం ఉండి ప్రార్థించమన్నారు. ఒక క్యాసెట్‌లో దేవుని వాక్యం విన్నాను. పాటలు నేర్చుకోవడానికి ఉపవాసం ఉన్నాను. పాట పాడుతున్నాను మృదు మధుర స్వరం వినిపించింది. సుమధుర, సుస్వర, సునాద, సంగీత స్వరములతో నీవు నన్ను స్తుతించు ఆ మంచి భాష నా నోటికి రాలేదు. నీవు మంచి స్వరంతో పాడాలని దేవుడు కోరుకుంటున్నాడని కొందరు విశ్వాసులు చెప్పారు. నేను వెళ్ళుచున్న సంఘంలోనే ఒక బైబిలు ఇచ్చారు. చాలా శ్రద్ధగా చదువుకునే దానిని. పరిశుద్ధాత్ముడే నాకు అవగాహన కల్గించేవాడు. నేను నా జీవితాన్ని 700 రూపాయలతో హిందీ టీచరుగా కొనసాగిస్తూనే ప్రైవేటు చెప్తే 5 రూపాయలు వచ్చేవి. చాలా మంది పిల్లలు ట్యూషన్‌లో చేరగా వాక్యం, పాటలు నేర్పేదానిని పిల్లల తల్లిదండ్రులు మత ప్రచారం చేస్తూ పిల్లలను పాడు చేస్తున్నావని నిందించేవారు. పిల్లలు మంచిగా చదివి మార్కులు తెచ్చుకొని మా టీచరును తిట్టవద్దు అని చెప్పగా వారంతా నన్ను అభిమానంతో, గౌరవంగా చూచేవారు.

**పిల్లల విద్యాభ్యాసంతో నా రక్షకుని రక్షణ :**

నా పెద్ద బాబు 10వ తరగతి పూర్తయిన వెంటనే చిన్న పనిలో చేరాలని కోరాను. బాబు స్నేహితులంతా కాలేజిలో చేరుతుండగా బాబు కూడ ఇంటరులో చేరతానని పట్టుపట్టాడు. పెద్ద కుటుంబంవారు ఫీజు కట్టి చదివించే కాలేజిలో చదివించే స్తోమత నాకు లేదు. 12000 రూపాయలు కట్టి కాలేజిలో చేరాలి. ప్రిన్సిపాల్ గారిని కలిసి అంత డబ్బు కట్టలేనని బ్రతిమిలాడాను. ఇది కూరగాయల బేరం కాదన్నారు. చాలా దు:ఖంతో ఇల్లు చేరాను. కన్నీటితో ప్రార్థించాను, దేవా నన్ను నా పిల్లలను పోషిస్తానన్నావు అని ప్రార్థించాను. నా

స్నేహితురాలు అదే కాలేజికి వెళ్తూ రమ్మని పిలిచింది. ప్రిన్సిపాల్ నన్ను చూచి ఈమెను వెంటబెట్టుకొని వచ్చావేమి? అని ప్రశ్నించాడు. ఆమె జవాబు ప్రభువు పని చేయించింది. నా గురించి తెలిపింది. ఈమె రెడ్డి కుటుంబీకురాలు భర్త చనిపోయాడు చిన్నప్పటి నుండి కష్టంతో పిల్లలను చదివించింది. కాలేజి కూడ చదివించాలని ఆశిస్తుందని తెలుపగా కొడుకును కాలేజిలో చేర్చుకున్నాడు.

ప్రైవేటు కూడ ఉచితంగా నేర్పించి లెక్చరర్లతో శ్రద్ధ తీసుకోమని హెచ్చరించాడు. ఈ మంచితనం ఆయనలోనిది కాదు. దేవుడే దయ కల్గించి మాకు తగిన సహాయమందించారు.

"రాజులు నిన్ను పోషించు తండ్రులుగాను వారి రాణులు నీకు పాలిచ్చు దాదులుగాను ఉండెదరు వారు భూమిమీద సాగిలపడి నీకు నమస్కారము చేసెదరు నీ పాదముల ధూళి నాకెదరు. అప్పుడు నేను యెహోవాననియు నాకొరకు కని పెట్టుకొనువారు అవమానము నొందరనియు నీవు తెలిసికొందువు". యెషయా 49:23

దేవుని వాగ్ధానం నాపట్ల నెరవేరింది. ప్రభువు కృప వల్ల మంచి మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. ఏదైనా ఒక పని నేర్చుకోవాలని చెప్పగా, నేను ఇంజనీరింగు చదువుతానన్నాడు. 4 సం॥ల చదువుకు 4 లక్షల రూపాయలు కావాలి. నా గుండె ఆగినంత పని అయింది భయపడి బాధపడ్డాను. నేను ఇంజనీరింగు చదువలేకపోతే చచ్చిపోతానని బెదిరించాడు. మరలా 3వ సారి ఉపవాసం ఉండి ప్రార్థించాను. ప్రభువా నా బిడ్డల సంగతి చూస్తాను. నీవు మరణించవద్దు అని అభయమిచ్చావు అని దీనంగా ప్రార్థించాను. యెహోషపాతుకు దిక్కు తోచలేదు అని ప్రార్థించగా ఉచిత రీతిగా జవాబునిచ్చి అద్భుత విజయాన్ని అందించిన గొప్ప దేవుడే నా రక్షకుడు ఆశ్రయము, కోట అని నమ్మాను.

ధైర్యం తెచ్చుకొని ఇంజనీరింగు కాలేజి గేటు దగ్గరకు వెళ్ళి రోజంతా ప్రవేశం కొరకు కనిపెట్టాను. గేటు కీపరు నన్ను చూచి ఏమి పని చేస్తావు 4 లక్షలు కట్ట గలవా డబ్బున్నవారు కార్లలో వచ్చి ఫీజు కడ్తారు అని చెప్పాడు. సంవత్సరానికి లక్ష కట్టకపోతే సర్టిఫికెట్లు ఇవ్వరు. ఫీజు తిరిగి రాదు తెలుసుకో అన్నారు. ఒక రోజు మా దూరపు బంధువు నుండి ఫోను వచ్చింది. కళా మా ఇంటికి వెంటనే రాగలవా? అని ఫోను వచ్చింది. నేను క్రీస్తును నమ్మినందుకు నాతో ఎవరు సరిగ్గా మాట్లాడరు. ఆదరించేవారు లేరు. 40 వేల రూపాయలు

కట్ట ఇచ్చింది. కళా, నీ కొడుకును ఇంజనీరింగు చదివించాలనుకుంటున్నావని తెలిసింది ఈ డబ్బు కట్టి కాలేజిలో చేర్పించు అన్నది. నేను అంత డబ్బు ఎన్నడు చూడలేదు. అన్ని 100 రూపాయల నోట్ల కట్టలు ఇచ్చింది. ప్రతి సంవత్సరం నేను చదివిస్తానని హామి ఇచ్చింది. ప్రతి సంవత్సరం ఫీజు కొరకు డబ్బు పంపేది. బ్యాంకులో డబ్బు లేకపోయినా ముందుగా ఫీజు కట్టినందున ఎంతో ఆశ్చరకరంగా ఇంజనీరయ్యాడు. నేను నమ్మిన నా ప్రభువు ఆమెకు దాతృత్వం చేయు మనసు కల్గించాడని నమ్మి దేవుని స్తుతించాను. ఆ తరువాత తెలిసిన సత్యం నన్ను ముగ్ధురాలిని చేసింది. చివరి సంవత్సరం ఫీజు కొరకు ఆమె నగలు అమ్మి కట్టిన దానిని బట్టి సదా ఆమెకు కృతజ్ఞురాలిని. చిన్న బాబు కూడ అన్నలాగ ఇంజనీరింగు చదువుతానన్నాడు. నమ్మదగిన దేవుడు నా అవసరతలు గమనించి దేవుని ప్రార్థించాను. ప్రభువా నీవే చదివించాలి, పోషించాలి నీవు నాకు వాగ్ధానమిచ్చావు, నెరవేర్చువాడవు నీవేనని మరొక పర్యాయము ఉపవాసముండి ప్రార్థించాను.

ఆ రోజున వై.యస్ రాజశేఖర్ రెడ్డిగారు  ఇంజనీరింగు చదివే వారికి చదువుల వరాల జల్లు అని ప్రకటించాడు. ఆ విధంగా మా బాబు ఇంజనీరింగు పూర్తి చేసుకున్నాడు. దేవునికే మహిమ కలుగును గాక.

రాజులను, అధికారులను మార్చగల దేవుడని చేసిన అద్భుతాల గురించి సాక్ష్యమిచ్చాను. దేవుని కృపలో ఇద్దరిని ఇంజనీర్లుగా తీర్చిదిద్దాడు.

**నా వివాహము ఒక వింత అద్భుతము :**

ఒక రోజు అనుకోకుండా అపరిచితుల నుండి ఫోను వచ్చింది. దూరపు బంధువు. ఆమె మాటల్లో ఆమెకు ఒక సోదరుడున్నాడని అనుకోని పరిస్థితులలో విడాకులు అయ్యాయని ఒంటరిగా ఉంటూ తోడు కొరకు వివాహం చేసుకోవాలని ఆమె మధ్యవర్తిగా తెలిపింది. నాకు చెప్పిన బంధువురాలు దేవుని నమ్ముకోలేదు. నేను ప్రార్థించి చెబుతాను అన్నాను.

నాకు వివాహము చేసుకోవాలని లేదు, నా బిడ్డలిద్దరు ఇంజనీర్లు అయ్యారు సారీ అన్నాను. ఆమె కూడ సారీ అన్నది. నేను దేవుని అడిగి చెప్తానని చెప్పాను. నా రక్షకుడు మాట్లాడే దేవుడు అని తెలిపాను. ఒక నెల రోజుల్లో చెప్తాను అని చెప్పాను. 29-6-2010 రోజున ఫోనులో దేవుని వాక్యం వచ్చింది దేవుడు

సూటిగా నాతో మాట్లాడారు.

"నీ దేవుడైన యెహోవా నిన్ను మంచి దేశములో ప్రవేశపెట్టును. అది నీటి వాగులును, లోయలలో నుండియు కొండలలో నుండియు పారు ఊటలును అగాధ జలములును గల దేశము". ద్వితి 8:7

దేశాల గురించిన వర్తమానము నాకు వర్తించదులే అని తలంచాను. త్వరగా జవాబు లబించగలదని ఆశించి 31 రోజులు ఉపవాసం చేయగా ప్రభువు సూటిగా మాట్లాడి జవాబిచ్చారు. ఉన్నత స్థలములలో నడువ చేస్తాను నీకు తోడై యుంటాను, నిన్ను ఆశీర్వదిస్తాను ఈ వాగ్దానాలన్ని స్వతంత్రించుకొని, మరి కొన్ని వాక్యాల ద్వారా నా వివాహము గూర్చి స్థిరపడుట చాలా ఆశ్చర్యం కల్గించింది.

సర్వలోకము నీకు నమస్కరించి నిన్ను కీర్తించును నీ నామమునుబట్టి నిన్ను కీర్తించును.(సెలా.) దేవుని ఆశ్చర్యకార్యములను చూడ రండి నరులయెడల ఆయన జరిగించు కార్యములను చూడగా ఆయన భీకరుడై యున్నాడు.

ఆయన సముద్రమును ఎండిన భూమిగా జేసెను జనులు కాలినడకచే దాటిరి. అక్కడ ఆయనయందు మేము సంతోషించితిమి. కీర్తన 66:2-3

వారెరుగని మార్గమున గ్రుడ్డివారిని తీసికొని వచ్చెదను వారెరుగని త్రోవలలో వారిని నడిపింతును వారి యెదుట చీకటిని వెలుగుగాను వంకర త్రోవలను చక్కగాను చేయుదును నేను వారిని విడువక యీ కార్యములు చేయుదును. యెషయా 42:16

నీవు వెళ్లిన చోట్లనెల్ల నీకు తోడుగా ఉండి, నిన్ను ద్వేషించినవారిని నీ ముందర నిలువనియ్యక నిర్మూలము చేసితిమి లోకములోని ఘనులకు కలిగి యున్న పేరు వంటి పేరు నీకు కలుగ జేయుదును. 1 దిన 17:8

అనేక బైబిలు వాగ్దానాల ద్వారా స్థిరపరిచారు. పరిశుద్ధాత్మ ద్వారా స్వరం వినిపించేవారు. మధ్యవర్తి బంధువులామె నాకు ఫోను చేయగా ఇష్టం లేదని తెలిపాను. యవ్వనస్థులైన బిడ్డలను వదిలి నేను ఒంటరిగా వెళ్ళలేనని తెలిపాను. నీవు పాసుపోర్టు వీసా కొరకు పేపరు పనులు పూర్తి చేద్దామని తెలిపింది. నా స్వకీయులంతా ఆ దేశం వెళ్ళు అవకాశాన్ని వదులుకోకు

పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఒప్పింప చేసింది. నాకు అవసరమైన గుర్తింపు కార్డులు లేవు. ఆఫీసులో సంపాదించుటకు కొన్ని డబ్బులు లంచం అడిగారు. లంచం ఇవ్వడం తప్పు కాబట్టి ఇది దేవుని చిత్తం కాదు గనుక 29 రోజులు ఆఫీసుకు వెళతాను అనుకొని ఉచితంగా ఇస్తే చేస్తాను అని తలంచాను. నా కొరకు ప్రార్థన చేసుకున్నాను. 30వ రోజు నా ఇంటి ముందు కారు ఆగింది ఎవరో గుర్తించలేదు. మా ప్రాంతంలో చెప్పులు కుట్టుకునే వ్యక్తి కొడుకు ఆ ప్రాంతంలో యం. ఎల్.ఎగా ఉన్నాడు ఉచితంగా నా పనులు అన్ని చేయించాడు. బిడ్డలకు కావాల్సిన పాస్ పోర్టులు వీసాలు లభించు వరకు సహాయం చేశారు. దేవుని స్తుతించాను. నా భర్త ఇండియాకు వచ్చారు ఫోనులో మాట్లాడారు. ఆయనకు ఇంగ్లీషు వచ్చు తెలుగు రాదు. నాకు తెలుగు వచ్చు ఇంగ్లీషు రాదు. అతడు దేవుని నమ్ముకోలేదు అతనితో ఎలా జీవించగలనని ప్రార్థించాను. నీ వలన అతనికి రక్షణ కనుక నీవు అతనిని వివాహం చేసుకోవాలని కలల ద్వారా చెప్పాడు. అప్పటికీ కూడ నాకు అమెరికా వెళ్ళడం ఇష్టంలేదు ఏడుస్తున్నాను. నేను ఇండియా నుండి అమెరికా వెళ్ళు సమయంలో పాస్టరు సతీష్ కుమార్ గారి మాసపత్రిక నాకందింది. ఏలియాను రొట్టెలతో పోషించడం విధవరాలి వద్దకు పంపడం, అబ్రహామును తెలియని ప్రాంతానికి పంపడం నిన్ను కూడ కొత్త ప్రాంతానికి పంపినపుడు సమ్మతించి సిద్ధపడు అని రాసారు. నా అవసరాలు తీరుస్తానని అభయమిచ్చారు.

తన తోడు అని ప్రమాణముచేసి నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును నిశ్చయముగా నిన్ను విస్తరింపజేతును అని చెప్పెను. ఆ మాట నమ్మి అతడు ఓర్పుతో సహించి ఆ వాగ్దానఫలము పొందెను. హెబ్రీ 6:14

అదే రోజు ఫోనులో సంప్రదింపులు జరిగాయి

**విమాన ప్రయాణం అమెరికా జీవితం :**

ఎంతో భారంతో దుఖంతో విమానంలో ప్రయాణిస్తూ చాలా ఏడ్చాను. కాలినడక మాత్రమే తెలిసిన నాకు ఆకాశంలో విహరించే యోగ్యత ప్రభువిచ్చారు. నాకు ఇంగ్లీషు రాదు, డ్రైవింగు చేయలేను నాకెందుకు అమెరికా ప్రభువా అని ప్రార్థించాను. నీ సాక్ష్యం అవసరం అమెరికాలో ఉంది అని వాక్యం ద్వారా బలపర్చారు.

ఏలయనగా నీవు భూదిగంతములవరకు రక్షణార్థముగా ఉండునట్లు నిన్ను అన్యజనులకు వెలుగుగా ఉంచియున్నాను అని ప్రభువు మాకాజ్ఞాపించెననిరి. అపో. కా 13:47. ఈ వాక్యంతో ఆదరించారు

లేఖనము ఫరోతో ఈలాగు చెప్పెను నేను నీయందు నా బలము చూపుటకును, నా నామము భూలోకమందంతట ప్రచురమగుటకును, అందు నిమిత్తమే నిన్ను నియమించితిని. రోమా 9:17

**ఈ వాక్యంతో బలపర్చారు:**

భాష రాదని ప్రార్థించగా మరొక వాగ్దానమిచ్చారు.

క్రేతీయులు అరబీయులు మొదలైన మన మందరమును, వీరు మన భాషలతో దేవుని గొప్పకార్యములను వివరించుట వినుచున్నామని చెప్పుకొనిరి. అపొ 2:11

అసలు దేవుని సంకల్పం అర్థమయింది. నన్ను ఎక్కలేని కొండ ఎక్కించు ప్రభువా అని అడిగేదానిని. కీర్తన 61:3

నా భర్త ఇంటి నిండా విగ్రహాలున్నాయి. నీవు అడుగు పెట్టు ప్రతి స్థలము నీకిస్తానని నాకు అభయమిచ్చారు. ఈ స్థలం నాకు ఇవ్వండని ప్రార్థించాను. నా భర్త చాలా మంచి వారు నన్ను నేను పరిచయం చేపుకున్నాను. నేను క్రీస్తును నమ్మాను కాబట్టి ప్రతివారం చర్చికి వెళ్తాను అని చెప్పాను. ఒప్పుకుంటేనే అమెరికా వస్తానని చెప్పాను. అందుకు సమ్మతించి ఇండియాలో వివాహం చేసుకొనగా నేను వారిని కలిసాను పిల్లలకు శని ఆదివారాలలో వాయిద్యాలు, శ్లోకాలు నేర్పించేవారు. ఆయనతో జీవించుటకు ఆరంభించాక ఆటంకాలు వచ్చాయి. ప్రభువా ఈ వాయిద్యాలు నీ మహిమ కొరకు వాడబడుతునట్లు సహాయం చేయండి ఆయనను రక్షించండి అని ప్రార్థించాను. నాకు జవాబు దయచేసాడు. ఆదివారం వాక్యం వినిన నీవు నా గురించి పాస్టరుగారికి చెప్పావా అని అడిగాడు. రక్షణ మారుమనస్సు గురించి చెబుతున్నారని గొడవ పడేవాడు. ఎలా ప్రార్థన చేయలో దేవుడే నేర్పించారు. ఆయనలో రక్షణ, మారుమనసు కల్గించగా బాప్తిస్మం తీసుకున్నాడు. నా భర్త సహకారంతో తమిళం, హింధీ, ఇంగ్లీషు, మళయాళ తర్జుమాతో సాక్ష్యాన్ని అనేక చోట్ల వివరించి దేవుని మహిమపర్చాను. నేను పాడితే ఆయన

వాయిద్యాలు వాయిస్తారు. అనేక ప్రార్థనా సమావేశాల్లో, ప్రేయర్ సెల్స్‌లో దేవుడు నన్నుంచారు. ప్రియ చదువరీ, ప్రభువు నమ్మదగినవాడు మిమ్మును పిలిచిన పిలుపుకు తగినట్లు భూదిగంతముల వరకు సాక్షిగా జీవించి దేవునిని ఘనపర్చాలి. నా బిడ్డలు అమెరికా చేరి నాతో ఉంటూ సేవలో సహకరిస్తున్నారు. కమ్యూనిష్టు సిద్ధాంతాలలో ఉన్న మా తల్లిదండ్రులు, బంధువులు రక్షణ పొందారు. ఇంకా కొంత మంది ఉన్నారు మా కొరకు ప్రార్థన చేయండి. ఆమెన్

# 11. క్రీస్తు మాత్రమే నమ్మదగిన దేవుడని తెలిసికొని ఆయనే నా సర్వమని నమ్ముకున్నాను

**శ్రీమతి సత్యవల్లి**

**యేసు క్రీస్తు అందరికి ప్రభువు అపో 10:36**



**పరిచయం :** నా పేరు సత్యవల్లి నేను హిందూ కుటుంబంలో జన్మించాను. హిందూ సనాతన పద్ధతులలో ఆచారాల వంశంలో, భక్తిలోనే కాలం గడిపాను. నేను చిన్న తనం నుండి అన్ని మతాలు ఒక్కటి అందరి దేవుళ్ళు ఒక్కటే విభిన్న రూపాలు అని తలంచేదానిని. నా స్నేహితులలో కొందరు క్రైస్తవులున్నారు. వారి చర్చి ఎలా ఉంటుందో వారు ఏవిధంగా దేవునిని ఆరాధిస్తారో తెలుసు కోవాలని ఆశించి వారితో ఒక ఆదివారము ఆరాధనలో పాల్గొన్నాను. అర్ధవంతమైన పాటలు పాడారు. బైబిలులో కొంత భాగము చదివి వినిపించారు, ప్రార్థన చేశారు. నాకు అర్థం కాలేదు గాని వేదికపై ఉన్న ప్రసంగీకుని మాటలు ఆలకించాను. అది 2012వ సం॥ పాస్టరు గారు ఒక వాగ్దానం గురించి తెలిపారు.

“నేను నిన్ను పేరు పెట్టి పిలిచియున్నాను, నీవు నా సొత్తు” ఈ వాక్యాలు నన్ను చాలా ఆశ్చర్య పరచాయి. నా హృదయాన్ని సూటిగా తాకగా చాలా ప్రభావితం చేశాయి. విభిన్న ఆలోచనలు నాలో పరుగెత్తాయి. దేవుడే వాక్యం, వాక్యమే దేవుడని క్రైస్తవులంటారు. ఈ వాక్యాన్ని ఒకప్రక్క, నా ఆచార క్రమాలను జ్ఞాపకం చేసుకున్నాను. మేము హిందూ దేవాలయాలను దర్శించినపుడు ముందుగా పేరు గోత్రము అడిగి పూజారి మంత్రాలు చదివి ప్రత్యేక పూజ క్రమము పాటిస్తారు. ముఖ్యంగా సంకల్ప మంత్ర పూజ ప్రారంభించి నియమ బద్ధంగా జరిగించేవారు. శ్లోకాలన్ని కంఠతగా వచ్చేవి. కుటుంబ సమేతంగా వచ్చి పూజలు చేసేవారము. ఇది మా అలవాటు పద్ధతి. అయితే క్రైస్తవుల పద్ధతి విభిన్నంగా ఉంది. పేరు పెట్టి పిలిచానన్నారు. నిన్ను నన్ను సృష్టించిన వారికి సృష్టిలో అందరు తెలుసు.

నాకు క్రైస్తవులు నమ్మిన దేవునిని ఆరాధించాలని, వెంబడించాలని కోరిక కలిగింది. అయితే నా పూర్వీకులెవరు ఈ దేవునిని పూజించలేదు. నాలో అనేక ప్రశ్నలు చెలరేగాయి. కలవరం కలిగింది. ఎవరు నిజమైన దేవుడు అని తెలుసుకోదలిచాను. ప్రార్థన చేయుట క్రైస్తవుల ఆరాధనలో గమనించి నందున మోకరించి మొదటి సారి ప్రార్థన చేశాను. "యేసయ్యా నీవు నిజమైన దేవుడవయితే నాతో మాట్లాడు," అని ప్రార్థించాను

**క్రీస్తును నమ్ముట:-**

దేవుడు వాక్యం గనుక బైబిలులో "ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే, దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడల ననుసరించి నడుచుచుండవలెను, మానవకోటికి ఇదియే విధి". ప్రసంగి 12:13 మాటలు నాకు ఊరట నిచ్చాయి.

దేవునియందు భయభక్తులు కల్గియుండాలి, మన పూర్వికులు మన్నా భుజించారు క్రీస్తు ప్రభువు నేనే జీవాహారం అన్నాడు. నేను జీవాహారము తీసుకొనదలిచాను. క్రీస్తువైపు చిన్నగా అడుగులు వేస్తూ దేవునిపై దృష్టి ఉంచి భయభక్తులతో ఏకాంతంగా స్నానాల గదిలో ప్రార్థనలో కాలం గడుపసాగాను.

దేవుని రాజ్యమును వెదకాలి, క్రీస్తుకే ప్రథమస్థానమివ్వాలని దృఢంగా నిర్ణయించుకొని ప్రార్థన, వాక్య ధ్యానంలో ఆనందించసాగాను. ప్రశాంతత నెమ్మది గల జీవితం పొందాను. పశ్చాత్తాప ప్రార్థన, మారుమనస్సు, నీటి బాప్తిస్మము అనుభవాలు సంఘం నేర్పింది. నా వివాహం ఒక సమస్యగా మారింది. ఒక విశ్వాసి మరొక విశ్వాసిని మాత్రమే వివాహము చేసుకోవాలి గనుక నాకు అది సమస్యగా మారింది. ప్రతి విషయంలో వాక్యం ఏమి చెపుతుందో కనిపెట్టి ప్రార్థించాను.

**3. వివాహము విశ్వాసితో జరుగుట :**

"ఆయన సంతులేనిదానిని ఇల్లాలుగాను కుమాళ్ల సంతోషముగల తల్లిగాను చేయును. యెహోవాను స్తుతించుడి". కీర్తనలు 113:9 వాక్యం ఆధారంగా నా విశ్వాస యాత్ర దేవుడు కొనసాగించాడు. అనేక విషయాలలో నిజమైన సత్య దేవుడు వెన్నంటి ఉండి నడిపించాడు. నా తల్లిదండ్రులు విశ్వాసితో వివాహానికి సమ్మతించలేదు. మా సంఘ కాపరి బాధ్యత వహించి మా

వివాహము తల్లిదండ్రుల ద్వారా కాకుండా జరిగించారు.

నాకు ఇతరులను సంతోషపెట్టే అలవాటు ఉండగా క్రీస్తును విశ్వసించాక కేవలము దేవునికి ఇష్టురాలుగా జీవిస్తూ ఆయననే సంతోషపెట్టాలని ఆశించాను. దృఢ నిర్ణయంతో విశ్వాస యాత్ర కొనసాగిస్తున్నాను. నేను నా భర్త ఎంతో ఆనందంగా విశ్వాసులముగా సుఖ జీవనం గడిపే రోజులలో గొప్ప శోధన ఎదుర్కొన్నాను.

**4. అనారోగ్యము కృంగదీయుట :**

పరిశుద్ధ వివాహము నిర్ణయించాక మా తల్లిదండ్రులు సమ్మతించారు. అనూహ్య రీతిగా క్రీస్తు వాక్యమునకు లోబడ్డాను. అక్టోబరు 2015లో స్థిర విశ్వాసిగా మారిపోయాను. సైతాను విశ్వాసుల విశ్వాసము చెడగొట్టు ప్రయత్నంలో ఒక రాత్రి నాకు విపరీతమైన కడుపునొప్పి వల్ల చాలా కృంగిపోయాను. తట్టుకోలేక తల్లడిల్లిపోయి తీవ్రంగా బాధపడి ఆసుపత్రిలో చికిత్స చేయించుకొనగా పెంకిమాటెక్స్ వ్యాధి వలన శరీరంలోని అవయవాలన్నీ వాటి శక్తిని తీవ్రంగా కోల్పోతాయన్నారు. అనగా కంటి చూపు మందగించుట, జీర్ణవ్యవస్థ పాడయిపోవుట, అతి విలువైన అవయవాలు శక్తిని కోల్పోవుట గనుక నా నరాలన్ని పాడవసాగాయి. ఐ.సి.యులో 12 రోజులు మంచి నీళ్ళు కూడ లేకుండా పడకపై ఉంచారు. నరాలు పాడగుట వలన ఇంజక్షన్ సూది దిగేది కాదు. క్రీస్తును నమ్మి హిందూ దేవతలను విసర్జించుట వల్ల శాపమని స్నేహితులు విమర్శించారు. క్రీస్తును క్రైస్తవ్యాన్ని వదలమని సలహా ఇచ్చారు. నేనయితే నిండు విశ్వాసంతో వెను తిరిగే స్థితి రాదని ప్రభువు వాగ్దానాలు ఆశ్రయించి నిబ్బరంగా నిలిచాను. నేను జీవించుట దుర్లభమని అంబులెన్సులో హైదరాబాదు తీసుకొని వెళ్ళదలచి ప్రయాణములో ఉండగా పడకలోనే అద్భుత స్వస్థతనిచ్చారు. హైదరాబాదు ఆసుపత్రిలో పరీక్షలు జరిపారు. ప్రాణాపాయం లేదని నిర్ధారణ చేశారు. నేను నమ్మిన క్రీస్తు మరణం నుండి తప్పించి జీవమిచ్చారు. మనకు జీవమైయున్న రక్షకుడు ప్రభుయేసు కృప అందరికి తోడైయుండి నడిపించి దీవించును గాక. ఆమెన్.

# 12. సజీవుడైన క్రీస్తు ప్రత్యక్షత ద్వారా సజీవుడనై సాక్షిగా జీవించు ధన్యత పొందాను

**బిషప్ గోవింద సత్యా**

**మనము పాపముల విషయమై చనిపోయి, నీతివిషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసి కొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి.**

**1 పేతురు 2:24**



**పరిచయం :** ప్రభువు నామంలో మీకు శుభములు నా సాక్ష్యాన్ని పరిచయం చేసిన క్రిస్టియన్ వాయిస్‌వారు శ్రీపాల్ మార్టిన్ గారికి నా నిండు కృతజ్ఞతలు. నా పేరు గోవింద సత్యా నేను తమిళనాడు యాజక కుటంబంలో జన్మించాను. మా తాతగారు మా దేవాలయంలో పూజారిగా ఉండేవారు. నా బాల్యం నుండి దేవుని తెలుసుకోవాలనే తపన తీవ్రంగా ఉండేది. చదవడం తెలిసిన నాటి నుండి వేదాలు, శాస్త్రాలు, పురాణాలు, గాథలు, శ్లోకాలు చదివేవాడిని. అర్థం కాకపోయినా నా దేవుళ్ళని గౌరవించేవాడిని. ఎప్పటికైనా నిజ దేవుని చూడాలని, ఆయన స్వరం వినాలని ఆకాంక్ష నన్ను భక్షించేది. నిరంతరం అదేధ్యాసగా ఉండేది.

ప్రతి గ్రంథ సారాంశమును చదివి తెలిసికొనగా దేవుడు ఒక్కడే ఉంటాడు అని గ్రహించాను. ఏ క్రైస్తవునితో నాకు పరిచయం లేదు. ఆ రోజులలో నేడు ఉన్నట్లు చర్చీలను చూడలేదు. పూజలు చేసినప్పటికీ ఆ పూజా వస్తువులను ఏ దేవుడు తినడు. మాట్లాడడు గనుక నమ్మేదెలా? అని ఆలోచించేవాడను. మా పూజారి తాతను చాలా ప్రశ్నించేవాడిని. తృప్తి గల జవాబు పొందలేక పోయాను. ఏదో తెలిసికోవాలనే తీరని తపనతో క్షోభకు గురి అయ్యాను. ఒంటరిగా మాతోటలో కూర్చుని పేరు తెలియని దేవునితో మాట్లాడాను. ఒక దేవుడున్నాడని నమ్మాను నీ స్వరము వినాలని, దేవునితో మాట్లాడాలని ఆశపడ్డాను. మా తాత గారు దేవుడు నీతో మాట్లాడినా, దేవుని చూచినా

చనిపోతావు లేదా గ్రుడ్డివాడవు కాగలవు అని నన్ను బెదిరించినా దేవునితో నీవు నాకు కావాలని అడిగాను. స్కూల్లో చరిత్ర పాఠాలు చెప్పే టీచరుగారు చాలా మతాలున్నాయని, ఆయా మతస్తులు విభిన్న దేవుళ్ళను కొలుస్తారని చెప్పి బౌద్ధమతస్తులు, జైనులు, ముస్లింలు, క్రైస్తవుల గురించి వివరించారు. ఆ దేవుళ్ళను పూజించేవారు ఐక్యత లేక కొట్టుకుంటూ తగవులు వాదాలకు పోవువారే నని మా తాతగారు చెప్పారు. ఇక నా మనస్సు కలవరంతో దేవుడు లేడు అనే స్థితికి చేరాను. నేను చదివిన శ్లోకాల సారాంశంలో దేవుడనేవాడు ఒక్కడే ఆయనే సత్యవంతుడని గ్రంథాలు వివరిస్తున్నాయి. సాంప్రదాయాలన్ని నమ్మి తీరాలా? నేను పుట్టి పెరిగినది తమిళనాడులోనే గనుక ఆ నమ్మకాలను బట్టి దేవుడనేవాడు వివాహం చేసుకోరాదు, బంధు జనాలు ఉండరు, అన్ని స్థలాలలో ఉనికి కల్గి ఉంటాడు దేవునికి శక్తి ఉండాలి, జీవముండాలి, సామాన్య మానవునికి నోరు, చెవులు, ప్రాణం ఇచ్చిన సృష్టికర్తకు అన్ని ఉండాలి. చివరకు నడుస్తూ సముద్రం చేరాను

"ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది. పగటికి పగలు బోధచేయుచున్నది. రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది. వాటికి భాషలేదు మాటలులేవు వాటి స్వరము వినబడదు. వాటి కొలనూలు భూమియందంతట వ్యాపించి యున్నది లోక దిగంతముల వరకు వాటి ప్రకటనలు బయలువెళ్లుచున్నవి. వాటిలో ఆయన సూర్యునికి గుడారము వేసెను. అతడు తన అంతఃపురములో నుండి బయలుదేరు పెండ్లి కుమారుని వలె ఉన్నాడు. శూరుడు పరుగెత్త నుల్లసించునట్లు తన పథము నందు పరుగెత్త నుల్లసించుచున్నాడు". కీర్తన 19:1-5

**2. ప్రకృతి ఉనికి దేవుడున్నాడనే నమ్మకము కల్గించుట :** ఆహ్లాదకరమైన సముద్ర తీరాన నిలిచి మౌనంగా గమనించగా ఆ తరంగాలు ఉవ్వెత్తున పైకి లేచుట తనంతట తానే తక్షణం ఆగిపోవుట ఆశ్చర్యం కలిగించింది. తరువాత గాలి తూర్పు దిక్కు నుండి వీస్తూ వెంటనే దిశ మార్చుకుంది. ఉరుము శబ్దం తీవ్రంగా వినిపించింది. ఈ మూడు విషయాలలో ఏదో అదృశ్య శక్తి మానవాతీతమైనది సూర్యచంద్రులకు నక్షత్రాలకు కాంతిని ఇచ్చింది దేవుడేనని నమ్మాను. నాకు జీవమిచ్చిన దేవుడెవరుంటారు అని ఆలోచిస్తుండగా ఒక చెట్టుపై గొప్ప కాంతి కనిపించింది. అది సూర్య కాంతికి మించినదై కళ్ళు

చెదిరిపోయే దివ్య కాంతితో ఒక వ్యక్తి మ్రానుపై వ్రేలాడుట చూచాను. ఏదో భాషలో మాట్లాడు శబ్ధం కూడ విన్నాను. ఆ భాష అర్థం కాలేదు చాలా తేడాగా ఉంది. భయంతో నా వస్త్రములు తడిచిపోయాయి.

ఆ ఆకృతి దయ్యమై ఉంటుందా? ఆ దర్శనము పట్టపగలు 10 నిమిసాల వరకు నిలిచియుండుట చూచాను. ఆ క్షణం నా స్వకీయులు ఆప్యాయంగా నేను కనిపించకపోయిన వేళలో పిలిచినట్లుగా ఆర్ద్రత నిండిఉన్నట్లు గమనించాను. నాలో వింత ధైర్యం కలిగించింది. వెంటనే పూజారిగా ఉన్న మా తాతను పిలిచి చెప్పాను. నన్ను చూచి పిచ్చివాడనయ్యానని భ్రమలో ఉన్నానని తలంచారు. ఒక గదిలో ఉంచి స్కూలుకు వెళ్ళనీయక నిర్బంధంలో పెట్టి మూడు నెలలు అన్నం నీళ్ళు అందించారు. ఎక్కువ మాట్లాడితే పిచ్చి ముదిరిందని అంటున్నారు గనుక రెండు నెలలు మౌనం పాటించాను. నాకు పిచ్చి కుదిరిందని తలంచి నాకు విడుదలనిచ్చి గతంలో కోల్పోయిన పాఠాలన్ని నోట్సులన్నీ స్నేహితులను సంప్రదించి వ్రాసుకొని చదువుకోవాలని నన్ను ఆదేశించారు. సరేనని నేను నాప్రియ స్నేహితుడు సమీపంగా ఉన్న గ్రామంలో ఉండగా వెదకుచూ బయలు దేరాను.

దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడిన వారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. రోమా 8:28

ప్రభువు దృష్టిలో నన్ను గొప్ప సాక్షిగా నిలుపుకోదలచి బైబిలు గ్రంథం పొందు ధన్యత ఒక అపరిచితుని ద్వారా సంభవించింది.

**3) మొదటిగా బైబిలు చూచి ఆశ్చర్యపడుట:** నాకు దర్శనమిచ్చిన సంవత్సరము 1973 జనవరి 12వ తేది 12 గంటల సమయం నేను 17 సంవత్సరముల వయసులో ఉన్నపుడు ఏకాంతంగా చెట్టు క్రింద ప్రార్థించగా 15 అడుగుల ఎత్తుగా ఉన్న ఆకృతి మానవాకారం చెట్టుపై వ్రేలాడుట శబ్ధం వినుట స్పష్టంగా చూచిన తరువాత ఆ దేవుడెవరు? ఎవరు నాకు చెప్పగలరు? నేను పిచ్చివాడను కానని నమ్మక నేను నా స్నేహితుని దగ్గర పుస్తకాలు తెచ్చుకోవాలని నేను బయలుదేరాను. ఇది 45 సంవత్సరాల క్రితం జరిగిన సంఘటన.

ఆ గ్రామ పొలిమేరల్లో అపరిచిత వ్యక్తి ఎదురైనాడు ఎంతో ఆప్యాయంగా పలుకరించాడు. నవ్వుతూ, బాబు మాప్రాంతం ఎప్పుడొచ్చావు? నీకెవరు కావాలి అని అడిగారు. నా మిత్రుని పేరు చెప్పగానే అతను నాకు సుపరిచితుడే మా ఇంటి దగ్గర ఉంటాడు నీవు మా ఇంటికి రావాలి కాస్త టీ త్రాగి వెళ్ళు అని చాలా ఆపేక్షతో మాట్లాడుట నాకు వింతగా తోచింది. మా తాతగారి పేరు చెప్పగానే నాకు తెలుసునని చెప్పాడు. నాకొక కుర్చీ వేశాడు. నాముందున్న బల్లపై ఎర్రరంగులో ఉన్న గిడియన్ బైబిలు క్రొత్త నిబంధనను ఉంచాడు. అది బైబిలు అని నాకు తరువాత తెలిసింది. కథల పుస్తకం కాలక్షేపం కొరకు ఇచ్చాడు అనుకున్నాను. బాబు ఈ పుస్తకం చదువుకో నేను టీ తెస్తాను అని లోపలికి వెళ్ళాడు. ఆ పుస్తకం తెరిచాను. ఒక్క సారిగా నాముందున్న వాక్యం చూచి అవాక్కయ్యాను. మ్రాను మీద నిలిచిన వ్యక్తి గురించి వివరములున్నాయి. నేను 3 నెలల క్రితం దర్శనంలో చూచిన వ్యక్తి గురించి ఎవరు రాశారు? వివరాలు అతడిని అడుగగా బాబు, వివరాలన్ని బైబిలులో ఉన్న సత్యాలు చదివి తెలుసుకోండి అన్నాడు.

మనము పాపముల విషయమై చనిపోయి, నీతివిషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసి కొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి. 1 పేతురు 2:24

ఈ వాక్యం గొప్ప వెలుగులో కనిపించింది, ఎవరో ఆ భాగంపై టార్చిలైటు వేశారా? అని తలంచాను. ఆ పుస్తకం 2000 సం॥ క్రితం వ్రాయబడింది. యేసు క్రీస్తు దేవుడు మ్రానుపై మరణించి లేచాడని చెప్పాడు. ఇక మరిన్ని వివరాలు తెలిసికోవలెననే ఆశతో ఆతృతగా ఆ బైబిలు చదువుటకారంభించాను. ఆ క్రీస్తు పరిశుద్ధ జీవితము జీవించి మరణించి తిరిగి లేచి పరలోక వారసులను చేయుటకు తిరిగి వస్తారని ధృఢంగా నమ్మాను. నన్ను నా నమ్మకాన్ని నా వాళ్ళెవరూ అంగీకరించలేదు. ఇల్లు వదలి 12 సం॥లుగా క్రైస్తవుల సహవాసం వెదకి ఆత్మీయంగా స్థిరపడ్డాను. రక్షణ మారుమనస్సు బాప్తిస్మ అనుభవాన్ని పొంది గొప్ప విశ్వాసిగా అనేక చోట్ల క్రీస్తే రక్షకుడు అందరు నమ్మి నిత్య జీవం పొందండి అని చాటి చెప్పుట ఆరంభించాను.

**4. స్వకీయుల రక్షణ :** మా అమ్మమ్మ నన్ను చాలా ప్రేమతో చూచేది.

ఆమెకు మరణ స్థితి కలిగినపుడు నన్ను గురించి తెలుసుకొని కబురు చేశారు. చాలా కాలము తరువాత వారిని చేరాను. మా అమ్మమ్మకు జీవం కలగాలని క్రీస్తు నామంలో ప్రార్థన చేయగా ఆమెకు క్రీస్తు గాయాల ద్వారా స్వస్థత లభించింది. అందరూ చాలా ఆశ్చర్యపడ్డారు. నేను సేవించే దేవుడు నిజముగా సజీవుడని అమ్మమ్మ నమ్మింది. నా మనవడి దేవుడే నా దేవుడని చెప్పింది. కొందరు బంధువులు మా విశ్వాసాన్ని నమ్మారు. నేను భూదిగంతములలో క్రీస్తే రక్షకుడని సాక్ష్యమిచ్చుటకు ఆరంభించాను. క్రీస్తు నమ్మిన స్త్రీని వివాహం చేసుకొని నేడు అమెరికాలో స్థిరపడి ఎన్నో సంఘాలు స్థాపించాను. 144 దేశాలు, ఎన్నో రాష్ట్రాలకు వెళ్ళి క్రీస్తు సువార్త ప్రకటించాను. ఎన్నో భాషలు నేర్చుకోగలిగాను. ఆయా ప్రాంతాలలో మందిరాలను నిర్మించి దైవారాధనలను ప్రోత్సహిస్తున్నాను

**ముగింపు :** ప్రియ చదువరీ, దేవుని వెదకండి ఆయన తప్పక దొరుకుతాడు. క్రీస్తే సర్వాధికారి, మోక్షాధికారి నాకెవరు క్రీస్తును గురించి బోధించలేదు. క్రీస్తే నాలో నమ్మకం కలిగించి నాటి నుండి నేటి వరకు నడిపిస్తూ ఆయన సేవలో కొనసాగే ధన్యతనిచ్చారు. సంఘ స్థాపన సాక్షిగా క్రీస్తును ప్రకటించు ధ్యేయంతో జీవిస్తున్నాను. దేవుని కృప సదా మీతో ఉండును గాక. ఆమెన్

# 13. మరణము నుండి జీవములోనికి నన్ను లేవనెత్తిన నా రక్షకుడైన క్రీస్తును సదా కీర్తిస్తాను

**శ్రీమతి ఆషాలత కిశోర్**

**నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే అనెను నిర్గమ 15:26**



**పరిచయం :** ప్రభువును ప్రియరక్షకుడైన క్రీస్తుకు సదా మహిమ కలుగును గాక. మీకు శుభములు. అద్భుతమైన స్వస్థత పొందిన నా అనుభవ సాక్ష్యము పంచుకొనుట సరిశుద్ధాత్మ నడిపింపుతో కేవలం దేవునినే ఘనపర్చాలని అనేకులు నన్ను స్వస్థపరచిన ప్రభువు ఎంత గొప్ప దేవుడోనని చదివిన వారంతా ఉజ్జీవింపబడేలా ఆత్మీయ నేత్రాలు తెరువబడాలని నా దీన ప్రార్థన.

మేము నామకార్థ కుటుంబంలో క్రైస్తవులముగా జీవించాము. నా తండ్రి మా బాల్యంలోనే మరణించగా నా తల్లి నేను తమ్ముడు అతి సామాన్య జీవితాన్ని జీవించాము. అతి ప్రేమతో పేదరికంలో నా తల్లి నన్ను నర్సు కోర్సు చదివించింది. స్టాఫ్ నర్సుగా ప్రవేశించి చదువుకునే రోజుల్లో నా కడుపులో తీవ్రమైన నొప్పి ఆరంభమయింది. క్రమంగా అది గట్టి రాయిగా మారింది. గ్యాస్ చేరిందని తలంచి డాక్టరు దగ్గరకు వెళ్ళాము, వారంతా చాలా ఖంగారుగా పరీక్షించి అర్జంటుగా స్కాన్ తీయాలన్నారు. అమ్మా ఎందుకింత నిర్లక్ష్యం చేశారు లోపల బల్ల పెరిగిందన్నారు. రాజమండ్రిలో జాగృతి లాబరేటరీలో పరీక్షలు చేయించాలని వెళ్ళగా రక్తంలో ప్లేట్ లేట్స్ రక్త కణాలు చాలా తేడాగా ఉన్నాయని క్యాన్సర్ కణాలుండవచ్చు అని అనుమానపడి హైదరాబాదు నిమ్స్ ఆసుపత్రిలో తిరిగి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అక్కడ కూడ అదే రిపోర్టులు వచ్చాయి. మరొక పెద్ద టెస్టు చేయాలని మూడవ అంతస్తులో పెద్ద రూములో ఉంచారు. అక్కడ మూడు బెడ్లు ఉన్నాయి మిగతా రెండు బెడ్లలో ఒక దానిలో యవ్వనస్థుడు, రెండవ దానిలో వృద్ధుడు ఉన్నారు. పరీక్ష చేసే

సమయంలో మరణిస్తే మా బాధ్యత కాదు అని పేపరుపై మా అమ్మతో సంతకం పెట్టించుకున్నారు. నా నడుములో డ్రిల్లింగు చేసి వెన్నెముక ద్వారా మూలుగు తీసారు. చెక్కను రంధ్రం చేసినట్లు చేశారు చాలా బాధ కలిగింది. చాలా ఏడ్చాను పరీక్ష తరువాత రెండు రోజులు ఆసుపత్రిలో ఉండాలి అన్నారు. నాకు రక్త క్యాన్సర్ అని చెప్పిన తరువాత బంధువులంతా దూరమయ్యారు. కష్టములో బంధువులెవరు ఆదరించలేరని గ్రహించాను. ఆసుపత్రి సమీపంలో రాళ్ళున్నాయి దిక్కులేని స్థితిలో రెండు దినాలు గడిపాను. ఆ తరువాత మా ఇంటికి పంపారు 21 రోజులు తరువాత మళ్ళీ రమ్మన్నారు. చివరకు నిడదవోలు చేరాము. నాకు క్యాన్సరు చివరి స్టేజికి చేరింది. గనుక 2 నెలలలో మరణిస్తుంది గనుక ఏమి తినాలని ఆశించినా అది పెట్టండి అన్నారు. రెండవసారి యశోద ఆసుపత్రికి పరీక్షల కొరకు వెళ్ళాము. అవే రిపోర్ట్సు వచ్చాయి. కిమో ఇవ్వాలి రేడియేషన్ ఇవ్వాలని తెలిపారు. అనుకోని రీతిగా యన్.టి.ఆర్ ట్రస్టువారు క్యాంపు నిర్వహించగా నేను కూడ వెళ్ళాను. అది నిడదవోలు కాబట్టి స్థానిక యం.యల్.ఎ మురళీమోహన్ గారు ప్రోత్సహించి పంపారు. డాక్టర్లు పరీక్షించి ఎముకల క్యాన్సర్ ఉంది అప్పటికే ఎడమచేయికి పట్టులేదు. కిమో ఇచ్చినా ప్రయోజనం లేదు రెండు నెలలలో మరణం తప్పదని చెప్పారు. అనుకోని రీతిగా మా బంధువులలో ఒక అన్నయ్య నీమ్స్‌లో ఉద్యోగిగా ఉన్నాడని తెలిసి సంప్రదించాము. డాక్టర్లు నాకు తెలుసు ఒకసారి రండి అని ఆహ్వానించాడు. మా అన్నయ్య సంప్రదించిన డాక్టర్లు ఈ పరిస్థితులలో ట్రీటుమెంటు లేదు గాని మాత్రలు 15 రోజులకు ఇస్తాము అన్నారు. అవి చాలా ఖరీదైనవి. అవి వాడినందుకు నాకు చర్మ వ్యాధి సోకింది. శరీరమంతా కురుపులతో నా ఆకృతి వికృతమయింది. ఒంటి నిండా వాసన వల్ల ఎవరు దగ్గరకు రాలేక పోయారు. అంటు వ్యాధిగా భావించారు. మాత్రలు వాడుట మానివేసాను. మానసిక క్షోభ అనుభవించాను. బాల్యంలో క్రీస్తును తలంచిన అనుభవాలన్ని జ్ఞాపకం వచ్చాయి. ఎవరు నన్ను బాధ నుండి రక్షించగలరు? క్రీస్తు అనే రక్షకుడు నన్ను ఆదుకొనగలడని ఎంతో ఆశతో దిక్కులేని స్థితిలో శారీరకంగా, మానసికంగా అసహాయ స్థితిలో అతి దీనంగా దేవునికి మొఱ్ఱ పెట్టాను. ప్రభువా నాకు రక్షణానుభవం కావాలి. అది పరలోకం చేరు ధన్యతనిస్తుంది. నన్ను కనికరించు దేవా ! అందరు నన్ను చేయి విడిచారు. శరీరమంతా కుళ్ళి

కృశించింది. నీవే నా దిక్కు ప్రభువా అని ప్రార్థన చేయగా నెమ్మదిగా నిద్ర పట్టింది. ఆ రాత్రి దర్శనము నా ప్రభువు నన్ను చేరారు. అసాధ్యాలను సుసాధ్యం చేయువాడు. ఆయన పొందిన గాయాల చేత స్వస్థత వాక్యం ఆధారంగా ఆయన అమృత హస్తముతో నా కడుపు తాకారు. "అమ్మా, నీ కడుపులో గడ్డ ఉంది కదా" అన్నారు. ఎలాంటి నిరీక్షణ లేని సమయంలో నా ప్రభువును ఆశ్రయించాను. ఆశ్చర్యకరుడు అద్భుతాలు చేయు రక్షకుడు ఆయన వాక్కుచేత నా కడుపులో గడ్డను కరిగించేసారు. నా గడ్డ కరిగిపోవుట నా స్వకీయులు, ఊరివారంతా గమనించారు. నాలో క్రొత్త ఆశ చిగురించింది. కుళ్ళిపోయిన లాజరును బ్రతికించిన ప్రభువును నా పుండ్లు బాగు చేయండి అని ప్రార్థించాను. ప్రభువు నా దీన ప్రార్థన ఆలకించి నా శరీరములో బాధించిన కురుపులన్నీ క్రమంగా ఆశ్చర్యరీతిగా స్వస్థపరిచారు. ఎన్నో మందులతో తగ్గని ఈ వ్యాధులన్ని చిన్న ప్రార్థన ద్వారా ప్రభువు పూర్తిగా నయం చేసి నన్ను దీవించిన రీతిని బట్టి నా జీవితమంతా స్తుతి కృతజ్ఞత అర్పిస్తూ సాక్షిగా జీవించదలిచాను. నాకు దేవుడిచ్చిన అద్భుత వాగ్దానము. పర్వతములు తొలగిపోయినను మెట్టలు తత్తరిల్లినను నా కృప నిన్ను విడిచిపోదు సమాధానవిషయమైన నా నిబంధన తొలగిపోదు అని నీయందు జాలిపడు యెహోవా సెలవిచ్చు చున్నాడు. ప్రయాసపడి గాలివానచేత కొట్టబడి ఆదరణలేక యున్నదానా, నేను నీలాంజనములతో నీ కట్టడమును కట్టుదును నీలములతో నీ పునాదులను వేయుదును మాణిక్యమణులతో నీ కోటకొమ్ములను సూర్యకాంతములతో నీ గుమ్మములను కట్టుదును ప్రశస్తమైన రత్నములతో నీకు సరిహద్దులు ఏర్పరచుదును. నీ పిల్లలందరు యెహోవాచేత ఉపదేశము నొందుదురు నీ పిల్లలకు అధిక విశ్రాంతి కలుగును. యెషయా 54:10-13

ఎంతో కాలముగా క్రీస్తును ఆశ్రయించని స్థితిని బట్టి శ్రమద్వారా నాకు అతి సన్నిహితుడైన నా ప్రభువును పశ్చాత్తాపంతో చేరి రక్షణ పొంది బాప్తిస్మము తీసుకున్నాను. ఆ వ్యాధి నాకు 19వ యేట సంభవించింది. అద్భుత స్వస్థత రక్షణ పొందాను. ఆ తరువాత నా రక్త పరీక్ష రిపోర్టు మారినట్లుగా నాకు చూపండి అని ప్రార్థించగా రక్త కణాలు వేలసంఖ్యకు మారి ప్రమాదము లేదని తెలిపారు. ఏ బలహీనత లేదని నిర్ధారణ చేశారు. నన్ను పరీక్షించి

వైద్యము చేసిన డాక్టరు కృష్ణారావుగారు కోట్ల కొలది సొమ్మున్న ఆస్తిపరుడైననూ నాలాంటి వ్యాధి వలన ఆయన కుమారుడు మరణించాడట నన్ను చూచి నీవు బ్రతుకలేవు తల్లీ నా కొడుకును బ్రతికించుకోలేక పోయాను నీకు డబ్బు కూడ లేదు అని పంపివేసిన డాక్టరు గారు ఆ తరువాత నా స్వస్థతను గూర్చి క్రీస్తు మహిమను గూర్చి సాక్ష్యము చెప్పగా చాలా ఆశ్చర్య పడ్డారు. అమ్మా, నీవు నమ్మిన దేవుడు నిజమైనవాడు శక్తిగల అద్భుతకరుడని చెప్పగలనన్నాడు. నేను ప్రార్థన చేశాను నాకు స్వస్థత వచ్చింది గనుక కృతజ్ఞతతో ఎక్కువగా ప్రార్థించసాగాను. ప్రభువా నేను నీ కొరకు ఏమి చేయాలి, నాకిచ్చిన గొప్ప రక్షణ అద్భుత స్వస్థతకై నీకేమైనా చేయగలనన్నాను. అయితే నా కొరకు నమ్మకమైన సజీవ సాక్షిగా జజీవించగలవా అని జవాబిచ్చారు. అంతే కాదు కరపత్రాలు పంచమన్నారు. కొన్ని ముద్రించి ఊరూర వెళ్ళి నా సాక్ష్యము తెలిపి కరపత్రాలు ఇచ్చి ప్రార్థించు బాధ్యత తీసుకొని దేవునిలో ఆనందిస్తున్నాను. ఒక పెద్ద కూడికలో రవి విన్సెంట్ గారు ప్రసంగీకులుగా ఉండగా శరత్ అన్న నన్ను సాక్ష్యమియ్యమని చెప్పారు. అనేక జిల్లాలు తిరిగి సాక్ష్యమిస్తునే ఉన్నాను. తణుకులో అనిల్ కుమార్ గారి సభలో 10 వేల మంది మధ్యలో గంభీరంగా ఆత్మ నింపుదలతో క్రీస్తు చేసిన అద్భుతాలను వివరించాను. నాకు రక్తములో క్యాన్సరు బాగయిననూ వివాహము చేసుకోరాదన్నారు. నేను అనేక స్థలములలో సాక్ష్యము వివరించగా ఒక యవ్వనస్థుడు విద్యావంతుడు వివేకి, విశ్వాసి యం.బి.ఎ చదివిన వ్యక్తి నన్ను చూచి అందంగా లేకపోయినా ఆత్మీయ నేత్రాలతో చూచి బలహీనురాలనైన నన్ను వివాహం చేసుకొనుటకు వచ్చారు. నేను ఊహించని అద్భుత జీవితాన్ని ప్రసాదించినందున దేవునికి నా భర్త గారైన కిషోర్ గారికి సదా ఋణపడి ఉంటాను. ఒక ఆంటీ గారి ద్వారా ఈ వివాహము జరిగింది. వివాహం కొరకు ప్రార్థనలో 6 నెలలు కనిపెట్టాలని విశ్వాసులు పెద్దలు హెచ్చరించారు. వివాహం ఘనంగా జరిగింది. ఇక పిల్లలు పొందుట అసాధ్యమన్నారు. అన్ని తెలిసిన నా భర్త నన్ను చేపట్టారు. దేవుని చిత్తంలో సమస్తం సమకూడునని దృఢంగా నమ్మాను. నా కడుపులో గడ్డను తీసివేసిన దేవుడు బిడ్డను ఇయ్యలేడా? ద్వితి 28లో గర్భఫలమును దీవిస్తాను అన్నారు. నా గర్భము దేవుడు తెరిచాడు ఏ ఆసుపత్రివారు కూడ వైద్యం చేయుటకు సమ్మతించలేదు. ఎందుకనగా వారికి నా వల్ల చెడ్డ పేరు వస్తుందని

తలంచారు. నా ప్రార్థనలో సూచనలు పెట్టి ప్రార్థించి జవాబు పొందుతాను నా గర్భము తీసివేసుకోమని కొందరు సలహా ఇచ్చారు. రవి విన్సెంట్ అన్న నరహత్య చేయవద్దు అని హెచ్చరించాడు. నా పరీక్షలలో గతం కంటే ఎక్కువ నార్మలుగా రిపోర్టులు వచ్చాయి. దేవుడే నా గర్భమును కనిపెట్టి చూచాడు. అవయవ లోపంతో బిడ్డ పుట్టవచ్చునని బెదిరించగా ప్రతి అవయవం సరిగా ఉండాలని ప్రార్థన చేశాను. సరిగ్గా ప్రసవ దినాలు జరుగకముందే ప్రసవ సమయం వచ్చింది. సిజేరియన్ చేస్తామన్నారు కానీ ప్రార్థన చేయగా నార్మల్ డెలీవరీ అయ్యింది. బిడ్డ తక్కువ బరువుతో పుట్టి కామెర్ల వలన రోగిగా ఉండగా ఇంక్యుబేటర్‌లో ఉంచారు. కన్నీరు కార్చి బిడ్డను రక్షించమని ప్రార్థించాను. దేవుడు సమస్తము సరిగా చేయు సమర్థుడు గనుక బ్రతికించారు. అది 2017వ సం॥ పాప ఆరోగ్యంగా జీవిస్తుంది. నా జీవితం ప్రభువునకే సొంతం. నా సాక్ష్యం ద్వారా దేవునికి కృతజ్ఞత చెల్లిస్తూ అనేక చోట్ల మహిమ పరచు అవకాశం ఇస్తున్నారు. చివరి స్టేజీలో రక్త క్యాన్సరును బాగు చేసి వివాహం జరిపించి, బిడ్డను ప్రసాదించిన దేవునికే స్తుతి మహిమ కలుగును గాక. చివరిగా నా సేవ కొరకు ప్రార్థించండి. దేవుడు మీకు తోడుగా ఉండును గాక ఆమెన్.

# 14. తల్లిదండ్రులు క్రీస్తును నమ్మి సేవకై అర్పించగా పాపిగా జీవించే నన్ను క్రీస్తు రక్షించారు.

బాబురావు గారు

**అతడు నాకు మొఱ్ఱపెట్టగా నేనతనికికుత్తరమిచ్చెదను. అతనిని విడిపించి గొప్ప చేసెదను కీర్తన 91:15**



పరిచయం : నేను హిందువుగానే పుట్టి పెరిగాను వ్యాధి వల్ల క్రీస్తును చేరి రక్షింపబడిన తల్లిదండ్రులు నన్ను సేవకై సమర్పించారు. నా జీవితంలో ఎన్నో మేళ్ళు పొందాను. ఇటీవల మారుమనస్సు పొందాను. నా రక్షణ సాక్ష్యమును మీతో పంచుకొను భాగ్యమిచ్చిన దేవునికే మహిమ కలుగును గాక. మేము హిందూ సంప్రదాయాలను గౌరవించి ఆచరించేవారము. మా తల్లి సత్యవతి గారు, తండ్రి శ్రీమాన్ గారు మేము ముగ్గురము తోబుట్టువులము అన్నయ్య శివరామ ప్రసాద్, తమ్ముడు అంబేద్కర్ క్రమంగా తిరుపతి దర్శించి పూజలు చేసేవారము. నాన్న గారు పశువుల డాక్టరుగా పని చేసేవారు. నాకు బాల్యములో 7 సం॥ల వయసులో భయంకరమైన వ్యాధి కలిగింది. చాలా డబ్బులు ఖర్చు అయ్యాయి. వ్యాధి తగ్గడానికి నా మెడపై కాల్చి వాతలు కూడ పెట్టారు. వైద్యం కొరకు చాలా స్థలాలు తిరిగాము. నాకు మరణము తప్పదని తలంచారు. నేను ఒక రోజు కాలకృత్యాలు తీర్చుకునే సమయంలో సొమ్మసిల్లి పడిపోగా మా తల్లి చాలా భయపడింది. ఆ దారిలో సైకిలు మీద వెళ్తున్న క్రైస్తవ మతాధికారి పాస్టరుగారు మా తల్లి ఏడ్చుట చూచి ఆగారు. నా పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉన్నదని గమనించారు. అమ్మతో నూనె తెప్పించారు యేసు నామములో నూనె రాసి ప్రార్థన చేశారు. బాబు బ్రతుకుతాడమ్మా, ప్రార్థన చేయాలి అన్నారు. వెంటనే దాహం వేసి నీళ్ళు తాగాను. నాకు కలిగిన నెమ్మదిని బట్టి పాస్టరు గారి బోధలు నమ్మింది. క్రీస్తును రక్షకునిగా అంగీకరించింది. నాన్న కూడ అమ్మతో ఏకీభవించి ప్రార్థించి చావు గోతి నుండి రక్షించిన యేసు సేవ చేయాలని నన్ను ప్రతిష్టించారు. అప్పట్లో 7వ తరగతి చదివిన

నేను క్రైస్తవ సంస్థలో చదివిస్తే దేవుని గూర్చిన అవగాహన కలుగుతుందని నాన్న తలంచగా నేను వ్యతిరేకించాను. నేనంటే మీకు ఇష్టం లేదు నన్ను వదిలించుకోవాలను కుంటున్నారా? అని మరలా సాధారణ స్కూలులో చదువుకున్నాను.

## 2. యవ్వనములో భయంకరమైన అలవాట్లకు లోనగుట :

సరిగ్గా నేను ఇంటరు చదివే రోజుల్లో చెడు స్నేహితులు పరిచయ మయ్యారు. సిగిరెట్లు, త్రాగుడుకు బానిసనయ్యాను. స్త్రీ సాంగత్యము ఆనందం అనుకున్నాను. కత్తులు మారణాయుధాలతో తిరిగేవారంతా నాకు స్నేహితులయ్యారు. గతం మరిచాను మానసికంగా శారీరకంగా చెడిపోయిన స్థితిలో నాకు వివాహమయింది. బిడ్డలు కూడ కల్గారు. భార్య కుటుంబము బిడ్డలను వదలిపెట్టి ఒక స్త్రీతో సంబంధం పెట్టుకొని 10 సంవత్సరాలు గడిపాను. ఆ స్త్రీ సరైనది కానందున నన్ను జైలు పాలు చేసింది. దీన స్థితిలో జైలుకు వెళ్ళాను. తప్పిపోయిన కుమారుడు ఆస్తిని పోగొట్టుకొని పందుల పొట్టు తినిన తరువాత బుద్ధి వచ్చినపుడు తండ్రిని కలుసుకొని పనివాడిగా మారాలనుకున్నాడు. నాకు కూడ బుద్ధి వచ్చి దు:ఖ పడ్డాను. గతంలో నాన్న దేవుని సేవ కొరకు ప్రతిష్టించుట తల్లిదండ్రుల భక్తి, నా భార్య బిడ్డలను ఒంటరిగా వదిలివేసిన మూర్ఖ జీవితంకై పశ్చాత్తాపము కలిగింది. జైలులో భోజనం పెట్టుచుండగా లైనులో నిలబడినపుడు కన్నీటితో ప్రార్థించి క్షమించమని, కనికరించమని ప్రార్థించి క్రీస్తును తలచుకున్నాను. బాల్యంలో నేర్చుకున్న కీర్తనలు 23వ అధ్యాయం గుర్తుకు వచ్చింది ధ్యానించాను. దేవుడు నా ప్రార్థనలు ఆలకించి 45 రోజులు శిక్షను తగ్గించి 26 రోజులలో విడుదల చేశారు. వెంటనే ఇల్లు చేరాను దయగల నా భార్య నన్ను క్షమించి స్వీకరించింది. తిరిగి పాత అలవాట్లకు లోను అయ్యాను. డబ్బు లేదు వ్యాపారాలు ఆరంభించి నష్టపోయాను. నా భార్య పని చేసి నన్ను పోషించేది. నా వ్యసనాలకు ఫలితంగా పక్షవాతం వచ్చింది. నా భార్య అప్పుచేసి వైద్యం చేయించింది. చాలా ఇబ్బందుల పాలయ్యాము. నా భార్య ఒంటిపై ఉన్న బంగారము అమ్మి ఇల్లు గడిపింది. రెండవ పర్యాయం పశ్చాత్తాపంతో ప్రార్థించగా కరుణ గల నా ప్రభువు నాకు తెల్లని వస్త్రములతో దర్శనమిచ్చారు. నా తలను ముట్టారు. దేవుడు నా పట్ల

కృప చూపి స్వస్థతనిచ్చారు. నా ద్వారా సేవ జరిగించబడాలని దేవుడు రక్షించుకున్నారు. ఆయన సేవలో ఉండాలని సన్నిహితులు కూడ ప్రోత్సహించారు. అపుడు నా చేతిలో 100 రూపాయలు మాత్రమే ఉన్నాయి దేవుని సేవ చేయాలన్న సంకల్పం చాలా అధికంగా ఉండేది. ప్రతి ఒక్కరు కావాల్సిన వనరులను అందచేశారు. ఇసుక, సిమెంటు, ఇటుకలు, కిటికీలు వస్తువుల సముదాయంతో చిన్న మందిరం కట్టుకున్నాను. నావలె దారి తప్పిన వారిని స్వీయ సాక్ష్యము ద్వారా దైవ వాక్యం బోధిస్తూ సంఘంలో పరిచర్య చేసి కోగల్గుట ప్రభువిచ్చిన దయ. నమ్మదగిన రక్షకుని సేవలో తరిస్తూ ఆయన ఆజ్ఞాపించినట్లు ఆత్మల జాలరిగా జీవించు భాగ్యము నా రక్షకుడే నాకందించారు. ప్రియ చదువరీ క్రీస్తు దయగలవాడు. ప్రతి వ్యక్తి ఆ ప్రభువును సేవించాలని నా దీన ప్రార్ధన ఆమెన్.

# 15. దేవుని మహా కృప నన్ను బాల్యంలో మరణము నుండి తప్పించి గొప్పగా దీవించి 16వ యేట పాస్టరుగా సాక్షిగా నిలిపారు.

**కిరణ్ బాబు, వినుకొండ, మాచర్ల**

**నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము కీర్తన 103:1**



**పరిచయం :** ప్రభువు దివ్య నామమునకు మహిమ ఘనత కల్గును గాక. నా పేరు కిరణ్ బాబు నా సాక్ష్యమును అనేకులతో పంచుకొను ధన్యతనిచ్చిన క్రీస్తును దర్శిస్తున్నాను.

నేనేల్లపుడు యెహోవాను సన్నుతిస్తాను ఆయన కీర్తి నా నోట ఉండును దావీదు మాటలు సదా ధ్యానిస్తూ స్తుతించుట నాకిష్టము. ఎందుకనగా ఎన్నికలేని నాజీవితమును ఘనమైన పాత్రగా మార్చి అనేకులకు ఆత్మీయ సందేశాల నందిస్తూ, పాడుతూ, సాక్ష్యమిస్తూ బాల్యంలో 8వ యేట నుండి నన్ను వాడుకుంటున్న నా ప్రభువును సదా స్తుతించుట నా కర్తవ్యము. నా యీ సాక్ష్యాన్ని పెద్ద కూడికలో చెప్పు అవకాశమిచ్చిన వారికి కృతజ్ఞతలు తెలుపుచూ గత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న నా కొరకు సంఘం ప్రార్థిన చేయగా స్వస్థత పొంది మీ ముందు ఉన్నానని చెబుతూ దేవునికే స్తుతులర్పిస్తున్నాను.

**నా బాల్య జీవితం క్రీస్తుతో పరిచయం :** నా పేరు కిరణ్ కుమార్ మాది మాచర్ల నాగార్జున సాగర్‌కు సమీపంగా ఉంటుంది. మేము చాకలి వృత్తి చేయువారము. నా తల్లిదండ్రులు సామాన్యులు. మా తల్లికి చిన్న వయసులోనే వివాహం అయింది ఆరోగ్యం లేక రక్తం లేక 7 నెలలకే నా పుట్టుక సంభవించింది. డాక్టర్లు ఆపరేషన్ చేసి తీశారు. ఆపరేషన్ సమయంలో తల్లి కాని బిడ్డ కాని మరణించవచ్చు అన్నారు, ఎవరైనా ప్రార్థన చేస్తే దేవుడు దయ చూపగలరని నర్సులు క్రైస్తవులు గనుక సలహా ఇచ్చారు. నేను కూడ అదే

స్థితిలో ఉండగా నాకు కూడ గుండెలో వేలు పట్టేంత రంధ్రముందని డాక్టర్లు 20 రోజుల తరువాత చెప్పారు. నీలి రంగు లేదా నలుపు రంగులో ఉండి బాగా యేడ్చేవాడినట. తరువాత పరీక్షలలో గుండెకు రంధ్రమున్నది ఆపరేషన్ చేయాలన్నారు. లక్షలు ఖర్చు పెడితే కానీ బ్రతికే చాన్సు లేదు. ఇంటికి వచ్చి డబ్బు సమకూరిస్తే 15 వేలు ఉన్నాయి. మా నాన్నకు త్రాగుడు వ్యసనముండుట వలన ఎవరు నమ్మక అప్పు ఇచ్చే స్థితిలో లేరు. వైద్యం లేనందున బాధపడి నిద్రలేక విలవిలలాడిపోయేవాడినని చెప్పింది. పెద్దమ్మను నా దగ్గర ఉంచి నన్ను చూచుకోమన్నది. నా పెద్దమ్మకు పిల్లలు లేకపోవుట వల్ల నన్ను ప్రేమతో ఆదరించి సంరక్షించి స్వంత బిడ్డగా స్వీకరించింది. ఆమె చాలా ప్రార్థనా పరురాలు. దేవుడే తనకు బిడ్డనిచ్చాడని తలంచి చాలా ప్రార్థనా పూర్వకంగా నన్ను పెంచుకున్నది. తల్లిదండ్రులు విడిచినా నన్ను చేరదీసిన పెద్దమ్మకు దేవునికి కృతజ్ఞతలు తెలుపుచున్నాను. పేద జీవితంలో 70 వేలు దాచి 30 వేలు అప్పుచేసి నా గుండె రంధ్రం ఆపరేషన్ కొరకు సిద్ధమయింది. డబ్బులు ఖర్చు అయ్యాయి గాని నా రోగం మంచిగా అవ్వలేదు. పుట్టపర్తిలో మంచి ఆసుపత్రి ఉందని వెళ్ళగా బాబు బలహీనంగా ఉన్నాడు 7 సంవత్సరాలు నిండిన తరువాత రమ్మన్నారు. పెద్ద ఆసుపత్రిలో లభించని వైద్యం మా దగ్గర ఉంటుందా? బాబు స్థితి సరిగా లేదు త్వరలో మరణిస్తాడని పంపివేశారు. ఆ సమయంలో నన్ను హత్తుకొని మా పెద్దమ్మ రోడు ప్రక్కన నిలబడి హాగరు ప్రార్థన చేసినట్లు ఎలుగెత్తి ప్రార్థించింది. ప్రభువా మట్టి నిన్ను స్తుతించదు సర్వశక్తి గల దేవుడవు ఈ బిడ్డను బ్రతికిస్తే నీ సేవ చేస్తాడు గనుక కనికరించు రక్షించు బ్రతికించు దేవా అని కన్నీటితో ప్రార్థన చేసింది.

యెహోవాకు అసాధ్యమైనది కలదా? ఆ క్షణం హిజ్కియా కన్నీటి ప్రార్థన ఆలకించి 15 సం॥లు ఆయుష్షు ఇచ్చిన దేవుడు నేటికి ఏ పరీక్ష గాని ఎదుర్కొనక సంపూర్ణ ఆరోగ్యంతో స్వస్థపరచుట గొప్ప అద్భుతము. పెద్దమ్మ నా గతాన్ని చెప్పి సేవకు ప్రోత్సహించేది. ఎపుడైనా ఆసుపత్రి వైపు ప్రయాణం చేస్తే మీ పెద్దమ్మ తెచ్చిన రోగివి ఎలా బ్రతికావు అని అడిగేవారు. మా తల్లిదండ్రులు తమ్ముడు కలిసి ఉంటారు. నేను నా పెద్దమ్మ దగ్గర జీవిస్తున్నాను. పెద్దమ్మ సేవ చేయాలని చెప్తుంది కాని నాకు ఆసక్తి లేదు. చదువు పూర్తి కాగానే సేవ చేయవచ్చునని నిర్లక్ష్య భావంతో ఉండేవాడిని.

**దేవుని సేవా పరిచయము :** బాల్యం నుండి దేవుడు నాకు శ్రావ్యంగా పాటలు పాడు తలాంతును ఇచ్చాడు. ఆత్మీయంగా ఉండే పాటలు యేసన్నగారివి వినేవాడిని. సంఘాలలో వెళ్ళి పాడుట వల్ల మంచి గాయకుడినని పేరు పొందాను. దేవుని పాటలు శ్రావ్యంగా పాడుట దేవుని ఆరాధించుటలో బాల్యం నుండి ఆనందించేవాడిని.

**దేవుని పరిచర్య 8వ తరగతిలో ఆరంభము :**

నేను 8వ తరతగతి చదివే రోజులలో సెలవులలో మా బంధువుల ఇంటికి వేరే గ్రామము వెళ్ళాను. పెద్దమ్మ నాతోనే ఉంది. క్రమంగా రాత్రి కాలంలో ప్రార్ధన చేసుకునేవారము. ప్రక్కింటి ఆమె నన్ను చూచి నా ప్రార్ధన ఆలకించి తనకు చాలా సమస్యలు ఉన్నాయని ఆమె కొరకు ప్రార్ధించమని కోరింది. తరువాత రోజు ఆమె స్వయంగా వచ్చి బాబు నీ ప్రార్ధన వల్ల మా ఇంట్లో సమస్యలు కుదుట పడ్డాయి అని చెప్పింది. మా కుమార్తె ఇంటికి వెళ్దాం ఆ ఊరిలో ప్రార్ధన కావాలి నాతో రా వెళ్దాం అని తీసుకెళ్ళింది. అక్కడ కొందరు పెద్దలు కూడ ఉన్నారు. నీవు ప్రార్ధన చేస్తావా అని అడిగారు ప్రార్ధన చేశాను. నా ఉద్దేశ్యంలో వాక్యము ఎవరు బోధించినా ప్రవచించినా అది మనుష్యుల ఇష్టంతో కాదు. దేవుని ఆత్మ కార్యముగా భావించాలి. దేవుడే వారితో పలికిస్తున్నాడని నమ్మాలి. గతంలో ప్రవక్తలు యాజకుని ద్వారా ప్రజలకు బోధించారు. నేడు సేవకులు సహాకరిస్తున్నారు. నాతో రెండు పాటలు పాడించారు. రెండు అధ్యాయాలు వాక్యం చదివించి ప్రార్ధించమన్నారు గనుక వినయంతో ప్రభువు పని చేశాను. నన్ను ప్రార్ధన అడిగిన స్త్రీ నా ప్రార్ధనను నమ్మింది. ఆమె మూడవ సారి ప్రార్ధన చేయించుటకు ఏరు దాటి పొలములోనికి తీసుకొని వెళ్ళింది. సీసాతో నీళ్ళు తెప్పించి ప్రార్ధన చేసి పొలమంతా చల్లించాను ప్రార్ధనా ఫలితంగా ఆ పొలము మంచి ఫలితాన్నిచ్చింది. గమనించిన ఊరి వారంతా ఎండిన పొలాల కొరకు ప్రార్ధన కోరారు. చిన్న వయసులో నా సేవ ప్రార్ధన ద్వారా ఆరంభమయింది. నా ప్రార్ధన ద్వారా ఆ పొలాలకు ఫలము ఇవ్వాలని కోరాడు గనుక నన్ను ఆయన పనికి వాడుకొనుటకు 8వ యేట ఆరంభించిన సేవ దినదినము అభివృద్ధి కాసాగింది.

మా స్వంత గ్రామాలలో సువార్త బోధించుట : మొదటిగా ప్రసంగం చేయు

అవకాశం మా స్వంత గ్రామాలైన తమిడిపాడు, గమ్మనంపాడు వెళ్ళాను అక్కడ బాప్టిస్టు చర్చి మూయబడి ఉంది. ఆ ప్రాంతంలో ప్రజలకు శ్రావ్యంగా పాటలు పాడి, వాక్యం చదివి దేవుని ఆత్మ నడిపింపుతో ప్రసంగం చేయుటకు ఆరంభించగా ఆశ్చర్యంతో ఆనందంతో మాటలు దేవునివని నమ్మి ఆలకించారు తిరిగి ప్రజలు సమకూడగా ఆ మూత బడిన చర్చి తెరువబడగా ఆరాధనలు ఆరంభమయ్యాయి. ఆ సేవ ఆరంభంగా నేడు అనేక రాష్ట్రాలలో గణనీయమైన సేవ జరుగుట దేవుని మహా కృపగా భావించి దేవుని స్తుతిస్తున్నాను. నేను వాక్యం బోధించుట 10 సం॥ల వయసులో ఆరంభించాను 2014వ సం॥ మే 2వ తేదిన నీటి బాప్తిస్మము తీసుకున్నాను. 2016 సం॥ మే 25వ తేదిన దేవుని పరిచర్య కొరకు పాస్టరుగా అభిషేకాన్ని పొందాను. ఇటీవల 2018లో నేను సమర్థవంతంగా పరిచర్య చేయగలనని తలంచి నాకొక సంఘ నిర్వహణ బాధ్యత ఇచ్చారు. ఎన్నిక లేని నాకు చిన్న వయసులో క్రీస్తు పరిచర్యను ఇచ్చిన దేవుడు మిమ్ములను కూడ వాడుకుంటారని నమ్మి ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

# 16. చావుగోతి నుండి నా భర్తను లేవనెత్తి దయను కృపను కనుపర్చి నామకార్థ జీవితాన్ని మార్చి గొప్ప విశ్వాసిగా తీర్చిన క్రీస్తుకే మహిమ

శ్రీమతి సరళ మోజెస్ గారు

**యెహోవాకు అసాధ్యమైనది ఏదైనానున్నదా? ఆది 18:14**



**పరిచయం :** ప్రభువు దివ్య నామమునకు మహిమ ఘనత కల్గును గాక. సమాధికి చేరువైన నా భర్తను క్రీస్తు మాట చేత బ్రతికించారు. సజీవ సాక్షులముగా దేవుని సేవలో జీవిస్తూ నా కుటుంబమును క్రీస్తుకు సాక్షులుగా ఎంచి కన్నీటి లోయ గుండా నడిచాము. ఆయనే మా చేయి పట్టుకొని నడిపించారు. సహ విశ్వాసులు అచంచల విశ్వాసంతో చూపిన ప్రేమను బట్టి సజీవులమై స్తుతించి సాక్ష్యమివ్వ గల ధన్యత ఇచ్చిన క్రీస్తు కీర్తనీయుడు, బాల్యంలో మేము నామకార్థ క్రైస్తవ జీవితం జీవించాము. అవసరమైనపుడు పండుగలపుడు ప్రార్థిస్తూ లోకాచారాలలో లీనమయ్యాము.

మా ఇరుగు పొరుగువారు గాని, స్నేహితులు గాని చాలా మంది హిందువులు గాను ముస్లిం మతస్తులుగా ఉండేవారు. వారిని సంతోషపెట్టాలనే ఆశతో వారితో వారి దేవుళ్ళ దేవాలయాలలో పూజలలో పాల్గొంటూ, మసీదులలో వేడుక జరిగేటపుడు వారితోనే గడిపేవారము. తిరుపతి ప్రసాదాలు తినేవారము, గుండు కొట్టించుకునే స్థితికి దిగజారాము. నాగపట్నంలో గుండు కొట్టించు కొనుట అలవాటుగా ఉండేది. మాకు క్రీస్తుతో జీవితం అలవాటయిన తరువాత ఇట్టి ప్రవర్తన గలవారి జీవితాల్లో సాతాను సులభంగా ప్రవేశించ గలడని బోధకులు బోధించేవారు. చీకటి ఇంటిలో నివాసము చేసిననూ అశాంతి అసమాధానము ఉన్ననూ భక్తి జీవితము జీవించు రీతిని సరిగా శ్రద్ధగా బోధించువారు ఎవరు లేకపోయారు. దోమ తెర వాడితే దోమలు కుట్టవు కదా ఇంటికి దూతలు ఉంటే సాతాను ప్రవేశించలేదు.

అన్నయ్య అక్క నేను మా తల్లిదండ్రులకు ముగ్గురము బిడ్డలము అన్నయ్య

నేను టీచర్లుగా ఉద్యోగం చేసేవారము. నాకు వివాహం జరిగింది. ఒక రోజు నాకు తలనొప్పి తీవ్రమయింది. మైగ్రేన్ అన్నారు. ఎక్సరే తీస్తే రిపోర్టులో తేలింది. కష్టం కలిగినపుడు దేవుడు గుర్తుకు వస్తాడు. నామకార్థ క్రైస్తవులం ప్రార్థించాలని తెలిసినా నిర్లక్ష్యం చేసాను. నేను మొట్టుపెట్టాను. మనస్సాక్షిని సరిచేసుకోవాలని గ్రహించుకున్నాను. దేవునిని వెంబడించుటలో మెళకువలు గాని భక్తి జీవితం గురించి నాకెవరు బోధించలేదు. నాకు నేనుగా ప్రభువు పరిశుద్ధాత్మ సహాయంతో ప్రార్థన చేయుట ద్వారా అంతరాత్మ మనస్సాక్షి ద్వారా ఇతరులను నొప్పించుట, కోపపడుట, సణుగుట, నిరాశ ఇవన్నీ పాపాలేనని గ్రహించాను. బాధించిన వారిని క్షమించాలని క్షమాపణ కోరవల్సిన వారిని తగ్గింపుతో తప్పులు ఒప్పుకోసాగాను. గతంలో గర్వంతో అతిశయంతో నిర్లక్ష్యంగా జీవించేదాన్ని. తొందరపాటు ప్రవర్తన ఆలోచన లేక తప్పు నిర్ణయాలు చేయుట, మొదలగు బలహీనతల వల్ల భావోద్రేకాలు నియంత్రించుకోలేని అసహాయత కల్గేది ప్రార్థన ద్వారా సరిచేసుకోగలిగాను. నన్ను దేవుడు తన సంకల్పంతో తన విలువైన సువార్త పరిచర్యకు సిద్ధపరుస్తున్నాడని నాకు తెలియదు. కాని ఆయన కట్టడలు నేర్చుకొనుటకు శ్రమనొందుట మేలాయెనని నా భర్త భయంకరమైన యాక్సిడెంటుకు గురైన తరువాత అద్భుత స్వస్థత ద్వారా సేవకై సిద్ధపరిచారు. ఆయనకే సదా మహిమ చెల్లును గాక.

**2. నా భర్త ప్రమాదమెదుర్కొనుట :**

మార్కాపురం తిప్పాయిపాలెంలో నుండగా నా భర్తతో మా నాన్నగారు బైకులో ప్రయాణమై చిన్నాయనను దర్శించుటకు బెస్తవారిపేట వెళ్ళారు. అకస్మాత్తుగా టైరు జారింది. ఆ బైకు హ్యాండిల్ శరీరంపై బలంగా తాకింది. పెట్రోల్ ట్యాంకు నా భర్త కడుపుపై పడింది. ఎడమ కాలు మడికట్టు బాగా గాయాలు అయ్యాయి. నాన్నగారికి అంతగా దెబ్బలు తగలలేదు. ప్రమాదము జరిగిన స్థలము నుండి ఆసుపత్రి సమీపంగా ఉన్నందున ఆ రోజు జనవరి 26వ తారీఖున ఆసుపత్రి సిబ్బంది జెండావందనం చేసి వెళ్ళిపోయారు. ఒక నర్సు గాయాలకు పైపైన వైద్యం చేశారు. కడుపులో తీవ్రంగా నలిగిపోయిన గాయాల వల్ల అధికంగా కడుపు నొప్పి రాసాగింది. వాసవి ఆసుపత్రికి తీసుకొని వెళితే స్కానింగు చేయాలని కర్నూలులో పెద్ద ఆసుపత్రికి తరలించారు. పరీక్ష కొరకు రెండు లీటర్ల నీరు త్రాగించారు. పరీక్షలో ప్రేగులు చిట్లిపోయి రక్తము చీముగా మారిందన్నారు. లివరు, కిడ్నీ బాగున్నాయని చెప్పారు. కడుపునొప్పి

తగ్గనందున విశ్వ భారతి మల్టి స్పెషలిస్టు ఆసుపత్రిలో తెలిసిన వ్యక్తి విజయ్ కుమార్ గారు క్యాజువాలిటికి తెమ్మన్నారు. నీ భర్తకు ఆపరేషన్ చేసినా చేయకపోయినా బ్రతికే ఆశ లేదు. ఊపిరి సరిగ్గా లేదు. రక్తపోటు పడిపోతుంది. ఈ వార్త నా జీవితాన్ని అతలాకుతలం చేయగా ఒకసారి ఆలోచించాను. ప్రయాణం ఆరుంభించక ముందు ఎంతో ఆరోగ్యంతో ఉన్న నా భర్తకు ఇంత తీవ్ర పరిణామం ఎట్లు జరిగింది. అకస్మిక గుండెనొప్పి పక్షవాతం క్యాన్సర్ అని కొన్ని కుటుంబాలు అనుకోని రీతిగా సంభవించిన సంఘటనలు జీవితాన్ని తారుమారు చేస్తాయని అనుభవం ద్వారానే గ్రహించ గలము. ఎందుకిలా సంభవిస్తుందని ఆలోచిస్తే మానవ జ్ఞానానికి అందదు. సృష్టించిన సృష్టికర్తకే ప్రతి క్షణం సంభవించే అనుభవాలన్ని తెలుస్తాయి. దేవుని కనుదృష్టి సంచారము చేస్తుందని బైబిలు చెబుతుంది. తీవ్ర కలవరంతో దు:ఖ భారంతో కృంగిపోయాను. ఇది కలా నిజమా? అబద్ధమా? తెలియలేదు.

## నా భర్త ఆపరేషన్ చేయించుకొనుట

డాక్టర్లు వైద్యం చేయుటకు నిరాకరించినను దేవునిపై భారం వేసి ప్రార్థించాను. ఏది జరిగినా మా బాధ్యతగా సంతకం చేయించుకొనగా ఆపరేషన్‌కు సమ్మతించాము. 2008 ఫిబ్రవరిలో ఆపరేషన్ చేశారు. బ్రతికి బయటకు రాగలరో లేదో అని ప్రార్థిస్తూ బయట కూర్చున్నాను. నాకిద్దరు చిన్న పిల్లలున్నారు. ఆ సమయంలో నా దగ్గర లేరు. చాలా ఒత్తిడికి గురయ్యాను. నా భర్త నేను గతంలో ప్రభువు చిత్తంలో సంఘ పరిచర్య ఆరంభించి ఆయనను నమ్మకంగా సేవించుట ఆరంభించాము. సైతాను మమ్ములను నిరుత్సాహ పరచుటకై ఈ శ్రమ రానిచ్చాడని తలంచి మరింత తీవ్రంగా ప్రార్థించి ఉపవాసంతో కనిపెట్టసాగాను. ప్రభువు వాక్కు ద్వారా వాగ్దానమిచ్చారు.

సంఘంలో నా భర్త లేదా నేను వాక్యం బోధించుట పరిపాటి. నా వాగ్ధానము గొప్పది గనుక ధైర్యం కలిగింది.

పర్వతములు తొలగిననూ, మెట్టలు తత్తరిల్లినన నా కృప నిన్ను విడిచిపోదని యెహోవా సెలవిచ్చుచున్నాడు. యెషయా 54:10. ప్రయాసపడి గాలివాన చేత కొట్టబడి ఆదరణలేక యున్నదాన నేను నలాంజనముతో నీ కట్టడములను కట్టుదును. వాగ్ధానములనిచ్చి నెరవేర్చువాడవు నీవే యేసయ్యా. అద్భుతమైన దేవా నా భర్తకు స్వస్థత ఇవ్వండి నిన్ను కీర్తించి కొనియాడగలనని గొప్ప

శాంతి నెమ్మదితో కనిపెట్టాను. నా భర్త ఆపరేషన్ అయిన మూడు రోజులకు కోలుకునే స్థితికి రాలేదు గాని కోమాలోకి వెళ్లిపోయారు. అప్పటికే రెండు లక్షలు ఖర్చు అయింది.

కోమా నుండి నా భర్త మామూలు స్థితికి రానందున చనిపోయాడని నిర్ధారణ చేసి పోస్టుమార్టం చేయుటకు నిర్ణయించారు. బయటి నుండి మందులు లోపలికి వెళ్ళాయి గాని లోపలి నుండి వ్యర్థపదార్థాలు బయటకు రాలేదు. ఫిబ్రవరి 6వ తేది మరణించాడు అన్నారు. డాక్టర్లు చికిత్స ఆపారు మా నాన్న భర్త దగ్గర ఉన్నాడు. అమ్మా నీ భర్త చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారు. పోస్టుమార్టం చేసిన తరువాత శవాన్ని పాతిపెట్టుకోవచ్చు అన్నారు. అప్పటికే బంధువులు జనాలు వచ్చేశారు. నేను చర్చి దగ్గర ఈ వాక్కు విని అవాక్కయ్యాను. నాకున్నది ఒకే ఆయుధం, నా రక్షకుని ప్రార్థించి సంప్రదించి ఆయన చిత్తం తెలుసుకునే వరకు నా భర్తను ఆసుపత్రిలో బెడ్‌పై ఉంచాలని డాక్టర్లను కోరాను.

నా మందిరములో ప్రవేశించు సమయంలో దేవుని స్వరం వినిపించింది. శ్రమ దినమున నీవు కృంగిన యెడల చేతకాని వాడవగుదువు. నేను నా భర్త కర్నూలులో ఉద్యోగం చేయు రోజుల్లో మా ప్రాంతంలో సేవ చేయాలని స్పష్టంగా చెప్పారు. నమ్మకంగా సేవ చేసుకుంటున్నాము. ఇంతలో శ్రమ సంభవించింది. నేను దు:ఖ భారంతో ప్రభువును ప్రార్థించాను. కర్నూలు నుండి మా ప్రాంతం సేవ కొరకు పిలిచావు నా భర్తకు భయంకరమైన శ్రమ నిచ్చావు పరీక్షిస్తున్నావు నీ చిత్తం గ్రహించే కృపను ఇవ్వండి. నా భర్త సహకారం లేనిచో నేను ఒంటరిగా సేవ కొనసాగించుట సాధ్యమా? అసాధ్యములు సుసాధ్యము చేయు దేవుడవు కద! నా భర్త ఏ స్థితిలో ఉన్ననూ రక్షించు సమర్థుడవని నమ్ముతున్నాను. కనికరించి నా భర్తను బ్రతికించండి అని ప్రార్థించాను. ఆయనను ఆశ్రయించువారికి ప్రభువు సమీపముగా ఉన్నాడు అను వాక్యము జ్ఞాపకం చేశారు. ఎదురు బోర్డుపై వ్రాత కనిపించింది. అది దేవుడు నాకోసమే వ్రాసి చూపించాడు. ఈ వ్యాధి మరణమునకై వచ్చినది కాదు దేవుని మహిమ పరచుటకు వచ్చినది. వెంటనే ధైర్యముగా దేవుని చిత్తము గ్రహించి నా భర్త బ్రతుకునని నమ్మాను. క్రిటికల్ కేర్ యూనిట్‌లో నా భర్తను ఉంచవల్సినదిగా మా నాన్నకు చెప్పాను. అనుక్షణము ప్రార్థిస్తున్నాను మరియ మార్తలకు తమ్ముడిని బ్రతికించి లాజరును అందించావు. నాయీను విధవరాలి కుమారుని బ్రతికించావు. కుమారుడు బ్రతకనిచో అలాంటి బిడ్డలతో కుమారుని ప్రేమ

పొందవచ్చు గాని నా భర్త లేకపోతే ఎవరిలోను నా భర్తను చూచుకోలేను కద దేవా అని ప్రార్థించాను. నా బిడ్డలు అనాథ బిడ్డలవుతారు నేను ఒంటరిదాన్ని అయిపోతాను నీవు నాకిచ్చిన సేవ ఆగిపోతుంది ప్రభువా అని ప్రార్థించు కున్నాను. మనమెదుర్కొను సమస్య ఎంత కఠినమైనదైననూ జవాబు నందించుటకు దేవుడు తన బిడ్డలను ఆదరించుటకు కనిపెట్టుకొని ఉంటారని నమ్మాను.

నా శ్రమలో మద్రాసులో సేవ చేసిన క్రీస్తు విజయము పత్రిక ముద్రించిన దైవజనుడు దానియేలు అయ్యగారి వంటి దైవజనులు నేడు ఉన్నచో ఎంత బాగుండేది అని తలంచి నిద్రపోయాను. నా భర్త ఇంకా ఆసుపత్రిలోనే ఉ న్నారు. ఆ రాత్రి దర్శనంలో దైవజనులు నిలిచి అమ్మా, నీవు జయిస్తావు 2008వ సంవత్సరము క్రీస్తు విజయం మాస పత్రిక జనవరి నెలది చదువు వెంటనే లేచి కాపీలు తెరచి చూచాను. స్పష్టంగా నా భర్త ఎదుర్కొన్న సాతాను దాడి విషయం అర్థమయింది.

చీకటి శక్తుల ప్రభావం కొందరి వ్యక్తులను జంతువులను వశం చేసుకుంటాయి. ముఖ్యంగా సేవ చేసే సేవకులపై అధికముగా దాడి చేయగలవు. రక్తములో రక్త కణాలలో దోషం వల్ల ప్రమాదము రావచ్చు ఈ సత్యం తలిసిన దానియేలుగారు జయం చూస్తావు అని అభయమిచ్చారు. ప్రభువా నా యుద్ధం నీదే నాకు జయం దయచేయండి అని ప్రార్థించాను. నేను మందిరము నుండి నా భర్త దగ్గరకు వచ్చి చూచాను. శరీరంలో గోళ్ళ రంగు నలుపుగా మారింది. శరీరము తల కూడ ఉబ్బిపోయింది. కళ్ళు మూసారు. ఇంతలో భయంకరమైన విమర్శలు విన్నాను. భర్త చావు స్థితిలో నేను మందిరములో ఉండి ప్రార్థించుటను బట్టి విమర్శించారు. డాక్టర్లు ఆసుపత్రిలో ఎందుకు ఉంచుతున్నారని ప్రశ్నించారు. వచ్చిన బంధవులంతా ఒకే మాట మీద ఉన్నారు ఎంత సేపు కనిపెట్టగలము. సమాధి కార్యక్రమము చూసి వెళ్తాము తొందరగా కానివ్వండి అంటున్నారు. సమాధి పెట్టె స్థలం కూడ సిద్ధం చేశారు. నా భర్త ఆయుష్షు అంతేనని పిరికితనం నాలో పోయాలని చూచారు. 10 సం॥ల కొడుకు అమ్మా నాన్న చనిపోయారా స్కూలులో చెప్పారు అని అడుగుతున్నాడు. 5 సం॥ల పాప నాన్న ఎప్పుడు వస్తారు అని అడుగుతుంది. నేను దు:ఖించుట తప్ప ఏమి చేయలేను. ఎలా ఏడుస్తున్నారో నాకే తెలియదు. ఏదో బ్రతుకుతాడని నిరీక్షణ నేను వదులుకోలేదు. నా భర్త

సజీవుడైన తరువాత నా ఇల్లు చేరగలననే మొండి ధైర్యంతోనే ఉన్నాను.

నా భర్తను ఆసుపత్రిలో రెండవ బెడ్‌పై సూదులు గ్రుచ్చి ఉంచారు. నా భర్త రక్తమంతా చీముగా మారింది. అవయవాలన్ని పాడయ్యాయి. క్రియాటెనిన్ 4.7 ఉంది. అది చాలా ఎక్కువ. రక్తంలో చీము కణాలు ఎక్కువగా ఉన్నాయి. గతంలో దర్శనములో 2000 సంవత్సరంలో రోగ క్రిములను స్వస్థపర్చువాడు యేసే అని దానియేలుగారు చెప్పారు. దీనిని బ్లడ్ యూరియా అంటారు. సరైన డాక్టర్ల ట్రీట్‌మెంట్ చేస్తే నా భర్త బాగుపడగలరనే ఆశ ఉంది. కన్నీటితో ప్రార్థిస్తూనే ఉన్నాను. డాక్టరు జిక్కి నా భర్తకు డయాలసిస్ ఆరంభించింది. తొడ నరం దగ్గర రంధ్రం పెట్టి ట్రీట్‌మెంట్ ఆరంభించారు. ఫిబ్రవరి 1న ప్రార్థిస్తుండగా ఆకాశం నుండి ప్రకాశవంతమైన వెలుగు వచ్చి నా భర్త కడుపును తాకుటను స్పష్టంగా చూచాను. క్రీస్తు కనబడి నా భర్త తలను ఆప్యాయంగా తాకుటను చూడగలిగాను. ప్రభువును స్తుతిస్తూనే ఉన్నాను. మీ భర్త బ్రతికిననూ గతం మర్చిపోవచ్చు గనుక జాగ్రత్తగా చూడాలన్నారు. వారి జ్ఞానంతో ఏదైనా చెప్పవచ్చు గాని ప్రభుని స్పర్శ నా భర్తను తాకింది. ప్రభువు కుష్టు రోగిని ముట్టి నాకిష్టమే శుద్ధుడవు కమ్ము అనలేదా. కీర్తనలలో నీవు నా కుమారుడవు నేను నిన్ను కనియున్నాను. వాక్యం ద్వారా మరోసారి ధైర్యం కలిగింది. ఆ తరువాత స్వస్థపడుట చూచాము. ఆయన బరువు కేవలం 35 కేజిలు ఉండి వికారముగా ఎముకల గూడుగా మారారు. మా పాప నాన్నను గుర్తు పట్టలేదు. భయపడేది. దీన స్థితి నుండి కోలుకున్నారు. గతంలో జీవజల ప్రవాహం అనే పుస్తకం నాకు సహాయ పడింది. ఒక నెల రోజులకు వాకరుతో నడిచారు. శవముగా లేదుగాని నా భర్త అద్భుత స్వస్థత ద్వారా సజీవుడైన క్రీస్తు సజీవంగా మాకు అందించి ఆనందింపచేశారు. సమాధి పెట్టె సిద్ధపరచగా ప్రభువు తాకిన అద్భుతం ద్వారా బ్రతుకుట అనేకులను ఆశర్యపరచింది. మా విశ్వాసం అధికమయింది. కేవలం వాగ్ధానాల నమ్మిక, కన్నీటి ప్రార్థన అచంచల విశ్వాసం గొప్ప దర్శనాల ద్వారా శరీరంలో అవయవాలు కుళ్ళిపోయి కృశించగా ఎదుర్కొన్న విశ్వాస పరీక్షలో అఖండ విజయాన్ని సాధించు ధన్యతనిచ్చారు. సాతాను శక్తులపై జయమునిచ్చారు. వాక్యం ద్వారా సూటీగా మాట్లాడే దేవుడే మనం నమ్ముకున్న దేవుడు ఆయనే మన రక్షకుడు సర్వ శక్తిమంతుడు అద్భుతాలు చేయు ప్రభువు.

దానియేలు గారి జీవ జల ప్రవాహం ఆత్మీయంగా బలపర్చింది. పుస్తక

రూపకంగా ఆత్మీయంగా ఆశీర్వాదాలు పొంది క్రీస్తు అద్భుతం గురించి విశ్వాసముంచి ఆత్మీయ బలాన్ని పొందామని సాక్ష్యమిచ్చారు. వారిలో ఒకరు డాక్టరు గారి భార్య హెడ్ మిస్ట్రెస్‌గా ఉండి నా పుస్తకం చదివారట అదే స్థితిలో అదే ఆసుపత్రిలో ఉన్నారట ఆమె నావలె నమ్మి ప్రార్థించారట అద్భుత స్వస్థత లభించింది అన్నారు. దేవుని అనుమతి లేనిదే ఏది జరుగదు. కొరింథీ పత్రికలో పరీక్ష నిరీక్షణ, ఓర్పు గురించి తెలిపారు. నా పాపం వల్ల ఈ శ్రమ విశ్వాస పరీక్ష అని ప్రార్థించాను. శ్రమలో మన వైఖరి, ఓర్పు, తలంపులు, మాట తీరు, పరీక్షిస్తారు. సణుగుడు కూడ పాపమే.

రాజా, నా యోచన నీ దృష్టికి అంగీకారమగును గాక! ఒకవేళ నీవు నీ పాపములు మాని నీతి న్యాయముల ననుసరించి, నీవు బాధపెట్టిన వారియందు కరుణ చూపినయెడల నీకున్న క్షేమము నీకికమీదట నుండునని దానియేలు ప్రత్యుత్తర మిచ్చెను. దాని 4:27

వాక్య వెలుగులో జీవితాలను నడుపుకోవాలి. క్రీస్తును ఆశ్రయించి సదా ప్రార్థించండి ఆమెన్.

# 17. బాల్యంలో తల్లి ద్వారా క్రీస్తు ప్రేమను కనుగొనగా ఆ ప్రేమ నన్ను ఉన్నత స్థలములలో నిలిపి సాక్షిగా మార్చింది.

**ఉమ, అమెరికా**

**సదాకాలము యెహోవాయందు నా గురి నిలుపుచున్నాను.ఆయన నా కుడి పార్శ్వమందు ఉన్నాడు గనుకనేను కదల్చబడను. కీర్తన 16:8**



**పరిచయం :** ప్రభువు నామమునకు మహిమ ఘనత కల్గును గాక. మీకు శుభములు నా పేరు ఉమ. హిందూ సాంప్రదాయాలను అనుసరించు కుటుంబంలో జన్మించాను. నాన్న మంచి ఉద్యోగిగా ఉండి శ్రద్ధతో పెంచారు. అమ్మ తన స్నేహితుల ప్రభావం వల్ల క్రీస్తును నమ్మి హృదయంలోనే ఆ నమ్మికతో చాలా కాలము గడిపింది. విగ్రహ పూజ ఇష్టపడేది కాదు వివాహం తరువాత తనలో క్రీస్తు ప్రేమను వ్యక్తం చేసింది. చర్చికి వెళ్ళుటకు అనుమతి కోరింది. క్రైస్తవ మతంలో చేరితే హిందూ ఆచారాలు పాటించదనే భయంతో అంగీకరించక అప్పుడపుడు వెళ్ళుటకు మాత్రం అనుమతించారు. అమ్మ లోబడింది. మా తల్లి దండ్రులకు నేను అన్నయ్య జన్మించాము. మా ఇద్దరిని చర్చికి తీసుకొని వెళ్ళేది. వెంటనే తిరిగి వచ్చేవారము. 6 సం॥ల వయసులో క్రీస్తును గురించి విన్నాను. మన కోసమే క్రీస్తు మరణించాడా అనే ఆలోచన బాల్యం నుండి నాలో నాటుకొని పోయి యేసే నిజ దేవుడని నమ్మాను. 13వ సం॥లో యవనస్థుల కూడికలో పాల్గొన్న సమయంలో పాప క్షమాపణ, మారుమనస్సు రక్షణ అనుభవం పొందాలి అనే సత్యాలను తెలిసికొన్నాను. అప్పట్లో పూర్తిగా బైబిలు గురించి అవగాహన లేదు. నాన్నకు అయిష్టమయిన పని గనుక భయం ఉండేది. చదువులో లీనమయ్యాను. మంచి మార్కులతో విజయం పొంది ఇంజనీరింగులో చేరాను. ఈ విద్యా కాలంలో దైవ భక్తి సడలి పోయింది. దేవునికి కాస్త దూరమయ్యాను. బాల్యంలో క్రీస్తును గూర్చిన భావాలు నాలో ఉండేవి. 8 నిమిషాల ప్రార్థనతో సరిపుచ్చుకునే దానిని. ఇంట్లో బైబిలు చదివే అవకాశముండేది కాదు. ఉద్యోగం కొరకు వేచియున్న వేళలోఎవరి సహాయం

అడగలేదు దేవునిపై ఆదారపడ్డాను. కాలేజి చదువుల్లో నాకే సమస్యలు తలెత్తలేదు. అంతా సవ్యంగా గడిచిపోయింది. ఉద్యోగం దొరుకుట కాస్త ఆలస్యమైనది. సిఫారస్ కోరుకోలేదు.

**2. మానసిక ఒత్తిడి వల్ల క్రీస్తును ఆశ్రయించి వాగ్ధానం పొందుట :** దేవుడు నా ప్రార్థన ఆలకించి మంచి ఉద్యోగమిచ్చారు. అపుడు ఒక్కసారిగా లోకంలోకి విసిరివేయబడిన భావం కలిగింది. అధికారుల ఒత్తిడి నా స్వంత సమస్యలు, నాన్నకు నా దేవుడంటే కోపముండుట అన్నయ్య దేవుని మరచుట చాలా బాధించేవి. ఎన్నో ఆందోళనలు కలవరాలలో ఉన్నపుడు నాకు బాల్యంలో ఎక్కువగా ప్రేమించిన యేసునే ఆశ్రయించాను.

అతడు నాకు మొఱ్ఱ పెట్టగా నేనతనికి ఉత్తరమిచ్చెదను శ్రమలో నేనతనికి తోడై యుండెదను అతని విడిపించి అతని గొప్ప చేసెదను. కీర్తన 91:15.

ఆయన సహాయం చేయు దేవుడని నమ్మాను. ఎక్కువగా ప్రార్థనలో గడిపేదానిని చాలా అవసరమైన ఆదరణ కోరినపుడు దేవుడు గొప్ప వాగ్ధానము ఇచ్చి సంతోషపెట్టారు.

ఇదిగో నేనొక నూతనక్రియ చేయుచున్నాను ఇప్పుడే అది మొలుచును మీరు దాని నాలోచింపరా? నేను అరణ్యములో త్రోవ కలుగజేయుచున్నాను ఎడారిలో నదులు పారజేయుచున్నాను. యెష 43:19

ఇద్దరు వ్యక్తులు సంభాషిస్తున్న రీతిగా వాక్యం ద్వారా దేవుడు నాకు అభయ మిచ్చారు. మరొక వాగ్ధానం నాకిచ్చారు.

అయితే యాకోబూ, నిన్ను సృజించినవాడగు యెహోవా ఇశ్రాయేలూ, నిన్ను నిర్మించినవాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు నేను నిన్ను విమోచించి యున్నాను భయపడకుము, పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను నీవు నా సొత్తు.

2 నీవు జలములలో బడి దాటునప్పుడు నేను నీకు తోడై యుందును నదులలో బడి వెళ్లునప్పుడు అవి నీమీద పొర్లిపారవు. నీవు అగ్నిమధ్యను నడచునప్పుడు కాలిపోవు, జ్వాలలు నిన్ను కాల్చవు యెష 43:1

నేను నమ్మిన నా దేవుడే నన్ను కాపాడునన్న ధైర్యం కలిగింది. సంఘం కూడ నా కొరకు ప్రార్థించుచునే ఉంది. నాన్నకు చర్చికి వెళ్ళుట అయిష్టమైనందున

చర్చి చూసుకొనిఇంటికి త్వరగా వెళ్ళేవారము. ఎవరితో సంబంధాలు, సహవాసం లేనందున స్నేహితులు ఉండేవారు కాదు. ప్రభువు మహా కృప వల్ల అమెరికాలో కాలిఫోర్నియాలో డబ్లస్ సహవాసంలో విజయ్ గారు ఆరంభించిన తెలుగు సహవాసం దొరికింది. మంచి ఉద్యోగం వల్ల ప్రశాంతంగా కాలం గడిచేది. నిన్ను అనాథగా విడువను అన్నారు. నాతో గడిపే రూమ్ మెట్ నా వలె హిందువుగా ఉండి క్రీస్తును వెంబడిస్తుంది. ఆమెతో కలిసి ప్రార్థించేదాన్ని ఏ చర్చికి వెళ్ళాలని గతంలో ప్రార్థించాను. ఉద్యోగంలో ఉండగా వి.బి.యస్‌కు వెళ్ళుటకు ఆశపడ్డాను. ప్రీతి గల మన యేసు ఎంతో పవిత్రుడు ప్రతి విషయంలో ఆయనతో నిర్భయంగా చెప్పుకొని జవాబు పొందవచ్చునని నమ్మేదాన్ని. నా ఉద్యోగంలో రెండు ప్రింటర్లు చెడిపోయాయి. నా పని ఆగిపోయింది. వెంటనే నా మేనెజరు గారిని అనుమతి అడిగిన వెంటనే సరే అన్నారు. అదే నా ప్రార్థనకు జవాబుగా గ్రహించాను. ఇదే పరిస్థితి నా స్నేహితురాలు కూడ ప్రార్థించి పొందింది. బైబిలు వాగ్దానాలు నమ్ముతాను గనుక భయపడువారికి నిన్ను అప్పగించను ఈ మాటను బట్టి భయపడే పరిస్థితి నాకు సంభవించగలదా? అని ఆలోచించాను. అదే రోజు నాలో వింతైన గాబరా ఏర్పడగా 911 పిలవాలనిపించి పిలిచేశాను. ఆ ఖంగారు నుండి బాగా కాపాడాడు. ముందుగా తెలియజేసి కాపాడారు. ఒక కుటుంబం వారు ఇంటికి ఆహ్వానించారు. అప్పటి వరకు ఎవరి ఆతిథ్యము నేను స్వీకరించలేదు. సహవాసంలో క్రైస్తవుల మధ్య ఎంత గొప్ప ఆప్యాయత నిలిచి ఉంటుందో స్వయంగా అనుభవించి మంచి వారి సహవాసం దేవుని బట్టి అని నమ్మి స్తుతించాను. మరొక పర్యాయము నేను కోరుకున్నది లేక తలంచినది జరుగనిచో దేవుడు నన్ను సిగ్గుపరచడని గ్రహించాను.

వారు ఆయన తట్టు చూడగా వారికి వెలుగు కలిగెను. వారి ముఖము లెన్నడును లజ్జింపకపోవును. కీర్తన 34:5

అనుదినము నాకు కావాల్సిన జవాబులు వాక్యం ద్వారా పొందగలుగు తున్నాను. మరోసారి లెమ్ము తేజరిల్లుము అనే మాట వినిపించింది. అంతే కాదు నాలో ఉన్న కొన్ని బలహీనతలను చూపించారు. కోపము, అసూయ,

చిరాకు, నిరాశ ఇవన్నీ నాలో ఉన్నాయని గ్రహించి క్రీస్తు పాదాలు చేరి క్షమాపణ కోరాను. దేవుడు ప్రతి సమయంలో సహాయపడేవారు. అనారోగ్యం కలిగినపుడు తగిన ఆదరణ లభించేది. ప్రార్థనలకు ఫలముంటుందని నేర్పించారు. నాలో మరొక బలహీనత కూడ చూపించారు. కేవలం ప్రవచనాలపై ఆధారపడక ధనాత్మక భావాలుంచుకోవాలి. స్వచ్ఛమైన వాక్యంపై ఆధారపడాలని నేర్పించారు. నా జీవితంలో ఆందోళనలు అవేశాలు అన్ని తగ్గించుకొని ఇతరులను ప్రేమిస్తూ నిజాయితిగా జీవించాలని తెలిసికొన్నాను. ఈ అనుభవాలు అతి విలువైనవి. ముందుగా తెలిసికొని ఉంటే ఎంత బాగుండేది. అని బాధపడ్డాను. గతంలో మరణము అంటే భయముండేది గాని దేవునిలో స్థిరపడ్డాక మరణ భయం పోయింది.

మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవున వియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను,  మన ప్రభువైన క్రీస్తు యేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను. రోమా 8:38

దేవుని పట్ల అచంచల విశ్వాసం పెరిగింది. నిరీక్షణ పెరిగింది. నాకు మా అన్న రక్షింపబడాలనే కోరిక ఉండేది. ఎవరైనా వెళ్ళి క్రీస్తు గురించి రక్షణ సువార్త చెప్పాలని ప్రార్థించాను. నా ప్రార్థన ఆలకించి దేవుడు వాగ్ధానమిచ్చాడు. నీతిమంతుని ప్రార్థన బహు బలము గలది. ఈ వాగ్ధానము నమ్మి కనిపెట్టాను. ఆశ్చర్య రీతిగా మా అన్న గురించి మంచి జవాబు ఇచ్చాడు. ఎవరో సువార్త బోధించారని చెప్పగా ఆశ్చర్యపడ్డాను. నా ప్రార్థన విన్నందుకు దేవునికి వందనాలు చెల్లించాను. మా అన్న పూర్తి మారుమనస్సు అనుభవంలోకి రావాలని నా ఆశ. నా తండ్రి కూడ ఈ అనుభవంలో  క్రీస్తు ప్రేమను తెలుసు కోవాలి. నా జీవితంలో గురి చూచి జీవించుట స్వచ్ఛమైన వాక్యాను సారంగా జీవించుట క్రీస్తుతో సాధ్యమని తెలుసుకొని ఎంతో ఆనందిస్తున్నాను. అమ్మ నమ్మిన దేవుడిని నేను నమ్మినందువల్ల నాకు ఉత్తమమైన జీవితం దేవుడిచ్చి క్షణ క్షణం ఆయన కృప చేత నడిపిస్తున్నారు. సజీవుడైన దేవుడు నన్ను ఎన్నుకొని సర్వసత్యంలోకి నడిపిస్తూ కంటికి రెప్పలా కాపాడు నా రక్షకునికి రక్షణ పాత్రను చేబూని కృతజ్ఞతలర్పిస్తున్నాను. దేవుడు అందరిని దీవించును గాక ఆమెన్.

# 18. మరవలేని మహామనిషి

**ఎలీషా సామవేదంగారు, హైదరాబాద్**

**"గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని, నీవు గర్భములో నుండి బయలుపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని" - యిర్మియా 1:5**



శ్రీకాకుళం జిల్లాలో 1953 ఆగష్టు 22వ తేదీన సామవేదం శివరామమూర్తి, 'కనకరత్నం దంపతులకు ఏకైక కుమారునిగా సామవేదం సాంబశివరావు జన్మించారు. సనాతన బ్రాహ్మణ కుటుంబము లో పుట్టి పితరుల పారంపర్య ఆచారం ప్రకారం అన్యదేవతల ఆరాధనయందు బహునిష్ట కలిగి పెరిగారు.

1969లో శివరామమూర్తి గారు మరణించారు. కనకరత్నమ్మ గారు గవర్నమెంట్ బాలికోన్నత పాఠశాల, శ్రీకాకుళం నందు టీచరుగా పనిచేస్తూ పిల్లలను క్రమశిక్షణతో, ఋజువర్తనలో పెంచారు. 1970లో ఆమె బోదకాలు వ్యాధికి గురికాగ, అనేకమంది డాక్టర్లకు చూపించినా వ్యాధి తీవ్రత తగ్గలేదు. తన తోటి టీచరు సలహా మేరకు ఆమె పనిచేస్తున్న పాఠశాల ఎదురుగా ఉన్న ఒక క్రైస్తవ ప్రార్థనాలయానికి నడిపించబడ్డారు. అక్కడ సంఘకాపరి నేటి అపొ. రెవ. డా॥ గోడి సామ్యేల్ గారు. వారి ప్రార్థన ఫలితం కనకరత్నం గారు వ్యాధి నుండి విడుదల పొందిన ఆమె విశ్వాసంతో క్రీస్తును తన స్వంత రక్షకునిగా అంగీకరించింది. మొదట్లో సాంబశివరావు తల్లి గారి విశ్వాసాన్ని అంగీకరించకపోయినా ప్రభువు తన సంకల్పాన్ని బట్టి ఇతడిని తనవైపుకు బలంగా ఆకర్షించారు. ఆ ప్రేమకు లొంగి సాంబశివరావు నాటి నుండి సామవేదం ఎలీషా అయ్యారు. బి.ఎ డబుల్ మ్యాథ్లో పట్టాపుచ్చుకొని జిల్లాపరిషత్ ఆఫీసునందు మంచి ఉద్యోగం పొందినప్పటికీ క్రీస్తుకు దాసుడుగా సేవచేయాలనే తీవమైన కాంక్ష ఇతడిని ఉద్యోగం వదిలి పెట్టేలా చేసింది. దైవసేవకు సమర్పించుకుంటానని ఆయన అన్నప్పుడు ఆయన తల్లిగారు వ్యతిరేకించారు. పెద్ద ఉదోగ్యంతో ఇతని భవిష్యత్తు ఘనంగా ఉంటుందని,

కుమార్తెల వివాహాలకు తన కొడుకు సహాయం  అవసరమౌతుందని ఆమె ఆలోచన. లోకభోగాల కంటే దేవుడిచ్చు బహుమానం గొప్పదని ఎంచిన ఎలీషాగారు తల్లి కంటే దేవునికే ఎక్కువగా విధేయులయ్యారు. ఆజన్మాంతం ఆ ఒప్పందాన్ని నిలబెట్టుకున్నారు. తన ఆత్మ ప్రాణ శరీరాలతో త్రికరణశుద్ధిగా దైవసేవకు అంకితమయ్యారు. 1976 సం॥లో విజయగ్రేస్ అను సౌశీల్యవతితో ఈయన వివాహం జరిగింది. పెద్దకుమార్తె రాజితను విక్టర్ పాల్ అనే దైవజనునికిచ్చి దేవుని ఆజ్ఞను నెరవేర్చారు. రెండవ కుమార్తె రూత్ బైబిల్ ట్రైనింగ్ పొంది ఆమెరికాలో 'నికోలస్' భార్యగా స్థిరపడింది. ఈయన ఏకైక కుమారుడు ఎబినెజర్ విద్యాధికుడై ఒక మల్టీనేషనల్ కంపెనీలో ఉద్యోగాన్ని సైతం విడిచిపెట్టి తన భార్య సుచరితతో సహ ఎలీషా గారి సేవకు బాసటగా నిలిచారు.

1984వ సం॥లో హైదరాబాదునందు తన సువార్త సేవను ఆరంభించారు. విశ్వాసుల సంఖ్య దినదినాభివృద్ధి చెందుతూ బ్రాంచి చర్చిలతో గ్రీన్‌హిల్స్ కాలనీలో సీయోను సువార్త సంఘముగా వర్ధిల్లుతుంది. ఈ సంఘాన్ని క్రీస్తు యేసు పునాదిగా నేర్పరియైన శిల్పకారునివలె ఎలీషా గారు బహు సుందరముగా కట్టించారు. తన సంఘములోని విశ్వాసులు పాల వంటి వాక్యమును మాత్రమే కాక బలమైన ఆహారము  ఇచ్చి బలముగా తీర్చిదిద్దారు. అందుకోసం ఆయన అవిశ్రాంతముగా కృషి చేశారు.

జంట నగరాల పెంతెకొస్తు పాస్టర్ల ప్రార్థనా సహవాసంలో 4 సార్లు సెక్రటరీగాను, 4 సార్లు ఛైర్మన్ గాను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ప్రస్తుతం ఆ సంస్థ ఎడ్వైజరీ బోర్డులో ఉన్నారు. కార్యనిర్వాహక వర్గంలో పదవి ఉన్నా లేకపోయినా జంట నగరాలలో ఎక్కడ పెద్ద పెద్ద క్రూసేడులు నిర్వహించాలన్నా మొదట వినబడే పేరు ఎలీషా సామవేదం గారిదే.

నిజాయితీ, కార్యదక్షత ప్రభువు సేవపట్ల తీవ్రమైన ఆసక్తి ఈయన వ్యక్తిత్వాన్ని ప్రకాశింపజేస్తాయి. ప్రతీనెల 16వ తేదీన సంఘములో 24 గంటల స్తుతి ఆరాధన గురువారం హైదరాబాద్ ఈస్ట్ రక్షణ కోసం ఆల్ నైట్ ప్రేయర్, ప్రతి సోమవారం పాస్టర్స్ బ్రేక్ ఫాస్ట్ ప్రేయర్, ఇవి కాక ప్రతినెలా కనీసం 3 రోజులు ఉపవాస ప్రార్థనలు, స్త్రీల ఉపవాస కూటాలు వీరి నిత్యకృత్యాలు.

ఈయన మానస పుత్రిక అయిన 'వేదం' మాసపత్రికను గూర్చి ప్రస్తావించడం ఎంతైనా సమంజసం. ఈ ఎలక్ట్రానిక్ యుగంలో పుస్తకపఠనం

అరుదైపోతున్న రోజులలో ఒక ఆధ్యాత్మిక పత్రికను లాభాపేక్ష లేకుండా నడపడం కత్తిమీద సాములాంటిది. ఈయన సేవా పరిధి ఇంకా విస్తరించడానికి మొదట ఎన్నో వ్యయప్రయాసలకోర్చి 'వేదం' అనే టివి ప్రోగ్రామును మొదట రక్షణ టివిలోను, ప్రస్తుతం శుభవార్త ఛానెల్లో అందిస్తున్నారు.

ఉత్తరాంధ్రలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభమైన ఈయన సేవా ప్రస్థానం దేశవిదేశాలలో ప్రజ్వలించినా ఇసుమంతైనా అతిశయపడని నిరాడంబరుడీయన. "మమ్ములను ఎల్ల వేళల విజయోత్సాహముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము" అని పౌలు భక్తుడు సెలవిచ్చినట్లు ఎలీషా సామవేదం గారు అడుగుపెట్టిన చోటెల్లా దేవునికి మహిమను ఆపాదించారు. ఈయన శ్రీమతి గారు కూడా బి.ఇడి. టీచరుగా గవర్నమెంట్ ఉద్యోగం చేస్తూ దానిని తృణప్రాయంగా విసర్జించి భర్త అడుగుజాడలలో నడుస్తూ దైవసేవలో తన జీవితాన్ని సార్ధకం చేసుకున్నారు. తల్లిని సన్మానించి సంరక్షించడంలో ఈయన మంచి మాదిరి. తోబుట్టువుల కష్టనష్టాలు తనవిగా ఎంచి వారికి శాయశక్తులా సాయమందించేవారు. ఈయనకు బంధుప్రీతి మెండు. ఇల్లు ఎప్పుడూ బంధుమిత్రులతో కళకళలాడితే ఆయన హృదయం ఉప్పొంగిపోయేది. ఆయన అందరి బంధువు.

2007 సం॥లో ఎలీషా గారికి గుండెకు బైపాస్ సర్జరీ జరిగింది. అయినా తన ఆరోగ్యాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా తాను చేస్తున్న దైవకార్యాలన్నింటినీ ఏ లోపమూ లేకుండా కొనసాగిస్తూనే ఉన్నారు. తన శరీరానికి గాని మనసుకు గాని ఏ కష్టం వచ్చినా మనుష్యులతో కాక ప్రభువుతోనే విన్నవించుకొనేవారు. తన కన్నబిడ్డలే కాకుండా 50 మంది బాలబాలికలకు ఆయన "నాన్నగారు'. వృద్ధులు జీవిత చరమాంకంలో ప్రశాంతంగా సేదదీరాలని ఆయన ఆకాంక్ష. అందుకై ఆయన స్థాపించినదే శాంతి నిలయం.

భారతదేశం రక్షింపబడాలని, ఇశ్రాయేలు దేశం విశ్వాసంలోకి రావాలని ఆయన ఆర్తి. తన సంఘం నుండి దైవసేవకులు తయారు కావాలని ఆయన తపన. నాటి ఎలీషా వలే నిష్కర్షగా వ్యవహరించేవారు. అవినీతిని, క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించలేక తన శైలిలో ఖండించేవారు. తను నమ్మిన సిద్ధాంతాలను బాహాటంగా ధైర్యంగా ప్రకటించేవారు, ఆచరించేవారు.

ఎలీషా గారికి ఎప్పుడూ ఒక కోరిక ఉండేది. రాకడ సందర్భంగా కడబూర మ్రోగగానే ప్రభువు సన్నిధికి చేరాలనేది. కాని 22.05.2019న ఒక పరిశుద్ధ వివాహం తన చేతుల మీదుగా జరుపుతూ ఉండగా ప్రభువు పిలుపుకు లోబడి రెప్పపాటులో ఆయన సన్నిధికి ఎత్తబడ్డారు. 24.05.19 ఉదయం సుప్రసిద్ధ దైవజనులు, కుటుంబం, బంధుమిత్రులు, వేలాది మంది విశ్వాసుల సమక్షంలో “నన్ను ఘనపరచిన వానిని నేను ఘనపరచెదను” అను దేవుని వాగ్దానము చొప్పున రెవ. సామవేదం ఎలీషా గారి పార్థివ దేహానికి అత్యంత ఘనముగా భూస్థాపన కార్యక్రమం జరిగింది. దైవరాజ్యములో తిరిగి మనందరం ఆయనతో కలిసి సంతోషిస్తామని శుభ నిరీక్షణతో దేవునికి స్తుతి చెల్లిద్దాం. తెలుగు రాష్ట్రాల క్రైస్తవ చరిత్రలో రెవ. సామవేదం ఎలీషా గారు చిరస్మరణీయులు !

# 19. షికారి ప్రాంతంలో చదువు రాని నక్కల వాళ్ళనే జాతిలో క్రీస్తు ప్రేమను పొందాము. ఆత్మ జాలరులుగా మార్చారు

**శ్రీమతి గ్రేస్ మరియు హేమలత, షికారు కాలని, తిరుపతి**

**"నేను నిన్ను విమోచించియున్నాను, భయపడకుము పేరు పెట్టి నిన్ను పిలిచియున్నాను నీవు నా సొత్తు" యెష 43:1**



ప్రభువు పాదములకు నమస్కరించి కృతజ్ఞతలు తెలుపుచున్నాను. సోషల్ మీడియాలో ప్రముఖ వక్త హేమలతగా నేను ఎందరి ఇంటర్వ్యూలనో సేకరించి యుట్యూబ్ ద్వారా పరిచయం చేస్తున్నాను. నక్కలోల్లు, పిట్టలోల్లు అనే జాతి వారి గురించి వివరాలు సేకరించి నా పిహెచ్.డి చదువులో రిసెర్చి చేసి పట్టా పొందాను. అది 1980వ సం॥ వీరి గురించి సెమినార్‌లో సబ్‌మిట్ చేశాను. ఎన్నో పథకాలు కార్యక్రమాలు నిర్వహించిననూ వీరిలో నాగరికతను తేలేకపోయామని పలువురు కార్యకర్తలు విసిగిపోతున్నారు. ఒకసారి సిలువ యాత్ర అనే వేడుకకు వెళ్ళాను.

**డాక్టరు హేమలత గారి ఇంటర్వ్యూ వివరాలు :**

పిహెచ్.డి చదువులో రిసెర్చి చేసిన గొప్ప వనిత శ్రీమతి డాక్టరు పడమర హేమలత గారు, నక్కల కాలనికి సమీపంలో తిరుపతిలోనే జీవిస్తున్నారు. మూడు తరాలుగా అదే ప్రాంతంలో ఉన్నారు. అమ్మగారి ఊరు చిత్తూరు దగ్గర శేషా చలం. క్రీస్తు ఆశయాలు ఇష్టపడి హిందువుగా ఉన్న ఆమె క్రైస్తవురాలిగా మారారు. క్రీస్తును అంగీకరించుట ఒక్క రోజులో జరిగినది కాదు. దశలు దశలుగా కొనసాగింది. ఎవరు విమర్శించే అవకాశం రాకుండా ఆ ప్రభువే ఆమెను నడిపిస్తున్నారు. కొన్ని దర్శనాలు కలిగాక బొట్టు కూడ తీసి వేశారు. బాప్తిస్మం తీసుకున్నారు. పెంతెకోస్తు వారి సభ్యురాలుగా ఉన్నారు. దేవునిలో ఆత్మీయానందం ఈ దేహంతో పొందగలమంటారు.

మనలో దుర్గుణాలన్ని విడిచి పాపం గురించి పశ్చాత్తాపం చెంది క్రీస్తును చేరి విమోచింపబడాలన్నారు. దేవుని స్వరాన్ని విన్నారు. గొప్ప పదవులు స్వీకరించారు సమాజ సేవ ఆమె ఆదర్శం దేవుడు దీవించును గాక.

నక్కల వారు పూసలమ్ముకుంటూ రైళ్ళలో తిరుగుతారు. నాగరికత లేనివారిని కలిసాను. క్రీస్తును తెలుసుకున్న విధానము ఆమె స్వయంగా యాస భాషతో చెప్పగా నేను గ్రహించి కొంత వరకు వివరించగలను. గ్రేస్ ఆమె భర్త ఇశ్రాయేలు నేడు ప్రత్యేకించబడిన షికారి కాలనీలో పాస్టరుగా ఉన్నారు. అతను తెలిసిన దేవుని విషయాలలో సాక్ష్యము పంచుకొని క్రీస్తే దేవుడని చెప్పగా విన్నాను. ఆ జాతివారు క్రీస్తును నమ్మి బాప్తిస్మము తీసుకొన్నారు. క్రైస్తవ వివాహము చేసుకొనుచున్నారు. నేడు సేవలో ఉన్న దంపతులకు 9, 8 సం॥లు గల బిడ్డలున్నారు. మంచి క్రైస్తవ పాఠశాలలో చేర్పించి చదివిస్తున్నారు

**జీవిత విధానము వివరణ:**

షికారి అనే పేరు ఎందుకనగా తుపాకీ వేట చేస్తూ షికారు చేసే జాతి వారు గనుక ఆ పేరు వచ్చింది. కాటిల్ బార్ అనే వస్తువు తయారు చేసుకొనే వారు దూరం నుండి ఆ వస్తువులతో చెట్లపై పిట్టలను కొట్టి పక్షులను తిని బ్రతికేవారు. ఆమె క్రీస్తును నమ్మాక ఇమ్మానుయేలు అనే అత్త కుమారుడిని అదే జాతి వాడిని వివాహం చేసుకుంది. ప్రస్తుతం సంఘం నడిపిస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు గ్లోరి, సామ్యేల్ చదివిస్తూ దేవుని సేవ చేస్తున్నారు.

గతంలో ఇంటింటికి వెళ్ళి యాచన చేస్తూ చెట్ల క్రింద ఖాళీ స్థలాలలో పండుకొని పగటి వేళ పూసలు అమ్మి మందులు తయారు చేసి అమ్ముకుంటారు. రాత్రికి ఆడ మగ కలిసి త్రాగుతారు. డబ్బులు దాచి జాతర చేసుకుంటారు. తల్లి తండ్రి మత్తులో ఉంటే తోబుట్టువులు ఆకలితో ఏడిస్తే గ్రేస్ ఇంటింటికి వెళ్ళి అన్నం అడుక్కొని వచ్చి వారికి పెట్టి ఆకలి తీర్చేది. సరైన వస్త్రధారణ ఉ ండేది కాదు. రోడ్లపై, రైలు, బస్సు స్టేషన్లలో పూసలు అమ్ముకునేవారు.

అడవి పిల్లులు నక్కలు చంపి వాటి మాంసం అమ్ముతారు. ఇంటింటికి వెళ్ళి యాచిస్తారు ఆహారం సేకరించి తింటారు. వంట చేసే నాగరికత తెలియదు. సరైన గృహ నిర్మాణాలుండవు. వారిలో ఆడ మగ తేడా లేకుండా మత్తు పానీయాలు తాగుతారు. గ్రేస్ మాటలను బట్టి వారిలో కొందరు మారి

నాగరికత కల్గి నివాసమేర్పరచుకొని ఆహారం వండి సంఘము ఏర్పరచి ఆరాధనలు జరిగిస్తూ షికారు ప్రజల మధ్య సేవ చేస్తున్నారు. ఆ జాతి వారు తుపాకీ వాడుతారు లైసెన్సు ఉంటుంది. అడవి పందులను వేటాడుతుంటారు. కొన్ని నేరాలు చేసి పోలిస్ స్టేషనుకు వెళ్ళి వస్తుంటారు. కాళీ అనే దేవతను ఆరాధ్య దైవంగా కొలుస్తారు.

ఆ ఆరాధించే దైవాలకు జంతువులను బలిగా ఇస్తారు. మేకపోతు, దున్నలను బలి పశువుగా వాడుతారు. వీరిలో రెండు వర్గాల వారున్నారు. ఈ బలికి చాలా ఖర్చు పెడ్తారు. గతంలో 20-30 వేలు అయ్యేది కానీ నేడు లక్షలలో ఖర్చు చేస్తున్నారు. ఇంటింటికి దేవత ఉంటుంది. ఒక ఇంటి వారు చాలా కాలము డబ్బులు దాచి అందరిని పిలిచి బలి చేస్తారు. ఆ పండుగ సమయంలో వారి పూజారి నాయకునికి డబ్బు ఇస్తారు. ఆ బలి పశువు మాంసం అందరు పంచుకుంటారు. విగ్రహానికి రక్త బలి ఇచ్చి దానిని తాగుతారు.

దేవుడికి వారి సంపదనంతా ఖర్చు పెట్టి వారి అవసరాలకు స్వల్పంగా వాడు కుంటారు. అడుక్కునే వారు ఎక్కువగా ఉంటారు.

వివాహ పద్ధతులు సౌహత్ర వివాహాలంటారు. దున్నపోతును పూజ చేసేవారు మేకపోతును బలి ఇచ్చు వారిని చేసుకుంటారు. ఓలి పద్ధతి ఉంది. పెండ్లి కూతురుకు బహుమతిగా స్త్రీ కట్నము స్త్రీ కొరకు డిమాండ్ చేస్తారు. లక్షన్నర తీసుకొని కొంత పెండ్లి కుమారుని ఖర్చులకు ఇస్తారు. జంతువులను చంపి వాటి క్రొవ్వుతో మందులు తయారు చేసి అమ్ముతారు.

**ఈ జాతి వారికి క్రీస్తుతో పరిచయం:** గ్రేస్ పేరు క్రీస్తును తెలుసుకున్న తరువాత మారింది. ఆమె రైలులో ప్రయాణం చేయుచుండగా ఒక ఘటన ఆమె జీవితాన్ని మార్చింది. వారు అడుక్కునేవారు గనుక టికెట్టు కొనరు. ఆమెతో అన్నయ్య వదిన కూడ ఉన్నారు. టికెట్ కలెక్టర్ టికెట్ కావాలన్నాడు లేనందున వదిలిపెట్టకుండా పోలీసులకు అప్పగించాడు.

ఆమె చచ్చిన శవాన్ని చూచి చాలా భయపడింది. చలాను కట్టారు గాని బెదిరినందుకు జ్వరం వచ్చింది. దేవతకు మొక్కుకొని పసుపుతాడు కట్టుకొని తీవ్ర జ్వరంతో నీరసించింది. ఆ రోజు ఒక స్త్రీ వచ్చి క్రీస్తును నమ్ముకుంటే

జ్వరం తగ్గిపోతుంది. సిలువను చూస్తే దయ్యాలన్ని పారిపోతాయని తెలిపింది. ముసుగు వేసుకొని తలవంచి దేవునితో మాట్లాడుటయే ప్రార్థించుట అని చెప్పగా ఆలోచనలో పడింది. ఆవును ఇంట్లో కట్టి పూజ చేసామని చెప్పారు. జాతర ఖర్చు మొక్కామని చెప్పారు. జాతర ఖర్చు పెట్టమన్న పోతును బలి ఇస్తామని చెప్పారు. అయినా ఆమె జ్వరం తగ్గలేదు. రైలులో చెప్పిన స్త్రీ మాటలు ఆశాజనకంగా తోచింది. అన్ని దేవతలను తలంచినా నెమ్మది లేదు గనుక ఈ దేవుడిని నమ్మి చూడాలని తలంచాను. పలువిధ పథములరసి ఫలితమేమి కానలేక సిలువ యెదుట నిలిచినాడనురా సిలువే నా శరణాయెనురా! ఈ మాటలు పాటించువారు అన్ని మార్గాలు మూసి ఉండి సిలువ మార్గాన్ని ఆశ్రయించినట్లు గ్రేస్ క్రీస్తును ఆశ్రయించింది. సినిమాలో సిలువ శక్తిని చూచిన జ్ఞాపకంతో ఆ స్త్రీ రైలులో చెప్పినట్లు ముసుగు వేసుకొని తల వంచి యేసు స్వామి నాలోకి రండి, నాలో భయమును తీసివేయండి, నేను పూర్తిగా నిన్ను నమ్ముతాను అని చెప్పింది. ఆ మాటలు ప్రార్థన అని ఆ స్త్రీ చెప్పింది. చేయగానే వింతైన ధైర్యం కల్గింది. ఆ క్షణంలో గతంలో భయమంతా పోయింది. చిన్న విశ్వాసం అంకురించింది. వారున్న నివాసానికి కి.మీ. దూరంలో క్రైస్తవులు ఆరాధించే మందిరము కనిపించింది. సిలువ ద్వారా తనలో దయ్యాల ద్వారా వచ్చిన జ్వరం పోయింది. దేవునిపై నమ్మకం కల్గింది.

ఒక జప మాల దొరికింది. సిలువ సంపాదించాను, దానిని కొని పదేపదే ప్రార్థించానని చెప్పింది. ఆ చర్చికి వెళ్ళి గ్రేస్ ప్రభువుని పూర్తిగా నమ్మింది. ఆమె పేరు మార్చి గ్రేస్ అని పెట్టారు దేవుని గురించి వివరించి తెలిపారు. గ్రేస్ పాత అలవాట్లను మానుకొన్నది. నక్క. పిల్లి మాంసాలు తినడం మాని వేసింది. బాప్తిస్మం తీసుకుంటానని అడిగింది. వారి బంధువులంతా నీవు మా జాతి మనిషివి యేసును నమ్ముకుంటే నీకు వివాహం ఎలా జరుగుతుంది? నీకు ఎవరు తోడుంటారు? మన కులం, బలం అని బెదిరించారు. ఆమె ఇల్లు విడిచి పారిపోయి బాప్తిస్మం తీసుకున్నానని చెప్పింది. అపొస్తలుల రీతిగా అన్య భాషలు మాట్లాడే వరం పొందింది. పరిశుద్ధాత్మ ఆమెలో నిలిచింది. వారి జాతి వారు దయ్యం పూనిందని భ్రమపడ్డారు. చాలా విసిగించారు. ఆమె ఉన్న ప్రాంతంలో తమిళం మాట్లాడేవారున్నారు. అన్య

భాషలు మాటల్లో తమిళంలో సువార్త విని వారు ఆశ్చర్యపడ్డారు. ఈ అద్భుతం చూసి ఈమె బంధువుల ఆమెను తిట్టుట మాని వేసారు. ఆమెతో క్రీస్తు నామంలో ప్రార్థన చేయించుకునేవారు ఆమెతో దేవుని సన్నిధి ఆత్మ నింపుదల ఎల్లప్పుడు ఉండేది. ఆమె అత్త కొడుకు వేరే అమ్మాయిని వివాహం చేసుకున్నాడు,

ఆ భార్య చనిపోయింది. అపుడు గ్రేస్‌తో వివాహం కావాలని కోరి ఆమె నమ్మిన క్రీస్తును ప్రేమిస్తానన్నాడు. నా భార్యవలె ప్రార్థన చేసి ఆ దేవుని సేవిస్తానని చెప్పాడు. దానికి ముందుగా పాస్టరు గారు ఆమె అత్త కొడుకుతో మాట్లాడి విశ్వాసం కల్గించగా గ్రేస్ స్నేహితురాలు కూడ అతనికి గ్రేస్‌ని వివాహం చేసుకోమని చెప్పింది. సిలువపై దొంగ నమ్మినరీతిగా నమ్మినగ్రేస్ అత్తకొడుకు క్రైస్తవ వివాహానికి సమ్మతించాడు. గ్రేస్ ఆమె భర్తతో వేరే ప్రాంతం వెళ్ళి చిన్న వ్యాపారం ఆరంభించారు. వాళ్ళ జాతివారు చాలా నిందించి వేదించగా వారితో వేరై పోయారు.

**గ్రేస్ సేవా భారం వహించుట :**

నక్కల వారి జాతిలో క్రీస్తును ఎరిగిన వారు లేరు. క్రీస్తు ఆమెతో 4 గంటలు ముచ్చటించి నా ప్రజలు నన్ను తెలిసికొనక నశించి పోతున్నారు. నీవు ఈ ప్రజలమధ్యనే సేవ చేయాలి అని బోధించారు. అదే కాలనీలో జీవిస్తూ ఆత్మల జాలరిగా సువార్త బోధించి ఆమె జీవిత సాక్ష్యాన్ని వివరించి ప్రార్థించేది. ఆమె ప్రార్థన శక్తి గలది గనుక అద్భుతాలు జరుగుట వల్ల అందరూ నమ్ముట వలన సేవ జయకరంగా కొనసాగుట వలన గ్రేస్ దేవుని స్తుతించుచున్నది.

ఒక చిన్న ఇల్లు దేవుడు చూపించాడు. చిన్న సంఘం ఏర్పడింది. ఆ ఇంట్లో ఒకరు మరణించారని ఆ ఇల్లు వదిలి వెళ్ళారు. ఆ కాలనిలో పూజ చేసే వారి ఇంట్లో ఒక్కొక్కరు చనిపోయారు. గ్రేస్ ఖాళీగా ఉన్న ఇల్లు తీసుకొని పరిచర్య చేయ నారంభించగా ఎవరు మరణించలేదని ఆ కాలనీవారు పారిపోయిన వారంతా గుర్తించారు. గ్రేస్ నమ్ముటకు ఆరంభించి మెల్లగా ఆ కాలనీకి చేరి జీవించసాగారు. నేడు నక్కల జాతి నుండి 100 మంది ఆరాధనలో పాల్గొంటున్నారు. తమిళంలో బైబిలు చదివే అద్భుత కృప ప్రభువు గ్రేస్‌కందించారు. తమిళం దారాళంగా మాట్లాడగలదు. మంచిగా ప్రసంగం చేస్తుంది. శ్రావ్యంగా పాడుతూ దేవుని స్తుతిస్తుంది.

హేమలత గారు గ్రేస్‌తో ఇంటర్వ్యూ తీసుకొని చెప్పిన వివరాలు సేకరించి సాక్ష్య రూపంగా తెలియచేయుట ప్రభువు సంకల్పమే. ఎందలో లోకం నుండి ఇంజనీరును, కలెక్టరును, డాక్టరును వేల మందికి చెప్పుకొని జీవించుట కంటే క్రీస్తు రక్షకుడని తెలుసుకొని క్రీస్తు ప్రేమను చాటి చెప్పూచూ సంస్కార వంతులైన గ్రేస్ సమాజంలో గౌరవంగా జీవించుటను బట్టి ధైర్యంగా ఉండుటను బట్టి దేవునికి కృతజ్ఞత కల్గి ఉన్నది. తమ జాతివారిని క్రీస్తులో జీవించు అవకాశమిచ్చి షికారి కాలనీలో 3 సంఘాలు స్థాపించింది. తన భర్త ఇశ్రాయేలు సంఘ కాపరిగా ఉండగా, గ్రేస్ వాక్య పరిచర్యలో సహకరిస్తూ వారి జాతిలో 6 క్రైస్తవ వివాహాలు చేయించారు. నాగరికత తెలియని వారు క్రొత్త జీవితాన్ని జీవిస్తున్నారు. తిరుపతిలో జరిగే మీటింగుకు గ్రేస్‌ను భర్తను ఆహ్వానించి వారిచే జీవిత సాక్ష్యాలను చెప్పించుచున్నారు. గతంలో చీకటిలో ఉండి నేడు వెలుగులో జీవించుచున్న నక్కల జాతివారు మంచి జీవితం జీవించుట దేవుని మహా కృపగా భావించి గ్రేస్ తన భర్త సంఘంతో కలిసి సదా దేవునికి మహిమ కలగాలని ఆరాధిస్తున్నారు. ఈ గొప్ప సాక్ష్యము అందించిన డాక్టరు హేమలతగారు గొప్ప పేరున్న మహిళ. ఎందరినో పరిచయం చేసిన ప్రముఖురాలు. ఆమె తెలియనివారు లేరు. గొప్ప విద్యావేత్త, గొప్ప అవార్డులు, అభినందనలు, సన్మానాలు స్వీకరించిన క్రైస్తవ విశ్వాసి. ప్రభువు వీరిని దీవించాలని నా దీన ప్రార్థన ఆమెన్.

# ౨౦. క్రీస్తును నమ్మినందున స్త్రకీయులకు దూరమయ్యాను, క్రీస్తు ప్రేమ నన్ను గొప్పగా ఆదరించింది

**శ్రీమతి రేవతి, కర్నూలు**

**"కుమారీ, ఆలకించుము ఆలోచించి చెవియొగ్గుము నీ స్వజనమును నీ తండ్రి యింటిని మరువుము." కీర్తనలు 45:10**

ఈ సాక్ష్యము చెప్పిన కొంత కాలానికి రేవతిగారు ప్రభువును చేరారు.



ప్రభువు నామములో అందరికి శుభములు. నా పేరు రేవతి నా ప్రభువుతో పయనము గురించి వివరించే ధన్యత కల్గించిన క్రీస్తుకు మహిమ ఘనత కలుగును గాక. నా బాల్యమంతా హిందువుగా గడిపాను. సాంప్రదాయాలు అధికంగా ఉండేవి. తల్లిదండ్రులకు నలుగురు సంతానంలో నన్ను ఎక్కువగా ప్రేమించేవారు. ఏది అడిగితే అది తెచ్చి ఇచ్చేవారు. ఎక్కడికి వెళ్ళవలసి వచ్చినా అనుమతించేవారు. చాలా ఆహ్లాదంగా ఆనందంగా నా కాలేజి చదువు వరకు కొనసాగింది. నాకు క్రీస్తును గురించి వివరించి వారి ఆరాధనలకు ఆహ్వానించిన ఒక మేడమ్ గారు క్రొత్త అనుభవం ఆరంభించే అవకాశమిచ్చారు. ఆ మేడమ్ గారు నన్ను భక్తసింగు గారు స్థాపించిన హెబ్రోను సహవాసమునకు తీసుకొని వెళ్ళారు. ముందు వరుసలో కూర్చున్నాను. ప్రసంగికుని బోధనలో సారాంశము ఏ సమయంలో చనిపోయినా దేవుని చేరుదును అన్న నిరీక్షణ మీకుందా? లేనిచో నరకము తప్పదు, అక్కడ అగ్ని ఆరదు పురుగు చావదు ఈ మాటలు నన్ను వింతగా ఆలోచింప చేశాయి. తరువాత ఆదివారం అదే ఆరాధనకు ప్రయాణమై సిద్ధపడునపుడు అమ్మ ప్రశ్నించింది. చర్చికి వెళ్తున్నానన్నాను. మరలా వెళ్ళాలా అన్నది. ఈ ఒక్కసారి వెళ్ళి వస్తాను అని చెప్పాను. సరే అన్నది. నరకము ఎలా ఉంటుందో పటాలు చూచాను. నూనెలో వేయించుట, రంపముతో కోయుట, అగ్నిలో వేయబడుట ఇవన్ని ఆలోచిస్తే చాలా భయం

కలిగింది. రెండవ వారం సందేశంలో కూడ పరలోకం నరకం గురించి తెలియజేశారు. ఆయన సందేశం సారాంశం నాకు నచ్చింది. క్రైస్తవుల దేవుడే క్రీస్తు అని బైబిలులో ఎక్కడ లేదు. కేవలం పాపుల రక్షకుడు. ఒక విశ్వాసి నాతో ఈ ప్రార్థన చేయించింది. ప్రభువా నేను పాపిని నా హృదయంలోకి రండి నీ రక్తంలో నా పాపాలన్ని కడిగి క్షమించి విమోచించండి. శ్రద్ధతో ఆ ప్రార్థన చేసిన వెంటనే వింతైన ఆనందం శాంతి నాలో ప్రవేశించగా మారుమనసు అనుభవం ఇదేనా అని అర్థమయింది. నా పాపాలన్ని దేవుడు క్షమించాడనే నిశ్చయత నాకెలా అర్థమవుతుంది. నాకసలే బైబిలు గురించి తెలియదు. బైబిలు ఆక్షణంలో తెరచి చూడగానే ఆశ్చర్యం కలిగింది.

మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును. 1 యోహాను 1:9

ఈ వాక్యం నాకు సంతృప్తినిచ్చిననూ మరో వాక్యం కావాలని కోరగా దేవునిని అడుగు అన్నారు. మరొసారి ప్రార్థించి బైబిలును ఆశ్రయించాను వెంటనే నాకొక స్థిరత కలిగింది.

ఇపుడు క్రీస్తునందున్నవారికి ఏ శిక్ష విధియు లేదు. రోమా 8:1

నా జీవితం చాలా సరదాగా నవలలు చదువుకుంటూ సినిమాలు చూస్తూ నచ్చిన డ్రస్సులు వేసుకుంటూ ఉండేదాన్ని. ఎంతో ఆనందంగా చర్చి నుండి వచ్చిన నన్ను మా నాన్న ఎగతాళిగా ప్రశ్నించారు ఏమి మరలా సాయంత్రం కూడ చర్చి లేదా? నేను ఉంది గాని వెళ్ళను అని చెప్పాను. నా నమ్మకం ఇంట్లో వాళ్లకి తెలిసిపోయింది. ఎట్లనగా పూజలు చేయుట మాని వేసాను. పూజపదార్థాలు తినుట మాని పెరుగన్నం తింటున్నాను. మా నాన్నకు చాలా కోపం వచ్చి నా చదువు మధ్యలో ఆపివేయాలని పరీక్ష పీజు ఇవ్వడానికి నిరాకరించాడు. నన్ను కొట్టి బాధపెట్టి క్రీస్తును నమ్ముకొనుట మానివేయ మన్నారు. భారంతో మరలా ప్రార్థించాను. కేవలం నాన్న ద్వారా ప్రేమ పొందాను. ద్వేషాన్ని చూడలేదు. ఈ నిరాదరణ సహించలేక ఏడ్చి ప్రార్థించగా వాక్యం ద్వారా మాట్లాడారు. అది నాకు సాధ్యమేనా?

“కుమారీ, ఆలకించుము ఆలోచించి చెవియొగ్గుము నీ స్వజనమును నీ

తండ్రి యింటిని మరువుము.” కీర్తనలు 45:10. తల్లిదండ్రులను మరచుట ఎలా? నీవు తల్లిదండ్రులతో జీవించాలంటే క్రీస్తును వదలాలి. లేదా క్రీస్తు కావాలంటే ఇల్లు వదలిపోవాలన్నారు. నేను నమ్మిన క్రీస్తును వదలుకోలేను, మీరు కూడ నమ్ముకోండి అన్నాను. మా నాన్న గారికి మా ప్రాంతంలో చాలా పలుకుబడి ఉంది. నేను బయటికి ఎక్కడికి వెళ్లగలను? యవ్వనంలో ఉన్నాను, చాలా భయం, బాధ కలిగాయి, చర్చి పాస్టరు గారి దగ్గరకు వెళ్లాలని మందిరాన్ని చేరాను. నీవు ఈరీతిగా వస్తే మీ తల్లిదండ్రులు మమ్ములను తప్పు పడ్తారమ్మా, నీవు పోలిస్ స్టేషనుకు వెళ్ళి ఈ రాత్రి అక్కడ ఉండు మీ తల్లిదండ్రులు నీ స్థితి నిర్ణయిస్తారేమో చూడు అన్నారు. ఆ రాత్రి పోలిసు స్టేషనులో ఉండగా నాన్నగారు వచ్చారు. నేను ఈ అమ్మాయిని స్వీకరించలేను ఈ అమ్మాయికి నాకు ఎటువంటి సంబంధం లేదు భవిషత్తులో కూడ నాకు ఏమి బాధ్యత లేదు. నన్ను చూడకుండా నిర్ధాక్షిణ్యంగా వెళ్లిపోయారు. ఒంటరినయ్యాను కట్టు బట్లలతో ఉన్నాను. ప్రార్థనలో ప్రభువు పౌలు జీవితాన్ని చూపాడు. డేరాలు కుట్టుకొని సేవ చేసుకోవాలని తెలిపారు. హెబ్రోను సహవాసంలో 3 నెలలు ఉన్నాను. విశ్వాసం ద్వారా నడిపించారు

**నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించగలడు :**

అవసరాలు తీర్చగలడని దేవుడు నిరూపించాడు. నా ఇంట్లో సుఖంగా జీవించాను. జీవితం ఏమిటో తెలిసింది. సబ్బు ఖరీదు తెలియదు. ఏది కావాల్సినా ఇంట్లో సమృద్ధిగా ఉండేవి. క్రీస్తుతో సవాలు చేసి ప్రభువా ఈ రోజు నాకు సబ్బుఇవ్వాలి ప్రార్థించాను ఒక అపరిచిత వ్యక్తి నా దగ్గరకు వచ్చి రేవతివి నీవేనా అమ్మా అని నా దగ్గరకు వచ్చి నాకు కొన్ని చీరెలు తినే ఆహారము అందించింది. మీరెవరమ్మా నాకెందుకు ఇచ్చారు అని ప్రశ్నించాను. ప్రభువు నీకు ఇవ్వమని ప్రేరేపణ ఇచ్చారు. నీకొక సబ్బు కూడ తెచ్చానమ్మా అన్నది అమ్మా ఈ సబ్బుకొరకు ప్రార్థించాను మీరు సబ్బు తెచ్చి ఇచ్చేసరికి ఆశ్చర్యం ఆనందంతో దు:ఖం వచ్చిందండి అన్నాను. నేను ముందుగా హెబ్రోను గేటు దగ్గరకు వచ్చేశాను సబ్బుకావాలని ఒకటే తొందర కలిగింది. వెంటనే వెళ్ళి సబ్బు తీసుకొని వచ్చానమ్మా అని చెప్పారు. దేవునిని మనస్ఫూర్తిగా స్తుతించి ఘనపరిచాను. ఏదైనా కోర్సు చేయాలని ప్రార్థన చేయగా ఒక డాక్టరు గారు

నాకు స్పాన్సర్ చేశారు. ఒక అరవం మాట్లాడు దంపతులు వారింట్లో నాకు ఆతిధ్యమిచ్చారు. కర్నూలు చేరి నా కాలం గడిపాను. చివరకు సర్టిఫికెట్ చేతికందగా ఆటంకాలు ఎదుర్కొన్నాను. ఉద్యోగం కొరకు చాలా మంది ఆహ్వానించారు కొన్ని స్కూళ్ళలో టీచరుగా పని చేసి వార్డనుగా, హెడ్ మిస్ట్రెస్‌గా పని చేసి చివరిగా యూనివర్సిటి క్యాంపస్‌లో వసతి ఇచ్చారు. 10 సంవత్సరాలు తక్కువ జీతానికి టీచరుగా పని చేశాను. దైవ ప్రార్ధనా క్రమం నచ్చింది. నాకు గుండె జబ్బు ఏర్పడింది చాలా నీరసంగా ఉండేది. ఆక్సిజన్ సిలిండరు వాడవల్సి వచ్చేది. నేడు 18 గంటలు ఆక్సిజన్ ద్వారా జీవించగలుగుచున్నాను. నా అభిమానులు నా విశ్వాసాన్ని బట్టి మీ ఖర్చు నేను భరిస్తాను అని ముందుకు వచ్చారు. తల్లిదండ్రులను విడిచిన నేను క్రీస్తు కొరకు శ్రమలు ఒంటరితనం అనుభవించిన తీరు ఎందరో తెలిసికొని నా మాటలు నా కౌన్సిలింగు వినాలని జీవిత సత్యాలు తెలుసుకోవాలని ముందుగా నాతో మాట్లాడాలని నేనెటువెళ్ళినా అవసరత లేకుండా వారే నన్ను దర్శించి ప్రార్థించి వెళ్ళేవారు. ఒకసారి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాను కాళ్ళు చేతులు కదపలేని స్థితి కలిగింది. ఐ.సి.యులో ఉంచారు. దిక్కులేని స్థితిలో ఉన్ననాకు సమాధి ఎలా చేయాలి అని చర్చించుకొనుట విని చాలా బాధపడ్డాను. విశ్వాసులు పరిచర్య చేయగా 10 రోజుల్లో ఇంటికి చేరాను. హస్టలు నుండి వెళ్లి ఇల్లు తీసుకొని ఉంటున్నాను ఎవ్వరిని ఒక్క రూపాయి చేయి చాచి అడగలేదు. నా ప్రభువకే సమస్తము చెప్పుకునేదానను. నా దగ్గర ఒక్క రూపాయి కూడ లేదు ప్రార్ధన చేయగా ఎ.టి.యంలో నుండి 2000 తీసుకోమని ఫోను వచ్చింది.

అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరకును. తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాడును పొందును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయ బడును. మత్తయి 7:7

నా కొరకు వచ్చిన వారు ఏలియా వలె మిమ్ములను కాకోలముతో పోషిస్తున్నాడు అనేవారు. నా స్వకీయులంతా వెలివేసారు గాని అంతకు పది రెట్లు అన్నదమ్ముల ప్రేమ, అక్క చెల్లెళ్ళ ప్రేమ, తల్లిదండ్రులను మించిన ప్రేమ సహ విశ్వాసుల ద్వారా పోషించబడి ప్రేమ ఆప్యాతలనుభవించాను. నా జీవితమే ఒక కరపత్ర సాక్ష్యముగా మార్చారు. నా గుండె జబ్బు

తీవ్రమయింది. బ్రతుకుట క్రీస్తే చావైతే లాభమని చెప్పే దానిని.

నా తల్లిదండ్రులు చనిపోయారు, నా బంధువులందరికి నేను బ్రతికి ఉన్నపుడే వాక్యం వినిపించాలని నా పుట్టిన రోజున ఆహ్వానించి దేవుని వాక్యం వినిపించాలని ఒక డాక్టరుతో ఆరోగ్య సూత్రాలు, వాక్య బోధ మంచి భోజనం ఏర్పాటు చేయగా 25 మంది వచ్చి చాలా ఆనందించారు. నా స్థితి చూచి ఇంత బాగా సిద్ధపర్చినందుకు కన్నీరు కార్చి అభినందించారు. వారి రక్షణ కొరకు ప్రార్థించండి. ఏ రోజైనా నేను ప్రభువు చెంతకు వెళ్లగలను.

దేవుడు మిమ్ములను దీవించును గాక ఆమెన్.

# 21. ఎన్నికలేని నన్ను అమెరికాలో తెలుగు వారిమధ్య ఒక సంస్థను ఆరంభించు స్థాయికి ప్రభువు మలచారు

**విజయ్, డబ్లిన్, కాలిఫోర్నియా, అమెరికా**

**"నిన్ను ఏమాత్రము విడువను నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనే చెప్పెను కదా!" హెబ్రీ 13:5**



ప్రభువు నామములో అందరికి శుభములు. నా పేరు విజయ్ నా జీవితాన్ని బట్టి రక్షకుడైన క్రీస్తుకు కృతజ్ఞతలు చెల్లిస్తూ నా సాక్ష్యనుభవాన్ని తెలియ జేస్తున్నాను. సాక్ష్యము అనగా మార్పు క్రీస్తు రక్షించిన తరువాత ఆయన జీవితంలోకి వస్తే మారుమనస్సు వస్తుంది. జీవితాన్ని రెండు రకాలుగా వివరించవచ్చు. మారుమనసుకు ముందు జీవితం, మారుమనసుకు తరువాత జీవితం. కొందరు నన్ను విజయ్‌బాబు అని నెమ్మదిగా ఉంటాను కాబట్టి పప్పు సుద్ద అని ముద్దుగా పిలిచేవారు. కొందరు చిన్న స్వామి అనేవారు.

ఎందుకనగా హిందూ సాంప్రదాయాలు పాటిస్తూ శబరిమలై వెళ్ళి నాన్న చేయు పూజలు అనుకరించేవాడిని. స్నానం చేసి విభూతి పూసుకొని టవల్ కట్టుకున్న నన్ను చూచి చిన్న స్వామి అనేవారు. మా అమ్మ రోజు విగ్రహాలను శుభ్రపరచి పసుపు కుంకుమ పెట్టుచూ నాకు కూడ నేర్పించేది. నాకు ఐదు మంది బాబాయిలుండేవారు ఒక అక్క ఉండేది. కృష్ణానదిలో ఉదయాన్నే మూడుసార్లు మునిగితే పాపాలు పోవునని నమ్మేవారం. క్రీస్తును తెలుసుకున్న తరువాత పాపాలు పోవాలంటే క్రీస్తు రక్తమే సరైన శక్తి గల మందని తెలిసికొనుటకు కొంత కాలం పట్టింది.

అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల. మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము, అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును. 1 యోహాను 1:7

గతంలో విగ్రహారాధన చేస్తూ పుణ్య క్షేత్రాలు దర్శిస్తూ తలనీలాలిచ్చేవారము. కుటుంబంతో తిరుపతి వెళ్ళినసూ చాలా పిండి వంటలు చేసి ఫలహారంగా బస్సు వెనుక భాగంలో పెట్టేవారు. నేను దొంగతనంగా అవి తినేవాడిని నాలో పరిశుద్ధాత్మ లేదు గనుక అది దొంగతనమని నాకు తెలియదు.

దసరా సమయంలో రథము ఊరేగింపులో వివిధ దేవుళ్ళ వేషాలు వేసుకొని వెళ్ళుట పరిపాటి. దాని ఖర్చులు భక్తితో మా నాన్న భరించేవాడు. అందంగా ఉండే బంధువుల అబ్బాయి రాముడి వేషం వేసేవాడు. దేవుడనే పూజ్య భావన ఉండేది. అతను సిగరెట్ కాల్చుట చూచి బాధపడ్డాను. మా పిన్ని కొల్లురు ప్రాంతంలో ఉండేది. బోటు ఎక్కి వెళ్ళేవారము ఒక ద్వీపంలాగ ఉండేది. విగ్రహారాధనలో బలికి అర్పించిన రక్తము ఛాయలు చూచి బాధపడేవాడిని ఆ తరువాత 5 సం॥లకు రక్తము ఎందుకు చిందించాలి? క్రీస్తు రక్తం చిందించిన ఔన్నత్యాన్ని గుర్తించుకోగలిగాను. మా పిన్ని క్రీస్తును నమ్మిన విశ్వాసి. విగ్రహారాధన మానివేసింది. ఆమె నమ్మకాలను క్రీస్తు ఔన్నత్యాన్ని ఏకైక రక్షకుడు పాపములను క్షమించి పరలోకం చేర్చు దేవుడని చాలా వివరంగా చెప్పింది.

ఆమె నన్ను చాలా ప్రేమతో చూచెది. ఆమె మాటలు నమ్మి కాథలిక్ చర్చికి వెళ్ళి తలనీలాలు ఇచ్చాను. 10రూపాయలు చందా వేస్తూ దేవునిని ప్రేమిస్తున్నానని తలంచేవాడిని. పై చదువులకు చెన్నై వెళ్ళాను.

**క్రీస్తును గురించి వివరంగా తెలుసుకొని వెంబడించుట :**

ప్రభువు దృష్టి నాపై ఉన్నందున క్రీస్తును నమ్మిన స్నేమితులను నా కొరకు సిద్ధపరిచారు. బైబిలు ఎలా చదవాలి? క్రీస్తు ఎవరు? ఎందుకు ఈ లోకానికి వచ్చాడు. సిలువ మరణం పొంది తిరిగి లేచి సజీవుడై రక్షణనిచ్చి పరలోక వారసులను చేస్తాడని అర్థమయింది. ప్రార్థన ఎలా చేయాలో నేర్పించారు. నాకు ఒక సంవత్సర కాలం అనారోగ్యం వాటిల్లి బాధపడేవాడిని

క్రీస్తు అద్భుత స్వస్థపరచు శక్తిమంతుడు గనుక నీవే స్వయంగా ప్రార్థించు అని నా స్నేహితులు చెప్పిన మాటను నమ్మాను. ఆ రాత్రంతా తీవ్రంగా పట్టుదలతో ప్రార్థించాను. లోపల ఒక భాగం నుండి రక్త స్రావం అవుతుంది ఆపరేషన్ చేయాలన్నారు. చనిపోతానన్న భయం ఆవరించింది గనుక బైబిలు వాక్యం ప్రార్థనను శ్రద్ధగా చేసిన వెంటనే నాకు అద్భుత స్వస్థత లభించింది.

దేవునికి అన్ని సాధ్యమని దృఢంగా నమ్మాను. దేవుని గూర్చి ఎక్కువగా తెలుసుకోదలచి బైబిలు చదువుటకారంభించాను.

నేనే మార్గమును, సత్యమును, జీవమునై యున్నాను. ఈ మాటలు నా జీవితానికి ఆధారమయ్యాయి. అవి క్రీస్తు పలికిన అమూల్యమైన మాటలు సత్యమునకు వ్యతిరేకం అబద్ధం, నా చదువు సవ్యంగా సాగింది. యం.సి.ఎ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాలు కొనసాగించాను.

మా స్నేహితులతో పాటు 5 మంది ఉద్యోగ ప్రయత్నాలు కొనసాగించగా నలుగురికి ఉద్యోగాలు లభించాయి. అబద్ధాలుగా అనుభవం ఉందని రాసినందుకు ఉద్యోగం లభించగా నీతిని సత్యమును అనుసరించిన నాకు ఉద్యోగం రాలేదు. ఆ సంవత్సరం ఆధ్యాత్మికతలో లీనమయ్యాను. దేవుని సన్నిధిలో కనిపెట్టుట నేర్చుకున్నాను. చాలా పాఠాలు నేర్పించారు. ఏప్రిల్ 1995లో నాన్నగారు మరణించారు. ఆ మరణానికి ముందుగా నేను నమ్మి అనుసరించిన బైబిలు తీసి చింపి విసిరివేసారు. అది తీరా అర్థం కాలేదు రక్షణ లేకుండా మరణించారని బాధపడ్డాము. అమ్మ, నేను, పిన్ని ప్రభువును నమ్మాము. నమ్మకంగా వెంబడించాము. నా స్నేహితుడు పెద్ద ఉద్యోగంలో స్థిరపడ్డాడు. నాకింకా ఉద్యోగం రాలేదని అబద్దాలు వ్రాస్తేనే అప్లికేషను రాసి ఉద్యోగంలో చేరాలన్నాడు. అది 1998వ సం॥ నాకు పరీక్ష కాలము ప్రభువును గాఢంగా నమ్మాను. అబద్ధమాడలేదు ఉద్యోగమునకు సమ్మతించలేదు. నేను నమ్మిన దేవుడు  నాకు ఉద్యోగమిచ్చి అభయమిచ్చారు.

**నిన్ను విడువను యెడబాయను హెబ్రీ 13:5**

నా జీవితమంతా అదే వాగ్దానాన్ని ఆధారం చేసుకొని నిరీక్షణతో జీవిస్తున్నాను అమెరికాలో ప్రవేశించుట నా జీవితంలో గొప్ప అద్భుతము, నా స్నేహితులంతా నేను నమ్మిన దేవునిలో గొప్పతనముందని సమ్మతించారు. ఉద్యోగ అన్వేష్వణలో మరలా అబద్ధం చెప్పాలన్నారు. నా భార్య శోభ, పాప ఇండియాలో ఉన్నారు నన్ను తిరిగి పంపుట తప్పదని తలంచి ప్రార్థించాను. నా ఉద్యోగం స్థిరమైతే భార్య పాపను తేవాలని ఆశించి కనిపెట్టాను. నేను కనిపెట్టిన స్థలం నుండి కాక వేరే స్థలం నుండి సుధీర్ గారు మీకు ఉద్యోగం సిద్ధంగా ఉంది సోమవారం

రండి అని ఆహ్వానించారు. ఆశ్చర్యం కలిగింది. నేను అప్లై చేయలేదు. ఇంటర్వ్యూకి వెళ్ళలేదు గాని ఇదెట్లు సాధ్యము పొరపాటున నన్ను పిలిచారా? అని అడిగాను. మీ గురించి విన్నాము ఇంటర్వ్యూ చేసే సమయం లేదు ఒరాకల్ సబ్జెక్టులో పని చేయవల్సి ఉంటుంది. మీకు పని నేర్పిస్తాము చాలా కాలము మీకు పోస్టు ఉంచగలము అని అభయమిచ్చారు. ఇది కేవలం ప్రార్థన ద్వారా లభించిన గొప్ప అద్భుతము. దేవునికి కృతజ్ఞత చెల్లించాను. రాని పనులు శ్రద్ధతో నేర్చి ప్రేమను చూపుట దేవుని చిత్తము.

**హెవెన్లి గ్రేస్ పరిచర్య ఆరంభించుట :**

దేవునిని వెంబడిస్తూ నా సాక్ష్యం పంచుకొనుచూ ఉద్యోగ బాధ్యతలన్ని సమర్థవంతగా నిర్వహించే కాలంలో ఇండియా వారి మధ్య తెలుగు వారి మధ్య నెలకొకసారి కూడిక ద్వారా ఆరాధన వాక్య పరిచర్య, ప్రార్థనలు జరిగించాలనే ఆలోచన కొందరిలో కలిగింది. అందరము భారంతో ప్రార్థించాము. ఈ పరిచర్య ఉన్నది కలయిక అవసరమని ఎలిజబెత్ ఆంటీ ప్రార్థించి ప్రోత్సహించారు. అదే నెలలో ఆరంభించాలని దేవుడు తెలిపారు

భళా నమ్మకమైన మంచి దాసుడా అనే మాట ఇచ్చి అభినందించారు. మా సేవను దేవుడు అంగీకరించారు. ఆ రీతిగా హెవెన్లి గ్రేస్ పరిచర్య ఆరంభమై కొనసాగుతుంది.

ఒక్కసారి గతం నుండి నా జీవితాన్ని గూర్చి ఆలోచిస్తే ఇపుడు నా జీవితంలో లేనిది ఏమి ఉంది? మంచి ఉద్యోగము, అమెరికా సిటిజన్ షిప్ మంచి సంఘము, స్నేహితులు విశ్వాసులుగా ఉండి చూపు ప్రేమ ఎంత భ్యాగ్యమిచ్చిన దేవుడు ప్రేమామయుడు. నాలాంటి జీవితం ఎవరికైనా ఉందా? ఎన్నికలేని నన్ను రక్షించి నడిపించి ఉన్నత స్థితికి తెచ్చిన ప్రభువుకు నారక్షణ పాత్రను చేబూని కృతజ్ఞత చెల్లించగలను. నన్ను రక్షించి కాపాడుటకు నేను తగినవాడనా? అని కొన్ని సార్లు ఆలోచిస్తాను. అమెరికా కాలిఫోర్నియాలో డబ్లిన్ హెవెన్లి గ్రేస్ ఇండియా చర్చి మేమంతా నిర్వహించుకొని దేవునిని ఆరాధిస్తున్నాము. నా జీవితాన్ని ఒక ఉదాహరణగా తెలపాలని ఆశిస్తున్నాను. ఒక యజమానునికి 100 కుండలు వ్రేలాడుతున్నాయి అవి ఎండకు ఎండి వానకు తడుస్తున్నాయి. ఎండకు పగిలిన దాన్ని ఎ.సి రూముకు తెచ్చి పగుళ్ళన్ని ప్యాచ్‌లతో సరిచేసి

పాలు పోసి పెరుగు వేసి తోడు పెట్టారు. ఒక పార్టీలో గెస్టులకు వడ్డించారు. ఆ మూడింటిలో ఎంత భాగ్యం లభించిందని ఆనందించింది. ఆ కుండ వలె దేవుడు నన్ను ఆశీర్వాదకరంగా మార్చాడు. నా జీవితాన్ని ప్రభావితం చేసిన వారందరి పట్ల కృతజ్ఞతలు కల్గియున్నాను. ఎన్నిక లేని నన్ను ఘనమైన పాత్రగా మహదైశ్వర్యాన్ని నింపి అనేకులు ఆత్మీయ జీవితాన్ని ప్రభావితం చేయు విలువైన పాత్రగా మలచిన దేవుని స్తుతిస్తున్నాను. నా పరిచర్య కొరకు ప్రార్థించండి. దేవుడు మిమ్మును దీవించును గాక ఆమెన్.

# 22. శ్రమలో ఆదరించిన క్రీస్తు విశ్వాసి నమ్మిన క్రీస్తే నిజదేవుడని నేను నమ్మి సాక్షిగానున్నాను.

రఘు, రాజమండ్రి

**"నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు లోకమునకు వచ్చెను" లూకా 19:10**

ప్రభువు నామములో అందరికి వందనములు. నా పేరు రఘు నేనందించిన సాక్ష్యము దేవునికి మహిమకరంగా ఉండాలని నా దీన ప్రార్థన.



నేను చాలాసార్లు క్రైస్తవులు చెప్పే సాక్ష్యము వినేవాడిని కాని వారి దేవుడు వేరు మా దేవుడు వేరు కదా నాకు సంబంధం లేదని క్రీస్తును గురించి ఏనాడు తలంచలేదు. ఏ స్థానము ఇవ్వాలని పించలేదు. క్రీస్తే నిత్య జీవము రక్షణ ఇవ్వగల సజీవుడని నాకు చాలా కాలము వరకు తెలియదు.

నేను ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం సమీపాన పెంటపాడు అనే గ్రామంలో జన్మించాను. నాన్న గవర్నమెంటులో చిన్న ఉద్యోగిగా ఉండేవాడు. మేము ముగ్గురము సంతానములో చివరి కుమారుడను ఉద్యోగం ద్వారా వచ్చే జీతంతో మాకు విద్య చెప్పించేవాడు కష్టజీవిగా నాన్నను గౌరవించేవారము. క్రీస్తులేని మా కుటుంబంలో ఎపుడు అసంతృప్తి, అశాంతి, అసహనము వల్ల చీకటి బ్రతుకుగా భావించేవారము. సమాధానము, సంతోషము, నెమ్మది ఉండేది కాదు.

## 2. క్రీస్తు మాకు ప్రేమామయుడు అని తెలియుట:

మా కుటుంబాన్ని కదిలించి వేసిన దుర్ఘటన సంభవించింది. మా పెద్దన్నయ్య బి.ఎ. చదువును పూర్తి చేసుకొని ఉద్యోగ ప్రయత్నంలో హైదరాబాద్ వెళ్ళాడు. ప్రమాదవశాత్తు ఎలక్ట్రిక్ షాక్ వల్ల మరణాపాయ స్థితిలో అపొలో ఆసుపత్రిలో 11 రోజులుగా పడకపై ఉండి బాధపడేవాడు మేము నమ్మిన దేవుళ్లందరికి సవినయంగా పూజలు చేసి స్వస్థత కోరాము. ఏ విధమైన జవాబు రాలేదు.

మార్పు రాలేదు. క్రీస్తును ప్రేమించేవారి ప్రేమ ఎంత గొప్పదో మేము బాధలో ఉండగా ఒక స్త్రీ మాపై చూపింది. మా అన్నయ్య మరణమునకు సిద్ధమవుతుండగా మేమంతా దు:ఖ సాగరములో ఉండగా మమ్మలను సమీపించి మా ఆదరణ కొరకు ప్రార్థించేది. ఆమె చూపిన క్రీస్తు ప్రేమ మా హృదయమును తాకింది. ఆమె నమ్మిన దేవుడు కావాలని కోరుకున్నాము. ఆమె ప్రార్థన కన్నీటిలో కొట్టుకొనిపోయి ఒడ్డున చేరాను. ఆ తరువాత బైబిలు సత్యాలు తెలుసుకోగోరి బైబిలు చదువసాగాను. తన ప్రజలను తన పాపము నుండి తానే రక్షించును గనుక యేసే రక్షకుడు అని తెలుసుకున్నాను. యేసు క్రీస్తు అందరికి ప్రభువు అపొ 10:36 ఈ సత్యం గ్రహించాను. భూప్రజలందరు ఆయన ప్రజలు, ఆయన మేపు గొఱ్ఱెలు నేను క్రీస్తును రక్షకునిగా అంగీకరించకముందే నన్ను ఆయన ఎరిగియున్నాడని స్పష్టీకరించారు. ఒక ప్రాముఖ్యమైన సంఘటన ద్వారా నేను తెలుసుకొనగలిగాను. అదేమనగా ఒకసారి మా విద్యార్థుల బృందమంతా పిక్‌నిక్ వెళ్ళి సముద్రంలో స్నానం చేయదలిచాము. నీటిలోకి జారాక నేల అందలేదు నా కనుచూపు మేరల్లో ఎవరు కనిపించలేదు నన్నెవరు రక్షించగలరని భయపడసాగాను. ఆ క్షణంలో అజ్ఞాత వ్యక్తి తన పెద్ద చేతితో అందుకొని తక్షణము ఒడ్డుకు చేర్చారు. ఆ రోజుల్లో క్రీస్తు నాకు తెలియదు. ఒక స్త్రీ మా అన్నయ్య దగ్గర ప్రార్థించిన తరువాత మా దేవుళ్ళు రక్షించనందున అన్నయ్య యవ్వనంలో మరణించాడు. మాకు తీరని గాయము లోటుతో మా దేవతలందరిని వదిలి క్రీస్తునే ఆశ్రయించాము ప్రార్థించుట తెలుసుకున్నాము. ఒకసారి ప్రార్థించుచుండగా గతంలో సముద్రంలో నుండి ఒడ్డుకు చేరిన విధము జ్ఞాపకం వచ్చింది. క్రీస్తు అద్భుత హస్తం ద్వారా ఒడ్డుకు చేర్చారని తెలియజేశారు. ఎవరైనా నిత్యత్వం చేరాలంటే క్రీస్తు మాత్రమే ఆధారము. మనం చేసిన పాపం నుండి విడుదల పొందాలంటే ఒక వ్యక్తి మరణించాలి. శిక్ష కూడ భరించాలి. నా పక్షంగా క్రీస్తు శిక్ష భరించి మరణించారని నమ్మాను. నశించిన దానిని వెదకి రక్షించుటకు క్రీస్తు ఈ లోకానికి వచ్చారు. అందును బట్టి దేవునిని సదా స్తుతిస్తున్నాను. భక్తితో క్రీస్తును అంగీకరించాను. గాని సంపూర్ణ రక్షణానుభవం గురించి తెలియదు. ప్రభువు నన్ను ప్రేమించుచున్నారు గనుక నన్ను కనిపెట్టి చూచుచున్నారు.

**క్రీస్తు దర్శించుట :** నాకు ఆయన ముఖ దర్శనము కల్గింది. సిలువలో వ్రేలాడుచూ తలపై ముళ్ళ కిరీటము ధరించి రక్తము ముఖముపై కారుట ఆ దీన స్థితిలో ఉన్న క్రీస్తును చూచాను. క్రీస్తు సజీవుడు అందువలననే నేను చూడగలుగుతున్నాను. నేను పాపిని నా పాపాలు పోగొట్టుటకు సిలువపైఎన్నో శ్రమలు భరించావా ప్రభువా అని ప్రార్థించిన వెంటనే నా పశ్చాత్తాప ప్రార్థన అంగీకరించి నా హృదయంలో శాంతి, సమాధానం కలుగజేశారు. అదే రక్షణానుభవం అని నమ్మాను. మా కుటుంబంలో ఆనందం సంతోషం పొందుకున్నాము. ప్రతి విషయంలో విడుదలనిచ్చారు. ఆయనతో పాటు జీవించాలని కోరి మనకు రక్షణ ప్రణాళిక ద్వారా నిత్యజీవము అందించుటకు ఇష్టపడిన క్రీస్తు ప్రేమా స్వరూపి. ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేసిన యెడల ఏమి లాభము? మన ఆత్మకు అది నష్టము. ఆసక్తి గల దేవుని పరిచయం చేయుటకు నేను ఈ సాక్ష్యాన్ని మీకు తెలియచేస్తున్నాను. ప్రతి చదువరీ పరలోకం చేరాలని నా దీన ప్రార్థన. ఆమెన్.

# 23. క్రీస్తు రక్తము యొక్క శక్తి నా శరీరంలో ప్రవేశించగా అద్భుత స్వస్థత లభించింది. దేవునికి స్తుతి కల్గుగాక

కిరణ్మయి రఘు, రాజమండ్రి

**"నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన వ్యసనములను వహించెను మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచ బడెను మన దోషములను బట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగు చున్నది."**

**యెష 53:4-5**



**పరిచయం :** ఆశ్చర్యకరుడు, ఆలోచన కర్త, అద్భుతాలు చేయు క్రీస్తునకే సదా మహిమ కలుగును గాక ప్రభువు నామములో అందరికి వందనములు.

నా పేరు కిరణ్మయి మా తల్లిదండ్రులు క్రైస్తవులు బాల్యం నుండి విశ్వాస క్రమంలో నన్ను తమ్ముడిని పెంచారు. నాన్న టీచరుగా, పాస్టరుగా పని చేసి ఆత్మ జాలరిగా ఉన్నారు. మంచి విద్యాభ్యాస మిచ్చారు. అన్నయ్య మంచి చదువు చదివాడు గాని క్రీస్తు పిలుపునందుకొని ప్రభుని సేవించుచు అనేక యువకులకు ఆదర్శంగా నిలిచి మంచి సేవ చేయుచూ ఆనందిస్తున్నాడు.

నేను యంబిఏ చదివే రోజుల్లో నాతో పాటు హిందువుగా ఉండి క్రీస్తు ప్రేమకు ఆకర్షించబడి అన్నయ్య మరణము కృంగదీయగా క్రైస్తవ స్త్రీ ప్రేమతో ప్రార్థించి ఈ కుటుంబ రక్షణ భారం కల్గియుండగా అందరు క్రీస్తును వెంబడించి నందున నా భర్త రఘు ఇష్టంతో మా తల్లిదండ్రులను సంప్రదించి క్రైస్తవ వివాహం చేసుకొనుట ప్రభువు చిత్తమయినది. మా వివాహ జీవితంలో బిడ్డలకై వేచియున్నాము. వాగ్దానమిచ్చారు. దేవుడు నెరవేరుస్తాడని ప్రగాఢ విశ్వాసము.

అకస్మాత్తుగా వ్యాధి బాధితురాలనై మరణం అంచును తాకగా క్రీస్తు అద్భుత స్వస్థతనిచ్చారు. నేను రాజమండ్రిలో నా భర్తతో ఉంటూ ఎలక్ట్రిక్

డిపార్టుమెంట్‌లో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్‌గా ఉద్యోగములో స్థిరపడ్డాను ప్రభువు ప్రేమలో సాగిపోతున్న రోజుల్లో 2017 సం॥ ఏప్రిల్‌లో జ్వరం వచ్చింది. 4 రోజులుగా జ్వరం తగ్గలేదు 4వ రోజు కళ్ళు తిరిగి పడిపోయాను. కళ్ళు కనబడలేదు, మాట రాలేదు. మృతురాలిగా పడియున్నాను. మరొక పెద్ద ఆసుపత్రికి మార్చారు. మల్టిపుల్ ఆర్గాన్స్ ఫెయిల్యూర్‌లో 3వ స్టేజిలో ఉందన్నారు. శరీరంలో ఒకొక్క అవయవం క్షీణించిపోగా మరణం తప్పదన్న రోగము అకస్మాత్తుగా ఆవరించింది. గుండె, కిడ్నీ, లివరు, ఊపిరితిత్తులు పాడయిపోయాయి. రక్తపోటు 50 ఉంది. సుగరు 350 పైగా ఉంది. శరీరంలోని రక్తము ఇన్‌ఫెక్షన్ వల్ల విషపూరితంగా మారి పనిచేయుట వల్ల నీరు ఆగిపోయింది. కడుపు ఉబ్బిపోయింది. బ్రతుకుట అసాధ్యమని డాక్టర్లు చెప్పారు. ఒక గంట బ్రతుకుటకు మందు ఇస్తామన్నారు. వెంటనే కాకినాడ హెూప్ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. వెంటిలేటర్లు పెట్టారు. ఒక అవయముకు వైద్యం అందిస్తే మరొక అవయవం పాడు కావచ్చు ఈ సమయంలో అందరు కన్నీటితో ప్రార్థన చేస్తున్నారు. సంఘమంతా కన్నీటితో ప్రార్థిస్తు ఉండగా డాక్టరు వచ్చి సమాధికి సిద్ధపరచుకోమని తెలియ చేశారు. నా పరిస్థితి నాకే అర్థమవడం లేదు. మూల్గుచూ ప్రార్థన చేశాను. నా ప్రార్థన దేవుడు ఆలకించాడు. నా యీ సాక్ష్యము ప్రభువును రుచి చూచి ఎరిగితిని అన్నారు ఒక భక్తుడు దాని రుచి తేనె కంటె మధురము అన్నారు. అది వారికి స్వీయానుభవం గనుక నమ్మాలి. మత్తుమందు ఇచ్చి ఆపరేషన్లు చేయుట ప్రావీణ్యత నేడు పొందారు గాని దానిని 1872లో కనుగొన్న శాస్త్రవేత్త అనుభవంలో మత్తుమందు తయారు చేసాక జంతువులపై ప్రయోగించిన తరువాత మానవులకందించారు. ఆ శాస్త్రవేత్త మందును నమ్మించుటకు తన శరీరంపై ప్రయోగించి తన స్నేహితునితో ఆపరేషను చేయించుకొని ఫలితాలు పొందాక ప్రపంచంలోనికి పంపారు. నేడు నేను స్వస్థతను స్వయంగా అనుభవించి క్రీస్తు అద్భుత రక్త శక్తి ప్రభావాన్ని తాకాను గనుక మీకు వివరించుటకు సాహసిస్తున్నాను. నా యీ సాక్ష్యము మరణించబోవు వ్యక్తుల మనోభావాలు ఎలా ఉండాలో తెలుసుకొనుటకు ఉపకరించగలవని నా ఆశ. ప్రతి వ్యక్తి పరలోక అనుభవాన్ని తెలుసుకొని ఈ లోకంలో యధార్థతతో, పవిత్రంగా జీవించుటకు నేర్చుకోవాలి. మనం చదివే బైబిలు గ్రంథంలోని

వాక్యాలు విన్నపుడు అవి మనలో జీర్ణం కావాలి. మూలుగలతో దూరిపోవు నంతగా ప్రభావితం కావాలి. వాక్యం రెండంచులు గల ఖడ్గము మూలిగలతో దూరి పోగలదు శరీరంలో జీవ కణాలు ఉంటాయికద కొన్నిరకాల జీవ కణాలు పుడుతూ ఉండాలి. క్రొత్తవి ఉత్పత్తి కావాలి. బోనులో టెస్టు చేసి రక్తం గురించి వివరిస్తారు. ఆ మూలుగు నుండి జీవం కల్గించగలరు. ఐ.సి.యులో ఉంచారు గాని వైద్యం అవయవాలు అందుకునే స్థితిలో లేవు. నా భయంకర రోగముతో ఉన్నపుడు నేను గ్రహించిన గొప్ప సత్యమేమనగా వాక్యం శ్రద్ధగా వినాలి, ధ్యానించాలి. నా కొరకు దావీదు భక్తుడు ఈ వాక్యాన్ని వ్రాసారా అని స్తుతించాను.

సమాధిలో నుండి నీ ప్రాణమును విమోచించుచున్నాడు. కీర్తన 103:4

సమాధికి చేరువగా ఉన్న నన్ను విమోచించుచున్నాడు నీవు ఈ వాక్యం విని జీర్ణించుకోగల్గితే నిన్ను విమోచించగలడని నమ్ము ఇది సత్యము.

పాత నిబంధన కాలములో బలులనర్పించుట నైవేద్యాలనర్పించుట పరిపాటి అతి పరిశుద్ద స్థలంలో మందసం వద్ద ప్రోక్షించి పాప పరిహారార్ధ బలులు అర్పించేవారు. ఇటీవల జర్మనీ శాస్త్రవేత్త మందసం ఉనికిని కనుగొన్నాడు. ఆ వివరాలన్ని సత్యాలు అని ఋజువు చేస్తున్నాయి. ఆ కనుగొనిన మందసం మధ్య భాగంలో రక్తపు మరకలు ఎండిపోవుచున్నవి. అవి ప్రయోగశాలలో పరీక్షించగా సిలువ వేయబడిన గొల్గాతా కొండ దగ్గర కపాలమనే స్థలము గుహ వల్ల దొరికాయట. వారి పరిశోధనలో రెండు స్టేట్ మెంట్లు తెలిపారు. మక్కాబి రివల్యూషన్ ట్యూబ్ లో చూడగలరు. ప్రతి మానవుని రక్తంలో క్రోమోజోములు ఉంటాయి. ఎక్స్ క్రోమోజోములు స్త్రీలకు వై క్రోమోజోములు పురుషులకు ఉంటాయి. 23, 23, కలిపి 46 ఉంటాయి.

జర్మన్ శాస్త్రవేత్తలు కనుగొనిన రక్తంలో 23+1=24 క్రోమోజోములున్నాయి. ఎక్స్ క్రోమోజోము మరొకటి మాత్రమే అదనంగా ఉన్నదంట. పరిశుద్ధాత్మ ద్వారా దేవుని అనుగ్రహంతో మరియ గర్భం ధరించింది. ఆ రక్తము 2019 సంవత్సరాల క్రితం సిలువలో కార్చిన రక్తపు మరకలను సృష్టీకరించారు. బ్రతికిన వ్యక్తి శరీరములో రక్తమునకు జీవముంటుంది. చనిపోయిన వారి రక్తంలో జీవపు చాయలుంటాయంటారు. జర్మన్లు పరీక్షించిన రక్తంలో

జీవకణాలు కొట్టొచ్చినట్లు కనిపించుటలో పరమార్థం క్రీస్తు నేటికి సజీవుడై యున్నాడు. నా శరీరము కదలిక ఉండరాదని త్రాళ్ళతో కట్టి బంధించి అన్ని ప్రాంతాల్లో ట్యూబులు తగిలించారు. నేను అసహాయ స్థితిలో జీవచ్ఛవంలా పడియున్నాను. నాలో అంతర్మాతలో మూలుగుల రూపంలో ప్రార్థించాను. మనదేవుడు గతంలో ఇశ్రాయేలియుల మూలుగు విన్నాడు. మనము మూల్గులతో చెప్పేది తప్పక విని జవాబిస్తాడని నమ్మాలి.

ప్రభువా నీ విలువైన రక్త ధారలలో ఒక బొట్టు రక్తం జీవం కోల్పోతున్న నా రక్తంలో కలపండి నాకు నమ్మకముంది, నీ రక్తం నన్ను బ్రతికిస్తుందని మౌనంగా ప్రార్థించాను. ఆ క్షణం నా ప్రభువు నా హృదయవేదన విన్నాడు. ఉన్నత సింహాసనం విడిచి దిగి వచ్చాడు. అప్పటికే 5 రకాల మిషన్లు బీపింగ్ శబ్దానికి అందరూ దూరంగా ఉండేవారు. ఆ క్షణం అద్భుతం ఊహించని ఘడియలో జరిగింది. నా జీవితానికి మలుపునిచ్చిన అద్భుతము. టప్ అనే శబ్ధం విన్నాను, అది నా తల మీద పడుతున్నట్లు గ్రహించాను అప్పటి వరకు చెవి, నోరు పని చేయలేదు. కండ్లు కనబడుట లేదు. అన్ని అవయవాలలో నూతన జీవము ప్రవేశించిందని గ్రహించాను నా కళ్ళు తెరిచాను. చెవులకు బీపింగ్ సౌండు ఆగిపోయింది. కిడ్నీ పని చేయలేదని డయాలసిస్ కొరకు సిద్ధంగా ఉన్న నర్సులు అవాక్కయ్యారు. ఊపిరి సరిగ్గా పీల్చుకోగలిగాను. రక్త పరీక్షలు నార్మలు అయ్యాయి. గతంలో నేను బ్రతికితే 3 నెలలు ఐ.సి.యులో ఉండాలన్నారు. సరిగ్గా 3 రోజులలో మామూలు ఆరోగ్యం పొందగా 15వ రోజు ఉద్యోగంలో చేరాను. అంత వరకు నా జబ్బు సంగతి తెలియక సరైన నిర్ధారణ చేయనందున ఏ మందులు వాడలేదు. ఏ డాక్టరు దగ్గరకు వెళ్ళలేదు మరణపు పడక నుండి నన్ను పడక ఎత్తుకొని నడువు నీ పాపాలు క్షమించబడినవని క్రీస్తు చేసిన అద్భుతమే నాకు సంభవించింది. హల్లెలూయా గొప్ప పరలోక దర్శనాన్ని చూపారు.

నేను బెడ్ మీద ఉన్నపుడు నా కండ్లు కనబడని స్థితిలో ఉన్నా మనోనేత్రాల ద్వారా పరలోకపు దర్శనాన్ని వివరించగలిగాను. వెలుగు నాముందుండి దేవదూతల ఉనికిని చూచాను. సూర్యకాంతిని మించిన గొప్ప వెలుగును చూచాను.

ఈ భూమిపై పడిన తాపత్రయాలు నా ఆత్మకేమి సహాయపడలేదు. నేడు అబద్ధంతో కలిగిన లోకంలో జీవిస్తున్నాము. మరొక ముఖ్యమైన అనుభవ మేమనగా అనేక ఆత్మలు పైకి పయనిస్తున్నాయి. ఆ పైన చీకటివలయముంది. అంతా ఆకర్షితులై లోపలికి వెళ్తున్నారు. నా శరీరము నా ఇష్టం అని తలంచ గలము గాని మన శరీరంతో చేసిన పనులు ఆత్మపై ప్రభావం కనబరుస్తాయి. ముద్ర వేస్తాయి. మంచి చేస్తే తెల్ల ముద్రగాను, చెడు చేస్తే నల్ల ముద్రగాను ఆత్మపై పడుతుంది. అపుడే గొఱ్ఱెపిల్ల రక్తమును చూచాను. క్రీస్తు కార్చిన రక్తమునకు సాటియైనదేది లేదు. ఆ రక్తం పడిన నల్ల మచ్చలన్ని సమసి పోతున్నాయి. అదే క్రీస్తు రక్తం పాపాల్ని పరిహరించు శక్తి గలది. ఈ అనుభవాలన్ని దర్శనంలో చూచాను.

అక్కడ చేరిన ఆత్మలన్ని ప్రభువామాకొక అవకాశమివ్వండి అని ఎలుగెత్తి ఏడ్చుట చూచాను. నేడు అనే సమయముండగానే క్రీస్తును చేరి ఆయన రక్తంలో కడుగబడి రక్షణపొంది పాప క్షమాపణ కల్గిన అనుభవం వలన నిత్య జీవముంటుంది. మరే దారి లేదని అందరు గ్రహించి జాగ్రత్త పడాలి. ఆ ఆత్మలు ఏడుస్తూ మాకెవరు రక్షణ ఆవశ్యకత చెప్ప లేదు. చదువు గురించి వ్యవహారాలు నేర్పారు. ఆధ్యాత్మిక జ్ఞానమివ్వలేదు అని ఆరోపణ చేశారు. ఇస్సాకు నుండి దీవెనల ఆశించి ఏమీ మిగలలేదా అని ఏశావు ఎలుగెత్తి ఏడ్చాడు. ఆ స్థితి రాకూడదు. నేను మరణ పడకపై ఈ వాక్యం ధ్యానం గురించి ఆలోచించి ప్రభువును ప్రార్థించాను ధన్యులు కండి అన్ని కాలాలలో ఆదుకొను నాయకుడు క్రీస్తే నేను పొందిన ధన్యతకై దేవుని స్తుతిస్తూ మీకై ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

# 24. రక్షణనిచ్చేది రక్షకుడగు క్రీస్తనియు స్వస్థత ద్వారా సజీవుడని మాట్లాడి సంరక్షించు ప్రభువని తెలిసికున్నాను

**శ్రీమతి సుభాషిణి, కొత్తపల్లి, చిలకలూరి పేట**

**"ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్మును ఆదరించెదను యెరూషలేములోనే మీరు ఆదరించబడెదరు" యెష 66:13**

**పరిచయం :** క్రీస్తునకే సదా మహిమ కలుగును గాక ప్రభువు నామములో అందరికి వందనములు.



నా పేరు సుభాషిణి నామకార్థ క్రైస్తవురాలిగా జీవించిన బాల్యమును బట్టి నేను చింతిస్తున్నాను.

తాత అమ్మమ్మలు జాఘువాగారు మార్తమ్మగారు క్రైస్తవులుగా ఆనాటి మిషనరీ భక్తులలోని వారు సేవలు చేసి ఆ ప్రాంతంలో గొప్ప విశ్వాసులుగా ఆత్మ జాలరులుగా జీవించారు. అనంతవరము ప్రక్క గ్రామాలలో హిందువులను ప్రభువు నొద్దకు నడిపించారు. వారిలో కోయి అన్నపూర్ణమ్మ గారు సాయమ్మ గారు ఉన్నారు. మా పిన్ని జొన్నలగడ్డ తాలమ్మ దైవసేవ చేస్తూ మంచి ప్రార్ధనాపరురాలిగా జీవించి ఆమె జీవితం ద్వారా ఎందరికో ఆశీర్వాదకరంగా ఉంది.

నా తల్లి దండ్రులు మమ్మిలను అనగా అన్నఅక్కను నన్ను ప్రేమగా చూచేవారు. బాల్యం చాల ఆనందంగా గడిచింది .అన్నయ్యా అక్క చాలు మూడవ గర్భము వద్దనుకొని గర్భస్రావం కై మందులు మ్రింగారు. చివరికి నాటు మందులు వాడారు. అమ్మ ప్రసవించు సమయంలో సునామి వలె రక్త స్రావమయి ఆ రక్తపు బట్టలు నాన్న ఉతికే వారు. ఈ పరిస్థితిలో మా అమ్మ అమ్మాయి బ్రతికేవుందా నేను వద్దనుకున్నా బిడ్డగా పుట్టాను గాని నా సృష్టి కర్త గర్భంలో పిండం నుండగా నన్ను ఎరిగిన వాడినని అతి అందవికారంగా బ్రతికి బయట పడినను కళ్ళు మూసుకొని పోయి కురూపిగా ఉన్న నన్ను చూచి చాల అసహ్యించుకున్నారట. ప్రభువు నన్ను బ్రతికించారు. తల్లి వాడిన నాటు మందుల ప్రభావము నాకీస్థితికి దారితీసింది. తలనిండ పుండు వాసనతో

నుండగా అమ్మమ్మ ప్రేమతో చూచేది. ఆమె ప్రేమకన్నా ఆమె అక్క బాలవితంతువుగా పెంపక బాధ్యత వహించిందట

అమ్మ నాన్న సరిగ్గా చూడనందున పెద్ద అమ్మమ్మ రకరకాల వైద్యం చేసి నన్ను బ్రతికించాలని తపనతో గడిపేది. దేవుని దూత వలె ఆమె నాకు పరిచర్య చేసింది. అనేక ప్రాంతాల నుండి మందులు తెప్పించేవారట. నరసరావుపేటలో రాయి దూత గారి మందు వాడిన తర్వాత కురుపులు వాసనా పూర్తిగా పోయి ఆరోగ్యంగానున్న నన్ను చాల ప్రేమించేవారు. నన్ను శోభారాణి అని పిలిచేవారు 7 వ తరగతి వరకు పసమారు లో చదివిన తరవాత పై తరగతులకు చిలకలూరు పేట జాన్ డేవిడ్ గారి ఏ.ఎం.జి హాస్టల్‌లో చేరాను. నా జీవితం లో నా పుట్టుక మొదటి అద్భుతం అయితే సముద్రంలో స్నానము చేస్తూ జారి పోయి దొరికాను.

ప్రమాదాలలో దేవుడు కాపాడారు నేను దేవుని ఉనికి గ్రహించలేదు నేను హాస్టల్ లో నుండగా పిల్లలను దగ్గర లో నున్న సముద్ర స్నానానికి తీసికొని వెళ్లారు. నేను మునిగి స్నానము చేయు సమయంలో పెద్ద అల నన్ను లోనికి తోసింది. అనుకోని రీతిగా "యేసయ్య, నేను చనిపోతున్నాను కాపాడు" అని బిగ్గరగా అరిచాను. దగ్గరగా ఉన్న జాన్ డేవిడ్ గారు విన్నారు.

వెంటనే నన్ను వెదకుచు నా లంగా దొరకినందున దాని పట్టుకొనుటలో అయన కళ్ళద్దాలు పర్సు పోయాయి. నేను పాల్ అని నాన్న గారి పేరు చెప్పగానే "అమ్మ, మరణిస్తే మీ నాన్న గారు నా స్నేహితుడు కదా! ఏమి జవాబు చెప్పగలిగే వాడిని? దేవుడే నిన్ను కాపాడాడు అని తెలిపారు. దేవుని పాటలు పాడేదాన్ని గాని నామకార్ధ ప్రార్ధన చేసికొనేదాన్ని గాని క్రైస్తవుల పట్ల ప్రేమ భక్తి ఉండేది కాదు. నాకున్న స్నేహితులంతా హిందువులే గనుక వారితో పూజలు చేస్తూ వారి దేవాలయాలకు వెళ్లేదాని. దగ్గరలో అంకాలమ్మ దేవతకు బట్టలు అర్పించి మొక్కుబడులు ఇచ్చుట సరదగా ఉండేది. దూరంలో ఉన్న ఆంజనేయ స్వామి పూజకు కోటప్ప కొండకు వెళ్లేదాన్ని. నాగులచవితి పండుగ సమయంలో పుట్టలో పాలు పోసేదాన్ని. ఒంటపల్లి పిచ్చమ్మ సోది చెప్పేది. నిమ్మకాయల మంత్రాలు ఇవ్వన్ని చేయుటకు సిగ్గుపడలేదు. భయంకర పాపం విగ్రహారాధన చేశాను.

నా తల్లి కూడా నన్ను గద్దించేది కాదు. ప్రార్ధన లేని కారణము కాగా నా

అక్క ఆరంభం నుండి చాలా క్రైస్తవ విశ్వాసిగా పిన్ని తో కలిసి ప్రార్థించుట పాటలు ఆరాధనలో క్రీస్తును వెంబడించేది. ఆ రోజు అమ్మ నాన్న కొన్ని నెలల తేడా లో మరణించగా చాల ఒంటరినైయ్యాను. నా ఆదరణకై అక్క ఇంటికి వెళ్లగా నన్ను పట్టుకొని ఏడ్చింది. నా పాప జీవితం గురించి హెచ్చరించి క్రీస్తుని ప్రార్థించుకోమని చెప్పింది.

**క్రీస్తుపై నమ్మిక ఆరంభమైయింది:**

నా అక్క గొప్ప ప్రార్థన పరురాలు ఆత్మలో పాటలు దేవుడు పరిశుద్ధాత్మతో అందిస్తే శ్రావ్యంగా పాడేది. ఆమెకు గర్భసంచిలో దోషముంది ఆపరేషన్ చేయాలనీ డాక్టర్లు చెప్పగా యేసునామంలో కన్నీటితో ప్రార్థించగా ప్రభువు తలపై చేతులుంచి, దీవించిన దర్శనం చూడగా సంపూర్ణ స్వస్థత లభించింది ఆ సంఘటన చూచిన నేను ఆ క్రీస్తును వెంబడించ దలిచాను.

**గర్భ సంచిలో దోషము చికిత్సలో క్రీస్తు హస్తాన్ని చూచుట :**

నాకు అనారోగ్యం వల్ల నీరసించగా డాక్టరు పరీక్ష చేయించగా గర్భసంచి తీయవలసినదిగా తెలిపారు. చాలా భయం కలిగింది. ఎన్నో సంవత్సరాలుగా క్రీస్తును ఎరుగని స్థితిలో ఉండి నా 46వ యేట శ్రమలో దేవునిని ఆశ్రయించుటకు సిగ్గుగా ఉంది. అక్కా, నీవే నా కొరకు ప్రార్థించు నీవు నమ్మిన దేవుడు గొప్పవాడు నాకు సహాయము చేయుననే నమ్మకం కల్గుతుంది అని అడిగాను. ఆరోజు అభయమభయమెపుడుఆనందమానందమౌగ అనే పాట పాడింది. సంతోషంతో చెల్లి ప్రభువు నీతో ఉంటారు. భయపడకుము అని అభయమిచ్చింది. అకస్మాత్తుగా నాకు కూడా పాపం జ్ఞాపకం రాగా క్షమించమని అడిగాను. నీరక్తమే నీ రక్తమే నన్ శుద్ధీకరించున్, యేసు రక్తమే జయం. క్రీస్తును నమ్ముకుంటున్నాను గాని హిందు పూజలు చేయాలని స్నేహితులు ఫోను చేస్తే వారు దొరకలేదు. నాకు ఆపరేషన్ చేశారు రక్త స్రావం అధిక మయిందన్నారు. మూడు రోజులు ఐ.సి.యులోనే ఉంచారు. ఆదివారంనాడు ఒక డాక్టరు నన్ను చేరి పరీక్ష చేసి విసిగించారు చాలా ఏడ్చాను. అతను సెలైన్ అని చెప్పి గ్రీను మందు ఎక్కించగా తెలియకుండానే అరిచాను. అది విషమని తేలింది. సాతాను అనుచరుడు నాకు తెలియకుండనే చంపాలనే ప్రణాళిక కల్గి ఉన్నాడని తెలిసింది. అక్కను ప్రార్థించమని నేను ఆమెన్ అన్నాను

నేను బ్రతుకుట క్రీస్తు చిత్తమని గ్రహించాను. ఆ క్షణంలో శ్రమలో నా పాప జీవితాన్ని గుర్తించి ఒప్పుకొని క్షమాపణ కోరాలని క్రీస్తుకు శ్రమలో మొఱపెట్టాలని ఆయన ఆశయమని బాగా అర్థమయింది.

నా నోట నుండి అనుకోని రీతిగా భక్తుల పేర్లు వచ్చాయి. యిర్మియా, మోషే, ఏలియా, పౌలు వీరంతా ఎవరు? అని అక్కను అడిగాను. నాకు బైబిలు జ్ఞానం లేదు కాబట్టి వారు భక్తులు అని తెలిపింది. ప్రభువు నాలో ఉన్నారని నన్ను క్షమించారని గ్రహించి స్తుతించాను. ఆపరేషన్ తరువాత ఏదో సమస్య ఉంది మరలా ఆపరేషన్ చేయాలి అన్నారు. నాకు భయం కల్గింది వేరొక డాక్టర్‌ను సంప్రదించాను. మొదటి డాక్టరు పొరపాటు వల్ల లోపల కొంత భాగం కుళ్ళిపోయిన వాసన వచ్చేది. క్యాన్సర్ అని అనుమానించారు. రెండవ డాక్టరు దయతో ప్రేమతో చూచి మొదటి డాక్టరును సంప్రదించగా పొరపాటు అయింది మా టీము వారే చేశారు మా ఆసుపత్రి పేరు బయటికి రావద్దు అన్నారు. నాలో మార్పుకోసం తగ్గింపు కలిగిన భక్తి జీవితాన్ని పునాదిగా ప్రభువు మార్చారు. ఒక రాత్రి ప్రార్థించే సమయంలో కృప అని వినిపించింది. నాకు అర్థం కాలేదు అక్కతో చెప్పాను. నేను ఆస్పత్రిలో ఉన్నపుడు అక్క కొడుకు నాకు సపర్యలు చేస్తూ చాలా ప్రేమ చూపాడు. నాకు వివాహమగుట టీచరుగా స్థిరపడుట ఇద్దరు బిడ్డలకు తల్లిగా దీవెనలు పొందుట ప్రభువు దయ. వారిని నా వలె కాక క్రీస్తు ప్రేమలో పెంచుటకు దేవుడు కృప చూపారు. అక్క నాకు కృప గురించి చెప్పింది. అర్హత లేని వారికి యోగ్యత లేని వారికి అందించే దయ కృప అన్నది. నిజముగా నేను అయోగ్యురాలను ప్రధానమైన పాపిని నన్ను క్షమించి కరుణించిన క్రీస్తు ప్రేమను వర్ణించగలనా? తగినంత కృతజ్ఞత కలిగి స్తుతించగలనా? అమూల్యమైన ప్రేమ, అద్భుతమైన ప్రేమ క్రీస్తు ప్రేమ అని తెలుసుకోగలిగాను. నా గర్భసంచిలో పరీక్ష చేసి క్యాన్సర్ ఉందని డాక్టర్ తెలిపారు.

లోపల చెడు తీయాలని మరలా ఆపరేషన్‌కు సిద్ధం చేశారు. నాలో క్రీస్తు పట్ల అచంచల విశ్వాసం కలిగింది. ఏ శ్రమ అయినా దేవుడు తోడుగా ఉండి ఆదరించగలడని అభయముంది. ఒక పాస్టరు గారు నా పడక దగ్గర ప్రార్థన చేసి బైబిలు ఇచ్చారు. బైబిలు చదివి వాక్యం వినిపించి ధైర్యం చెప్పారు.

ఆయన వెళ్ళిన తరువాత ఆ బైబిలు పట్టుకొని ప్రభువా నాకు మంచి వాగ్దానం ఇవ్వండి అని ప్రార్థించి తెరిచాను. అదే వాక్యం వచ్చింది. చాలా ఆశ్చర్యం కలిగింది.

కుమారీ ఆలకించుము ఆలోచించి చెవియొగ్గుము నీ స్వజనమును నీ తండ్రి ఇంటిని మరువుము. ఈ రాజు నీ ప్రభువు అతడు నీ సౌందర్యమును కోరినవాడు అతనికి నమస్కరించుము. కీర్తన 45:11

దేవుడు నన్ను కోరాడు గనుక నేను నమస్కరించాలని గ్రహించాను.

నదివలె సమాధానము వచ్చు గాక అనే అభయ వాక్యము పొందాను. దేవునిని స్తుతించాను. నా బిడ్డలు రాజ, మమతలను దగ్గరకు పిలిచి దేవునిని ప్రార్థించండి అందరితో ప్రేమగా సమాధానంగా ఉండాలని చెప్పాను. ఈ సారి ఆపరేషన్ చేయు డాక్టర్ గారు ప్రభువుపై నేను ఆధారపడినందుకు వారికి నాపై శ్రద్ధ కల్గినందున ఆపరేషన్ చేసి కుళ్లిపోయిన దానిని తీసి మరలా కుట్లు వేశారు. నా పిల్లలు సరిగా ఆహారం వండేవారు కాదు. ఆకలితో ఉన్నారని బాధపడి ప్రార్థించేదాన్ని. త్వరలో నాకు కుట్లు విప్పి ఇంటికి పంపుతూ బిడ్డలను బాగా చూసుకో అన్నారు.

### 3. క్షేమముగా ఇల్లు చేరి నా ఉద్యోగంలో చేరి సాక్ష్యమిచ్చుట :

నా ఆపరేషన్ రెండవ సారి జరిగిన తరువాత నాలో దోషం పోయింది. శారీరకంగా, ఆత్మీయంగా పూర్తి స్వస్థత పొందాను. కాని నా శరీరము కృంగి కృషించింది. గతం విన్నవారంతా నేను బ్రతకనని మరణించక తప్పదని తలంచిన వారంతా నాలో క్రొత్త బలం క్రమంగా వచ్చిన తరువాత క్రీస్తు నాలో ఉన్నందున వింత కాంతిని చూచి ఆశ్చర్యపడ్డారు. స్కూలుపరంగా జోనల్ ఆటల వేడుకలో నేనే అనౌన్స్‌మెంట్స్ చెప్పిన విధానం చూచి హిందువులు అధికారులు అమ్మ, దేవుడే నీకు మరొక ప్రాణం ఇచ్చారు నీ రూపం మార్చి క్రొత్త ఉత్సాహం తలాంతులిచ్చారని అభినందించారు. ప్రతిచోట క్రీస్తు కొరకు సాక్షిగా జీవించసాగాను. సాక్ష్యమిచ్చెదా స్వామియేసు దేవుడనుచు ఇదే పాట పాడేదాన్ని. దైవజనుడైన రాజరత్నం గారి సహవాసంలో నా స్వస్థత కొరకైన కృతజ్ఞత కూడికను ఏర్పాటు చేశాము. ప్రతి విషయాన్ని పేపరుపై వ్రాసుకున్నాను.

సహవాసమునకు మిమ్మును పిలిచినవాడు నమ్మకస్థుడు గనుక మంచి

సహవాసం అందించు మందిరాన్ని దేవుడు చూపించారు. పాస్టరు కాలేబు రాజు గారి ఆధిపత్యంలో నిర్వహించబడు క్రమమైన ఆరాధన ఉపవాస కూడికలు సంపూర్ణ రాత్రి ప్రార్థనలలో ఎడతెగక దేవుని స్మరిస్తూ విశ్వాస జీవితంలో సాగిపోతున్నాము.

దేవుడు ఒకరి జీవితంలో శ్రమలు ఎందుకు అనుమతిస్తారు అనే ప్రశ్న అన్యులు నన్ను అడిగే వారు. దానికి పాస్టరు ప్రసంగం ద్వారా విన్నాను

ఒక శిల్పం చెక్కబడేది ఒక రాతి నుండి ఆ రాయికి ఎన్నో దెబ్బలు తగిలితే గాని శిలగా మారదు. శ్రమలు ఆ రాయి భరిస్తుంది కాబట్టి శిల్పంగా మారింది.

ఈ స్తుతి కూడిక శ్రమల వల్ల క్రీస్తు రూపంలోకి మార్చబడి రూపాంతరం చెందాలంటే శ్రమలు అవసరం, ఎంత గొప్ప పోరాటమో అంత గొప్ప విజయము.

**నా జీవితంలోని కొన్ని అద్భుత అనుభవాలు :**

ఎ) క్రీస్తునన్ను వెంటాడి రక్షించుకొని నడిపించి సాక్షిగా మార్చిన రోజుల్లో మరొక శోధన ఎదుర్కొన్నాను. టి.వి. ఏకాగ్రతతో చూస్తుండగా పొరపాటున వేడినీళ్ళు చేతిపై పడి బాగా కాలింది వెంటనే ప్రార్థన నూనె రాసాను. పాట పాడుకుంటు ఆసుపత్రికి వెళ్ళి చూపించుకున్నాను శ్రమ భరించాను

నా ప్రాణేశ్వరా జీవితంలో నీతో నడవాలని ఉంది నా దేవుని ఆలయమందు వర్ధిల్లుచూ దేవుని స్తుతిస్తూ సాగిపోతున్నాను. కాలిన ఎడమచేయి మొత్తం నరాలు బయటికి వచ్చాయి. కట్టు కట్టారు 3 రోజులలో చేయి ఎండి పోయింది. ఆదివారం సాక్ష్యం చెప్పాను. మూడు రోజుల తరువాత చీము పొక్కులు ఏర్పడి కుళ్ళి పోయిన చేతిని డాక్టరుకు చూపించాను మంచి ఆయింటుమెంటు ట్యూబ్ ఇచ్చి రాయమన్నారు. పాస్టరు మోజెస్ గారు వచ్చి ప్రార్థన చేశారు. అతి త్వరలో సాధారణ చేయిగా మారింది. చూచినవారంతా ఆశ్చర్యపడ్డారు. ప్రభువు నా పట్ల దయ చూపించారు.

రెండవ అద్భుతము: ఒకసారి మార్గాన నడుస్తూ త్రోవ తప్పి కాలువలో పడిపోయాను చేయి ప్రాక్చరయింది. 1 నెల పిండికట్టు కట్టారు. కాలిన చేయి మంచిగా మారింది. కన్నీటితో ప్రార్థన చేయగా మంచిగా మారింది. ఈ సాతాను శోధనలలో నేనెట్లు ప్రవర్తించాలో ఆలోచించగలిగానో ప్రభువు

పరీక్షించారు. నిండు మనస్సుతో సేవించుటను బట్టి నా విశ్వాసము తొణకలేదు నిలబెట్టుకొని స్తుతించాను.

**మూడవ అద్భుతము :** నాకు దేవుడిచ్చిన బిడ్డలు హైస్కూలు చదువు చదివినపుడే బాప్తిస్మము తీసుకొని భక్తితో జీవించారు. సంఘం ప్రార్థించేది ఇంటిలో అందరం భక్తితో దేవుని సేవించేవారము కాని ఇంటరులో అనారోగ్యం వల్ల పరీక్షలు రాయలేని స్థితికి చేరాడు. ప్రార్థించగా బాగుపడి పరీక్షలు రాయగా మంచి మార్కులతో పాస్ అయ్యాడు. డాక్టరు కోర్సులో పాండిచ్చేరిలో సీటు వచ్చింది. లెటర్ పోయి మళ్లీ దొరికింది. 22 వేలు పీజు కట్టాలి బాబు ప్రార్థన చేయగా ఒక అపరిచితుడు వచ్చి డబ్బు ఇచ్చాడు మరలా తరువాత అతనికి ఇచ్చాము. పాప చదువు పూర్తి అయింది. ఉద్యోగం చేస్తుంది. దేవుని దీవెనలు వర్ణించతరమా. మమత కాలేజిలో ఉద్యోగం చేస్తుంది. 46 సంవత్సరాల వరకు క్రీస్తును ఎరుగని నన్ను ప్రేమించి క్షమించాడు, దీవించాడు. నన్ను బ్రతికించి సాక్షిగా నిలిపాడు. దేవునికే మహిమ కలుగును గాక. ఆమెన్

# 25. రక్షణనిచ్చేది రక్షకుడగు క్రీస్తనియు స్వస్థత ద్వారా సజీవుడని మాట్లాడి సంరక్షించు ప్రభువని తెలిసికున్నాను

**రాజకుమార్, మద్రాసు**

**"మీరు విశ్వాసం ద్వారా కృప ద్వారనే రక్షింపబడియున్నారు, ఇది మీవలన కలిగినది కాదు దేవుని వరమే" ఎఫేసి 2:8,9**

**పరిచయం:** ప్రభువు నామములో అందరికి వందనములు.



నా పేరు రాజ కుమార్ ఆయన నామములో ఉచిత కృపను అనుగ్రహించి రక్షణానుభవం గురించి మీతో పంచుకోవాలని కోరుతున్నాను. హిందువుగా జన్మించాను. 5 మంది బిడ్డలము అమ్మ నేను దైవ భయంతో పూజలు సంప్రదాయాలలో జరిగించేవారం నేను ఆఖరివాడను. చాలా గారాభంగా ప్రేమించేవారు. తమిళ యాజకులము మాలో రెండు తెగలున్నాయి. అయ్యంగార్లు విష్ణు అయ్యర్. శివుని పూజించేవారము. నేను 11 సం॥ మొదలు దైవ ధ్యాసగా ఉండేది. ఎందరినో ప్రేమించేవారు సుబ్రమణ్యం మాకు దేవుడు

చాలా మంచి ఆరోగ్యం ఉండేది. అన్ని సవ్యంగా ఉన్నాయని తలంచేవాడిని ఇంజనీరింగు చదివాను. మంచి మార్కులు పొందాను. నేను చేసిన పూజలను బట్టి నాకు విజయం కల్గిందని నమ్మేవాడిని. రాత్రి పూట నక్షత్రాలు చూస్తూ వీటిని ఎవరు సృష్టించారు? దేవుని గురించి తెలుసు గాని దేవునితో సంబంధాలు కావాలనే ఆశ కలిగింది. నాలో తపన ఉండేది. ఉద్యోగం సీమన్స్‌లో నలుగురం ఇంజనీర్లము సరదాగా జీవించేవారము. వీరిలో ఒకరు క్రైస్తవుడు రాజ్ నీవు చాలా భక్తి గలవాడవని తెలుసు నీతో ఒక మాట చెప్పాలి. యేసు నిన్ను ప్రేమిస్తున్నాడు. ఒకే మార్గము పరలోకానికి చేరగలము ఆయనే క్రీస్తు.

నా జీవితం బాగుంది కద! అని తలంచేవాడిని నీవు యేసును తప్పక నమ్మాలి అన్నాడు నాకు చాలా కోపం వచ్చింది. దేవుని దగ్గరకు చాలా మార్గాలున్నాయని నిరూపించి చూపాలని ఆలోచించాను. నా మత గ్రంధాల

నుండి చూపాలని ఆశించాను. బైబిలు కూడ నిర్ణయించాలని తలంచాను. అందరు పూజించే దేవుడు వివిధ రూపాలలో ఉన్నాడు అంతే అని నా దృఢ నమ్మకము.

దేవుడొక్కడైనపుడు అన్ని మత గ్రంథాలు ఒక్కటి కావాలని తలంచి బైబిలు స్వయంగా కొని చదువసాగాను నా స్నేహితుని మాటలు నన్ను ఆలోచింపచేశాయి. ఈ ఆధ్యాత్మిక నమ్మకాలన్ని వ్యక్తిగతము ఎవరినీ నొప్పించరాదని తలంచాను. నా పుస్తకములో నమ్మకము నా స్నేహితుడు నమ్మడు గనుక నేనే బాగా బైబిలు సత్యాలు తెలుసుకోవాలని తలంచాను. దేవుడే తెలియచేయాలి అదే నా ఆలోచన. ఆ తరువాత ప్రార్థన సమయంలో బైబిలు తీసాను. రెండు భాగాలుగా ఉంది పాత నిబంధన, క్రొత్త నిబంధన అని ఉంది

క్రొత్త నిబంధన తెరువగా వాక్యం కనిపించింది.

ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆది యందు దేవునియొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు. ఆయనలో జీవముండెను, ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను. యోహాను 1:1-3

ఈ భాగము నన్ను ఆకర్షించింది. ఫిలాసఫికల్‌గా ఉందని ఆలోచించాను. చాలా మిస్టరీగా ఉందని తలంచాను. యేసు జీవితం ప్రేమ, వినయం, శక్తి, మాటలు చాలా ఆకర్షించాయి. యేసు అనే మాట రెండు సార్లు పలుకగా వింతైన శాంతి కలిగింది. బైబిలులో లీనమై నా స్నేహితులను కలిశాను.

యేసు నేనే మార్గమును, సత్యమును జీవమునైయున్నాను. యోహాను 14:6

ఎవరు తండ్రి దగ్గరకు రాలేరన్న మాట చాలా ఆశ్చర్యపరచింది. ఎవరు చెప్పిన నమ్మను గాని యేసు చెప్పారు. యేసు మాటలకు నా ప్రతి స్పందన ఏమి ఎలా నిరాకరించగలను? 6 నెలల తరువాత వాక్యం ద్వారా మాట్లాడారు

మీరు నన్ను ఎరిగియుంటే నా తండ్రిని ఎరుగుదురు. యోహాను 14:7

దేవుని తెలుసుకోవాలని బాల్యం నుండి నా కోరిక గనుక ప్రభువా నీవు అనంత జ్ఞానివి. నీవు నా ప్రశ్నలకు జవాబిస్తే నాకు అర్థమగునని తలిస్తే జవాబు ఇవ్వండి లేనిచో ఆ ప్రశ్నలు నేను మర్చిపోతాను. బైబిలు నేను

చదువుతుండగా నా ప్రశ్నలకు జవాబిస్తూ నా ప్రశ్నలు జ్ఞాపకం చేశారు. పునర్జన్మ గురించి ప్రశ్నించాను. నేను ఎలా పుడతాను అనే ఆలోచనలుండేవి.

ఒక్కసారే చనిపోతారు ఆ తరువాత తీర్పు ఉంటుంది. ఈ లోకంలో సరిగ్గా జీవిస్తే తీర్పునెదుర్కొనగలము. మనము పుడతాము జీవిస్తాము చనిపోతాము ఒకేసారి జరుగుతుంది. క్రీస్తు శరీరధారిగా వచ్చి పాపాల కొరకు సిలువమరణం పొంది తిరిగి లేచాడు. పాపములకు ప్రాయశ్చిత్తం కావాలి. యేసు పాప పరిహారార్థం కొరకు రక్షకుడు. ఆయన శరీరం అందరి పాపముల కొరకు బలి అయిందని నమ్మాను. బైబిలు చదివి రక్షణానుభవం పొందాను. నీవు ప్రేమించావు నా హృదయంలోకి రండి ప్రభువా అని ప్రార్థించాను. ఆ క్షణం రక్షణ నిశ్చయత కలిగింది. చెప్పశక్యము కాని ఆనందం కలిగింది. మరి ఎవనివలనను రక్షణ కలుగదు ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను. అపో 4:12

27 సంవత్సరాలుగా నాకెవరు ఈ సత్యం చెప్పలేదు. నాకు వివాహం జరిగింది.

అవిశ్వాసియైన భర్త భార్యనుబట్టి పరిశుద్ధ పరచబడును, అవిశ్వాసురాలైన భార్య విశ్వాసియైన భర్తనుబట్టి పరిశుద్ధపరచబడును. లేనియెడల మీ పిల్లలు అపవిత్రులై యుందురు, 1కొరింథీ 7:14

నేను జర్మనీలో ఉన్నాను. డిసెంబర్ 9 తేది 1980లో ఆమె రక్షణ పొందింది. నేను పంపిన చోటికి వెళ్తావా? నేను నీ నోట ఉంచిన మాటను పలుకగలవా? అని ప్రశ్నించారు. ఔనని చెప్పాను. 6 నెలల క్రితం ఒక జ్యోతిష్యుడు నా గతం చెప్పాడు. గతంలో ప్రమాదం జరిగింది రాబోవు రోజుల్లో మరొక ప్రమాదం పొంచి ఉంది అన్నాడు. గతంలో ఒక నదిలో మునిగిపోయిన సంఘటన గుర్తుకు వచ్చి మరణ ప్రమాదం గూర్చి భయం కల్గింది. ప్రార్థన చేయగానే భయం పోయింది.

ప్రభువు నామమున ప్రార్థించువాడు రక్షింపబడును రోమా 10:13

దేవుని నామంలో నా గదిలో ప్రార్థించగా నా భయం పోయింది. వాగ్దానాలు బలమైనవి. వాక్యం చదివాను.

కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణము

యొక్క బలము గల వానిని, అనగా అపవాదిని మరణముద్వారా నశింప జేయుటకును, జీవితకాలమంతయు మరణభయము చేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకును, ఆయనకూడ రక్తమాంసములలో పాలి వాడాయెను. హెబ్రీ 2:14-15

నీవు జలములలో బడి దాటునప్పుడు నేను నీకు తోడై యుందును నదులలో బడి వెళ్లునప్పుడు అవి నీమీద పొర్లిపారవు. నీవు అగ్నిమధ్యను నడచునప్పుడు కాలిపోవు, జ్వాలలు నిన్ను కాల్చవు యెషయా 43:2

ఆయనే రక్షించాడని తెలిపాను. చాలా సంవత్సరాలు దేవుని బాధపెట్టాను.

ఒకడు నన్ను ప్రేమిస్తే నా మాటలు గైకొనును. అపుడు నా తండ్రి వానిని ప్రేమించును. మేము వానియొద్దకువచ్చి వానియొద్ద నివాసము చేతుము. యోహాను 14:23

ఆయన వాగ్దానాలు, ఆజ్ఞలు స్వీకరిస్తున్నాను. క్రీస్తు రక్షించిన 33 సంవత్సరాలలో అన్న ఏనాడు నిరుత్సాహపడలేదు.

మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి

మీరు సంపూర్ణ విధేయతను కనుపరచినప్పుడు సమస్తమైన అవిధేయతకు ప్రతిదండన చేయ సిద్ధపడి యున్నాము. 2 కొరింథీ 10:5 ఆధారంగా ఆనందించాను. మన విశ్వాసం అంతకంతకు అభివృద్ధి చెందాలి. నాలో వింత ఆనందం నిలిచింది. జీవించువారికమీదట తమకొరకు కాక, తమ నిమిత్తము మృతిపొంది తిరిగి లేచినవాని కొరకే జీవించుటకు ఆయన అందరికొరకు మృతిపొందెన నియు నిశ్చయించుకొనుచున్నాము. 2కొరింథీ 5:15

లోకం కొరకు జీవించక దేవుని కొరకు జీవించసాగాను.

అంధకారములోనుండి వెలుగు ప్రకాశించును గాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తునందు వెల్లడిపరచుటకు మా హృదయములలో ప్రకాశించెను. 2 కొరింథీ 4:5

నా రక్షణ ప్రభువు కృపగా భావించి సదా స్తుతిస్తూ ప్రార్థిస్తున్నాను. ఆమెన్

# 26. కుగ్రామములో పూజారి కుటుంబంలో జన్మించి సత్యమైన క్రీస్తును తెలుసుకొని ఏకైక దైవమని నమ్మాను

శ్రీ జి. శ్రీనివాసన్ గారు, ఢిల్లీ

**"నేనే మార్గమును సత్యమును జీవమునైయున్నాను" యోహాను 14:6**

**పరిచయం:** సర్వ సృష్టికర్త శక్తిమంతుడు ప్రభువు ప్రేమ అనుభవించిన నేను ఆయనను కీర్తించి ఘనపరుస్తున్నాను.



నా పేరు శ్రీనివాసన్. మాది తమిళనాడులో వైదీశ్వర కొవెల ప్రాంతము. ఒక చిన్న గ్రామంలో జన్మించాను. ఆ ఊరికి చాలా పురాతన ప్రసిద్ధిగాంచిన దేవాలయము ఉండేది. దానిని పోషించుచు సంరక్షించుచూ వేల ఎకరాల భూమికి వారసత్వం వహించు బాధ్యతలు నిర్వహించేవారము. ఊర్లో అందరికి నిత్యం భోజనాలు పెడుతూ అవసరమైన ఖర్చులు దేవాలయమే భరించేది. అర్పణలు స్వీకరించినంత ఆదాయము లభించేది. ఆనందంగా జీవించేవారము మా నాన్న గొప్ప పండితుడు గనుక యజుర్వేదము, ఋగ్వేదము, అధర్వణ వేదము, సామ వేదములను పారాయణము చేస్తూ గొప్ప ప్రముఖుల ఆహ్వానమును బట్టి వారికి వినిపించి గౌరవము పొందేవాడు. ఇందిరా గాంధీ లాంటి వ్యక్తులు పిలిపించుకొని పాండిత్యాన్ని ప్రశంసించుట పరిపాటి. నన్ను కూడ పిలిచి చాలా జీవిత సత్యాలు బోధించేవారు. బాబు నీకు మన దేవుళ్లను కొలిచే మంత్రాలు నేర్పాను ఆ జ్ఞానంతో పాటు సమాజంలో హైందవ సంప్రదాయాలు పాటించుట వల్ల పూజారుల వంశంగా ఆ స్థితిని కాపాడుకునే స్థితిలో ఉన్నాము. దేవునికి సమీపంగా ఉన్నామనే నమ్మకం ఉంది గాని దేవుడు చనిపోయాడు అని చెబితే నమ్మవద్దు ఆయన యుగయుగాలు జీవిస్తాడు సర్వాంతర్యామి సర్వవేళల సజీవంగా ఉండేవాడని నమ్మకము ఏనాడు నీ మనసులో నుండి తొలగించుకోవద్దు సుమా!

మా గ్రామ దేవత మహిమలు విని రాజకీయవేత్తలు, యంపి.లు మంత్రులు విచ్చేసి డబ్బులిచ్చేవారు మేము విభూదినిస్తే ప్రేమతో స్వీకరించేవారు మా దగ్గర డబ్బులు సమృద్ధిగా ఉండేవి. మేమంతా ఉమ్మడి కుటుంబంలో సమృద్ధిగా ఆహారము, డబ్బు, విశాలమైనఇల్లు ఇవన్ని చక్కగా అనుభవించే వారము. చాలా అతిశయంతో యవ్వనం వరకు గడిపాను.

**2. శ్రమానుభవాలు ఆరంభమయ్యాయి.** నా తల్లి నన్ను చాలా ప్రేమతో చూచేది. అకస్మాత్తుగా ఆమెలో వింత ప్రవర్తన ఆరంభమయింది. బాధలు ఆరంభ మయ్యాయి. అన్నం వండి బయట పారవేసేది. చిన్న పిల్లలను చూచి గుండెపై కొట్టి మెడ పిసికి చంపాలని ప్రయత్నించేది. ఆమె బారి నుండి పసివారిని తప్పించుట చాలా క్లిష్టంగా తోచేది.

ఆమె శరీరాన్ని గాయపర్చుకునేది. చీర విప్పిరోడ్డు మీద వేగంగా పరుగెత్తేది. ఆ ఊరందరికి పూజారులుగా ధనవంతులముగా గొప్ప పరపతితో జీవించే మాకు తలవంపుగా ఉండేది. నేను మంత్రాలు చదివి అమ్మకు స్వస్థత కలగాలని చాలా పూజలు చేశాము. పెద్ద పెద్ద చెరువులలో మునిగి జపం చేసినా ఆమెకు స్వస్థత కలుగలేదు. కన్యాకుమారి వరకు ప్రతి పుణ్యక్షేత్రం దర్శించి వారు కోరిన చందాలు ఇచ్చి తల్లికి స్వస్థత కోరగా ఏమి మెరుగు పడలేదు. మా ఆస్తి అంతా వెచ్చించాలని నిర్ణయించాము. మంత్రగాళ్లను పిలిపించి తల్లి స్వస్థత చేకూరాలని పెరట్లో తలపై నిమ్మకాయలు పెట్టి నీళ్ళు పోస్తూ చాలా బాధించేవారు. నేను మా ఇంట్లో పెద్దవాడిగా తల్లి బాధ చూచి బాధపడి యేడ్చేవాడిని. ఆమె బక్కచిక్క అస్తిపంజరంలా మారింది. నాన్న అమ్మను ఒక గదిలో ఉంచి భోజనం అందించేవారు. కాళి పూజలు చేసే పూజారి వచ్చి దుష్టశక్తులున్నాయి అని చెప్పి కడ్డీ కాల్చి వాతలు పెట్టాడు. ఆర్తనాదం చేస్తూ అరచిన అరుపులు ఆమె బాధ సహించలేకపోయేవారము. వైద్యుల దగ్గరకు తీసుకొని వెళ్ళగా ఆమె శరీరం రోగం విషయం అర్థం కాలేదు ఏరీతిగా వైద్యం చేయాలన్నారు. రెండు లేక మూడు నెలల్లో మరణించ గలదని అందరము భావించాము. అమ్మ చనిపోతే నేను తట్టుకోలేనని ఎంచి ఆమె ముందే నేను ఆత్మహత్య చేసుకొని చనిపోతే ఆమె మరణం చూసే అవకాశం రాదని తలంచాను.

మరణము దగ్గరగా ఉన్నవారిని మా వంశంలో ఇంట్లో ఉంచరు ఇంటి బయట పెట్టె అలవాటు ఉంది.ఆ స్థితిలో వింతైన అనుభవం ఎదుర్కొన్నాను.

**3. క్రీస్తు పరిచయం కలుగుట :** నా తల్లి పరిస్థితి ఊరూర తెలిసింది. ప్రక్క గ్రామంలో ఒక క్రైస్తవ పిల్లవాడు నా తల్లిని చూచి దగ్గరనున్న నన్ను సమీపించి మేము నమ్మిన దేవుడు క్రీస్తు స్వస్థత వరం గలవాడు. కన్యకు జన్మించాడు అని మంచి మాటలు చెప్పేవాడు. స్వస్థత చేస్తాడు మరణించి మూడవ దినమున తిరిగి లేచాడు. సజీవుడై మనతో మాట్లాడు దేవుడు. ఈ వివరాలన్ని చెప్పి మీ అమ్మ కోసం ఈ దేవుడిని ఆశ్రయించండి అని తెలిపాడు. మా నాన్న మాటలు గుర్తుకు వచ్చాయి. దేవుడు చనిపోయాడని నమ్మరాదు దేవునికి మరణం ఎలా సంభవిస్తుంది? క్రీస్తు దేవుడైతే రోమా సైనికులు ఎలా చంపగలరు. సిలువలో చేతులు కాళ్ళకు మేకులు కొట్టి రక్త కారే స్థితి, ముళ్ళ కిరీటం నుండి రక్తం కారుట చూస్తే ఎలా దేవుడని నమ్మాలి. మా దేవుళ్ళు అలంకారాలతో ఎంత అందంగా ఉన్నారో చూడబ్బాయి అని చెప్పాలనిపించింది. క్రీస్తు గురించి తెలుసుకో అని బైబిలు నాకు ఇచ్చి చదువుకోండి అని చెప్పాడు. నా తల్లి కొరకు సిలువలో మరణించే క్రీస్తు ఏమి చేయగలరు. బైబిలు తీసి చదువుటకారంభించాను. క్రీస్తు చేసిన అద్భుతాలలో యాయీరు కుమార్తెను బ్రతికించినపుడు చెప్పిన మాట చిన్నదాన లెమ్ము అన్నాడు. అందరు ఆమె మరణించిందని ఏడుస్తూ ఉంటే యేసు వచ్చి కొందరిని బయటకు పంపివేసి ఇద్దరిని వెంట బెట్టుకొని లోపలికి వెళ్ళి ఆ అమ్మాయిని బ్రతికించాడు.

మా తల్లిని మంత్రగాళ్ళు లోపలికి తీసుకొని వెళ్ళినట్లు క్రీస్తు మంత్రగాడి వలె ప్రవర్తించాడేమి? యేసు బ్రతికించిన విధానమును బట్టి వెంటనే నమ్మాలనిపించలేదు. రెండవ సంఘటన నాయీనులో విధవరాలికుమారుడు చనిపోగా రోడ్డుపై తీసుకుని వెళ్తున్న వాడిని ఆపి ఆ యవ్వనస్తుని బ్రతికించాడు. పాడెను ముట్టి బహిరంగంగా వీధిలో బ్రతికించాడు అని చదివాను. నాకు కొంత నమ్మాలనిపించింది. మరో సాక్ష్యం చదువుటకారంభించాను. లాజరు కథలో మరియ మార్త తమ్ముడు చనిపోయి నాలుగు రోజులయింది. బండను దొర్లించమన్నాడు. లాజరు బ్రతికి బయటకు వచ్చాడు క్రీస్తు సూపర్ మ్యాన్ అని తలంచాను. దేవుడు చనిపోయాడు కదా అని ఆలోచించాను. చర్చిలో

పాటలు పాడుట నేను ఎన్నడు వినలేదు. ఆ పాటలలో క్రీస్తు మరణించి తిరిగి లేచాడని సజీవుడగు క్రీస్తుకే స్తుతి అని పాడారు. యుగయుగాలు జీవించి యుంటారని పాడారు. నేను దేవునిపై విశ్వాసముంచాను. నేను అన్యాయంగా క్రైస్తవుల గురించి అసభ్యంగా మాట్లాడాను కాబట్టి చాలా బాధపడ్డాను. నా పాపాలన్ని దేవుని యెదుట ఒప్పుకొని క్షమించమని ప్రార్థన చేశాను. చెప్పశక్యము గాని ఆనందం పెల్లుబికింది. నా హృదయంలో వింతైన శాంతి, సంతోషము, నెమ్మది కలిగిన వెంటనే నా తల్లితో చెప్పాను. నా తల్లి మరణావస్థలో ఉండగా నాన్నకు పెండ్లి చేయాలని మాట్లాడుట నాకు చాలా వేదన కలిగించింది. నా తల్లికి క్రీస్తులో నా నమ్మకము నచ్చలేదు. నాకు కొత్త కథలు చెప్పకు హిందువుగా పుట్టాను హిందువుగా మరణిస్తానని చివరకు నా యేడుపు చూచి నాతో మందిరానికి రావడానికి ఒప్పుకున్నది. నా తల్లిని ఎత్తుకొని మందిరానికి తీసుకొని వెళ్లాను. ఆ క్రైస్తవులు పాటలు పాడుట ఆరాధించుట మాకేమి అర్థం కాలేదు. మా తల్లి స్వస్థత పొందితే చాలు మరలా రాను కద అని సహించాను. ఉదయం 8 గంటలకు వెళ్ళగా అందరు యేడ్చి ప్రార్థన చేయసాగారు. నా తల్లి బ్రతకాలని ప్రార్థించసాగారు. ఆ ఊరిలో ఒక అద్భుతం చూడాలని వారంతా ప్రార్థిస్తున్నారు. వారంతా అపరిచితులు గాని వారు కన్నీటితో నా తల్లి స్వస్థత కొరకు ప్రార్థించుచూ ఉండగా నా తల్లికి స్వస్థత లభించింది. అదే సంఘంలో నేను సాక్ష్యమిచ్చాను. రక్షణ అనుభవం మా తల్లి స్వస్థత గురించి వివరించాను.

ఆనాటి మొదలు ఈనాటి వరకు సాక్ష్యం చెప్పుట ఆపలేదు. నా నమ్మకము క్రీస్తులో స్థిరంగా ఉండుట చూచి నా స్వకీయులంతా తీవ్రంగా వ్యతిరేకించి ద్వేషించారు. మా జీవితాలు తారుమారయ్యాయి.

### 4) కష్టాలు భరించి క్రీస్తు ప్రేమలో నిలచుట :

మా నమ్మకాన్ని అసహ్యించుకొని మట్టి రాళ్ళు మాపై వేశారు. క్రైస్తవ మతాన్ని స్వీకరించారు గనుక ఎన్నటికి మా గుడులలో గాని ప్రవేశించే అర్హత లేదు గనుక వెలివేస్తున్నామని చెప్పారు. ఆ ఊరికి 16 కి.మీ దూరంలో కట్టుబట్టలతో చిన్న నివాసం ఏర్పరచుకొని జీవించుటకారంభించాము. యేసును నమ్మాక నిజంగా జీవితం అర్థమయింది.

9 సంవత్సరాలు కఠిన పేదరికం అనుభవించాము. భోజనం లేదు బంధువులెవరు మా దగ్గరకు రాలేదు. అపరిచిత వ్యక్తులు పప్పులు బియ్యం తెచ్చి పెట్టె వారు. మీకు ఎవరు చెప్పారు అని అడుగగా దేవుడు మీ పేరు చెప్పాడని తెలిపారు. నా పక్షముగా దేవదూతలను పంపి నా అవసరాలన్ని చూచిన దేవుని స్తుతించాను. నేను ఢిల్లిలో స్థిరపడ్డాను. అనేక దేశాలు ప్రాంతాలు తిరిగి దేవుని సేవ చేయు కృపనిస్తున్నారు. ఢిల్లిలో మందిర సహవాసమిచ్చారు ట్రూత్ సెమినార్ నిర్వహిస్తున్నాను. రేడియో ప్రసంగాలు హిందీలోను చేస్తున్నాను. క్రీస్తు గొప్ప తనాన్ని వివరిస్తున్నాను. ప్రభువు నామమునకే సదా స్తుతి కలుగును గాక. క్రీస్తు సజీవుడు మృతులను లేపు సమర్ధుడు. అందరు విడిచిననూ దేవుడు అండగా ఉంటాడు. ఆయనే కాపరి పోషకుడు. గొప్ప దేవుడు సదా సేవిస్తాను. మీరు కూడ క్రీస్తును నమ్మి వెంబడించాలని సాక్షిగా జీవించాలని నా ప్రార్ధన. ఆమెన్.

# 27. దీన స్థితిలో క్రీస్తు నన్ను దొంగ ఊబి నుండి లేపి బండపై నా అడుగులు స్థిరపరచి గొప్ప సాక్షిగా మార్చారు

డా॥ రెవ. మాథ్యూ, కొచ్చిన్, కేరళ

**"దేవుడు నమ్మదగినవాడు, మీరు సహింప గలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడ నియ్యడు. అంతేకాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడ తప్పించుకొను మార్గమును కలుగ జేయును."**

**1 కొరింథీ 10:13**



**పరిచయం:** దేవుని అద్భుత నామములో మీకు శుభములు దేవునికి సదా స్తుతి మహిమలు కలుగును గాక. నా అనుభవ సాక్ష్యం చాలా కఠిన శ్రమలు బాధలు, నిందల గుండా దాటిన అనుభవాల సంపుటి. కొన్ని సమస్యలు చేయి దాటిపోగా సహించ లేనివి, భరించలేనివిగా ఉండగా ప్రతి వ్యక్తికి ఎన్నో లోటులుంటాయి. దుఖపూరిత బాధలు, ఎవరు ఆదుకోలేని పరిస్థితులు అనుకోనిరీతిగా ఎదురవుతాయి. నేను మర్చిపోలెని అనుభవాల్లో నేను నమ్మిన క్రీస్తు నన్ను ఆదుకొని నడిపించి క్షేమ స్థితికి చేర్చిన అద్భుతాలు వివరించగలను. ఇదే ప్రభువు నాకు నేర్పిన పాఠాలు

**2. నా జీవిత ఆరంభంలో అనుభవాలు:** నేను బాల్యంలో కేరళ కొచ్చిన్‌లో మంచి కుటుంబంలో జన్మించాను. ఆర్ధికంగా ఉన్నత స్థితిలో ఉండగా చాలా బాగా చదివి గొప్ప స్థితికి చేరాను. నామకార్ధ క్రైస్తవ కుటుంబంగా ఉండేవారము. నా యవ్వన దశలోనే 9 ప్రముఖ కాలేజిలకు చైర్ పర్సన్‌గా నిలిచాను. చాలా గౌరవ మర్యాదలను సంపాదించాను. 2001 సంవత్సరంలో బెస్ట్ ప్రిన్సిపాల్‌గా ఎన్నికయ్యాను. క్రైస్తవుడనే గాని క్రీస్తు గురించి తెలుసుకోలేనంత బిజీగా ఉండిపోయాను. పోలిస్ ఆఫిసర్లు, పెద్ద పెద్ద ఆఫీసర్లతో సంబంధాలు ఉండేవి.

**3. నా జీవిత పతనం ఆరంభమయింది:** 2005వ సంవత్సరములో డబ్బుల సంపాదన వల్ల రియల్ ఎస్టేట్‌లో 4 భవనాలు నిర్మించాలని అనుకున్నాను. నా పేరు మార్చి మోసం చేసి క్రిమినల్స్‌తో కలిసినట్లుగా నన్ను ఇరికించి మాఫియ జట్టుతో చేర్చి నన్ను నేరస్తుని చేశారు. నా బ్యాంక్ అకౌంట్లు ఫేక్ అన్నారు. నాకీ విషయాల్లో ఏమి అనుభవం లేదు. ఆ రాత్రి 10 మంది దుండగులు 12 గంటల రాత్రి సమయంలో ఇంటిపై దాడి చేశారు. మెడపై కత్తి పెట్టి బెదిరించి వారిపై పెట్టిన కేసులు వాపస్ చేయమన్నారు. రెండు ఇళ్ళు బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. కేరళ పోలిసులను భద్రత అడిగాను. బయటకు వెళ్ళునపుడు 15 మంది సెక్యూరిటిని ఉంచారు. ప్రతి లోను కాగితంలో నా భార్య సంతకముంది. 1.5 కోట్ల అప్పు కట్టవలసి ఉంది. మేము లోను కట్టనందున నేరస్తులుగా పేపరులో ప్రచురించగా అల్లరి పాలయ్యాము. ఈ విపత్తు నుండి ఎట్లు బయట పడగలమో అర్థము కాక యేసు ప్రభువును ఆశ్రయించమని చెప్పేవారు. రాత్రి వేళ నిద్రపట్టేది కాదు. మేము పుట్టిన నక్షత్రములో దోషము ఉందన్నారు. కొందరు మరణము తప్పదన్నారు. మూడవ గ్రూపువారు వాస్తు సరిలేదన్నారు. ఈ రీతిగా 5 వివిధ జ్యోతిష్యులు చెప్పి భయం కలిగించారు. లక్షల కొలది సొమ్ము ఖర్చు పెట్టి నష్టపోయాము.

**4. భయంకర శ్రమ అనుభవించుట :** నా భార్య అన్నయ్య ఇంటిలో పాప పుట్టిన రోజు వేడుకకు నన్ను నాభార్యను ఆహ్వానించారు. నేను కోర్టు సమస్యలతో సతమతమవుడం వల్ల నా భార్యను పిల్లలను వెళ్ళమని చెప్పి ఆలస్యంగా కలుస్తానన్నాను సరేనని చెప్పింది. నా భార్య జ్యోతిష్యుల మాటలు నమ్మి తన నక్షత్రం సరి లేనందున ఈ నష్టాలు సంభవించాయని తలంచింది. మన మతి ఏదో మన గతి అదే జరుగ గలదు కద! ఆమెను పిల్లలను విడిచి 9 గంటలకు కోర్టు కేసు నిమిత్తము వెళ్ళిపోయాను. అదే సమయంలో నా కుమార్తె ఫోన్ చేసింది. అమ్మతలుపు వేసుకొని లోపల ఉంది పిలిస్తే పలుకడం లేదు వెంటనే రమ్మని చెప్పింది. నేను వెంటనే ఇల్లు చేరి తలుపు తట్టాను జవాబు లేదు. తలుపులు బద్దలు చేసి చూడగా అవాక్కయ్యాను. సీలింగు ఫ్యాన్‌కు తాడు కట్టుకొని ఆత్మహత్య చేసుకున్న భార్యను చూచి నేను బిడ్డలు

బోరున ఏడ్చాము. మరణానికి ముందు ఏమి కాగితం రాయలేదు. నా దు:ఖమునకు అవధులు లేవు. నాపై చాలా నిందలు వేసారు. నా అసిస్టెంట్ నన్ను పట్టుకొని చాలా ఏడ్చాడు. నా భార్య అతనితో చివరిగా చెప్పినదేమనగా నా వల్ల నా భర్త చాలా కష్టాల పాలయ్యాడు నా జాతకము మంచిది కాదు నేనెందుకు బ్రతకాలి అన్నదట నా అత్త మామగార్లు నన్ను పట్టుకొని నిందించి నీవే నా బిడ్డను చంపేశావు అన్నారు. నాకీ స్థితి ఎందుకు సంభవించింది. నేను ఖర్చు భరించలేక పని వారిని మాన్పించాను. డబ్బంతా పోయింది. పాలు కొనుటకు డబ్బులుండేవి కావు. బయటికి వెళ్ళి పిల్లలకు పాలు కొనాలని వెళ్తే 3 నెలలు అప్పు కట్టలేదు అని అవమానించారు. సరుకులు కొనాలని వెళ్తే అప్పు ఇవ్వమనే వారు 4 నెలల్లో తీర్చాలనేవారు. గతంలో ఎన్నో బస్తాల బియ్యం దానం చేసేవాడిని కుష్టరోగులకు లారిలలో సరుకులు పంపేవాడిని నేడు వీది కుక్క వంటి జీవితము మిగిలింది. ఒక రోజు నేను వంట చేసే సమయంలో తలుపు తట్టిన శబ్ధం వినిపించగా ఎవరు అని చూడగానే ఆ తలుపులు తీసి దూసుకొని వచ్చారు. నా భార్య అంత్య క్రియలకు లోను తీసుకున్నాను. నన్ను తీవ్రంగా కొట్టి బాధించారు. మా పాప 18 సంవత్సరాల వయసులో ఉన్నది ఆమె నన్ను కొట్టవద్దని వారి కాళ్ళు పట్టుకున్నది. నీ కూతురును అమ్మి అప్పు తీర్చుకో, ఆమెతో వ్యాపారము చేస్తే కొంత డబ్బు నీకిస్తామని నన్ను హేళన చేశారు. అవమానించారు. నాకు సహనంతో ఉ ండుట చేత కాలేదు. నేను ఉత్తరాలు వ్రాయుటకు ఆరంభించాను. నాకు జరిగిన అన్యాయం అవమానం వివరంగ ముఖ్యమంత్రికి, హైకోర్టు కమీషన్ మీడియా వారికి, కుటుంబ సభ్యులకు రాశాను. నా భార్య మరణించకముందు మాకు జరిగిన అన్యాయం గురించి వ్రాసి ఉంటే మా శత్రువులను జైలుపాలు చేసి ఉండేవారు. నేను గతంలో చైర్‌మన్‌గా ఉన్న కాలేజి వారికి నోటు వ్రాసాను. పిల్లలిద్దరితో పాటు పొటాషియం సనైడ్ తీసుకొని మరణించదలచాను. వారికి ముందు రోజు కొంచెం పంచదార ఇచ్చి ఇక మనకు మంచి రోజులు వస్తాయి మంచి దుస్తులు వేసుకోమన్నాను. అది 2014వ సంవత్సరము సెప్టెంబర్ 3వ తేది మరణ దినంగా నేను నిర్ణయించాను. కాని దేవుని నిర్ణయము చాలా ఆశ్చర్యకరమైనది తరువాత గ్రహించాను. ఆ ముందు రోజు పిల్లలను ప్రక్క

ఇంటి వారికి అప్పగించి నా తల్లి నా సహోదరుడు పాము కాటుకు గురై ఆసుపత్రిలో ఉన్నాడని తెలుసుకొని కొచ్చిన్ బయలుదేరాను. అమ్మ తీవ్ర క్యాన్సర్‌తో ఆసుపత్రిలో ఉండగా చూచి చాలా ఏడ్చాను. బాబు ఎందుకు ఏడుస్తున్నావు నేను బాగానే ఉన్నాను. నిన్ను నీ పిల్లలను చూసుకోగలను, ఆసుపత్రిలో సెలవు తీసుకొని వస్తాను అన్నది. మా తల్లికి 5 మంది కుమారులు ఒక కుమార్తె సంతానములో నేను చిన్నవాడిని. నన్ను చాలా గారాభంగా పెంచింది. భారమైన మనస్సుతో ఇల్లు చేరాను. 5 గంటలకు విషం తీసుకోదలచి నేను వ్రాసిన ఫైల్స్‌పై సంతకం పెట్టాను. ఆ రోజు మంచి బట్టలు ధరించండి బయటకు వెళ్దాం అని చెప్పాను సరిగ్గ 2 గంటల సమయంలో గది తాళం వేయలేదు తెరచి ఉంచాను. బ్యాంకు వారందరికి మీ అప్పు తీరుస్తాను రమ్మని చెప్పాను ఒక గంట ముందే మరణించవచ్చున్న ధీమాతో ఈ లోకంలో కష్టాలు దూరం అవుతాయంని తలంచాను. పిల్లలు కామెడి సినిమా చూస్తూ ఆనందంగా ఉన్నారు. కాలింగ్ బెల్ మోగింది అప్పుల వాళ్ళు వచ్చి కొడతారన్న భయంతో పిల్లలు తలుపు చాటున దాగుకున్నారు. ఎవరో ఆపకుండా తలుపు తట్టారు.

**5. క్రొత్త వ్యక్తి ద్వారా దేవుడు నన్ను ఆదరించాడు.** ఒక నల్లని రంగులో తెల్లని చొక్కా వేసుకున్న తమిళ వ్యక్తి ఎదురుగా నిలిచాడు. మ్యాథూ అని చెప్పాడు ఆయనను ఆహ్వానించే మూడ్‌లో లేను. మం అందరి మరణం సమయం ఆటంకపరచుటకు వచ్చాడా? అని ఆలోచిస్తూ పరధ్యానంగా మాట్లాడాను. అయ్య మిమ్ములను యేసు ప్రేమిస్తున్నాడు అని అన్నాడు. ఆ మాట మీకెవరు చెప్పారు; మీరెవరు? ఎక్కడి నుండి వస్తున్నారు? అని అడిగాను నాతలపై సుత్తితో కొట్టినట్లు భావించాను. తమిళం మళయాళం కలిసి మాట్లాడుతున్నాడు ప్రేమతో చూస్తూ బాగా ఏడుస్తున్నాడు. ఒక కాలేజి అమ్మాయి మీ గురించి చెప్పింది మా కాలేజి మేడంగారు ఆత్మహత్య చేసుకొని మరణించారు సారు పిల్లలు చాలా బాధలో శ్రమలో ఉన్నారు అని చెప్పింది. నేను నా భార్య పిల్లలము ఒక నెల నుండి భారంతో ప్రార్థిస్తున్నాము మేమంతా ప్రార్థిస్తున్న సమయంలో మీరు కూర్చున్న ప్రదేశం చూపించారు. నాకు మాత్రమే తెలిసిన వివరాలన్ని చెప్పసాగాడు నేను వ్రాసిన ఉత్తరాలన్ని చెప్పాడు. చాలా

ఆశ్చర్యపడ్డాను.

పరిశుద్ధాత్మ సహాయంతో అన్ని చెపుతున్నాడని నమ్మాను. మరలా ఆయన చెప్పినదేమనగా నేను మీ కోసమే వెదుకుతున్నాను అని చెప్పాడు. వచ్చిన వ్యక్తి పరిశుద్ధాత్మ పూర్ణుడని నమ్మి ప్రభువు నన్ను ప్రేమించి నా మరణాన్ని తప్పించుటకు నిర్ణయించి ఆయనకు దర్శనమిచ్చి రహస్యాలు తెలియచేసిన రీతిని బట్టి గుండె పగిలిపోయేలా యేడ్చాను. వచ్చిన వ్యక్తి కాళ్ళపై పడి క్షమాపణ అడిగాను. దేవునిని ప్రార్థించుటకు ఆరంభించాను. ఆ వచ్చిన అపరిచితుడు దేవుని గొప్ప ప్రేమ, కృప, త్యాగము గూర్చి సవివరంగా సువార్త బోధించాడు.

నా పశ్చత్తాప ప్రార్థన పూర్తి కాగానే ఆ వ్యక్తి స్వరం మారింది. కేరళ వ్యక్తివలె మళయాళంలో ప్రవచనం చెప్పాడు. ప్రభువు మాట ఆయన నోటితో పలికాడు కుమారుడా, నీవు నీ బాధ గురించి రాసినది నా పుస్తకములో ఉంది. నీ జీవితాన్ని పూర్తిగా సరి చేస్తాను. నాకొరకు సాక్షిగా జీవిస్తావు నిన్ను చూచి సాతాను శక్తులు పారిపోతాయి. నీ బిడ్డలను దీవిస్తాను. నీ జీవితాన్ని సరిచేస్తాను. నా రాజ్య వ్యాప్తికై నిన్ను బలమైన సాధనంగా వాడుకుంటాను. క్రీస్తు మత స్థాపన కొరకు రాలేదు, పొలిటికల్ లీడర్ కాదు, గొప్ప శక్తి గల సృష్టికర్త స్వస్థపరచువాడు, ప్రోత్సహించువాడు, బ్రతికించువాడు, విమోచించువాడు. ఒకే వర్షం, ఒకే సూర్యుడు ఒకే చంద్రుడు మనకున్నాడు. ఎట్టి శ్రమలో ఉన్నను విడిపించుటకు సమర్థుడు యేసు ప్రభువు రక్షకుడు. అందరికి ఉపకారి దిక్కులేని స్థితిలో నన్ను అద్భుతంగా రక్షించిన నా రక్షకుడు. నిన్ను కూడ రక్షించగలడని నమ్ము చదువరీ.

ప్రభువు దీవెన మనతో ఉండును గాక. ఆమెన్.

# 28. రక్షణ అనే అమూల్య వరం క్రీస్తు రక్తము ద్వారా లభించుననని తెలుసుకొని క్రీస్తును వెంబడించుచున్నాను.

**అక్మల్ రెడ్డి**

**"మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరముచొప్పుననే పునర్జన్మసంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను.**

**తీతు 3:5**



**పరిచయం :** ప్రభువు మహా కృప ద్వార అనుగ్రహించిన రక్షణకై స్తోత్రములు చెల్లిస్తున్నాను. నా పేరు అక్మల్ రెడ్డి అమ్మ అక్కమ్మ దేవత పేరు మల్లీశ్వర్ అనే నాన్న పేరు కలిపి అక్మల్ రెడ్డి పేరు పట్టారు. నా తల్లిదండ్రులు సనాతన ఆచారాలు చేస్తున్న హైందవ జాతిలో జీవించేవారు. వారి వృద్ధాప్యంలో సంతానం కలిగింది. పిల్లలతో తీర్థయాత్రలు చేస్తూ కాలం గడిపేవారము. ఆశ్చర్యంగా ప్రభువు మమ్ములను తన ప్రత్యక్షతలనిచ్చి రక్షించారు. రక్షణను అర్థం చేసుకోగలిగాను. రక్షణ సాక్ష్యము రెండు భాగాలుగా విభజించవచ్చు. లోకాశలతో వ్యసనాలతో అర్థం లేని జీవితం జీవించుట. ఒకతను ఆటోలో అరటి ఆకులు, గరిక పూలు తీసుకొని వెళ్తున్నాడు నేను ఆపి చర్చికి తీసుకొని వెళ్లమని అడిగాను నన్ను ఎక్కించుకున్నాడు. వస్తువులు ఎక్కడికి అన్నాను, దేవుడికి అన్నాడు. దేవుడు గడ్డితింటాడా? అని దేవుని గురించి సువార్త చెప్పాను. మేము సామాన్య గ్రామములో పెరిగాము. చాలా అవివేకంగా ఉండేవారము. ఏది చెప్పినా నమ్మేవారము. కొన్నిసార్లు మోసపోయేవారము. అవివేకంతో పుట్టలో పాలు పోసేవారము. రక్షణ చాలా విలువైనది ఉచితమని గ్రహించాను. 1983లో వాక్యం విన్నాను. మా నాన్న విగ్రహారాధన చేసేవాడు మాంత్రికుడుగా ఉండి నాకు నేర్పించాలని చూచాడు. అమావాస్య అర్ధరాత్రి సమయంలో బావిలో దూకి మంత్రాలు వల్లించేవాడు. పరీక్షలు లేకుండా ఆకులో ఆముదం రాసి

ఇస్తే ఆ స్త్రీకి కానుపు సవ్యంగా జరిగేది. పిల్లవాడు, పాప పుట్టేది కూడ చెప్పేవారు. నాకు నేర్పకుండానే 12వ యేట తండ్రిని కొల్పోయాను. 13వ సంవత్సరము వరకు క్రీస్తు గురించి మాకు తెలియదు. మా ఇంటి ప్రక్కన క్రైస్తవ కుటుంబం నివసించేది. రేణిగుంటలో పిల్లలు హాస్టలులో చదివేవారు. అందులో చదువుకొనుటకు అన్ని కులాల వారు చేరేవారు. లూథరన్ పాస్టర్ గారు మా ఊరి పిల్లల విద్యకై ప్రోత్సహించి అందరిని క్రైస్తవ స్కూలు హాస్టలులో చేర్పించారు. నాన్న మరణానంతరం మా ఆర్థిక స్థితి సరిగా లేదు. అన్ని రకాల కులస్థులు చదువుల కొరకు క్రైస్తవ పేర్లు పెట్టుకునేవారు. చర్చి పాస్టరు కొందరు పెద్దలు వచ్చి ప్రతి శుక్రవారము పాటలు పాడి ఆరాధన జరిపించి చందా తీసుకొని వెళ్ళి పోయేవారు. నేను కూడ అదే స్కూలు హాస్టలులో చేరాను. ఒక రోజు ఒక పెద్దాయన నన్ను పిలిచి బాబు, యేసును నమ్ముకోరాదా? మంచి మేలు చేసి శాంతిని ఇస్తారు అని చెప్పాడు. చాలా దేవతలు మాకున్నారు చాలు అన్నాను. బోధలు విన్నవారు చుట్ట తాగేవారు. నేను నమ్ముకొనకపోతే ఏమి జరుగుతుంది అనగా నరకానికి వెళ్తావు జాగ్రత్త అన్నారు. చిన్నవాడినే గాని ఆ ప్రశ్న నన్ను ఆలోచింపచేసింది. ఆ రోజు నిద్ర పట్టలేదు. పాస్టరు దగ్గరకు వెళ్ళి మీరు ప్రశ్నించిన తరువాత నాకు నిద్ర పట్టలేదని చెప్పాను. నా దగ్గర మంచి పుస్తకము ఉంది ఇస్తాను చదువుకో అన్నారు. ఫ్రాన్సిస్ గారి పుస్తకం ఇచ్చాడు. క్రీస్తు మానవుఇకి ఏ రీతిగా ప్రత్యక్షపరచుకోగలడో వివరంగా ఉంది. ఆ పుస్తకము నన్ను చాలా ప్రభావితం చేసింది. అసతోమ అనే పదంలో అసత్యం నుండి సత్యంలోకి నడిపించు, తమసోమ జోతిర్గమయ చీకటి నుండి వెలుగులోనికి నడిపించు, మృత్యోర్మ అమృతంగమయా అంటే మరణం నుండి జీవంలోనికి నడిపించు అట్టి ప్రార్థన సజీవుడైన దేవునికే చేయగలరు. అట్టి దేవుడు మార్గం, జీవం, సత్యమై యున్నాడు. ఈ భావం నన్ను ఆలోచింప చేసింది. సర్వలోక మానవుల పాపపరిహార్థం కొరకు రక్తం చిందించే అవసరం ఉంది. పరిశుద్ధుని రక్తమే పరిహరింపగలదు. ప్రజావళి సర్వలోక కళ్యాణార్థం బలి అయితేనే శాంతి లభిస్తుంది అని లిఖించబడింది. ఒకటిన్నర సంవత్సరాలు ఇదే ఆలోచనలతో గడిపాను. నేను నమ్మిన దేవుళ్ళు సజీవుడు కాదు అని క్రీస్తు మన కొరకు బలి అయ్యాడని క్రీస్తు కార్చిన రక్తం ద్వారా రక్షణానుభవం లభిస్తుందనియు,

మరణము జయించినవారు ఆయన ఒక్కరే అని ఆ క్రీస్తును నమ్ముటకు ఆరంభించాను. ప్రతివారం చర్చికి రమ్మని పిలిచేవారు క్రమం తప్పకుండా చర్చికి వెళ్ళేవాడిని. మా ఊరికి 5 కి.మీ దూరంలో ఉన్న లూథరన్ చర్చికి తీసుకొని వెళ్లారు. చిలకరింపు బాప్తిస్మం తీసుకున్నాను.

**2. రక్షణానుభవంలో జీవించుట :** నా పేరు పాల్ రెడ్డి అని మార్చారు. పూర్తి సమర్పణ లేదు. సినిమాలు మానలేదు, మా ఊరిలో మందిరము కట్టారు. ఆ క్రొత్త పాస్టరు నా విశ్వాసం గురించి ప్రశ్నించారు. నీకు రక్షణానుభవం ఉందా అని అడిగారు. 5 సంవత్సరాలుగా ఎలా గడిపావు? అన్నారు. తన అనుభవాలు తెలిపారు. కొత్త మందిరములో కొత్తగా ఆరాధన, లోతైన భక్తి మార్గం బోధించుట గమనించాను. నన్ను ఫలాన స్థలానికి రమ్మని పిలిచి ఆత్మీయ సత్యాలు బోధించాలన్నారు. 1979లో పరిచయం చేసిన విశ్వాసిని కలిసాను. నన్ను మంచి బోధలు నడిపించే మందిరానికి నడిపించారు. చాలా ఆప్యాయంగా ఆశీర్వదకరంగా ఉండేవారు. కళ్ళు మూసుకొని ఆరాధనలో మునిగిపోయారు. భక్తితో కళ్ళు మూసుకొని ప్రార్థించుట నాకు అనుభవం లేదు. మనసు ప్రశాంతంగా ఉండేది. వారం తప్పకుండా ఆరాధనలో పాల్గొని శ్రద్ధగా వాక్యం వినుటకు ఆరంభించాను. ఒక రోజు పాస్టరుగారు బోధించారు.

యవ్వనుడా, నీ యవ్వనమందు సంతోషపడుము, నీ యవన కాలమందు నీ హృదయము సంతుష్టిగా ఉండ నిమ్ము, నీ కోరిక చొప్పునను నీ దృష్టియొక్క యిష్టము చొప్పునను ప్రవర్తింపుము, అయితే వీటన్నిటిని బట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపక ముంచుకొనుము. ప్రసంగి 11:9

నా కొరకే వాక్యం బోధిస్తున్నారని నన్ను తీర్పులోనికి తెస్తాడన్న వాక్యం నన్ను కలవర పెట్టింది. నా పాపాలన్ని జ్ఞాపకం వచ్చాయి. పశ్చాత్తాపంతో దేవుని సన్నిధి చేరి ప్రార్థించి క్షమాపణ వేడుకున్నాను. 1979 జనవరి 17వ తేది రక్షణ స్థిరత పొందాను. నా రూములో 14వ గదిలో క్రీస్తును నా స్వంత రక్షకునిగా ఆహ్వానించి క్రొత్త ఆనందం, నెమ్మది, శాంతిని పొందాను.

పాపం నుండి పూర్తి విడుదల పొందాలని కోరుకున్నాను.

యేసు వారిని చూచి ఇది మనుషులకు అసాధ్యమే గాని దేవునికి సమస్తమును సాధ్యమే. మార్కు 10:27

నేను సినిమాలు చూచుట మానుకొనుటకు చాలా కష్టపడ్డాను. మొదటి రోజు రిలీజు అయిన సినిమా చూచే మోజు పోయింది. మంచి భక్తుల సహవాసము లభించింది. నీటి బాప్తిస్మము తీసుకున్నాను. మంచి ఉద్యోగంలో స్థిరపడ్డాను. నాలో ఊపిరి ఉన్నంత వరకు దేవుని మందిరానికి వెళ్ళాలని తీర్మానం చేసుకున్నాను. నా స్నేహితులు బుద్ధి లేనివాడ ఎందుకు ఈ ప్రమాణం చేసావు అని నిందించారు. చాలా పోటి పరీక్షలు ఆదివారాలలో జరుగుతాయి కద అన్నారు. నేను నమ్మిన క్రీస్తు మాట మీద నిలబడు నేను నీకు తోడుగా ఉంటానని అభయమిచ్చి ధైర్యం చెప్పి ఆదరించారు. ఆదివారం ఇంటర్వ్వు లేకుండా టెలి కమ్యూనికేషన్ డిపార్టుమెంట్‌లో ఇంజనీరుగా ఉద్యోగమిచ్చిన దేవునికి మనస్సులో కృతజ్ఞతలు తెలిపాను. బి.యస్సి మార్కుల ఆధారంగా కేరళలో మెట్టులలో ఉద్యోగం స్థిరపరిచారు. ఆ రోజులలో డాక్టర్ పీటర్ గారితో పరిచయం అయింది. ఇంట్లోనే ఆరాధన జరిగేది ప్రభువు మంచి సహవాసమిచ్చి ఆత్మీయంగా బలపర్చారు. క్రొత్తగా వచ్చిన ఆఫీసర్ నేను క్రైస్తవుడినని తెలుసుకొని నాతో పరిచయం చేసుకోదలచి నేను హెబ్రోను సహవాసానికి వెళ్తున్నాను, నీవు ఆరాధనకు ఎక్కడికి వెళ్తున్నావు అని అడిగారు. మూడు నెలలుగా పీటర్ ఇంటిలో సహవాసంలో పాల్గొంటున్నానని చెప్పాను.

నేను వెళ్ళి సహవాసం పెద్దది రమ్మని ఆహ్వానించారు. ఆత్మీయంగా బాగా బలపడ్డాను. ప్రభువే నా ఆత్మ ఎదుగుదల పట్ల శ్రద్ధ కలిగి నడిపించారు. 1982 నుండి 84 వరకు కరీంనగర్ జిల్లా మెట్టెల్ నుండి కడప జిల్లాలో 20 సంవత్సరాలు ఉద్యోగం నిర్వహించాను. 1983వ సంవత్సరములో వివాహము జరిగింది. ఇద్దరు బిడ్డలను ఇచ్చారు. 1998వ సంవత్సరములో భక్త సింగ్ గారి నిర్వహణలో ఉన్న బయెర్షెబా నుండి నన్ను పిలచి నీవు చాలా ఆసక్తి గల విశ్వాసివి కద సంపూర్ణ సేవకు రావచ్చు కద అని అడిగారు. నేను వెంటనే జవాబు చెప్పలేదు గాని స్థానిక పాస్టర్లకు సహకరించుచు ఆదివారం 12 గంటల వరకు సవలో పాల్గొనేవాడిని.

ప్రభువు నాకిచ్చిన భారమేమనగా సహవాసమునకు రాకుండా వెనుకబడిన వారిని కలిసి ఇంటికి వెళ్ళి మందిరానికి రమ్మని పిలిచేవాడిని.నేను దేవుని సేవను అంకిత భావంతో శ్రద్ధతో చేయుట గమనించి చాలా సార్లు సంపూర్ణ

సేవకు రమ్మని ప్రోత్సహించారు. నేను దేవుని సన్నిధిలో ప్రార్థించి ఏ వాగ్దానము వస్తుందోనని సేవ చేయు సంకల్పం తెలుసుకోవాలని ప్రార్థించాను.

సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగానా మార్గములలొ నడుచుచు నేను నీకప్పగించిన దానిని భద్రముగా గైకొనిన యెడల, నీవు నామందిరముమీద అధికారివై నా ఆవరణములను కాపాడువాడ వగుదువు, మరియు ఇక్కడ నిలువబడు వారికి కలిగినట్లు నా సన్నిధిని నిలుచు భాగ్యము నీ కిత్తును. జెకర్యా 3:7

ఎంతగా సేవను వ్యతిరేకించిననూ సేవ చేయాలనే సందేశమిచ్చారు. ఆ రోజు నిద్ర పట్టలేదు. సేవ గురించి మాట్లాడితే బాగుంటుందని నిశ్చయత కావాలనిపించింది.

ఇదిగో నేను నీకు తోడై యుండి, నీవు వెళ్లు ప్రతి స్థలమందు నిన్ను కాపాడుచు ఈ దేశమునకు నిన్ను మరల రప్పించెదను, నేను నీతో చెప్పినది నెరవేర్చువరకు నిన్ను విడువనని చెప్పెను. ఆది 28:15

మరలా ప్రార్థించి కనిపెట్టగా వరుసగా మూడు సంవత్సరములు సేవ చేయాలనే వాగ్ధానము వచ్చినందున నా భార్యతో సంప్రదించాను. ఇంట్లో మన బిడ్డల రక్షణగురించి ఆలోచించండి. దేశాన్ని ఉద్ధరించుటకు బయలు దేరుట అవసరమా అని సవాలు చేసింది. ఇంటరు చదివే బాబు రక్షణ పొందితే సేవకు వెళ్ళగలనని చెప్పాను. మా కుమరుడు పోరుమామిళ్ళ యవనస్థుల కూడికలో రక్షణ తీర్మానం పొందినట్లు చెప్పాడు. నా చిన్న కుమారుడు రక్షణ పొందిన వెంటనే సేవకు వెళ్ళదలచి తీర్మానం చేసుకున్నాను. ఆ సంవత్సరం డిసెంబర్ 31 వ తేది సూళ్ళూరుపేట మందిరంలో వాక్య పరిచర్య కొరకు ఆహ్వానించారు. నా భార్య పెద్ద బాబు, చిన్న బాబు బేయెర్షెబా మందిరానికి వెళ్ళారు. మా చిన్న బాబు వారి స్నేహితులను ఆహ్వానించగా వాళ్ళ అమ్మ సంతోషించింది. మధ్యలో లేచి బండి మీద బయటికి వెళ్లగా ఆర్టిసి బస్సు ఢీకొట్టగా ప్రమాదం ఎదుర్కొన్నారు. చిన్నవాడి మెడకు తగిలిన వెంటనే ఎగిరి దూరంగా పడ్డాడు. కాలు విరిగింది, వాని స్నేహితుడికి తల పగిలింది. రక్తం కారుతున్న గాయాలతో ఉండగా ఆటోవాడు జాలిపడి ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. ఆదివారం అందరు విశ్రాంతిలో ఉండగా మీరు తాగి బండి నడిపారు కేసు పెట్టకుండా ఉండాలంటే 2000 లంచం ఇమ్మన్నాడు. అసలే గాయాలతో

ఉండగా చాలా బాధపడ్డారు. చర్చిలో ఉన్న వారి అమ్మకు ఫోను చేయగా వెంటనే నా భార్య కొందరు సంఘ పెద్దలతో ఆస్పత్రికి చేరింది. చిన్నబాబు చాలా యేడ్చాడు. నా బాబు తన తల్లితో నేను నీకు, దేవునికి విరోధంగా మోసం చేసి ఆరాధనలో పాల్గొనకుండా స్నేహితులతో సరదాగా గడపాలన్న ఆశ వల్ల ఈ నష్టం జరిగిందని తప్పు తెలుసుకొని పశ్చాత్తాపపడ్డాడు.

నేను ఉన్న స్థలానికి ఫోను చేయగా నిద్ర పోయాను. ఉదయం ఫోను చేయగా విషయం తెలిపారు. కాలు ప్రమాదం జరిగిందని చెప్పారు. దాని కన్నా పశ్చాత్తాపం మారుమనసు పొందాడని వార్త చాలా ఆశ్చర్యము కలిగించింది. సేవకు ప్రణాళికలో ఈ శ్రమ అనుమతించారని నమ్మాను.

దేవునిని వాగ్దానమడిగిన రీతిగా ఇద్దరు బిడ్డలు అద్భుతంగా క్రీస్తును నమ్ముట నా సేవకు ఆధారమైనదని దేవుని స్తుతించాను. స్పష్టమైన గుర్తుగా దేవుడు నెరవేర్చాడు. 2004 నుండి హైదరబాదులో 4 సంవత్సరములు ఉద్యోగం చేసాను. నా భార్యను సంప్రదించగా నాతో సేవ చేయుటకు సమ్మతించింది. నాకిచ్చిన వాగ్దానము జెకర్యా 3:7 దేవుడు ఆమెకు ఇచ్చాడు. నా ప్రార్ధనలో హెబ్రోను వారే నన్ను పిలువాలని కోరాను. ప్రార్థన ఫలితంగా బ్రదర్ జిటి బెంజ్‌మన్ గారు స్వయంగా ఫోను చేశారు. సరైన పిలుపు ఉందా అని అడిగారు. నా ఉద్యోగానికి రాజినామ చేయగా దేవుని సేవ విస్తరించింది. మందిరము నిర్మించుకున్నాము. ప్రతి విషయంలో అవసరాలన్ని ప్రభువే ఆశ్చర్యంగా దీవించారు. బిడ్డలిద్దరు విద్యావంతులయ్యారు. చిన్నబాబు చాలా కాలము హెబ్రోను మెసంజర్ ప్రింటింగ్ పనులలో సహాయపడి ప్రస్తుతం ఉద్యోగిగా స్థిరపడ్డారు. బెంగళూరులో ఒకరు, అమెరికాలో మరొకరు స్థిరపడ్డారు.

చివరిగా మనుషులను పట్టు జాలరిగా చేయుదును అనే వాగ్ధానమును నెరవేర్చి ఎన్నికలేని నన్ను స్థిరపరచి వాగ్ధానాల ద్వారా దీవించి ఆత్మల జాలరిగా స్థిరపరిచారు. దేవునికే మహిమ కలుగును గాక. ఆమెన్.

# 29. నా రక్షకుడగు క్రీస్తు దుర్మార్గుడనైన నన్ను వెదకి రక్షించి విలువైన సాక్షిగా మార్చారు

ఆనంద్ ప్రభుదాస్, ఎర్నాకులం, కేరళ

**"నన్ను గూర్చి నేను సాక్ష్యము చెప్పుకొనినయెడల నా సాక్ష్యము సత్యము కాదు. నన్నుగూర్చి సాక్ష్య మిచ్చు వేరొకడు కలడు, ఆయన నన్నుగూర్చి ఇచ్చు సాక్ష్యము సత్యమని యెరుగుదును. యోహాను 5:31**

**పరిచయం :** ప్రభువుకు సదా స్తుతి కలుగును గాక. దేవుడు నన్ను తనకు సాక్షిగా ఉండుటకు జ్ఞాపకం చేసుకున్నాడు. విలువైన వాగ్ధానాలిచ్చి తన సేవకు వాడుకొను భాగ్యమిచ్చారు.



మీరు భూదిగంతముల వరకు సాక్షులుగా ఉండాలని ఆజ్ఞాపించారు. అపొ1:8

నాకు ఇచ్చిన వాగ్ధానము. రక్షించిన నాటి నుండి నేటి వరకు జ్ఞాపకం చేసుకుంటునే ఉంటాను. నీవు నా సొత్తు అన్న మాట నన్ను ధైర్యపరుస్తుంది.

అయితే యాకోబూ, నిన్ను సృజించినవాడగు యెహోవా ఇశ్రాయేలూ, నిన్ను నిర్మించినవాడు ఈలాగు సెల విచ్చుచున్నాడు నేను నిన్ను విమోచించి యున్నాను భయపడకుము, పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను నీవు నా సొత్తు. యెషయా 43:1

అయినను నా సేవకుడవగు యాకోబూ, నేను ఏర్పరచుకొనిన ఇశ్రాయేలూ, వినుము నిన్ను సృష్టించి గర్భములో నిన్ను నిర్మించి నీకు సహాయము చేయువాడైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు నా సేవకుడవగు యాకోబూ, నేను ఏర్పరచుకొనిన యెషూరూనూ, భయపడకుము. యెషయా 44:1-2

నా పేరు ఆనంద్ ప్రభుదాస్ నా తల్లిదండ్రులు కేరళ ప్రాంతానికి చెందినవారు గుడిలో పూజలు చేయు పూజారులు మా పూర్వీకులు సనాతన పూజలు ఆచారాలు తీవ్రంగా చేయు ఆనవాయితి ఉంది. నాన్న ఉన్నత ఉద్యోగిగా

కేంద్రియ ఆఫీసులో బొంబాయిలో పని చేసేవారు. మా తల్లిదండ్రులకు నలుగురు బిడ్డలు పుట్టిన తరువాత కుటుంబ నియంత్రణ చేసుకున్నారు గాని 10 వేల మందిలో ఒక కేసు ఫెయిల్ అయి గర్భం దాల్చగా నేను పుట్టాను. మా అమ్మ వద్దనుకున్నది కాని దేవుడే దానిని నిలిపాడు. గర్భం ఎదగక 7వ నెలలో ప్రసవానికి సిద్ధం చేశారు వికలాంగుడుగ పుట్టవచ్చు అన్నారు. తల్లి బిడ్డ ఇద్దరిలో ఒకరు బ్రతుకుతారు అంటే తల్లి కావాలి అన్నారు.

నేను బ్రతికాను కాని అమ్మ అనారోగ్యం వల్ల పాలు ఇవ్వలేక పోయింది. పాలు ఇచ్చే తల్లులతో పాలు పట్టించారట. క్రైస్తవ తల్లి పాలు తాగావేమోరా నీవు క్రైస్తవునిగా మారావని హాస్యం చేసేది. ఆమె పాలిస్తూ నా రక్షణ కొరకు ప్రార్థన చేసి ఉంటుందని నా ఊహ. మమ్ములను అయ్యర్ అని పిలుస్తారు. 8వ యేటనే జంధ్యం వేసేవారు. మా పెద్దన్నయ్య కామెర్ల రోగంతో మరణించగా చనిపోయిన రోజుల్లో నా తల్లి నన్ను గర్భం ధరించిందన్న భావంతో చిన్న వాడినని చాలా ప్రేమగా చూచేవారు. బాల్యం నుండి ఇంటి దొంగగా మారాను. 7వ తరగతిలో సిగరేటుకు బానిసయ్యాను, 10వ తరగతిలో మత్తు పానీయాలు సేవించసాగాను. దయ్యము పట్టినట్లు చీకట్లో ఇంటి దొంగగా మారి డబ్బులు కాజేసెవాడిని. కాలేజి చదువులో రాజకీయాలు గొడవలలో లీనమయ్యాను. 10 రూపాయలు దొంగతనం చేసే నేను వందలలో చేయడం మొదలు పెట్టాను. ఇంట్లో తిరుపతి, శిరిడి సాయిబాబ పుణ్యక్షేత్రాలు తిరుగుట మానలేదు. హిందువుగా బ్రతకాలి అని అనుకునేవాడిని ముస్లివారంతా పాకిస్తాన్ వెళ్లాలని, క్రైస్తవులు విదేశాలకు వెళ్ళాలని కోరుకునేవాడిని. ఆ రోజుల్లో గిడియన్ బైబిల్లు కాలేజిలో పంచేవారు. అవి లాక్కుని కాలువలో పడేసెవాడిని. చదువుపై శ్రద్ధ తగ్గి పోలిసుల కేసులలో ఇరుక్కున్నాను. మా అయ్యరు కుటుంబాలలో అందరు మంచిగా చదివేవారు. నేను ఫెయిల్ అయ్యానని మానాన్న బాధపడి గద్దించారు.

గాంధి గారి అహింసవాదం నాలో మంచిని పెంచుతుందన్న భావంతో మంచి పుస్తకాలు ఇచ్చారు. ఆత్మహత్య చేసుకునేప్రయత్నం చేసాను, ఇల్లు మార్చారు. చదువులో కొనసాగాలని ఆశించారు. ఇంజనీరుగా, డాక్టరు ఎంట్రెన్స్ పరీక్షలు రాశాను. ఇంటరు తరువాత పశువుల డాక్టరుగా కూడ సీటు రాలేదు. మా వారంతా డిగ్రీలు పాసయ్యారు. నేను నాందేడు ప్రాంతంలో రూము

తీసుకొని చదువు ఆరంభించాను. ఒంటరి గదిలో ఇష్టమైన జీవితం జీవించసాగాను. ఉదయాన్నే త్రాగుడు ఆరంభించేవాడిని. రెండవ సంవత్సరం కాలేజిలో సీటు పోయింది. మొదటి సంవత్సరం ఫేయిల్ అయ్యాను. కాపి కొట్టి వ్రాసాను కాని పాస్ కాలేదు. నా అసభ్య ప్రవర్తన వల్ల నన్ను కాలేజి నుండి సస్పెండ్ చేస్తామన్నారు. నీచ కార్యాలు చేస్తూ ఉండేవాడిని ఆ రోజుల్లో ముఖ్య సంఘటన నా జీవితంలో మార్పు తెచ్చింది.

**క్రీస్తుతో పరిచయం :** మా నాన్న తన ఉద్యోగంలో చాలా కష్టించి పని చేసేవారు. ఒక రోజు బైకు మీద ఇంటికి వస్తుండగా బి.పి. అధికమై పడిపోయారు. 1991వ సంవత్సరంలో బ్రైన్ హెమరేజ్ వల్ల రక్తం స్రవించింది. నాన్న సమయం అయిపోయింది. వైద్యం చేయలేమన్నారు. ఇల్లు అమ్మి వైద్యం చేయదలచిన అమ్మ ప్లేను పట్ల నాకు ఆశ కలిగింది. సరైన ఆలోచన కాదు. నాన్న పట్ల బాధ లేదు వాటాలో నాకు 10 లక్షల సొమ్ము వస్తుందనుకున్నాను. ఆ రాత్రి సినిమాకు వెళ్ళి తీరిగ్గా నాన్న ఉన్న ఐ.సి.యు గదికి వచ్చాను. రోజుకు కొన్ని వేలు ఖర్చు అవుతుంది. సమయానికి ఇల్లు 3 లక్షలకు తాకట్టు పెట్టారు. నాన్న రోజు భయంకరంగా కేకలు వేసేవాడు. నపుంసకుల గుంపు వచ్చి బాధించుచున్నదని చెప్పారు. నన్ను రక్షించండి అనేవారు. నరకము గురించి భయం కలుగుతున్నదని తలంచి నా పాపం అన్న పాపం వల్ల ఈ స్థితి కలిగిందా బాధతో పూజలు ఆరంభించాను. ఎన్నో పూజలు శ్రద్ధతో చేసి గాయత్రి మంత్రం పదే పదే వల్లించిననూ నాన్నకు ఏమి స్వస్థత లభించలేదు. చాలా నిరాశ కలిగింది. అప్పటి నుండి నిజమైన దేవుడెక్కడ వెదకడం ఆరంభించాను. ఒక రోజు ఉపనిషత్తులలో 63వ అధ్యాయంలో శ్లోకము చదువుకున్నాను. భవిష్యవాణిలో ఒక ప్రార్థన సరైన మార్గంలో నడిపించి చీకటి నుండి వెలుగులోనికి మరణం నుండి జీవంలోకి నన్ను నిత్య మార్గంలోకి నడిపించండి.

ఆ శ్లోకంలో సనత్ కుమారుడు అని చదివాను. కార్తిక్ అనగా మురుగన్ ఆ స్థలంలో కొండ నిండ నెమలులుంటాయి. ఆ స్థలంలో మా అత్త మామ నివాసముండేవారు. సూర్యుడు ఉదయించకముందే ఆ కొండ ఎక్కాలి. ఫలహారాలు ఒక తొట్టెలో వేయాలి. స్త్రీ సాంగత్యం తెలియని వారు వాటిని

కాళ్ళతో తొక్కాలి. నా కిడ్నీలు పాడయ్యాయి. నా కిడ్నీ మార్పిడి చేయాలని తలంచాను. 1992లో సినిమాకు వెళ్ళి తాగి నాన్న దగ్గరకు వచ్చాను. ఆ రాత్రి మందు చీటి చూడగా దానికి బదులుగా బైబిలుకు సంబంధించిన కరపత్రమున్నది. ఎపుడైనా బైబిలు చూచినా, కరపత్రాలు చూచినా చించివేసేవాడిని ఇంగ్లీషువారు పాలపొడి ఇస్తూ, వసతి కొరకు మరుగుదొడ్డిలు కట్టించి ఆకర్షించుకొని క్రైస్తవులుగా మార్చేవారు అనుకునే వాడిని. నేను చూచిన కరపత్రంలో క్రీస్తు గురించి వివరాలు స్పష్టపరచువాడని రాసారు. గతంలో సాయిబాబాకు పూజ చేస్తే కుంటి వాడు బాగవుట చూచాను. ఈ క్రీస్తును సిలువ వేసి చంపారు. ఆయనే నరకము నుండి తప్పించు సమర్థుడని వ్రాసి ఉంది.

అయితే దేవుడు "వెఱ్ఱివాడా, ఈ రాత్రి నీ ప్రాణమడుగుచున్నాను. నీవు సిద్ధపరచినవి ఎవరివగును? ఈ మాటలు నాలో ఆలోచనలు రేకెత్తించాయి. గతంలో నేను శివ భక్తుడిని చర్చి చూడగా రాళ్ళతో అద్దాలు పగులగొట్టెవాడిని. యేసును నమ్మితే చేసిన పనులకు తప్పక శిక్షిస్తాడు అనుకున్నాను. ఆ రోజుల్లో నాన్న ఆసుపత్రికి వెళ్ళేదారిలో క్రైస్తవ కూటములకు సంబంధించిన బ్యానరు జీవ జలముల సభను చూచాను. 1992 ఏప్రిల్ నెలలో నేను ఆ మీటింగుకు వెళ్ళాను. ఎవరో నన్ను పట్టుకొని తీసుకొని వెళ్ళిన అనుభవం కల్గింది. యేసు, ఆయన తల్లి మరియ బొమ్మలు ఉంటాయి. ఆ స్థలంలో 10 నుండి 15 వేల మంది కూర్చుని ఉన్నారు. నా డ్రస్‌పై శివసేన అని రాసి ఉంది కాస్త సిగ్గు పడ్డాను. ఆ జనమంతా పరవశంతో పాట పాడుట చూచాను. గిటార్, డ్రమ్ములు, కంజెర, హార్మోనియంతో సంగీతం చేశారు. మా అమ్మ బాగా పాటలు పాడేది. ఆల్ ఇండియా రేడియోలో కచేరిలో చేసేది. మృదంగము, వీణ మాకుండేది. ఆ మీటింగు స్థలములో వ్రాయబడిన వాక్యం చదివాను. ఈ రోజు దేవుని స్వరం వింటే నీ హృదయం కఠినము చేసుకోరాదు. ఒక్క సారి భయం ఆవరించింది. స్వరం వినుట ఎలా? దేవుడు మాట్లాడేవాడు అని విన్నాము. మేమైతే పూజలు చేసేవారము, మంత్రాలు వల్లించేవారము. ఆచారాలు ఎన్నో పాటించేవారము. ఉత్తర భారతీయ సంతతికి చెందినవారము. సందేశంలో యేసు నిన్ను ప్రేమిస్తున్నాడని చెప్పాడు. ఆ మాటలు నాలో వణుకు పుట్టించాయి. దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను అనే వాక్యం విన్నాను.

యేసును అంగీకరిస్తే నీ పాపాలు క్షమించి నీకు రక్షణ ఇస్తాడని తెల్పాడు. క్రీస్తు ప్రేమ గురించి అవగాహన కల్గిన తరువాత పశ్చాత్తాపంతో పాపాలన్ని ఒప్పుకున్నాను. యేసయ్యా నా పాపాల కొరకు శిక్ష భరించావా అని ప్రార్థించాను. నా శరీరంపై ఉన్న జంధ్యము, రుద్రాక్ష మాలలన్ని తీసివేశాను. మాంత్రికుడు కట్టిన తాయెత్తులన్ని పీకి పారవేశాను. నల్లని నీడలు దాటిపోవుట గమనించాను. నాలోని దుష్టశక్తులను యేసు పారద్రోలాడని నమ్మాను. సిగరెట్లు, త్రాగుడు పూర్తిగా మాని వేశాను. నాలో ఆనందం, నెమ్మది వెల్లి విరిసాయి. అక్కడున్న దైవజనుడు బాబు ప్రభువు నిన్ను దర్శించాడు, ఆయన కొరకు జీవించు అని చెప్పాడు. బైబిలు శ్రద్ధగా చదువుటకు ఆరంభించాను.

నేను రక్షణానుభవం పొందాను. సందేశాలు మా నాన్న దగ్గర చదివి వినిపించేవాడిని. 1992 ఏప్రిల్ 2వ తేది నుండి నాన్న బైబిలు చదువుట ఆరంభించిన తరువాత అరుపులు ఆపారు. నెహెమ్యా పితరుల పాపాల కొరకు క్షమించడానికి ప్రార్థించాడని చదివాను. నేను నా స్వకీయుల కొరకు కన్నీటితో ప్రార్థించుటకారంభించాను. నేను క్రీస్తును నమ్మినందుకు అన్నయ్య, అక్క బాగా కొట్టారు. క్రీస్తును వదలమన్నారు. గతంలో డబ్బుల కొరకు అన్న, అక్కను కొట్టేవాడిని. అమ్మ నా బాధ గమనించి వాడు మారిపోయాడు, దురలవాట్లు మానివేశాడు గనుక ఏమి బాధించవద్దు అన్నది. ఇంజనీరింగు చదువుకో అని సలహా ఇచ్చారు అంకుల్ గారు. నాకే సహవాసం తెలియదు, విశ్వాసులు గురించి తెలియదు. దైవజనుడు దైవభక్తుల జీవిత చరిత్రలు చదువుకోమన్నాడు. భక్తసింగ్, సాధు సుందర్ సింగ్ గారు, శీలా గుప్త వారి పుస్తకాలందించారు. పరీక్షలు చదువులో లీనమయ్యాను. నాన్న ప్రభువును నమ్మిన తరువాత 15 రోజులలో ప్రభువు సన్నిధికి చేరాడు. పెద్దనాన్న ఇంటికి నాన్న శవాన్ని తీసుకొని వెళ్ళారు. నన్ను పూజలు చేయమన్నారు నాకు జంధ్యము లేదు పూజారుల మధ్య జీసస్ క్రైస్ట్ అని వల్లించాను. నాకు పిచ్చి పట్టిందని ఒక గదిలో పెట్టి బంధించారు. నాన్నతో పాటు నా అంత్య క్రియలు చేస్తామని బాధించారు. మా పిన్ని క్రీస్తును గురించి తెలిసిన వ్యక్తి గనుక ఆమె నా గది తాళం తీసింది. పారిపో అంది. మీరంతా క్రీస్తును రక్షకుడు, సజీవుడు అని నమ్మాలి అని అరిచాను. అన్నయ్య మాత్రం కోపంతో నా దగ్గరున్న బైబిలును చింపివేశాడు. బాగా కొట్టి మేము కావాలా? యేసు ప్రభువు కావాలా?అని

అడిగారు. యేసే కావాలని ప్రార్థించాను. ప్రార్థించి పరీక్షలు వ్రాయగా కొన్ని పేపర్లు పాస్ అయ్యాను. డబ్బుల కొరకు రిక్షా తొక్కాను. క్యాథలిక్ చర్చికి వెళ్ళి ప్రార్థించుకునేవాడిని. కాథలిక్ చర్చిలో మద్యం తాగుతూ కనిపించారు చాలా బాధ అనిపించింది. మంచి చర్చి కొరకు వెదికాను పెంతెకోస్తు చర్చి కనిపించింది. దానిలో లీనమయ్యాను. బాషలకు ప్రాధాన్యత ఇవ్వలేదు. యవ్వన స్త్రీలపై చేయి పెట్టి ప్రార్థించమనేవారు. నాకు చెడు ఆలోచనలు వచ్చాయి వెంటనే కాళ్ళు చేతులు బిగుసుకుపోయాయి. దయ్యాలు మా దగ్గరకు రా అని పలుకరించాయి. వెంటనే యేసు రక్తమే జయం అని అరిచాను. యేసును నమ్మట వ్యర్థమని ఆ క్షణం భావించాను. ప్రభువు దయ ఆవరించింది రేడియో ప్రసంగాలు ఆత్మీయంగా బలపర్చాయి. పరీక్షలు మళ్ళీ రాసాను ప్రభువు కృప వల్ల ఉత్తీర్ణుడయ్యాను. ఒకామె చర్చికి నన్ను ఆహ్వానించింది, అర్థవంతమైన పాటలు పాడారు. పెంట కుప్ప మీద నుండి లేవనెత్తావు. రాజుగా చేసావు అని పాడారు. ఆరాధన ఆరంభమయింది. మంచి వర్తమానం విన్నాను. లూకా 7:48లో నీ పాపములు క్షమించబడి యున్నవి ఆ తరువాత వర్తమానం కూడ పూర్తయింది. పరలోకానందం అనుభూతి కలిగింది. వారు నా ఆసక్తి చూచి భక్తసింగు గారి రచనలు పుస్తకాలు ఇచ్చారు. ఆయన నాతో సూటిగా మాట్లాడిన అనుభూతి పొందాను.

1992 నవంబర్ నుండి మోకరించి బైబిలు చదువుటకారంభించాను. ఆత్మీయంగా చాలా ఎదిగాను. ఒక బ్రాహ్మణ కుటుంబం నన్ను ఆదరించారు. 1993 మే 31వ తేది యవనస్థుల క్యాంపులో సాక్ష్యమిచ్చాను. 1994 సం॥ ప్రభువు సేవకు పిలిచారు. లూకా 12:24 ఆధారంగా నన్ను ప్రేమిస్తున్నావా అనే ప్రశ్న నన్ను తాకింది. ఉద్రేకంలో సేవకు వెళ్ళవద్దని సలహా ఇచ్చారు. నిన్ను తలగా ఉంచుదును గాని తోకగా కాదు అని వాగ్దానమిచ్చారు. కాలేజిలో చేరి వ్రాసిన పరీక్షలలో ప్రథమ స్థానం రాగా యం.టెక్ చదవాలన్న ఆశ కలిగింది. ఆ రోజుల్లో సువార్తకు వెళ్ళి పుస్తకాలు అమ్మి డబ్బులు తెస్తేనే భోజనం ఉండేది. నన్ను చేర్చుకున్నవారు జున్ను జావ తింటూ నాకు అన్నం పెట్టేవారు.

యెహోవా యందు నమ్మిక యుంచి మేలు చేయుము దేశమందు నివసించి

సత్యము ననుసరించుము యెహోవాను బట్టి సంతోషించుము ఆయన నీ హృదయవాంఛలను తీర్చును. కీర్తన 37:3, 4

నేను చదివిన కాలేజివారు ఉద్యోగమిచ్చారు. ఉన్నత చదువు ఇప్పించి స్పాన్సర్ చేస్తానన్నారు. నేను చేస్తున్న ప్రాజెక్టు గురించి రిపోర్టు చేయు సమయంలో యేసు సేవకుడా రా అని పిలిచింది. గతంలో ప్రభువు సేవకు పిలిచిన అనుభవం ఉంది గనుక ఆమె పిలుపు నాకు స్పష్టం చేసింది. వెంటనే ఉద్యోగానికి రాజీనామా చేశాను.

ప్రభువా నేను దేని కొరకు కనిపెట్టుకుందును. నీచులకు నన్ను నిందాస్పదము చేయకుము. స్థానిక విశ్వాసులలో అగస్టిన్ గారిని సంప్రదించగా ప్రభువు మాతో కూడ నీ గురించి చెప్పారని చెప్పాడు. ఆ తరువాత దైవజనుడు నెహెమ్యా గారి బైబిలు స్టడిలో పాల్గొన్నాను. 1997వ సంవత్సరము నుండి దేవుని సేవ నేర్చుకొనుటకు ఆరంభించాను. సేవ అనగా చనిపోవుట చావకపోతే సేవ లేదని నాలో దాగిన గర్వం పోగొట్టాడు.

ఆ సేవ స్నానాల గదులు కడుగుట, గది తుడచుట సేవకుల వస్త్రములు ఉతుకుట ఇక ఎన్నోపనులు చేయించుకునేవారు.

ఒక సంవత్సరం పరిచర్య చేసాక భక్తసింగు గారు వ్యాధి గ్రస్తులయ్యారు. ఆయనకు పరిచర్య చేయు బాధ్యత అప్పగించారు. ప్రవక్తకు నీరు పోసినచో ప్రతిఫలముంటుంది అను దేవోక్తి నన్ను బట్టి నెరవేరింది. ఆయనను సేవించుట గొప్ప భాగ్యంగా తలంచాను. నా తోటి విశ్వాసులతో కలిసి 50 అధ్యాయాలు చదివేవాడిని. చిత్రక్క 100 రూపాయలు ఇచ్చి కొనుక్కొమని ప్రేమ చూపించేది. చందా వేయడానికి 25 పైసలు కూడ ఉండేది కాదు. దీనక్క 50 రూపాయలు ఇచ్చింది. చందా వేశాను.

నా వినయము, నా నమ్మకమైన సేవను గుర్తించినవారంతా నాకు తగిన విశ్వాసిని చూచి వివాహం చేశారు. నా భార్య నా సేవకు సహకరించేది. ఎక్కడ సందేశం ఇవ్వవలసి వచ్చినా నన్ను పంపేవారు. ప్రభువు తగిన వాక్యం ఉంచి మహిమపరచబడేవారు. సేవలో ఆనందించేవాడిని. భార్య పేరు ఎస్తేర్. 2003 మార్చి మూడవ తేదిన వివాహమయింది. ప్రభువు దీవించి ఇద్దరు బిడ్డలనిచ్చారు. హనోకు, ఇమ్మానుయేలు అను పేరు పెట్టాము. మా అన్నయ్య

కూడ క్రైస్తవ అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. నా వాక్యం విని క్రీస్తును అంగీకరించాడు. తల్లి సోదరులు ప్రభుని నమ్మలేదు. సువార్త సేవలో చాలా శ్రమలు వచ్చాయి. 2009వ సంవత్సరం సువార్త బోధించే సమయంలో నన్ను నిర్భందించి జబల్‌పూర్‌లో జైలు పాలు చేశారు. బొంబాయిలో పనిచేసి ఎర్నాకులంలో పరిచర్య చేశాను.

ఒకడు నన్ను సేవించిన యెడల నన్ను వెంబడించవలెను. అపుడు నేను ఎక్కడ ఉందునో నా సేవకుడు అక్కడ ఉండును. ఒకడు నన్ను సేవించిన యెడల నా తండ్రి అతనిని ఘనపరచును. ,నా పిలుపు ఇదే. ఎన్నికలేని నాజీవితంలో చెడు వ్యసనాలతో నిండిపోయిన నన్ను నర్సు వద్ద నుండి పొందిన వాక్యం నన్ను ఆకర్షించగా క్రీస్తు నన్ను తన బిడ్డగా మార్చుకొనుటకు విలువైన ప్రణాళికల ద్వారా సేవకు పిలిచి విధేయత నేర్పించి నేడు సువార్త ప్రకటించే గొప్ప ధన్యత ఇచ్చారు.

సువార్త ప్రకటించుచు సమాధాన వర్తమానము తెలియజేయువాని పాదములు పర్వతముల మీద కనబడుచున్నవి. యూదా, నీ పండుగల నాచరింపుము, నీ మ్రొక్కు బళ్లను చెల్లింపుము. వ్యర్థుడు నీ మధ్యనిక సంచరించడు, వాడు బొత్తిగా నాశనమాయెను. నహూము 1:15

ప్రభువు ఈ సాక్ష్యం ఫలభరితం చేసి అనేకులకు దీవెనకరంగా మార్చును గాక. అదే నా దీన ప్రార్థన ఆమెన్.

# ౩౦. ఉన్నత విద్య ఐ.ఎ.యస్ ఆశయంగా శ్రమించి శ్రమలలో దేవునివైపు త్రిప్పబడి ప్రభువు సేవలో కొనసాగు ధన్యత ఇచ్చారు

ప్రభాకర్ గారు చీరాల

**"అతడు నాకు మొఱ్ఱ పెట్టగా నేనతనికి ఉత్తరమిచ్చెదను శ్రమలో నేనతనికి తోడై యుండెదను అతని విడిపించి అతని గొప్ప చేసెదను. కీర్తన 91:15**



**పరిచయం :** ప్రభువుకు సదా మహిమ కలుగును గాక. క్రీస్తు చేసిన మేలులను సాక్ష్యముగా చెప్పాలంటే యేసు క్రీస్తును గురించి కనిన వినిన సంగతులను తెలుపుటయే. నన్ను వెదకని వారికి నేను దొరికితిని అన్నట్లు నేను వెదకని ఆ నిజదేవుడు నన్ను వెదకి రక్షించాడు. నా బాల్యం ప్రకాశం జిల్లా చీరాలలో గడిచింది. 5మంది సంతానంలో ఒక అన్న, అక్క ఇద్దరు తమ్ముళ్ళు ఉన్నారు హిందువులుగా ఆచారాలలో జీవించాము. అనేక వ్యాపారాలు చేసి అసిస్టెంట్ హౌస్ వ్యాపారంలో స్థిరపడ్డాము. కళాకారుడిగా జీవించినా అన్ని వ్యసనాలుండేవి. నాన్నంటే చాలా భయంగా ఉండేది. త్రాగి వచ్చి అమ్మను బాధించేవాడు. నా బాల్యంలో 7వ యేట నాన్న మరణించగా అనాధలయ్యాము. నాన్న వ్యాపారాలన్ని ధైర్యంగా అమ్మ చేపట్టింది. అమ్మను పలువురు అవమానించి నిందలు వేసి, లేని పోని మాటలు అని బాధించినా చాలా ఓర్పుతో మౌనంగా భరించింది. మా కొరకెంతో త్యాగం చేసింది. అక్కకు చిన్న వయసులో పెళ్ళి చేశాము. బావ గారికి వ్యాపారము అప్పగించింది. తండ్రి లేని పిల్లలకు చదువు ఎందుకు పనిలో పెట్టు అమ్మతో చెప్పినా అక్కకు ఎక్కువ చదువు చెప్పించకక సహాయం కావాలని పెండ్లి చేసి బావను తోడుగా ఉంచి వ్యాపారం చేస్తూ మా అందరిని యం.కాం. చదివించింది. నేను చాలా నెమ్మదితో జీవిస్తూ తక్కువ మాట్లాడేవాడిని. నీతి, జాలి, ప్రేమ, దయతో జీవించాను. స్నేహితులు కూడ తక్కువగా ఉండేవారు. బాల్యంలో 10వ తరగతి ఫెయిల్ అయినా పట్టుదలతో చదివాను. ఇంటరు, డిగ్రీ, పిజిలలో ప్రథమ స్థానం సాధించి ఆ నాటి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ కృష్ణ కాంత్ చేతుల మీదుగా

బంగారు పథకాన్ని అందుకున్నాను. క్విజ్‌లో ప్రగతి సాధించగా వేరే రాష్ట్రాలకు పోటీలకు వెళ్ళాను.

కర్ణాటక గుల్బర్గా యూనివర్సిటికి వెళ్ళి పేరు పొందాను. వార్త పత్రికలకు వ్యాసాలు రాసేవాడిని. ఐ.ఎ.యస్ చదవాలని గురి కల్గి యుండేవాడిని. ఆ కోర్సు కోచింగులోచేరడానికి డబ్బులు లేక చిన్న ఉద్యోగిగా హైస్కూలు టీచరుగా చేరాను. జీతము వచ్చిన వెంటనే పుస్తకాలు కొని చదువుటకారంభించాను. మా కుల పెద్ద హైదరాబాదులో ఉండగా ఆ ప్రాంతం చేరి చదువుకోవాలని ఆశించాను. తగిన సహాయం లభించలేదు. తిరిగి గుంటూరు చేరాను. లెక్చరరు గా జాబులో చేరాను. 25 మందిలో నేను ఎన్నిక చేయబడ్డాను గానీ చాలా శ్రమ పడవల్సి వచ్చింది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పని చేసేవాడిని. 4 రోజులు పని చేసి మానివేసాను. చీరాల నుండి గుంటూరు వచ్చి గవర్నమెంటు కోచింగు సెంటర్‌లో సీటు పొందాను. కష్టపడి ఆర్.సి.రెడ్డి ఐ.ఎ.యస్ కోచింగులో చేరి గ్రూపు 1 సివిల్స్ రాసి పాసయ్యాక ఆత్మ విశ్వాసం కల్గింది. వయోపరిమితి దగ్గర పడుట వల్ల నాలుగు సార్లు పరీక్ష వ్రాసినా ఫలితం లేకపోయింది. నాతోటివారంతా స్థిరపడుట చూచాక నా ఓటమి నాకు అర్థం కాలేదు. ఏదో రీతిగా కోర్సు ముగించాలని నీరాలలో చిన్న రూమ్ తీసుకొని చదువుటకారంభించాను. అన్నయ్యకు వివాహం తరువాత పాప పుట్టింది. తమ్ముడు కూడ వివాహం చేసుకొని స్థిరపడ్డాడు. ఆర్థికంగా చితికిపోయాము. తమ్ముడు దూరమయ్యాక మాకు దు:ఖ దినాలు ఆరంభమయ్యాయి. స్కూలు సరిగ్గా నిర్వహించలేక అమ్మివేసాను. 13 లక్షల అప్పులో పడ్డాను ఇల్లు విడిచి వెళ్ళిపోతానని చెప్పాను. అతనికి ముగ్గురు ఆడ పిల్లలు అమ్మ కష్టపడి బాగా చదివించినా సరైన స్థితిలో లేము. అన్న త్రాగుడుకు బానిసగా మారాడు. అప్పుల వారి భయానికి నేను బయట తిఉగలేక దాగి ఉండే స్థితికి చేరాము. ఏ దేవుడు ఆదుకుంటాడనే ఆశతో చాలా దు:ఖంతో పూజలు చేస్తున్నాను.

**క్రీస్తును ఒక స్నేహితుడు పరిచయం చేసాడు :** నా బాల్య స్నేహితుడు ఒక ఫాన్సి షాపు నిర్వహిస్తున్నాడు. నన్ను నా పరిస్థితి గమనించి ధైర్యంగా ఉండు అని చెప్పి ఒక పుస్తకమిచ్చి 18 గంటలలోపు నీకొక ఫలితము రాగలదన్నాడు.

అతను బాబా భక్తుడు గనుక ఫకీరు దగ్గరకు తీసుకొని వెళ్ళగా టీ త్రాగి సగం నన్ను త్రాగమన్నాడు. నా సమస్య తీరలేదు. మరొకసారి దర్గాకు 4 మంగళవారాలు రావాలన్నాడు. చీరాల నుండి 17 కి.మీ. ల దూరంలో ఉన్న ఆ ప్రాంతం తిరిగాను. అవధూత అనే బాబాను కలిసాను. లాభం లేకపోయింది. అప్పుల వాళ్ళు అధికమయ్యారు. కొందరు అప్పుల వాళ్ళు వెంటనే తీర్చమని నిర్భంధించేవాళ్ళు. స్నేహితులు కలవడం మాని వేసారు. ఎన్నో బాధలు అవమానాల మధ్య క్రీస్తు నన్ను జ్ఞాపకం చేసుకున్నాడు. స్నేహితుడగు చక్రవర్తి పిల్లలు నేను టీచరుగా పని చేసే స్కూల్లో చదువుకుంటున్నారు. ప్రస్తుతం క్రైస్తవ మతంలో పాస్టరుగా పని చేస్తున్నాడని పిల్లల ద్వారా తెలుసుకొని రమ్మని కబురు చేశాను. ఆ ప్రయత్నం కారు చీకటిలో కాంతి రేఖగా మారింది. వెంటనే ఆ సాయంత్రం నన్ను కలిసాడు. మరోక విశ్వాసిని వెంట బెట్టుకొని వచ్చాడు. ఆయన పేరు జాన్ సైమన్ ఇద్దరు నా ఇంట్లో అడుగు పెట్టుట మొదటిసారి వారున్నపుడే అప్పుల వారు వచ్చి గోల చేయడం చూశారు. వారు మా కష్టాలు చూచి మీ ఇంట్లో ప్రార్ధన కూటము పెట్టి క్రీస్తు నామంలో ప్రార్థించుట మంచిదని చెప్పగా సమ్మతించాను. వారి రాక నాకు అమ్మకు కొండంత ధైర్యం ఇచ్చింది. చాలా నెమ్మది కలిగింది. పాస్టర్ సైమన్ గారు రెండు నెలల్లో మీ ఇంట్లో అద్భుతం జరుగబోతుందని చెప్పాడు. మీరు నమ్మకంగా క్రీస్తును నమ్మితే మీ ఇంటికి వస్తానని చెప్పాడు. నిన్ను తన సేవకునిగా మార్చగలనన్నారు. క్రీస్తు నీ విషయం నాకు బయలు పర్చారు గనుక మరొక పని చేయాలి. మీ ఇంట్లో విగ్రహాలన్ని తీసివేయాలి అన్నారు. అప్పటికే చాలా రకాల విగ్రహాలు నిమ్మ కాయలు వ్రేలాడదీసిన గుమ్మడి కాయ, రకరకాల పూజలకు సంబంధించిన పుస్తకాలు వస్తువులున్నాయి.

ఎంతో కాలంగా ఆచరించే సాంప్రదాయాలు కులం కట్టుబాట్లు, భక్తి, హైందవ సంస్కారం దూరం చేశాము. బంధువులతో సంబంధాలు దూరమయ్యాయి నేను పూజించినదేది నాకు ఆదరణ ఇవ్వలేదు. నాలో ఏదో వింత శక్తి తోడుగా ఉంది. ఆదరిస్తున్న అనుభవం, ఆనందం, నిబ్బరం, సంతోషం, ఓదార్పు, దు:ఖం, విచారం ఎగిరి పోతున్న భావం కలిగింది. అమ్మ నేను ఒక నిర్ణయానికి వచ్చాము. మనకు ఏ దేవుడు వద్దు యేసు

కావాలి. కృష్ణా జిల్లాలో కడవకుదురు గ్రామంలో సంఘానికి వెళ్ళాము. అక్కడి విశ్వాసులు నా గురించి కుటుంబం గురించి భారంగా ప్రార్థించారు. తెల్లవారుజామున ఇల్లు చేరాను. క్రీస్తుతో క్షేమము, సంతోషం, ప్రశాంతత కనిపించింది. మేము ప్రార్థన చేయుచుండగా మా అన్నయ్యపై దాడి చేయడానికి వచ్చారంట కాని ఏమి దాడి చేయకుండా మౌనంగా వెళ్ళి పోయారంట. నేను నమ్మిన ప్రభువు గొప్ప అద్భుతాలు చేసి ఆదరించి కాపాడగలడనే ధైర్యం వచ్చింది.

**గతంలో బైబిలు బహుమతిగా లభించుట :** గతంలో చీరాలలో అద్దెకున్న ఇల్లు చర్చికి దగ్గరగా ఉండేవారము. చర్చిలో పాటలు, సందేశాలు వినిపించేవి పాటలు వింటూ సండే స్కూలు ఫలహారాలు నేను అక్క తినేవారము. ఇంటరు క్రిష్టియన్ మైనారిటీ కాలేజిలో చదివాను. ఉదయం సాయంత్రం మాతో ప్రార్థనలు చేయించేవారు. ఆ తరువాత పి.జి. చదివే రోజుల్లో తోటి క్రైస్తవులతో ప్రార్థనా సహవాసంలో పాల్గొనేవాడిని. ఏది చేసినా నా మతం నేను వదులు కోరాదని తలంచే వాడిని. మా కాలేజి సమీపంలో ఇమ్మానుయేలుగారు వివరంగా బైబిలు బోధించేవారు. వారు ఉయ్యూరుకు చెందినవారు. నేడు వారు మరణించిన తరువాత వారి కుమారుడు డాక్టరు అయినా దేవుని సేవ చేస్తున్నాడు. కాకానిలో జరిగే బైబిలు మిషన్ మీటింగులకు కూడా వెళ్ళాను. నా శ్రమలో అక్కడికి వెళ్ళి ప్రార్థన చేసుకుంటే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అన్నారు. గుల్‌బర్గా క్విజ్ పోటీలో ఒక్క మార్కుతో ఎన్నిక కాలేదు. దేవుడికి ప్రార్థన చేయగా వెంటనే ఎన్నిక చేయుట ప్రార్థన ప్రభువు అంగీకరించారని నమ్మి స్తుతించాను. ప్రభువు ఏర్పాటులో ఉన్నానని తెలుసుకో గల్గాను. ఆ రోజు మీటింగు సమయంలో క్రీస్తును అంగీకరించి సమర్పించుకొని ప్రభువు కొరకు జీవిస్తానని తీర్మానం చేసుకున్నాను. లూథరన్ చర్చికి వెళ్ళెవాడిని. డాక్టరు కిషోర్ గారు గ్రూప్ –1 అధికారితో పరిచయం ఏర్పడింది. మరొక అధికారి రవి కుమార్ గారు కలిసేవారు. నేను కోచింగ్ ఆరంభించాను. అదే సహవాసంలో సోదరి నాకు బైబిలు బహుమతిగా ఇచ్చింది. నాకు బైబిలు విలువ తెలియనందున పాత పుస్తకాల్లో పడేసాను. నేను క్రీస్తును నమ్ముకున్న తరువాత రాయి అయినది వజ్రం అయితే ఎంత ఆనందమో అంత ఇష్టంగా

బైబిలును తీసకొని నా జీవితానికి బలమైన ఆయుధమని తెలుసు కున్నాను. మా కుటుంబమంతా సైమన్ గారు నిర్వహించిన ప్రార్థన కూడికలో పాల్గొన్నాము. టి.వి.లో యేసన్న గారి పాటలు, జయపాల్ గారి వాక్యం మొదటి సారి విన్నాము. మా కున్న చిన్న స్థలం అమ్మి, మా బావ గారి ఇల్లు అమ్మి లోను తీసుకొని అప్పులన్ని తీర్చాము. ఇంటి కాగితాలు బ్యాంకు వారు పోగొట్టారు. ఆయన పేచి పెట్టి బాధించారు. ఆ రాత్రి భారంతో ప్రార్థించి నిద్ర పోయాను. కలలో నా మంచం దగ్గర తెల్లని అంగీ ధరించిన ఇద్దరు మనుష్యులను చూచాను. వయసుపైబడిన వారిగా ఉన్నారు. ఆర్థిక సహాయం లభిస్తుందనే నమ్మకము కల్గింది. కల సఫలం చేసిన దేవుని దయ వల్ల లోను కట్టె డబ్బు రూబెను గారు సహాయం చేశారు. తిరిగి ఆయనకు డబ్బు సకాలమునకు అందించగలిగాను. మా గురించి రూబెన్ గారితో వ్యతిరేకంగా చెప్పారు. అసలే దివాల తీసినవారు జాగ్రత్త అని చెప్పారు. ఎంతో చదువు చదివిన నేను 3000లకే టీచరు ఉద్యోగం చేస్తున్నాను. రోజంతా చాలా కష్టపడేవాడిని. నా స్నేహితుడు చక్రవర్తి ఆత్మీయతలోకి నడిపించేవాడు. మనం నమ్మిన క్రీస్తు ఏకాంత ప్రార్థన ద్వారా గొప్ప శక్తిని ఇచ్చి సమస్యలకు జవాబిచ్చి ఆదరించి మాట్లాడేవారు. రామాపురం సముద్ర తీరం దగ్గరకు వెళ్ళి బైబిలు చదివి పాటలు పాడి కాలం గడిపేవాడిని. నా ప్రార్థనకు ప్రతి చెట్టు, పక్షి సాక్షముగా ఉన్నవి.

**3. ఊరు వదలి వెళ్ళిపోయి దేవుని ఆశ్రయించాను.** నేను అన్నను సూటిగా అడిగి నీ బాధ్యతలు ఎలా వదలి వెళ్తున్నావు అంటే నాకనవసరం అన్నాడు. వదిన పుట్టింటికి వెళ్తానంది. అందరి బాధ్యత నాపై పడింది. అప్పులు తీర్చుటకు నాకు కొందరు సహాయం చేశారు. లారి తీసుకొని రాత్రికి రాత్రే వేరే ఊరు వెళ్ళాము. అన్నయ్యకు మూడవ పాప పుట్టింది. కెజియా అని పేరుపెట్టాము. అప్పు లక్షలలో మిగిలింది. 5 నెలల్లో ఒక్క రూపాయి లభించని రోజుల్లో ప్రార్థన ద్వారా కొంత సొమ్ము ప్రభువు ఇప్పించారు. రెండు నెలల్లో మీ సమస్యలు తీరునని ప్రభువు చెప్పాడు దేవుని స్తుతించాము. అప్పుల వాళ్ళు రావడం తగ్గింది. అన్నయ్య త్రాగుబోతుగా మరి స్వంత పాపను అమ్ముదామని తలంచగా ఆపాను. వివిధ ఉద్యోగాలలో 6 సం॥లు పని చేశాను. రాత్రి మెళకువగా ఉ

ండి పేపర్లు దిద్దేవాడిని. అన్న పిల్లలను నేనే పెంచాను. బంధువులు తోటి వారు వీరు తక్కువ కులం దేవునిని నమ్ముకున్నారు మన దేవుళ్ళు ఉండగా అని అన్నారు. శ్రమల వల్ల చిక్కిపోగా నాకు హెచ్.ఐ.వి ఉందని టి.బి వచ్చిందని త్రాగుతానని పుకార్లు లేపారు. శ్రమలు నాకు విధేయత నేర్పించాయి. కట్టడలు నేర్చుకొనుట మేలాయెను దావీదు మాటలు ఆదరించాయి. నా ఉద్యోగంలో జీతం పెరిగింది. 2009 నాటికి 20 వేల ఆదాయం దాటింది. పనిలో చాలా ప్రతిభ చూపుట దేవుని దయ పదవ తరగతి పాఠం టి.వి.లో చెప్పాను. బుక్ బ్యాంకు తయారు చేశాను జూనియర్ కాలేజి లెక్చరర్‌గా పోటీ పరీక్షలకు వెళ్ళే అబ్బాయిలకు శిక్షణ ఇచ్చేవాడిని. విరామ సమయంలో క్రీస్తు గురించి సువార్త బోధించేవాడిని. నా కుటుంబ సమస్యల గురించి విధ్యార్థులకు చెప్పగా ఏడ్చేవారు. జీవిత విలువలు నేర్పేవాడిని. తల్లిదండ్రుల విలువ గ్రహించాలని ప్రేమగా చూడాలి. బాధ్యతలు, నైతిక విలువలు, సంస్కారము అవసరమనియు, దారిద్ర్యము, పేదరికము ఎదుర్కొన్నప్పటికీ రాజీ పడరాదని తెల్పేవాడిని.

**4.అమ్మకు రక్షణ బాప్తిస్మ అనుభవం:**

నా జీవితం నా స్నేహితుల ప్రేమ దైవిక సందేశాలు వినుట వల్ల మా అమ్మ నమ్మి బాప్తిస్మం పొంది రక్షణ పొందుట ఆనందం కల్గించింది. ఇద్దరు తమ్ముళ్ళకు వివాహమైనది. నా వివాహ సమయంలో కష్టాలు ఎక్కువగుట వల్ల కట్నం ఆశించక అప్పులు ఎక్కువ అగుట వల్ల నేను కుటుంబ బాధ్యతలు స్వీకరించి వివాహం మానుకున్నాను. సైమన్ గారు నాలో ఉన్న సేవ ఆసక్తిని గమనించి నన్ను కూడ సేవకు రమ్మని ప్రోత్సహించారు. అప్పుల బాధ వల్ల నా దైవిక కార్యక్రమాలు నామకార్థంగా మారాయి. ప్రభువు కృప నన్ను వదలి పోలేదు, నన్ను క్షమించారు. 2013వ సంవత్సరం నవంబరు 27న ఉద్యోగం చేస్తూ సేవ చేయాలని నిర్ణయించుకున్నాను. జీవితము సేవకు సమర్పించాలని ఆశించాను. బైబిలు మాట పదే పదే జ్ఞాపకమునకు తెచ్చింది.

మీ తలంపులు నా తలంపుల వంటివి కావు, మీ త్రోవలు నా త్రోవల వంటివి కావు అని ప్రభువు ఆత్మీయ నేత్రాలు తెరిచాడు. అన్నయ్య బాధ్యతలు తప్పించుకుంటున్న స్థితిలో వేరు పడి బాధ్యతలు తీసుకోవాలని కఠినంగా హెచ్చరించాను నేను కూడ ఒక మోటరు సైకిలు కొన్నాను. బాకీలు చాలా

వరకు తీర్చ గలిగాను. ఐ.ఎ.యస్ పూర్తి చేయాలనే ఆశ వదల లేదు.

పుస్తకాలు తీసుకున్నాను ఏదో రీతిగా ఉద్యోగం సంపాదించాలి. నేను అసమర్ధుడను కాదు ఆకాంక్ష ఉండేది. అన్నయ్యకు అకస్మాత్తుగా కాళ్ళు చేతులు పట్టుకు పోయి అపాయ స్థితికి చేరాడు. అన్న త్రాగుడుకు బానిస అవడం వలన సంభవించింది. ఆ తరువాత త్రాగుడు మానివేశాడు. డాక్టర్ల చికిత్స, నా ప్రార్ధన సహాయ పడ్డాయి. దేవుని సేవకు నేను పెట్టిన గడువు పూర్తయింది. పరీక్షలు వాయిదా వేశాను. అన్నయ్య బిడ్డకు తీవ్రమైన జ్వరం వల్ల ఆస్పత్రిలో చేర్పించి నాకు ఫోన్ చేశాడు. డెంగ్యూ ఫీవర్ అన్నారు సైమన్ పాస్టరుకు ఫోన్ చేసి ప్రార్థించమన్నాను. నేను బ్లడ్ ఇవ్వవల్సి వచ్చింది. భారంగా ప్రార్థించాను ప్రభువు స్వస్థత ఇచ్చారు. సైమన్ కూడ వచ్చి ప్రార్ధన చేశారు దేవుడు వాగ్ధానమిచ్చాడు తండ్రి శిక్షించని కుమారుడెవడు? ఇది శిక్షా కాలము

ఇన్ని రకాల పరీక్షల ద్వారా దేవుడు నన్ను పరిశోధించి తన సేవకు స్థిరపరుస్తున్నారని గ్రహించి పూర్తిగా లోబడాలని తలంచాను. చాటున సిగరెట్లు త్రాగేవాడిని ఏడ్చి పశ్చాత్తాప పడ్డాను. ఈ బలహీనత తీసివేయమని ప్రార్థన చేశాను. పూర్తిగా నా పాపాలు ఒప్పుకొని 2010 డిశంబరు 10 తేదిన శనివారం నీటి బాప్తిస్మం తీసుకున్నాను. నా పేరు ప్రభు కుమార్‌గా మార్చారు. పేరులో ఏముంది మనిషిలో మార్పు రావాలి. నాకు వివాహం జరిగించాలని సైమన్ చాలా ప్రయత్నం చేశాడు. నిశ్చితార్థం జరిగింది. వివాహమునకు ఆటంకాలు కలిగాయి. నేను తెలుసుకున్న సత్యమేమనగా దేవుడి చిత్తం లేనిదే ఏది జరుగదు. నాకు చాలా కలలు వచ్చేవి, కొత్త ప్రాంతాలు, మందిరాలు ఆ ప్రాంతాలలో సేవ చేయాలని చూపించేవారు. దేవుడు జరిగిస్తాడని నమ్మాను. చూపించిన కలలన్ని నెరవేరాయి. నా ఆశయము మేరకు ఐ.ఎ.యస్ పూర్తి చేశాను. 2012లో రిజల్ట్స్ వచ్చాయి ఉద్యోగము రాలేదు, ఉద్యోగం కొరకు ప్రార్థించమని కోరాను.

**5. దైవపిలుపు స్పష్టీకరణ :**

ఒక సందర్భంలో స్టువర్టుపురంలో ఎల్.ఇ.ఎఫ్ మీటింగులు జరిగే సందర్భంలో ప్రసంగించే సమయంలో నేను హజరయ్యాను. ఆయన నాతో మాట్లాడుతున్నట్లుగా భావించాను. నీవు నా సేవకు సమర్పించకోగలవా?

ప్రభువు పని కోసం ఎక్కడికైనా వెళతావా? అని ప్రశ్నించారు అనుకోని రీతిగా నా చేయి ఎత్తాను. ఇది దేవుని ప్రణాళికగా నమ్మాను. అప్పటి నుండి క్రీస్తు కొరకు అనేక ప్రాంతాలలో సాక్ష్యం చెప్పుట సువార్త ప్రకటించుట సంఘాలలో ప్రార్థించుట, బోధించుట, మీటింగులలో వాక్యం ప్రకటించుట తోటి విశ్వాసులతో ప్రార్థించుటలో లీనమయ్యాను. ఈ విషయాల్లో బాబు రావు గారు నన్ను ప్రోత్సహించారు. ఆ రోజే టి.వి.లో వార్తలలో ప్రభుత్వ ఉద్యోగాలకు వయో పరిమితి సడలే పని లేదు. నా వయసు దాటితే వ్యర్థమని సూటిగా చెప్పారు. నేను ఉద్యోగ ప్రయత్నం చేసే అవకాశం లేదని గ్రహించాను. పాత స్నేహితుడు చక్రవర్తి ద్వారా ఒంగోలులో వాక్య పరిచర్య ఆహ్వానం గురించి తెలిపారు. ఆనంద్ గారిని పరిచయం చేశారు. యేసు ప్రభువు చిత్తంలో ఎలా బ్రతకాలో స్వయంగా చూచాను. రోషం గల సేవ ఎలా చేయాలో తెలుసుకున్నాను. ఆగష్టు 17, 2012లో ప్రభువు మంచి వాగ్ధానమిచ్చి ధైర్య పరిచారు.

అతడు కేక వేయడు అరువడు తన కంఠ స్వరము వీధులలో వినబడనియ్యడు యెష 42:2

ప్రభువు మెల్లని స్వరంతో మాట్లాడారు. ఆ తరువాత అద్భుతాలు చూడగలిగాను. దైవ జనుల ఆశీర్వాదం స్వీకరించాను, కరపత్రాలు స్వయంగా రాయగలిగాను వ్యక్తిగత సువార్త ప్రారంభించాను. ఆ తరువాత నల్లమల్ల అటవీ ప్రాంతంలో చెంచు ప్రజల మధ్య సువార్త సేవ కొరకు ప్రభువు వాడుకున్నారు. మా అమ్మ తమ్ముడు ప్రభువును నమ్మారు. అన్నకు బాధ్యతలు తెలిసాయి. పిల్లలను భార్యను శ్రద్ధగా చూచుకొనుటకు ఒక షాపులో గుమస్తాగా చేరాడు. తమ్ముడు అమ్మను చూచుకొనుచూ అన్నయ్య తమ్ముడు కుటుంబ ప్రార్థన చేయుట ఆనందం కలిగించింది. ఆఖరి తమ్ముడికి మంచి రైల్వే ఉద్యోగం వచ్చింది. ఏకాంత ప్రార్థన చేసుకొనిన స్థలంలో ఆరాధన జరిపించుట కొరకు 2 సంవత్సరాలుగా ప్రార్థించగా స్థలం సిద్ధ పరిచారు. క్రీస్తును ఎరిగిన వారిని స్థిరపరచుటకు కృప నాకు ఇచ్చినారు. యేసు ప్రభువు విలువ అపార శక్తి తెలియుట వలన నేను ఏబాధ్యతను తప్పించుకొనకుండా నమ్మకంగా దేవునిని ఘనపరిచాను. నా తల్లి కని పెంచి చదివించి కోచింగుకు ఖర్చు పెట్టి

వారికి సహాయపడగలనని ఆశిస్తే నేను కాలము వృథా చేశాను. నన్ను నేను విమర్శించుకొని ప్రార్థించగా చాలా వరకు నా బాధ్యతలను గుర్తించే అవగాహన వచ్చింది.

**చివరిగా నా సాక్ష్యం వ్రాయమనే స్వరం విన్నాను :**

అన్య సాంప్రదాయాలలో ఆరంభించిన జీవితములో ఆలస్యమైన సత్య మార్గమును, జీవమును కనుగొన్నాను. ఆ సత్యమే నేను పాపినని తెలుపగా సిలువ రక్తం వైపు నడిపించి విమోచించింది. శోధనలు, శ్రమలతో నీతి బోధతో నా కష్టాన్ని తీర్చి ఆదరించాడు. ఆ సత్యమే నాలోని గర్వాన్ని అహాన్ని అంధకారాన్ని తొలగించి నాలోని కపట వేషం ఎత్తి చూపింది. క్రీస్తు రక్తంతో కడిగి రక్షించారు. యేసుతో నడుస్తున్న వ్యక్తిగత సహవాసం మరవలేనిది. యేసు నన్ను మార్చాడు ఆయన జీవితం నన్ను బ్రతికిస్తుంది. చెప్పనశక్యమైన సంతోషం ఆనందం ఆ ప్రభువు దగ్గరనే ఉన్నది. ఆయన ప్రత్యక్షతకై ప్రార్థించండి. ప్రభువు కృప మీతో ఉండును గాక. ఆమెన్

# 31. నేనే మార్గము, సత్యము, జీవము అని చెప్పిన క్రీస్తును కనుగొన్నారు

**డి.వి.నారాయణ రెడ్డి గారు**

**"కొండలతట్టు నా కన్నులెత్తుచున్నాను నాకు సహాయము ఎక్కడ నుండి వచ్చును". కీర్తన 121:1**



**పరిచయం :** నా పేరు డి.వి. నారాయణ రెడ్డి. Y.S.R. జిల్లా., వేంపల్లి మండలం, మిట్టపల్లె గ్రామంలో 1955లో పుట్టాను. కర్నూలు జిల్లాలో టీచరుగా హెడ్మాస్టరుగా వివిధ చోట్ల పనిచేసి రిటైరై బేతంచెర్ల మండలం R.S. రంగాపురం గ్రామంలో నివసిస్తున్నాను. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలము ఓబుళాపురం గ్రామంలో పెండ్లి చేసుకున్నాను. మా పెద్ద బావమరిది ఈశ్వరరెడ్డి యేసు ప్రభువును నమ్ముకున్నాడు. యేసు బైబిలు అనగానే మన దేశాన్ని పీల్చి పిప్పి చేసిన బ్రిటను, పెళ్ళి కాగానే విడాకులకు పరుగెత్తే అమెరికా, ప్రవర్తన సరిలేని మనదేశ క్రైస్తవులు గుర్తుకు వచ్చేవారు. వీరు ప్రకటించే దేవుడు గొప్పవాడైతే వీళ్ళెందుకు ఇలాగ ఉన్నారు అనుకునే వాడిని. మా పెద్ద బావమరిదితో విదేశీ దేవుణ్ణి ఎందుకు నమ్ముకున్నావు అని వాదించాను. బావ నీకు ఎక్కువ చెప్పలేను కానీ మనము చనిపోయిన తర్వాత నేను వెళ్ళే మోక్షానికి నీవు రాలేవు అని అన్నాడు. మీ దేవుడు పాపులకే మోక్షం ఇస్తే మా దేవుడు మంచి వారికి మోక్షం ఇవ్వలేడా అని ముగించాను. నేను అప్పుడు మంచివాడను అనుకునేవాణ్ణి.

నేను మొదట టీచరుగా చేరిన తవిసికొండ గ్రామము మారుమూల పల్లె. నీటి వసతి కూడా లేదు. వర్షానికి నిలిచిన నీరు త్రాగాలి. ఆ ఊరిలో కాపురము పెట్టాము. నెలరోజులలో తీవ్రమైన జ్వరంతో పడిపోయాను. నా భార్య చాలా సున్నితమైనది. ఆమెకు రాని జ్వరము ఎప్పుడు అనారోగ్యము ఎరుగని నాకు వచ్చింది. అది నా గొప్పతనము కాదు తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఆరోగ్య వారసత్వం. ఎన్నో ఆలోచనలు వచ్చాయి. యేసుప్రభువును నమ్మిన మా బంధువులు సినిమాలు చూడడం కూడ పాపము అనుకునే వారు. వారి భక్తిని, నా భక్తితో పోల్చుకున్నాను. సినిమాలు చూసినప్పుడు మనస్సులో కలిగే చెడు

ఆలోచనలు, చెడు పుస్తకాలు చదివినప్పుడు కలిగిన మానసిక తలంపులు జ్ఞప్తికి వచ్చాయి. స్నేహితుల ద్వారా అయిన చెడు అలవాట్లు పాపం అనుకోలేదు. నేను మంచి వాడిని కాను అని మొదట నాకు అర్థమైంది. నా జ్వరము దేవుని శిక్ష అనుకున్నాను, నా పాపాలను మొదటిగా గుర్తించాను. వేదన మొదలయింది. జ్వరం తగ్గలేదు. మా అత్తగారింటికి వచ్చి విశ్రాంతి తీసుకున్నాను. మా బావమరిది అల్మారా నిండ క్రైస్తవ పుస్తకాలు ఉంచాడు. వాటిలో యేసు ఒక్కడే దేవుడు అని చెప్పి ఉంటారు అని మునుపు చదువలేదు. ఇప్పుడు చదవాలనిపించింది. చదివాను. వాటిలో Ch. ఫ్రాన్సిస్ గారు (వేటపాలెము) వ్రాసిన, దేవుడు ఎవరు? ముక్తి దాత ఎవరు? యజ్ఞము, పాత మాస పత్రికలు దొరికాయి. నేను అడిగిన ప్రశ్నలనే హిందూ పండితులు కూడా అడిగారు. వాటన్నింటికి ఫ్రాన్సిస్ గారు సమాధానమిచ్చారు. అన్ని చదివాను చాలా సందేహాలకు సమాధానాలు దొరుకుతాయి. ఇంకొన్ని మిగిలాయి. ఒక రోజు నంద్యాలలో మా మామ గారైన T. వినయ్ రెడ్డి గారింట్లో ప్రభుదాస్ రెడ్డిగారిని కలవడము జరిగింది. ఈయన మా ప్రాంతవాసి, గొప్ప దైవజనుడు. పరిచయాలయ్యాక యేసుక్రీస్తును గురించి చెప్పడం మొదలు పెట్టాడు. నేడు అనేకులు యేసును నమ్ముతున్నారు. ఎందుకంటే మనమంతా పాపులము. చనిపోతే నరకము తప్పదు. మనలను నరకము నుండి తప్పించి పరలోకము చేర్చడానికి యేసుక్రీస్తు ప్రభువు ఈ లోకానికి వచ్చాడు. ఆయన సిలువలో మన పాపాలు మోసుకున్నాడు. చనిపోయి సమాధి చేయబడి మూడవ దినమున మరణమును జయించి తిరిగిలేచి పరలోకము వెళ్ళాడు. మనం చేసిన పాపములకు పశ్చాత్తాపపడి యేసుక్రీస్తు ప్రభువుని నమ్ముకుంటే పరలోకము ఉచితముగా దొరుకుతుంది. నేను కాని, మీ మామగారు గానీ అందుకే నమ్ముకున్నాము. నెమ్మదిగా సంతోషంగా ఉన్నాము. చనిపోతే ప్రభువు దగ్గరకు వెళ్తాము. ఆయన వస్తే మమ్ముల్ని తీసుకొని వెళ్లాడు అనే నిరీక్షణతో ఉన్నాము అని ముగించాడు (ఇది ఆయన మాటలలోని సారాంశము).

వెంటనే అంకుల్ ఇంత నెమ్మది, సంతోషము ఇచ్చే దేవుడయితే అమెరికా వారు ఇంగ్లాండ్ వారు చాలామంది మన దేశ క్రైస్తవులు త్రాగుబోతులుగా విడాకులు ఇచ్చేవారుగా రకరకాల పాపాలు చేసే వారుగా ఎందుకున్నారు అని అడిగాను. క్రైస్తవులందరు యేసుప్రభువు మార్గములో లేరు. క్రైస్తవ మతంలో ఉన్నారు. మతము పుట్టుకతో వస్తుంది పెరుగుతూ పోయింది. ఎవరైనా

అమెరికా వారుగాని బ్రిటిష్ వారు గాని పాపులమని గ్రహించాలి. పాపాలకు పశ్చాత్తాపపడి క్రీస్తును హృదయములోనికి స్వీకరించి పాపం వదలి ఆయన మార్గంలో జీవించాలి. ఒక ఇంట్లో తండ్రి మార్గంలో ఉంటే కుమారుడు పాపములో ఉండవచ్చు. తల్లి పాపంలో ఉంటే కుమార్తె మార్గంలో ఉండవచ్చు. లోకం దృష్టిలో అది క్రైస్తవ కుటుంబము కానీ దేవుని దృష్టిలో ఎవరు క్రీస్తు చెప్పినట్లు జీవిస్తే వారే క్రైస్తవులు. మార్గంలో ఉన్న క్రైస్తవుల కంటే మతంలో ఉన్న క్రైస్తవులు ఎక్కువ. అందుకే క్రైస్తవ్యం లోకానికి అర్థం కావడం లేదు అన్నాడు. మతము వేరు మార్గము వేరు అను స్పష్టత వచ్చింది. అంకుల్‌ను నా ఇంటికి పిలుచుకొని వెళ్ళాను. ఇంకా కొన్ని మాటలు చెప్పి యేసుక్రీస్తును నమ్ముకోవడానికి ఇష్టపడుతున్నావా అన్నాడు. మనస్ఫూర్తిగా ఇష్టపడుతున్నాను అన్నాను. ప్రభువు కొరకు తీర్మానము చేయించాడు. క్రీస్తును నా రక్షకుడిగా, నా దేవునిగా స్వీకరించాను. అది 1982సం॥రం. నాటినుండి దేవుడు నా తప్పులను పొరపాట్లను సరిదిద్దుతూ సంపూర్ణుని అగునట్లు నడిపిస్తున్నాడు. మా కుటుంబమంతా రక్షణలో ఉన్నాము. యేసే రక్షకుడు దేవుడు అనుటకు అనేక విషయాలు అర్థమయ్యాయి. అందులో ఒకటి – “ఎవ్వనిచే జనించు జగ, మెవ్వనిలో నుండు లీనమై యెవ్వనియందు డిందు బరమేశ్వరుడెవ్వడు, మూలకారణంబెవ్వ డనాదిమధ్యలయుడెవ్వడు. సర్వము దానయైన వాడెవ్వడు వాని నాత్మభవునీశ్వరునే శరణంబు వేడెదన్” అన్నాడు పోతనామాత్యులు. ఇట్టి వాడు మనకు దొరకలేదు. సృష్టించబడిన సూర్యుడు, నక్షత్రాలు, వృక్షాలను, జంతువులను మానవులను దేవుళ్ళుగా ఎంచుట వలన మనకు దేవుళ్ళు ఎక్కువయ్యారు. ఎంతమందిని పూజిస్తున్నా వీళ్ళకు మించిన ఇంకొకాయన పైన ఎవరో ఉన్నాడు అనే భావము మన మనస్సులలో కవుల హృదయాలలో ఉంది. ఆయన పేరు ‘ఉన్నాను అనువాడు’ అని బైబిలు చెబుతుంది. పైన ఒకాయన ఉన్నాడు. ఆయనకు ఏ పేరు పెట్టుకున్న సమస్యలేదు. కానీ భూమిమీద అవతరించిన ఆపైన ఉన్నవాడు ఎవరు అనే దానిలో బేధాభిప్రాయం ఉంది. హిందూ ధర్మ సారాంశం ఏమంటే పైన ఉన్న దేవుడు ఈ లోక కళ్యాణార్థము అనేక అవతారాలు ఎత్తాడు. ఇంకా ఎత్తుతాడు. క్రైస్తవ ధర్మ సారాంశము పైన ఉన్న దేవుడు లోక కళ్యాణార్థము యేసుక్రీస్తు అనే ఒకే అవతారం ఎత్తాడు. ఇస్లాం ధర్మ సారాంశము ఏమంటే దేవుడు లోక కళ్యాణార్థం

అవతారం ఎత్తలేదు. తన ప్రవక్తను మాత్రము పంపించాడు. వీటిలో ఒకటి సత్యమై ఉండాలి. నేను పాపిని గనుక, పాపుల రక్షకుడిగా యేసు వచ్చాడు గనుక నేను క్రీస్తును స్వీకరించి ఆయన ద్వారా పాప క్షమాపణ పొంది ఈ మార్గంలో నడుస్తున్నాను. ఏది నమ్ముతావు నీ యిష్టం.

నేనయితే ప్రభువు ప్రతి దుష్కార్యము నుండి నన్ను తప్పించి తన పరలోక రాజ్యమునకు చేరునట్లు నన్ను రక్షించును. యుగ యుగములు ఆయనకు మహిమ కలుగును గాక ! అని మీకు దృఢముగా సాక్ష్యమిచ్చుచున్నాను. ఆమెన్ (2 తిమోతి 4:18).

# 32. జీవితంలో స్థిరపడాలని ఆశించగా క్రీస్తుపరిచారకునిగా దీవించారు

**డేవిడ్ సామ్యేల్, బెంగళూర్**

**"ప్రేమ దీర్ఘ కాలం సహించును, దయ చూపించును ప్రేమ మత్సరపడదు, డంబముగా ప్రవర్తించదు అది ఉప్పొంగదు, అమర్యాదగా నడువదు, స్వ ప్రయోజనము విచారించుకొనదు." I కోరింథీ 13:4**



**పరిచయం :** దేవుని కృప అందరితో ఉండును గాక. దేవుని దివ్య నామమునకు సదా మహిమ కలుగును గాక. నా బాల్యం బెంగళూరులో గడిపాను. దేవుని పిలుపు మేరకు మైక్రో సాఫ్ట్ కంపెనీలో లక్షన్నర జీతంతో పని చేస్తూ తల్లిదండ్రుల అవసరాలు తీర్చాలనే ప్రయత్నంలో ఉన్నాను.దేవుని పిలుపు చాలాసార్లు తలుపు తట్టింది. ఉపేక్షించాను నా జీవితం ఒక ఘట్టం ద్వారా మలుపు తిరిగింది. క్రీస్తు సేవలో నేడు కాకినాడలో ఉన్నాను. సీయోను ప్రార్థన సెల్‌లో వాక్యం సాక్ష్యం పంచుకొనగా సేకరించి మీకందిస్తున్నారు.

తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. యోహాను 1:12

దేవుడు ఆదికాండము ఆరంభంలో సృష్టిని చేసి ఆదామును స్వహస్తాలతో చేసి అధికారమిచ్చారు. నా తండ్రిగారు పాస్టరుగా పని చేస్తున్నారు. నాన్న 14వ యేట క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన వెంటనే వేదాంత విద్య నభ్యసించి 16 1/2 సంవత్సరంలో సేవ ఆరంభించి నాటి నుండి నేటి వరకు దేవుని సేవలో తరిస్తున్నారు. నేను వారికి ఏకైక పుత్రుడను దేవుని అనుగ్రహముగా భావించి చాలా ప్రేమ పంచారు. నేను సేవకై వినియోగపడాలని ప్రార్థించేవారు కాని నేను మాత్రం సేవలో ఉండాలనుకోలేదు సేవకులు అధికారంతో కాక బానిసత్వంలో ఉన్నట్లు నా భావన. నేను అనేక భాషలు నేర్చుకొని అందరికి సేవ చేయాలని మా నాన్న గారికి కోరికగా ఉండేది. నా

బాల్యంలో 72 కి.మీ. దూరంలో ఉన్న బంధువుల ఇంట్లో ఉంచి విధ్యాభ్యాసం చేయించారు. ఇంగ్లీషులో విద్య నేర్పించాలని నాన్న గారికి చాలా కోరిక ఉండేది. ఇంగ్లీషు మీడియం స్కూల్లో చేర్పించారు.

ఆ ఇంటిలో 13 మంది సభ్యులుండేవారు. సరైన భోజనం ఉండేది కాదు బట్టలు ఉతకమని భారమైన పనులు చేయించేవారు. కపటంగా ప్రవర్తించుచు మా నాన్న నన్ను చూడటానికి వస్తున్నారని తెలిసిన వెంటనే నన్ను సోఫాలో కూర్చొబెట్టి ఆప్యాయంగా సంరక్షిస్తున్నామనే భ్రమ కలిగించేవారు. 4 సం॥లు వారి ఇంట్లో గడిపాను. అనుకోని రీతిగా అనారోగ్యం పాలయ్యాను. రెండు కిడ్నీలు పాడయ్యాయి. మా నాన్నగారు మందిరం శంఖు స్థాపన జరిగే సమయంలో బాగా ప్రార్థన చేశారు. 11 సం॥ల వయసులో నా స్థితి అలా ఉంది. నన్ను గమనించిన క్యాథలిక్ సిస్టర్ గారు మంచి డాక్టరుకు పరిచయం చేసారు. ఆయన ద్వారా స్వస్థత ఆరంభమయింది. నేను బాగా చదివి మంచి ఉద్యోగిగా ఉండి అమ్మ నాన్నలను సుఖ పెట్టాలనే కాంక్షతో ఉండేవాడిని. నా ఆశయం మేరకు చదువగలిగాను. మంచి మైక్రోసాఫ్ట్ కంపనీలో ఉద్యోగిగా ఉంటూ ప్రాజెక్ట్ పనులకు విదేశాలకు వెళ్లెవాడిని. న్యూయార్క్‌లో రెండు సంవత్సరాలు గడిపాను. మంచి హెూటల్స్‌లో నివాసము, మంచి కారు దర్జాగా ఉండే వస్త్రములు మంచి స్థానములో నిలిచి తల్లిదండ్రులకు ఆర్థికంగా సహాయపడేవాడిని. మా ఊరు బెంగళూరుకు సమీపంగా ఉంటుంది గనుక బస్సులో ఊరికి వెళ్తుంటే ఒక సంఘటన జరిగింది. అది నా జీవితానికి మలుపుగా నిలిచింది.

**2. క్రీస్తుకు నా జీవితాన్ని సంపూర్ణంగా సమర్పించుట.**

ఆ రోజు బస్సులో ఉండగా డ్రైవరుకు నిద్ర పట్టినందున బస్సును త్రిప్పుటలో బ్యాలెన్సు తప్పినందున పల్టిలు కొట్టింది. అది చెట్టుకు ఆనుకున్నది నేను టీ తాగి వస్తానని వెళ్ళాను. ఆ సమయంలో మరలా బోర్ల పడింది. 3 సార్లు బస్సు బోల్తా పడింది. నిజానికి 3 సార్లు బస్సు దొర్లింది. అద్దాల నుండి క్షేమంగా బయటికి వచ్చాను. మరణపు అంచుల వరకు చేరగా దూతలు కావలి కాసి రక్షించగా బ్రతికి బయట పడ్డాను. అందరు క్షేమంగా సజీవంగా స్వల్ప గాయాలతో బయటకు వచ్చారు. కేవలం డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల

సంభవించిన ప్రమాదమని ఎరిగి అందరు కోపంతో డ్రైవరును కొట్టదలిచారు నేను అధికారముతో అందరిని గద్దించి డ్రైవరును రక్షించాను. అందరం క్షేమంగా ఉన్నాము కద. అన్నాను.

నాలో ఉన్న నిబ్బరాన్ని బట్టి డ్రైవరును రక్షించుట అందరి కోపాన్ని తగ్గించు రీతిని పరీక్షగా చూచిన ఒక అన్యుడు నన్ను సమీపించి బాబు నీవు క్రైస్తవుడవా? చంపదగిన వానిని క్షమించుట క్రైస్తవునికే చేతనగును కద అని తెలిపాడు. మనము ఈ లోకంలో అందరు చదివే పత్రికలమని పౌలు చెప్పాడు. మనలో ఆత్మ ఫలాలు చూడగోరువారెందరో ఉన్నారు. మనం నమ్మిన దేవుని మన ఆసక్తిని బట్టి నమ్మాలని చూస్తారు. క్రైస్తవ జీవితం చాలా జాగ్రత్తగా జీవించాలి. నా జీవితం, నా స్నేహితులు, నా తల్లిదండ్రులు, నా జ్ఞానము, భూలోకపరమైన ఏ సంపద అయిననూ నన్ను మరణం నుండి కాపాడు శక్తి లేదనిస్పష్టంగా గ్రహించాను. బస్సులో అందరం విసిరివేయబడ్డాము ఏ హాని జరుగలేదు. గ్లాసు నుండి క్రిందికి దూకినపుడు బలమైన హస్తాలు నన్ను పట్టుకొని జాగ్రత్తగా నేలపై నిలిపిన అనుభూతి కలిగింది. నేను బస్సులోని అందరితో స్పష్టంగా చెప్పాను. మనం బ్రతికి ఉన్నామంటే కేవలం తల్లిదండ్రుల పుణ్యము, ప్రార్థనల ఫలితము అని నమ్మాలి. వారందరికీ ధైర్యం చెప్పే కృప ప్రభువేనాకిచ్చారు. అది నా జీవితంలో మొదటి ప్రసంగం అని తలస్తాను. దేవుడు నన్ను బ్రతికించాడు. ఆ రోజున ఒక క్రైస్తవేతరుడు నీవు క్రైస్తవుడవేనా అని ప్రశ్నించాడు? నా మెడలో సిలువ నా బైక్ పక్కన దేవుని వాక్యం బహిరంగ క్రైస్తవునిగా లోకానికి కనిపించవచ్చు గాని మన హృదయంలో కూడ ఉండాలి. నన్ను బట్టి బస్సులో వారందరిని కాపాడాడు. పౌలును బట్టి ఓడలో వారినందరిని కాపాడాడు. ఆదాముకు ఇచ్చిన అధికారమే మనకు వర్తిస్తుంది. దేవుని పిల్లలగుటకు అధికారమిచ్చింది. మీరు దైవములనియు మీరందరు సర్వోన్నతుని కుమారులనియు నేనే సెలవిచ్చియున్నాను. కీర్తనలు 82:6

మనలను దైవాల్ని చేసిన దేవుని ప్రేమ గొప్పది. మీరు దైవములని నేనంటిని మీ ధర్మ శాస్త్రములో వ్రాయబడలేదా? ఎంత దయ, ప్రేమ గల దేవుడు మనకున్నాడో గ్రహించాలి. ఆ బస్సు వారితో కన్నడ భాషలోనే వారితో మాట్లాడాను. మనము క్రీస్తును పోలి క్రీస్తు వలె జీవించాలి. దేవుని పిల్లలు

దేవుని గుణ గణాలు కలిగి యుండాలి. అపుడు దేవుని ఆశీర్వాదము సమృద్ధిగా పొందగలము. చాలా మందికి వాక్య మర్మాలు తెలుసును గాని మారుమనసు అనుభవం శూన్యము. దేవుడు మనలను దేవుని పిల్లలు అన్నారంటే దైవములు అని అర్థం. క్రీస్తు మతస్తులమంటారు గాని క్రమంగా చర్చికి వెళ్ళుటయే అని భావిస్తారు. చేతిలో మెడలో సిలువ చేతిలో ఉంటే క్రైస్తవుడు కాలేడు. పాపం పశ్చాత్తాపం అనుభవం కావాలి. నీటి బాప్తిస్మం తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామంలో తీసుకోవాలి. నీటి బాప్తిస్మము క్రైస్తవునికి పాస్ పోర్టు అయితే మారుమనసు వీసా వంటిది. పరలోక వారసత్వానికి అత్యంత ప్రాముఖ్యమైన వనరులు నీటి బాప్తిస్మము మరియు మారుమనసు నీకుందా ఆలోచించండి? క్రీస్తు సువార్త భూది గంతముల వరకు చాటి చెప్పాలి. అపో 1:8

సువార్త ప్రకటించు వారి పాదములు ఎంతో సుందరములు. నా జీవితం దేవుని పాదాలకు సమర్పించుకున్నాను. నీ చిత్తం సిద్ధించును గాక అని నిర్ణయించుకున్నాను. లేఖన సత్యాలు తరతరములకు నిరర్ధకము కావు. దేవుని కుమారునిగా స్థిరపడితే పరలోకంలో మన పేరు లిఖించబడుతుంది. సదా కాలము దేవుని సన్నిధిలో స్తుతి గానాలు చేయు అర్హత లభిస్తుంది. దేవుని బిడ్డగా జీవిస్తూ ఆత్మను పొందుకోవాలి. పూర్ణ ఆత్మతో, పూర్ణ హృదయంతో ప్రేమించాలి. నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమించాలి రక్షించాలి.

క్రీస్తు మనుషుడుగా ఈ లోకంలో జీవించి సుబోధలు చేసి శ్రమ పొంది మరణించి తండ్రి చిత్తం నెరవేర్చి తన జీవితమంతా మానవాళిని ప్రేమించి మంచిని పెంచారు. శత్రువులను ప్రేమించమన్నారు. మీరు లోకానికి వెలుగు ఉప్పు అయి ఉన్నారు. నేను లేకపోతే ఆ డ్రైవరు చాలా గాయపడేవాడు దేవుని బిడ్డగా వారికి మంచి బోధ చేయగలిగాను.

జగత్తు పునాది వేయబడక ముందే మనలను ఏర్పరచుకున్నాడు. ప్రతి పనిలో క్రీస్తు లక్షణాలను కనబరచుచున్నామా? క్రీస్తు మమ్ములను ఎరుగను అనే స్థితి రానీయకండి. ఆయనతో సన్నిహిత సంబంధం కల్గి ఉండాలి. యేసువలె జీవించాలి. యేసు వలె ప్రేమించాలి. యేసు వలె క్షమించాలి. దేవుని పూర్ణ మనసుతో ఆరాధించుట అవసరం. ఆయనను పోలి నడుచుట మరువరాదు.

ప్రేమలేనివాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునై యుందును.

ప్రేమ శాశ్వతకాలముండును. ప్రవచనములైనను నిరర్థకములగును, భాషలైనను నిలిచిపోవును, జ్ఞానమైనను నిరర్థకమగును, కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును, వీటిలో శ్రేష్టమైనది ప్రేమయే. 1 కొరింథి 13:1,8,13.

మనం యేసయ్య కుమారులమని నమ్మాలి. ఆయన మనలను బలవంత పెట్టెవాడు కాదు. ఆయన కోరేది ఒక్కటే ఆయనను నిండు మనస్సుతో ప్రేమించాలి. ఇతరులను ప్రేమించాలి. దేవునితో నిబంధన చేసకొని నడవాలి. ఇబ్బందులు తప్పవు. దేవుడు మనలను స్వతంత్రులుగా మార్చాడు. నేను నా తల్లిదండ్రులకు 1000 మైళ్ళ దూరంలో ఉన్నాను.

నా తల్లి రోగి అయినపుడు ఏకైక పుత్రుడుగా పరిచర్య చేయుటకు ప్రేమతో ఆదరించుటకు దగ్గరగా లేను. దూతలు మనుష్యుల రూపంలో సహాయం చేసారు. అదే రీతిగా నాన్న రోడ్డు ప్రమాదంలో పడియుండగా అనామకుడు లేపి ఆదరించి పరామార్శించి ఆస్పత్రిలో చేర్పించాడు. మనకు సెక్యూరిటిలా భద్రతనిచ్చే దేవుడు మనకున్నాడు. కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో ప్రతి అవసరం తీర్చును. ఫిలిప్పి 4:19

ఆయన అధికారాన్ని మనం స్వతంత్రించుకొనుటకు సిద్ధంగా ఉన్ననూ ప్రతి ఒక్కరము ఆయన బిడ్డలుగా పిలువబడ్డాము. ఆయన బిడ్డలము గనుక ఇల్లంతటిపై నమ్మకము ఉంటుంది. దేవుని బిడ్డలుగా జీవించాలి. దయ్యాలుగా జీవించరాదు. వంశపారపర్యంగా వచ్చు శాపము నుండి యేసు నామంలో ప్రార్థించి విడుదల పొందండి. నా జీవితాన్ని సంపూర్ణ సేవ కొరకు నిర్ణయించుకొని ప్రస్తుతం కాకినాడలో ఉన్నాను. క్రీస్తు బిడ్డగా, ఆయనకు సాక్షిగా జీవించుటలో మంచి ఆనందాన్ని పొందుతున్నాను. నాకు సంభవించిన బస్సు ప్రమాదము నాకు మెల్కొలుపు ఇచ్చింది. నా జీవిత విలువ, గమ్యం తెలియచేసింది. ఆత్మల జాలరిగా క్రీస్తులో జీవించు ధన్యత ఇచ్చారు. మీకు ప్రభువు తోడై ఉండి నడిపించును గాక. ఆమెన్.

# 33. అగ్ర కులంలో జన్మించి పూజలు చేసే మాకు క్రీస్తు ఏకైక దేవుడు అని తెలుసు కున్నాము. ఆత్మల జాలరిగా మార్చాడు

యం. హేమలత, మంతెన.

"మహోన్నతుడైన దేవునికి నా కార్యము సఫలముచేయు దేవునికి నేను మొఱ్ఱపెట్టుచున్నాను." కీర్తన 57:2



**పరిచయం :** ప్రభువు చరణములకు నమస్కరిస్తూ వందనములు చెల్లిస్తున్నాను. మా తల్లి గురించి వివరించుటకు దైవజనులు ఎ.యం.డి.కె. ప్రసాద్‌గారు యూట్యూబ్ ద్వారా సహాయపడినందుకు కృతజ్ఞతలు. నా సాక్ష్యంతో పాటు మా అమ్మ కమలమ్మ గారి సాక్ష్యం వివరించుట చాలా అవసరమని నా నమ్మిక.

నా పేరు హేమలత పూజారుల వంశంలో జన్మించాను. మా అమ్మమ్మ గత కాలములో ప్రసిద్ధిగాంచిన మెదక్ చర్చిని దర్శించినపుడు సేవలందించిన మిషనరీ దంపతులు పాస్‌నెట్ గార్లు మా అమ్మమ్మను చేరదీసి చదువు చెప్పించి క్రీస్తును పరిచయం చేసారు. డాక్టరు కోర్సు కూడ చదివించాలని ఆశించారు. మా తాతగారు కూడ నమ్మారు గాని విశ్వాసం నుండి తొలగిపోయాడు.

తాతగారు ఇగ్లస్‌పురంలో చిన్నూరు దగ్గర పట్వారీగా పని చేసేవారు. మా అమ్మ 5వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియంలో చదువుకున్నారు. మా నాన్న బంధువులను నమ్మి ఆస్తిని పాడు చేసుకున్నారు. పేద స్థితికి చేరారు. నాన్నమ్మతో ఇగ్లస్‌పురంలో జీవించేవారు. చేతబడి ప్రభావం వల్ల 7 సం॥లు బాధపడ్డారు. నిద్ర కరువయి పీడ కలలు వచ్చేవి. 1000 ఇండ్లకు పైగా బ్రాహ్మణులు నివసించే ప్రాంతం గోదావరి సమీపంలో ఉంది. ఆ గ్రామానికి మంత్రపురి అని పేరు. మా అమ్మ మరణించాలని సముద్రం చేరి ఆపై ఆలోచించి ఆ మడుగులో కాళ్ళు పెట్టి ఆలోచిస్తుండగా తాతగారు చూచి ఆమెను ఇంటికి తీసుకొని వెళ్ళాడు. ఆశీర్వాదం గారు చేరదీసి క్రీస్తుప్రేమను ఆమెకు వివరించాడు. ఆ తరువాత 6, 7 తరగతులు చదువుకున్నది. గతంలో చదివిన

స్కూల్లో టి.సి తెప్పించి సహాయపడ్డారు. ఆమె క్రమ శిక్షణ గలది.మడి కట్టుకొని వంట చేసేది. ఆ ప్రాంతంలో మిషనరీలు లేరు. ఒక చిన్న ఆసుపత్రిలో థామస్ అను ఒక క్రైస్తవుడు ఆస్పత్రి నిర్వహించిన రోజులలో అమ్మకు ప్రసూతి సమయంలో చాలా ఆదరించి సహాయం చేసారు. మార్కు పంతులుగారు బైబిలులో మెళకులను తెలిపేవారు. ఆ ప్రాంతలో వస్తున్న దైవజనులకు ఆర్థికంగా సహాయం చేస్తూ ఆతిథ్యమిస్తూ సహకారమందించేది. దైవ జనులకు ఆతిథ్యమిస్తే దైవ ఆశీర్వాదాలు ఉంటాయని నమ్మికతో ఉండేది. అమ్మకు ఇద్దరు మగ పిల్లలు పుట్టి చనిపోయారు తరువాత నేను పుట్టాను హేమలత అని పేరు పెట్టారు. ఇంటింటి సువార్త పరిచర్యలో చురుగ్గ పాల్గొనుటలో మా తల్లి ఎంతో ఆనందించేది. మంతెనలో టీచరు ఉద్యోగం చేసేది. క్రీస్తుకు బలమైన సాక్షిగా ఉండాలని కోరికగా ఉండేది. బొట్టు తీసివేయుటకు చాలా సాహసించింది. మా తాతగారు దానికి సమ్మతించక చాలా కష్టాలు పెట్టారు.

మా నాన్నమ్మ పూజలు చేయాలని కోరేవారు. నేను పాటించే భక్తిలో సంపూర్ణత ఉండాలని కోరుకునేదాన్ని. అమ్మ వాక్యం విని ఇద్దరు దేవుని అంగీకరించారు. ఆత్మల జాలరిగా అందరు రక్షించబడాలని రక్షణ స్వీకరించాలని తపనతో సువార్త ప్రకటించుటకు ప్రయాసపడేది.

అమ్మతో ఆత్మీయంగా సహాకరించే దైవజనులు జాన్ తిరుమా గారు, వేదాంత ప్రసాద్ గారు, పీటర్ గారు ఆమె ఆత్మీయ ఎదుగుదలకు చాలా సహకరించేవారు ఆమె అనుభవాలు వారికి నేర్పించేది. ఇంటింటి సువార్త సేవలో సత్య నారాయణ రెడ్డి, అమ్మ దగ్గర చదివిన విధ్యార్థి జేమ్స్ చాలా బలపడ్డారు. మంతెనలో ఎంతో మందిని రక్షణలోకి నడిపించింది. నాన్న చాలా ఆటంక పర్చిననూ ఓర్చుకొని సేవను కొనసాగించేది. విశ్వాసంలో స్థిరంగా ఆ ప్రాంతంలో సువార్తికురాలిగా మంచి పేరు పొందింది.

మంతెనలో చాలా మంది సేవ చేయుట అమ్మ కృషి ఫలితమే. మా నాన్న రక్షణ కొరకు అమ్మ భారంగా ప్రార్థన చేసేది. ఒక నాయకురాలిగా నిలిచింది మంతెనలో మందిర స్థాపన కొరకు కృషి చేసింది. అమ్మ సేవ చిరస్మరణీయంగా నేటికీ ఘనురాలుగా నిలిచింది. ఆమె ధన్యురాలు ఆమె బిడ్డగా ఉండి నేను సేవ కొనసాగించగలిగాను.

**నా సేవా వివరములు సాక్ష్యము :**

నా బాల్యం కాగజ్ నగర్‌లో అమ్మమ్మ గారింట్లో పెరిగాను. నాకు బాల్యంలో బొట్టు పెట్టేవారు. నేను 10వ తరగతిలో ఫెయిల్ అయ్యాను. అందరు కాపీ కొట్టాను. నేను కూడ కాపి కొట్టాను. మరలా క్రింది తరగతి వారితో చదవాలంటే సిగ్గుగా తోచింది. ప్రక్క ఇంట్లో హెబ్రోను ఉండేది. భక్తసింగు గారి సహవాసం వారుండేవారు. క్రీస్తు గూర్చి అమ్మమ్మ చాలా శ్రద్ధగా బోధించేది. నాలో క్రీస్తు పట్ల చాలా విశ్వాసము, ప్రేమ ఉండేది. హెబ్రోను సహవాస కూడికలలో వాక్య పరిచర్య చేసిన దైవజనుల బోధలు నా హృదయాన్ని తాకాయి. క్రీస్తే నిజమైన రక్షకుడని నమ్మి కాపీ కొట్టినందుకు పశ్చాత్తాపపడి క్రీస్తును నా గత పాపాలన్ని క్షమించమని కోరాను. చాలా ఆనందంతో రక్షణానుభవం ఈ రీతిగా ఉంటుందా అని ఆశర్యపడ్డాను. భక్తసింగు గారే స్వయంగా బాప్తిస్మము

ఇస్తున్నారని తెలుసుకొని వారిచే నీటి బాప్తిస్మము పొందాను. ఈ సారి కాపీ కొట్టకుండా పరీక్షలు రాసి విజయం పొందాను. తరువాత ఇంటరు కూడ పూర్తి చేసాను. నా వివాహమును బంధువులలో ఒకరిని చేయాలని ప్రయత్నించారు. రక్షణ పొందిన వారినే వివాహము చేసుకోవాలని నేను ఆశించాను. ప్రభువును నమ్మిన భర్తను నాకిచ్చారు. 5 మంది బిడ్డలనిచ్చారు. మంచి విద్యాభ్యాసం ఇచ్చారు. అమ్మమ్మ ప్రార్ధనలు ఆమె పెంపకం వారిని చాలా ప్రభావితం చేసింది. చదువు కన్నా రక్షణ చాలా ముఖ్యమని ఆశించాము. వారికి మంచి కుటుంబాలను దేవుడే సమకూర్చాడు. నా భర్త కల్వరి చర్చిని నడిపిస్తూ జీవరత్నం పాస్టరు గారికి పూర్తి సహకారమందించారు. నేను మంతెన చేరి నా శేష జీవితం క్రీస్తు కొరకు శ్రమ పడాలని నా ఆకాంక్ష. 6 ప్రాంతాలలో మా సేవ విస్తరించుట దేవుని కృప. మా తల్లి ఆ ప్రాంతాలలో కాలినడకన ఎన్నో గృహాలు తిరిగి ఎందరినో క్రీస్తులోనికి నడిపించింది. ఆ ఫలితంగా కొన్ని సంఘాలు ఏర్పడి దేవునిని ఘనపర్చుచున్నారు. ధర్మారం, విలాసపురం, కమ్మంపలలో నేడు సంఘాలున్నాయి. ప్రభువు కొరకు ఘనమైనసేవ మా కుటుంబం చేయునట్లు అంతం వరకు ఆయన సేవలో కొనసాగునట్లు ప్రార్థించండి.

**భర్త సాక్ష్యము :** నా బాల్యం చాల పేదరికంలో గడిచింది. 7 మంది

సంతానం కల్గిన నా తల్లిదండ్రులు ఆర్థికంగా చాలా శ్రమపడేవారు జనతా క్లినిక్ నడిపేవారు చాలా తక్కువ సంపాదన వచ్చినా తృప్తిగా జీవించేవారము. పంట ధాన్యము డబ్బుల బదులు వైద్యం చేస్తే లభించేది.

సింగరేణి కాలనీలో మేల్‌నర్సు కొరకు పేపరులో ప్రకటన చూచి ధరఖాస్తు పెట్టగా నాన్నకు మంచి ఉద్యోగం లభించింది. ప్రార్థనా ఫలితమని స్తుతించాము. కొత్తగూడెం ఒంటరిగా వెళ్ళి ఉద్యోగం కొనసాగించారు. వెళ్ళుటకు ముందుగా ప్రార్థించగా వాగ్ధానం చేసి నీ పిల్లలను దీవిస్తాన్నారు.

1966వ సంవత్సరము గోదావరి ఖనిలో పనిని ఆరంభించాను. 1970లో అందరం కలిసి జీవించాము ఉదయాన్నే లేచి పరిచర్య ఆరంభించేవారము వీధులలో క్రీస్తే రక్షకుడని బోధించేవారము. క్రీస్తే రక్షకుడు గొప్ప దేవుడని ప్రకటించేవారము. నా బిడ్డలందరికి విద్యాబ్యాసం, ఉద్యోగాలు ప్రభువు అద్భుతంగా దయచేసారు. మాట ఇచ్చి నెరవేర్చు దేవునినే ఆశ్రయించాము. అందరికి గొప్ప రక్షణ భాగ్యమిచ్చారు. నా సంఘస్తులు మా ద్వారా రక్షింపబడినవారంతా ఎంతో ప్రేమతో ఆదరించి ఆదుకొనేవారు. మా పట్ల చాలా ప్రేమ చూపారు. మంతెనలో అనేక సంఘాలు విస్తరించగా పూర్తిగా పరిచర్యలో కొనసాగుతున్నాము. కేవలం ప్రార్థనాబలంతో అద్భుతాలతో ప్రభువు దీవిస్తున్నారు. ఎన్నిక లేని మమ్ములను పేద స్థితి నుండి లేవనెత్తి సమృద్ధి జీవితాలనిచ్చిన దేవునికే స్తుతి మహిమ కలుగును గాక. ఈ సాక్ష్యం చదువుతున్న అందరికి ప్రభువు కృప తోడై ఉండును గాక. మా కొరకు ప్రార్థించండి.

# 34. క్రీస్తే సర్వాధికారి పాప విమోచకుడు మార్గం, సత్యం జీవం అయినవాడని తెలుసు కున్నాను.

**డాక్టరు ఆమోసు గారు**

**"నన్ను నీ సత్యమును అనుసరింపజేసి నాకు ఉపదేశము చేయుము నీవే నారక్షణకర్తవైన దేవుడవు" కీర్తన 25:2**



**పరిచయం:** క్రీస్తునకే సదా స్తుతి, మహిమ కలుగును గాక ప్రభువు నామములో అందరికి వందనములు.

నా పేరు ఆమోసు, నేను పురోహిత కుటుంబంలో జన్మించాను. ఆర్య సమాజమునకు చెందినవాడిని. అమ్మ సనాతన ఆచారాలలో పూజలు చేసేది. గీతా రామాయణము క్రమంగా పారాయణం చేస్తూ రోజు మంత్రాలు వల్లించే వాడిని. నా ముందు ఆంజనేయ విగ్రహముండేది. ఆగ్రాలో డాక్టరు కోర్సు యం.బి.బి.యస్ పూర్తి చేశాను. అక్కడే చెడు స్నేహాలు, చెడు అలవాట్లు ఆరంభమయ్యాయి. సినిమా, త్రాగుడు, సిగరేట్లు అలవాటయ్యాయి. కమ్యూనిస్టు కార్యక్రమాలలో పాల్గొనేవాడను.

కమ్యూనిష్టు సిద్ధాంతాలు గమనిస్తూ గొప్పవారు పలుకుబడి గలవారు తక్కువ వారిని హింస పాలు చేయుట సహించలేక పోయేవాడిని. గాంధీ ఫిలాసఫి కూడ చదివాను. ఆర్.యస్.యస్‌తో చేయి కలిపాను. కొందరు వ్యక్తులు, హిందువులు,పేదలను ఆదరించుట గమనించాను. కేవలం ముస్లిం వారు క్రైస్తవులు సమాజములో హానికరంగా ఉన్నారనే భ్రమ చాలా మందిలో ఉంటుంది. క్రీస్తును గురించి ఏమి తెలుసుకొనకుండానే దురభిప్రాయ పడుతున్నారు. యవ్వనంలో లోకాశలతో నిండి ఉండగా క్రిస్మస్ రోజు స్నేహితుడు ఆహ్వానించగా చర్చికి వెళ్లాను. అమ్మాయిలు దొరుకుతారు చూద్దామని వెళ్ళాను.

**క్రీస్తును గురించి తెలుసుకొనుట :** నేను చర్చికి వెళ్ళుట మొదటిసారి. వారి పాటలు ఆరాధన వింతగా తోచింది. ప్రసంగీకుడు చాలా విషయాలు క్రీస్తు గురించి బోధించారు. నన్ను ఆశ్చర్యపరచిన విషయమేమనగా అంత గొప్పగా పూజించబడే క్రీస్తు పశువుల పాకలో పుట్టుట ఏమి? అని చాలా ప్రశ్నించాను.

నీ హృదయంలో క్రీస్తును చేర్చుకొనుటకు స్థలమున్నదా? అని అడిగారు. లేనిచో క్రీస్తు మరలా దీన స్థితిలో జన్మించాలా? ఈ ప్రశ్న నాలో ఆలోచింప చేసింది. ఎందుకు మంచి మనస్సు గల క్రైస్తవులను తక్కువగా చిన్నచూపు చూస్తున్నాను? ఆ రోజుల్లో ఉద్యోగ ప్రయత్నాలు చేయసాగాను. అనేక ఆసుపత్రులకు అప్లికేషన్ పెట్టుకున్నాను. కొంత కాలం సి.యం.సి వెల్లూరులో ట్రయినింగు చేయడానికి వెళ్లాను. ఇంగ్లాండులో కూడ ట్రయినింగుకు వెళ్ళాను రెండు స్థలాల్లో క్రైస్తవ ఆరాధనలుండేవి. నాలో క్రీస్తు స్వభావం తెలియకుండా అలవడింది. గర్వం పోయింది. సున్నిత స్వభావం నాలో నెలకొంది.

క్రీస్తు పేదవానిగా జన్మించాడనే ఆలోచన నాలో మార్పుకు కారణ మయినది క్రీస్తు బోధకునిగా కాదు మతోద్ధారకుడనిపించింది. ఈ తలంపులతో దేవునిగా నమ్మలేదు ఒక వ్యక్తి ఇల్లు శుభ్రపరచుటకు వచ్చేది. కులం సమస్య వల్ల పని మానింది. కులవ్యవస్థ నన్ను బాధించేది. క్రైస్తవులు ముందు విగ్రహము లేకుండా ప్రార్థించ గలరు అని ఆలోచించేవాడిని. నేను కూడ ప్రార్థన చేయాలని తలంచి ఆరంభించాను. క్రీస్తుతో నా సంబంధం మెరుగుపర్చుకొని ప్రార్థించుటకు ఆరంభించాను. నాకు ఆనందం నెమ్మది కలిగినందున నా భార్యతో నా నమ్మకాన్ని గూర్చి చెప్పాను. మా నాన్నతో కూడ నా నమ్మకము  తెలిపాను. నా జీవితంలో అద్భుతాలు ఆరంభమయ్యాయి.

బంధువర్గంలో మా విలువ తగ్గుతుందని నా భార్య భయపడింది. నేను క్రైస్తవుడనని బహిరంగంగా చెప్పలేక పోయాను. నా తమ్ముడు చాలా కఠినంగా అన్నా నేను మరణించాక నీవు క్రీస్తును నమ్ము అన్నాడు నా తమ్ముడు దేవుని శిక్షకు గురి కాగలడని భయపడ్డాను. నా తమ్మునితో ధైర్యంగా చెప్పాను నీకు నావల్ల ఏ హాని జరుగదు నమ్ము అన్నాను సరే అన్నాడు. రోజు దేవునితో గడుపుట ఆహ్లాదంగా ఉండేది. రెండు రోజులకు ఒకసారి అద్భుతాలు జరిగేవి. నన్ను గమనించి నాలో మంచి మార్పు చూచిన నా భార్య బైబిలు చదువుట కారంభించింది. మా జీవితాలు మారాయి. మా కుటుంబం యెహోషువ వలె నేను నా ఇంటివారు యెహోవాను సేవిస్తామని నిబంధన చేసుకొని క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాము. క్రీస్తే నిజ రక్షకుడని నమ్మండి. ప్రేమ కలిగి జీవించాలని నా ప్రార్థన. ఆమెన్

# 35. నమ్మదగిన దేవుడు నెమ్మదినిచ్చిన ప్రభువు

**శ్రీమతి కోటేశ్వరమ్మ, రామిరెడ్డి పాలెం**

**"మరి ఎవనివలనను రక్షణ కలుగదు, ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను." న.యవ. 4:12**



**పరిచయం:** ప్రభువు నామములో మీకు వందనాలు. నా పేరు కోటేశ్వరమ్మ రామిరెడ్డి పాలెం గ్రామంలో గిద్దలూరు తాలుకా ప్రకాశం జిల్లాలో 1954వ సం॥ మధ్య తరగతి వ్యవసాయ కుటుంబంలో వేమిరెడ్డి రామిరెడ్డి, కోటమ్మ గార్లకు రెండవ కుమార్తెగా జన్మించాను. నాకు ఒక అక్క ఇద్దరు తమ్ముళ్ళు ఒక చెల్లెలు ఉన్నారు. రాళ్ళను దేవతలుగా మలిచారు అవే దేవుళ్ళని పూజించే వారము. మా అక్కకు విగ్రహారాధన భక్తి చాలా ఎక్కువ. ఉపవాసం ఉండి పూజలు ఎక్కువగా చేసేవారము. మా అక్క పురాణ గ్రంథాలు, నవలలు. డిటెక్టివ్‌లు కొని ఇంట్లో లైబ్రరిలో పెట్టింది. నేను వాటిని చదివేదాన్ని.

స్నేహితులతో కలసి సినిమాలు ఎక్కువగా చూచేదాన్ని. పాపము చేసిన వారిని యమధర్మరాజు కాగుతున్న నూనెలో వేస్తాడని, కాకులు నన్ను ఇనుప ముక్కులతో పొడుస్తాయని విన్నాను. నాకు చాలా భయంగా ఉండేది. ఎలాగైనా వాటి బారినుండి తప్పించుకోవాలనుకున్నాను. పూజలు చేస్తే పాపం పోతుందనే నమ్మకముతో కనబడిన దేవాలయాలకు వెళ్ళి విగ్రహాలకు మొక్కే దాన్ని. ఎన్ని చేసినా నా పాపము పోలేదు. నా భయము పోలేదు. నా పాపము పోగొట్టి కాగే నూనెలో కాగకుండా తప్పించేవారు ఎవరు లేరా అని అనుకొనే దాన్ని. ఈ విధంగా కొన్ని సం॥లు గడిచాయి. మా నాన్నగారు చనిపోయారు. నేను 10వ తరగతి చదువు చున్నప్పుడు గిద్దలూరులో ఉన్నాము. మా చిన్నాయన టి.పాల్ రెడ్డి గారు ఉద్యోగ రీత్య గిద్దలూరుకు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. మా చిన్నాయన మా చిన్నమ్మ

(అన్నపూర్ణమ్మ గారు) దేవుని ఎరిగినవారు. వారు అప్పుడప్పుడు మా ఇంటికి

వచ్చి మాకందరికి యేసు క్రీస్తు ప్రభువును గూర్చి చెప్పి ప్రార్థన చేసేవారు. నాకైతే అంత అర్థమయ్యేది కాదు.వారు పూర్తిగా మాకొరకు భారంతో ప్రార్థించేవారు. యేసు క్రీస్తు ప్రభువు క్రైస్తవులకు దేవుడు అని అనుకొనే దాన్ని

1972 వ సం॥లో నేను ఇంటర్మీడియట్ చదువుతున్నాను. మా చిన్నాయన వారి ఇంట్లో ప్రత్యేకమైన మీటింగులు జరిగినాయి. అప్పుడు నన్ను పిలవడానికి మా చిన్నాయన రెండవ కుమార్తె సరోజక్క మా ఇంటికి వచ్చారు. నేను సినిమాకు వెళ్లాలని సిద్ధపడుతున్నాను. కూడికకు వెళ్ళే ఇష్టంలేదు కాని అక్క ఏమను కుంటుందో అని వెళ్లాను. ఆ రాత్రి కూడికలో దేవజనులు ప్రభుదాస్ గారు యేసు ప్రభువు పాపుల రక్షకుడని ఆయన దేవుడై ఉండి మానవులను రక్షించుటకు మానవునిగా వచ్చారని ఆయన మన పాపాల కొరకు సిలువలో గాయాలు పొంది. రక్తం కార్చి ప్రాణము బెట్టి సమాధి చేయబడి, మరణాన్ని జయించి తిరిగి లేచారని బాగా కండ్లకు కట్టినట్లుగా సిలువ దృశ్యాన్ని వివరించారు. యేసు ప్రభువును హృదయములో చేర్చుకుంటే మన పాపాలు ఆయన దగ్గర ఒప్పుకొంటే ఆయన క్షమించి ఆయన రక్తములో మన పాపాలు కడిగి శుద్ధిచేసి పరలోకం చేరుస్తారని చెప్పినప్పుడు దేవుని సన్నిధిలో నేను పాపిననే గ్రహింపు కల్గింది. వెంటనే నా మనస్సులో యేసు క్రీస్తు ప్రభువును నమ్మి నా పాపాలు క్షమించు తండ్రి అని దేవున్ని అడిగినాను.

నా హృదయములో నెమ్మది వచ్చింది. భారమంతా పోయినట్లనిపించింది. మనస్సంతా సంతోషంగా ఉంది. కాగే నూనెలో కాల్తాననే భయం పోయింది. ఏ దేవుళ్ళు,దేవతలు నా పాపం తీసివేయలేదు. ఆకాశము క్రింద మనుష్యులలో యియ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము. ఈ నామముననే అనగా యేసు క్రీస్తు ప్రభువు నామముననే నాకు రక్షణ పాప క్షమాపణ కలిగినది అపో 4:12. మా చిన్నాయన,చిన్నమ్మ ప్రేమ నన్ను మరి ఎక్కువగా ప్రభువు దగ్గరికి నడిపించింది.

1973 వ సం॥లో విజయవాడలో మేరిస్ స్టెల్లా కాలేజిలో డిగ్రీలో చేరాను. ప్రభువు నమ్మదగిన దేవుడు,నన్ను విడిచి పెట్టలేదు. నాకు తోడుగా ఉన్నాడు హాస్టలులో నా రూమ్ మేట్ ప్రభువును నమ్మిన విశ్వాసి. ఆ అమ్మాయి పేరు కెజియా. ఇద్దరము కలిసి ప్రార్థన చేసుకొనేవాళ్లము. నాకు రోజు వాక్యము

చెప్పేది. అక్కడే నేను బైబిలు కొనుక్కున్నాను. అదే సం॥లో ఆగష్టులో దాదని కాశిరెడ్డి గారితో వివాహము జరిగినది. మా ఇంట్లో ఎవరు దేవుని నమ్మలేదు గనుక హిందూ వివాహము జరిగింది. నేను ఒక్కదాన్నే ప్రభువును నమ్ముకున్నాను. నా భర్త దేవుని విషయములో నన్ను అభ్యంతరము చేయలేదు. నా భర్త యం.ఎ. చదివారు. వెంటనే ఉద్యోగం రాలేదు. మా గ్రామానికి (కొత్తపేట) వెళ్ళాము. అక్కడే ఉన్నాము. పెద్దలకు భయపడి ఒకవైపు యేసు ప్రభువును ప్రార్థిస్తూ, మరోవైపు విగ్రహాలకు దీపము పెట్టి పూజలు చేసేదాన్ని. మాకు దాదాపు 5సం॥లు స్థిరమైన ఉద్యోగం లేదు. మాకు ప్రభువు ఒక అబ్బాయిని, ఒక అమ్మాయిని అనుగ్రహించారు. రెండు విధాలుగా ఉండడాన్ని బట్టి నా మనస్సులో నెమ్మది లేదు. చాలా బాధతో క్రుంగి పోయేదాన్ని. ఆ పరిస్థితులలో దయగల దేవుడు ప్రక 3:15, 16, 19,20 వచనాల ద్వారా నాతో మాట్లాడినారు.

నీ క్రియలను నేనెరుగుదును,నీవు చల్లగానైనను వెచ్చగానైనను లేవు. నీవు వెచ్చగానైనను చల్లగానైనను ఉండక నులివెచ్చగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోటనుండి ఉమ్మివేయ ఉద్దేశించుచున్నాను. ఈ మాటలు విన్నప్పుడు నా దేవుడు నా తప్పు చూపించారని గ్రహించి ప్రభువు దగ్గర కన్నీళ్లతో ప్రార్థించి క్షమించుమని వేడుకున్నాను. ఆ రోజు నుండి విగ్రహాలను, సినిమాలను పూర్తిగా విడిచి పెట్టి జీవం గల దేవునివైపు తిరిగాను. దేవుడు మరల నూతన ఆనందం ఇచ్చారు. హృదయపూర్వకముగా ప్రభువు వాక్యము చదువుకొని ఆయన పాదాల దగ్గర కూర్చొని ప్రార్థించేదాన్ని. ప్రభువు తన వాక్యము ద్వారా అనుదినము నాతో మాట్లాడి నా కన్నీరు తుడిచి నన్ను ఆదరించి బలపరచేవారు. సంపూర్ణముగా ఎప్పుడైతే ప్రభువుకు అప్పగించుకున్నానో దేవుడు నా జీవితంలో ఆశ్చర్య కార్యాలు జరిగించడం మొదలు పెట్టారు. ప్రభువు నా విశ్వాసాన్ని వృద్ధిపరిచారు. ప్రతి విషయము ప్రభువుకు చెప్పుకొని తండ్రితో మాట్లాడినట్లు మాట్లాడేదాన్ని. దేవుడే నా ప్రతి అవసరం తీర్చేవారు. సంతోషముతో ఆయనను స్తుతించేదాన్ని. మా కుటుంబము వారికి దేవుని గూర్చి చెప్పేదాన్ని: వారు నేను మతంలో చేరానని అనుకొనేవాళ్ళు. ఎవరూ నా మాటలు వినేవారు కారు. అగ్నిగుండానికి వెళ్తారని బాధగా ఉండేది. వారికొరకు భారంతో కన్నీటితో

ప్రార్థించగా ప్రభువు కనికరించి నా భర్తను తనవైపుకు ఆకర్షించుకొని రక్షణ దయ చేశారు.

మా ప్రార్థన ఆలకించి 1979వ సం॥లో అక్టోబరులో నా భర్తకు శ్రీ వై.యస్. రాజు డిగ్రీ కాలేజీలో లెక్చరర్ గా ఉద్యోగము దయ చేశారు. కుటుంబముగా మేము పులివెందలకు వెళ్ళాము. అప్పటికే వై.పాల్ రెడ్డి అన్నగారు లెక్చరర్ గా అదే కాలేజిలో పని చేస్తున్నారు కుటుంబముగా పులివెందులలో ఉన్నారు. అన్న ప్రభువు పట్ల శ్రద్ధ, పట్టుదల, ఆసక్తి కలిగి వాక్యము బాగా ఎరిగినవారు. వారు కుటుంబముతో అప్పుడప్పుడు మా ఇంటికి వచ్చి వాక్యము చెప్పి బలపరచేవారు. నేను బాప్తీస్మము తీసుకోలేదు. పాల్ రెడ్డి అన్న బాప్తీస్మం గురించి దేవుని వాక్యము చూపించి నాకు అర్థమయేటట్లు చెప్పారు. 1979 డిశంబరులో దైవజనులు ప్రభుదాసుగారి ద్వారా బాప్తీస్మము తీసుకున్నాను. 1980లో ప్రభువు మాకు మరో కుమార్తెను అనుగ్రహించారు. పులివెందులలో బ్రదరన్ సహవాసము లేదు. ప్రభువే 1980 మార్చి 23 వ తేదీన ఆరాధన పాల్ రెడ్డి అన్నగారి ఇంట్లో ప్రారంభించడానికి కృప చూపినారు. ఆరాధన కూడికకు రొట్టె ద్రాక్షారసం సిద్ధపరిచేవారం. దేవుని కృపావరం అల్పురాలనైన నాకు ప్రభువు అనుగ్రహించారు. తరువాత అన్న స్త్రీల మధ్య పరిచర్య చేయాలని సువార్త పరిచర్య చేయాలని ప్రోత్సహించేవారు. ఆ పరిచర్య కొరకు ప్రభువు సన్నిధిలో కనిపెట్టినప్పుడు ప్రభువు కీర్తనలు 81:10 నీ నోరు బాగుగా తెరువుము నేను దాని నింపెదను. వాక్యము ద్వారా నాతో మాట్లాడి పరిచర్యకు నన్ను బలపరచినారు. బలహీనురాలిని జ్ఞానము లేని నన్ను ప్రభువు తన సేవలో వాడుకుంటున్నారు. ప్రభువు కృపను బట్టి నా భర్త కూడ బాప్తీస్మము తీసుకున్నారు. మా కుటుంబము కుటుంబ ప్రార్థన కలిగి సంఘ సహవాసములో ప్రభువును సేవించే భాగ్యము దేవుడు దయచేసారు. ఇద్దరు ముగ్గురితో ప్రారంభించబడిన బేతేలు సంఘము పులివెందుల పరిసర ప్రాంతాలలో క్షేమాభివృద్ధినొందుచు ప్రభువునందు సమాధానము, భయము, పరిశుద్ధాత్మ ఆదరణ కలిగి నడుచుకొనుచు విస్తరించుచున్నది. సంఘము ఏకమనస్సులో ప్రార్థించినప్పుడు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని దిన దినము సంఘములో చేర్చుచుండెను, వర్థిల్లుచుండెను. అ.కా 16:31 : ప్రభువైన యేసునందు

విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురు అను వాగ్దానమును దేవుడు మా కుటుంబము పట్ల నెరవేర్చాడు మా అమ్మగారి కుటుంబము, మా అత్తగారి కుటుంబము ప్రభువును ఎరిగి రక్షణ పొంది మా పిల్లలు అమర్, అరవింద్, అనుపమ ముగ్గురిని ప్రభువువైపు ఆకర్షించి రక్షణ కొరకు నిలబెట్టుకున్నారు. బాప్తిస్మము తీసుకున్నారు. పిల్లల చదువులలో ఆరోగ్య విషయాలలో, వివాహాలలో దేవుడు కృపను కుమ్మరించి మా పట్ల మేలులు చేసిన ఆ పరమ తండ్రికి నా హృదయపూర్వక కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాను. ఆమెన్.

# 36. క్రైస్తవ్యము మతం కాదు మంచిగా జీవించే మార్గమని నేర్పిన సర్వ సృష్టికర్త

బ్రదర్ షేక్ అమీర్ జాన్

**నన్ను మనుషుల ఎదుట ఒప్పుకొనువాడెవడో మనుష్య కుమారుడు దేవుని దూతల యెదుట వానిని ఒప్పుకొనును." లూకా 12:8**



**పరిచయం:** నా ప్రియ రక్షకుడైన క్రీస్తు రక్తములో కడుగబడిన విశ్వాసులందరికి శుభములు. ఆది మానవుడైన ఆదామును బట్టి సన్నిహితులైన సోదరి, సోదరులకు శుభాబివందనములు. ఈ సాక్ష్యాన్ని పంచుకొను ధన్యతనిచ్చిన నా దేవునికి మహిమ కలుగును గాక. శత్రువులను ప్రేమించమని బైబిలు బోధిస్తుంది. నాయీ సాక్ష్యము ఇతర మతస్థులను కించపరచే తలంపుతో వ్రాయుట లేదు. బైబిలు సారాంశము అందరిని ప్రేమించండి, క్షమించండి అని తెలియజేస్తుంది. నాకిష్టమైన పాటను పాడి నా సాక్ష్యమును వివరించాలని ఆశిస్తున్నాను. ఈ పాట నా సాక్ష్యముతో కూడినది గనుక దేవునికే వందనాలు.

దేవా, నీ తలంపులు నాకెంతో ప్రియమైనవి లెక్కించవలెనంటే అవి లెక్కకు అందనివి, మించినవే, పిండముగా ఉన్నపుడే నన్ను ప్రేమించితివి నీ పాద సేవకై ఏర్పాటు చేసుకొంటివి, నీ తలంపులు నాకెంతో ప్రియమైనవి.

అడవిగాడిదను స్వేచ్ఛగా పోనిచ్చినవాడెవడు? అడవిగాడిద కట్లను విప్పినవాడెవడు? యోబు 39:5

నా సాక్ష్యం వివరించినపుడు ఈ వాక్య భావం తేలికగా గ్రహించవచ్చును. నా జీవితంలో అడవి గాడిద వంటి లక్షణములు 3 బైబిలులో చెప్పబడినవి.

అతడు అడవిగాడిదవంటి మనుష్యుడు. 1) అతని చెయ్యి అందరికిని అందరి చేతులు అతనికిని విరోధముగా ఉండును. అతడు తన సహోదరులందరి యెదుట నివసించునని దానితో చెప్పగా ఆది 16:12 2) హాగరు కుమారుడు. ఇష్మాయేలు మూర్ఖ స్వభావం గలవాడు.

అరణ్యమునకు అలవాటు పడిన అడవి గాడిదవు అది కామాతురత వలన

గాలి పీల్చును. కలిసికొనునపుడు త్రిప్పగలవాడెవడు? దానిని వెదకు గాడిదలలో ఏదియు అలసి యుండదు.

**కామాతురత స్వభావము 3వ లక్షణం.**

అప్పుడతడు మానవుల యొద్దనుండి తరమబడి పశువులవంటి మనస్సు గలవాడాయెను. మహోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యములలో ఏలుచు, ఎవరిని స్థాపింపగోరునో వారిని స్థాపించునని అతడు తెలిసికొను వరకు అతడు అడవి గాడిదలమధ్య నివసించుచు పశువులవలె గడ్డి మేయుచు ఆకాశపు మంచు చేత తడిసిన శరీరము గలవాడాయెను. దాని 5:21

అతడు మనసులో అతిగా అతిశయించాడు. ఎవరికైనా అతిశయం మంచిది కాదు. అతిగా మాట్లాడడము మంచిది కాదు. అతిగా తినుట మంచిది కాదు అతిగా నిద్రపోవుట మంచిది కాదు. అది పులి పిండి వంటిది. దేవుడు గర్వమును సహించలేడు. ఆయన తలచుకుంటే ఎవరి చేతనైనా గడ్డి మేయించగలడు. దేవుని ముందు మనమేపాటివారము. నెబుకద్నేజరు పశు హృదయంతో, అడవి గాడిదతో కలిసి తిరిగిననూ అవి గుర్తించలేదు. అది తెలివి లేనిది. నాలో ఈ మూడు లక్షణాలున్నాయి. మూర్ఖ స్వభావము, కామాతురత, తెలివి తక్కువతనము, 13 రకాల కట్టుబాట్లుంటాయి. కుల కట్టు, మత కట్టు వంటివి తెంపుకోవాలి. నేను పదవ తరగతి పాసయిన వెంటనే కాలేజిలో చేరాను పొలిటిక్స్ లెక్చరరు కమ్యూనిస్టు సిద్ధాంతాలను నూరిపోసి నన్ను మార్చారు. దేవుడు లేడని వాదించేవాడిని. సి.పి.ఐ, సి.పి.యం నిర్వహించే మీటింగులకు వెళ్ళేవాడిని. దేవుడనేవాడుంటే అరాచకాలను ఆపలేడా? ఆయనకా శక్తి లేదా? అని పరిహాసము చేసేవాడిని. ఆ రోజుల్లో ఇస్లాం మత ప్రవక్త మహమ్మద్ ప్రవక్త గురించి వివరాలు చదివాను. అతని మరణానంతరం అతని శవాన్ని సుగంధ ద్రవ్యాల సహాయంతో కుళ్ళు పట్టకుండ ఉండుట ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈజిప్టు దేశంలో మమ్మీలు అట్టివే. అని తరువాత తెలుసుకున్నాను. ఇంటరు పరీక్షలు పూర్తి అయ్యాయి. మా ఇల్లు చేరాను దేవదానం అనే అతను వీధి ప్రసంగాలు చేసేవాడు. ఆయన ఒకరోజు రోడ్డు ప్రక్కగా నిలిచి సాక్ష్యం చెప్పాడు. నేను నమ్మిన క్రీస్తు గొప్ప దేవుడు సజీవుడు. స్వస్థపరచువాడు సాతాను శక్తులపై విజయమిచ్చువాడు అని చెప్పి

ఆయన స్వీయ సాక్ష్యములో ఆయన క్రైస్తవులను క్రీస్తును ద్వేషించి బైబిలు చింపినందుకు శిక్షగా పక్షవాతం వచ్చిందట. దు:ఖములో క్షమాపణ కోరగా క్రీస్తు అద్భుత స్వస్థతనిచ్చాడని చెప్పాడు. నేను వెంటనే ఏమి మాయ మాటలు చెబుతున్నావు పదవ వంతు అందరి వద్ద వసూలు చేస్తూ నీవే అనుభవిస్తావు కద. నీవొక ద్రోహివి అని తూలనాడి మాట్లాడాను. ఆయన కోపం తెచ్చుకోలేదు గాని సాత్వికముతో ప్రేమతో పలుకరించి మాట్లాడేవాడు. ఆయన సహనాన్ని 3 సం॥లుగా గమనించాను. ఆ రోజుల్లో ఒక ముస్లిం బంధువు వృద్ధుడు నన్ను పిలిచి నమాజుకై మసీదుకి రమ్మని రంజాన్ ఉపవాసం గురించి చెప్పి హెచ్చరించాడు. ఒక రోజు నేను వెళ్ళాను లుంగీ వేసుకొని టోపి పెట్టుకొని మసీదులో ప్రవేశించాను. పెద్దలు నాకు నమస్కరించి మర్యాద చేశారు. నేనే ముస్లిం వారి మత బోధకుడనైతే మరింత ఎక్కువ గౌరవం పొందగలనని ఆశించి ఖురాను చదువుటకారంభించాను. ఆశ్చర్య రీతిగా ఖురానులో దేవదానం గారు బోధించిన క్రీస్తు గురించి వివరాలు చదివి చాలా ఆశ్చర్యపడ్డాను. క్రైస్తవుల దేవుడు క్రీస్తు అని మాత్రమే గతంలో తెలుసు గాని నేను చదివిన ఖురానులో చాలా వివరాలున్నాయి. యేసు దేవుని ఆత్మయై యున్నాడు యేసు సిలువలో మరణించాడు. అల్లా అతనిని సజీవునిగా లేపాడు. అంతేకాదు క్రైస్తవుల గృహాలలో క్రీస్తు సిలువపై వ్రేలాడిన ఫోటోలు ఉంటాయి. వారంతా చేప్పేది క్రీస్తు చనిపోయి 3వ దినాన లేచాడని చెబుతారు. ఆ క్రీస్తును గురించి తెలుసుకోవాలనే ఆశతో చర్చికి వెళ్ళాను. నాకు క్రీస్తు పట్ల ప్రేమ, ఆయన బోధలు వినాలన్న ఆసక్తితో క్రమంగా చర్చికి వెళ్ళుటకారంభించాను. ఒక రోజు ముస్లిం పెద్ద నన్ను గమనించి ఒరేయ్ నీవు క్రైస్తవులు ఆరాధించే చర్చికి వెళుతున్నావా అది మంచి పద్ధతి కాదు మన మతాన్ని అగౌరవపరచరాదు అని బెదిరించాడు. నేనెవరికి భయపడేవాడిని కాదు. ఆయన మాటలు నన్ను కలత పెట్టాయి. నిన్ను మా ముస్లిం మతం నుండి పూర్తిగా వెలివేసాము. మన ఆచారాలు వదివేస్తావా అని కోపంతో అరిచాడు. నేను వారికి ఇలా జవాబిచ్చాను అయ్యా, నాకు మతం పట్ల, కులం పట్ల పట్టింపు లేదు. నేనొక అడవి గాడిద వంటి మనిషిగా నుండి నేడు కులకట్లు, మత కట్లు పూర్తిగా విడిపించుకొని ఆ కట్లను తెంపుకున్నాను.

క్రైస్తవులలో సహనం, సాత్వికము, ప్రేమ ఉన్నాయని స్వయంగా

అనుభవంతోనే తెలుసుకున్నాను. నా జాతివారు నన్ను హీనంగా చూడసాగారు. క్రైస్తవులు ప్రేమ ఆప్యాయతలతో ఆదరించారు. నా ఉద్యోగం నిమిత్తం పెట్టుకున్న అప్లికేషన్‌లలో కులం మతం ఖాళీగా ఉంచాను. దేవునికి నామనసు తెలుసు గనుక అభ్యంతరం లేకుండా జాబు వచ్చింది. నేను గతంలో అవమానించిన దేవదానం గారు ప్రేమతో చూచేవారు.

**వివాహ అనుభవం – శ్రమలు ఆరంభం :** నాకు యుక్త వయసు రాగానే వివాహం జరిగింది. నా భార్య అనుకూలంగా ఉండేది. అత్త, మామ గారు చెప్పిన ఉద్యోగం చేయలేదని వారు నాపై కోపంగా ఉండేవారు. నా భార్యను తీసుకొని వెళ్లడానికి వచ్చి తీసుకువెళ్ళారు. వెళ్ళి వస్తానని సరైన వీడ్కోలు తెలుప లేదు. నాకు నా భార్య పై చాలా కోపం వచ్చింది. నన్ను నిర్లక్ష్యం చేసిన భార్యను ఏలుకోలేను గనుక మరొక వివాహం చేసుకోవాలని తలంచాను. నా భార్యను పంపి నిద్ర మాత్రలు వేసుకొని నిద్రపోయాను. నా తల ఆలోచనలతో వేడెక్కింది ఆత్మహత్య చేసుకోవాలని తలంచాను. దేవదానం గారు చెప్పినట్లు క్రీస్తు స్వస్థపరచు దేవుడని తెలుసుకొని కరుణామయుడు అని ఆరు అక్షరాల పదం పలికాను వెంటనే మంచి నిద్ర పట్టింది. రెండవ రోజున నాకు చింత ఆరంభమైనందున క్రైస్తవులు ప్రార్థించే రీతిగా మోకరించాను. ప్రభువా నన్ను క్షమించి కనికరించు దేవా అని ప్రార్థించాను. గొప్ప నెమ్మది కలిగింది. ప్రభువు ప్రేమ కనికరం రుచి చూచి తెలుసుకోగలిగాను. చింతలన్ని తీర్చి విశ్రాంతినిచ్చే దైవం క్రీస్తేనని నమ్మాను. గతంలో సేవకులను దూషించాను, బైబిలు విసిరి కొట్టాను కాని నన్ను కనిపెట్టి కనికరించి నన్ను తన బిడ్డగా స్వీకరించిన క్రీస్తు నన్ను ఆయనను సేవించే వ్యక్తిగా గత 36 సంవత్సరాలుగా నడిపించారు. పాట రూపంగా నా అనుభవాలన్ని వ్రాసాను. దేవుడు లేడని అన్నాను. దైవ బోధలన్ని భ్రమ అనుకున్నాను అటువంటి నాకు నీ వాక్యమిచ్చి నన్ను ఆదుకొన్నావు. నీకే స్తోత్రము దేవా. నా పాపములకు బలి అయిన దేవా నీకే స్తోత్రములు ప్రభువును నమ్మకంగా ప్రేమించి సేవించనారంభించాను. నా పనిలో నష్టం వచ్చి అప్పులపాలయ్యాను. అత్త మామలు నాకెన్నడు సహాయ సహకారాలందించలేదు. దూషిస్తూ అవమానించేవారు. నా ఇంట్లో అమ్మ వదినలకు ఎప్పుడు పోరాటాలుండేవి. శాంతి లేదు గనుక పొలము వెళ్ళి

బైబిలు చదువుకుంటే శాంతి లభిస్తుందని వెళ్ళి చదువుటకారంభించాను. బైబిలులో సరైన వాక్యం లభించింది. ఆయన మీ గురించి చింతిస్తున్నాడు గనుక మీ చింతయావత్తు ఆయనపై వేయండి మంచి హెచ్చరిక పాటించాను. మరింత శ్రద్ధతో భక్తితో ప్రభువును ఆశ్రయించాను. అవసరాలు తీర్చమని అడిగాను. అడుగుడి మీకివ్వబడును అనే వాగ్ధానం ఆధారంగా ప్రభువు తన మృదు మధుర స్వరముతో నాతో మాట్లాడి ఆనందం కలిగించారు. నా విశ్వాసం అభివృద్ధి అయింది. నా కుమారుడా నీతో మాట్లాడుతున్నాను నీ చింతలన్ని తుంచివేయుచున్నాను ఆ మాట నాలో వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చింది. నా చెల్లి వివాహం చేయగలిగాను. నాన్నకు ఫోస్ట్‌మెన్ ఉద్యోగం లభించింది. గతంలో చింతలో ఉండగా నా చింతలన్ని తీర్చాడు. 2 సంవత్సరాలలో స్థితి గతి మారింది. నా జీవితంలో దేవుడు నన్ను దీవించిన రీతిని బట్టి నాలో ఉన్న శాంతి ఆనందాన్ని గమనించిన నా స్వకీయులంతా సంతోషంగా నేను నమ్మిన క్రీస్తునే రక్షకునిగా అంగీకరించారు. మా కులం నుండి వెలివేసారు. బాధించారు. మౌనంగా క్రీస్తు కొరకు సహించాము. కొందరు బాధలు తట్టుకోలేక వెనుకంజ వేసారు. నేను యేసయ్యను వదిలేది లేదని చెప్పాను. స్థిరంగా నిలిచాను. ఆ తరువాత బస్సు కండక్టరు ఉద్యోగము ఆరంభించాను.

కనికరము చూపనివాడు కనికరములేని తీర్పు పొందును కనికరము తీర్పును మించి అతిశయ పడును. యాకోబు 2:13

ఒకసారి ఒక సంఘటన ద్వారా దయ కల్గి యుండుట విశ్వాసికి అవసరమని నేర్పారు. బస్సులో ఒక బాలిక అరటి పండ్ల గంప పెట్టింది. రెండవ గంప తీసుకురావడానికి వెళ్ళగా లేటు అయినందుకు ఆ గంపను దించేసి వెళ్ళిపోయాము. చాలా బాధ కల్గింది. నేను కనికరం చూపకపోతే తీర్పులోనికి వస్తానని భయపడి వెనక్కు వెళ్లి సహాయపడ్డాను. మరొక సందర్భములో ఒక పేద రైతు వృద్ధుడు బస్సు ఎక్కారు. టికెట్టు పోగొట్టుకున్నాడు తనిఖీ చేయు బృందంవారు వచ్చి నన్ను నిందించారు. 60 రూపాయలు అద్దె కట్టలేని స్థితికి చేరాము. ఏదో ఒక రీతిగా స్వంత ఇల్లు కావాలని ప్రార్ధించాము. 40 రోజులలో స్వంత ఇల్లు నిర్మించుకొను ధన్యత దేవుడిచ్చారు. సంతోషంగా జీవిస్తూ దేవునికి కృతజ్ఞత తెలిపాను. ఇంట్లో దొంగలు చొరబడ్డారు. వెనుక తలుపు తీసి

ఉంది. యేసును నమ్మావు గనుక ఈ శ్రమ కల్గిందని నిందించారు. దేవుడే ఇచ్చాడు దేవుడే తీసుకున్నాడు ఆయనకే మహిమ కలుగును గాక అన్నాను. నేను దేవుని వదులుకోనని చెప్పాను. శ్రమలు, బాధలు కలిగినా దేవునిని వదిలిపెట్టనని చెప్పాను. దేవుడే శ్రమలలో తోడుగా ఉండి స్థిరపరిచారు. ఒక రాత్రి నా భార్య తన చేయి పైకి ఎత్తలేకపోయింది. చాలా ఏడ్చింది. అప్పటికే మాకు ముగ్గురు పిల్లలు కలిగారు. నేను వెంటనే ఆమె మేనత్తను పిలిచాను. రెండవదిగా కాలు పడిపోయింది. ఆసుపత్రికి తీసుకొని వెళ్ళాను. పరిస్థితి హీనమయింది. ఆమె అతి స్వల్ప వ్యవధిలో చనిపోయింది. ఆమెను వెనక్కు ఇంటికి తెచ్చాను. నా ముగ్గురు పిల్లలను తల్లి లేకుండా ఎలా పెంచాలి నా భార్యను దేవునిని చాలా ప్రేమించాను. అమ్మ చనిపోయిందా అని ఏడువగా లేదమ్మా దేవుని దగ్గరకు వెళ్ళిందని చెప్పాను. నేను నాకు ఇష్టమైన పాట పాడుకొని ఓదార్పు పొందాను. నాతో నీవు మాట్లాడినచో నేను బ్రతుకుతాను ప్రభువా అని ఒక్క మాట చాలు అని స్పృహ కోల్పోయాను. ప్రభువు నా ప్రార్థన ఆలకించి నాతో మాట్లాడారు. నా కుమారుడా మట్టి కుమ్మరిని ప్రశ్నించగలదా? తల్లి ప్రేమకు సాటి ఏది లేదు ఆ తల్లి ప్రేమ కన్నా మిన్న అయినది యేసుని ప్రేమ. భక్తుల మరణం దేవుని దృష్టికి విలువైనది. నా హృదయం బండబారింది నా భార్య అంత్య క్రియలు ముగించాను. క్రీస్తును వదలి ముస్లింగా మారమని బలవంతం చేశారు. కొంత కాలం నిరాశలో ఉన్ననూ దేవుని మాటలు నన్ను చాలా బలపర్చాయి.

3 సంవత్సరముల 6 నెలల తరువాత నాకు తిరిగి ఉద్యోగం వచ్చింది. అంత కాలమునకు జీతం కూడ ఇచ్చారు. నేను దేవుని సేవ చేయదలచి రాజీనామా చేసిన వెంటనే కిడ్నిలు పాడయ్యాయి. రోగినయ్యాను ఆసుపత్రికి చేరాను. 9 రోజులుగా నిద్ర లేదు, ఆహారము లేదు. దురాత్మ శక్తులు పీడించాయి. ఒక దైవజనుడు దానియేలు గారు పడక చేరి ప్రార్థించాను. ప్రభువు మరలా నాతో మాట్లాడారు. నిన్ను స్వస్థపరచువాడను నేనే. ఆసుపత్రి నుండి ఇల్లు చేరు అన్నారు. రెండు కిడ్నిలు అద్భుతంగా స్వస్థత పొందుకొని నేటికి ఆరోగ్యంగా ఉన్నాను. భోజనం చేసి బలం పొందాను. నా బిడ్డలను పోషించుటకు నాకు తోడుగా భార్య అవసరముందని గ్రహించిన విశ్వాసులు వారి పర్యవేక్షణలో అనాథగా విశ్వాసిగా బంధువుల నుండి వెలివేయబడినపుడు

ఒక స్త్రీ జగ్గయ్యపేటలో సేవలో ఉన్నదని తెలిసింది. జాన్‌బాబు గారి సహవాసంలో ఉన్న ఆమెతో నా వివాహమయింది. నన్ను దేవుడు అనేక పరిస్థితుల నుండి తప్పించినాడు. బైబిలులో వాగ్దానాలు స్వతంత్రించుకొని ఆనందించుచున్నాను. ప్రభువు నా పట్ల చేసిన ఆశ్చర్య కార్యములను బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. 11 సార్లు మరణమునకు సమీపంగా వెళ్ళి స్వస్థత పొందాను. అతి కష్టంతో 2 కిడ్నీలు పాడయిన సమయంలో ఇక ఈ బాధలు చాలు ప్రభువా నీ రాజ్యంలో చేర్చుకో అన్నాను.

నేను మిమ్మునుగూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాల మందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధానకర మైన ఉ ద్దేశములేగాని హానికరమైనవి కావు, ఇదే యెహోవా వాక్కు. యిర్మియా 29:11

వాక్యము ద్వారా నాతో మాట్లాడారు ప్రభువు మాటలు నన్ను ధైర్యపరచాయి. ప్రభువా నీసేవ చేస్తాను ఆ సేవలో ప్రాణము పోయినా సంతోషిస్తాను అని నిబంధన చేసుకున్నాను. అనేక ప్రాంతాలలో ఆత్మల జాలరిగా సేవ చేస్తున్నాను. గతంలో దైవజనులను చాలా హేళన చేసి దూషించాను. నేడు నన్ను ఎందరో అవమానిస్తున్నా సహించి సాగిపోతున్నాను.

నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి. మత్తయి 5:11

బైబిలుకు మించిన ఆస్తి లేదు. ఇహలోక ధనం నాకు లేదు. సత్యమనే ధనం ఇచ్చారు. ప్రభువును కల్గి ఉంటే అన్ని అవసరాలు తీర్చును. నేడు ఉ న్నత పరిచర్య గౌరవము ఇచ్చాడు. నా పాట ఇదే ఇదిగో దేవా నా జీవితం ఆపాదమస్తకం నీకంకితం. దేవునికే స్తుతి కలుగును గాక. ఆమెన్.

సోదరుడు షేక్ అమీర్ జాన్‌గారు 10-5-2019వ తేదీన ప్రభువు సన్నిధిలో చేరియున్నారు.

# 37. ప్రభువు సజీవుడు, ప్రేమించువాడు తన మహిమలో ప్రతి అవసరము తీర్చునని సాక్ష్యమిస్తున్నాను

డాక్టరు పూర్ణచంద్ర రావుగారు, చీరాల

**"కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో మీ ప్రతి అవసరత తీర్చును". ఫిలిప్పీ 4:19**



**పరిచయం :** ప్రభువు నామములో అందరికి వందనాలు. నేను నమ్మిన నారక్షకుడు ఆయన మహిమలో ప్రతి అవసరము తీర్చగలడని నా జీవితానుభవం సాక్ష్యం కాగలదు. నేను క్రీస్తును ఎరుగని కుటుంబంలో రైతుగా వ్యవసాయం చేసే కుటుంబంలో జన్మించి పేదరికంలో పెరిగాను. క్రైస్తవ స్నేహితుల పరిచయం వల్ల సువార్త విన్నాను. క్రీస్తు జీవితం నన్ను ప్రభావితం చేసింది. క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించి క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాను. మా స్వకీయులెవ్వరు క్రీస్తును నమ్మలేదు. గతంలో మేము వర్షపు నీటిపై ఆధారపడి పొలం పండించేవారము. ఉద్యోగస్తులకు నెలనెలా జీతం వస్తుంది. ఇంటరు వరకు చదువు కొనసాగించాను. అతి కష్టంగా ఆర్థిక వసతులు లేని స్థితిలో ఉండగా పొలము పనికి వెళ్ళి కూలిగా జీవిస్తూ మండు వేసవిలో చాలా కష్టపడేవాడిని. రోజుకు 3 రూపాయలు లభించేవి. నేడు ఎయిర్ కండిషన్ గదిలో పెద్ద ఉద్యోగిగా భాగ్యం దేవుడిచ్చారు. కాని గతంలో కూలీగా పని చేస్తూ 4, 5, 9, 10 తరగతుల విధ్యార్థులకు ప్రైవేటు చెప్పుచూ కష్టమైన పనులు చేశాను. నాకున్న సమయంలో 6 గంటల ట్యూషన్లు చెప్పుచూ భోజనం వండుకొని 3 కి.మీ దూరం నడిచి బస్సు ఎక్కి వెళ్ళి చదువుకొనేవాడిని. నేను సత్ ప్రవర్తనతో బాధ్యతగా చదివి మంచి మార్కులు పొందుటను బట్టి నా కరస్పాండెంట్‌గారు నేనున్న పేద స్థితిని గుర్తించి నాకు ఫీజు చెల్లించే దయ చూపేవారు. ఆ రీతిగా నా డిగ్రి బి.యస్సి పూర్తి చేసాను. యంయస్సి చదవాలని ఆశపడ్డాను. నాకు ప్రథమ స్థానం కాలేజిలో లభించింది. 74వ సంవత్సరంలో 1500 మంది

విద్యార్థుల మధ్య చీరాలలో చదివి ఆనందించాను. కాలేజి ప్రెసిడెంట్‌గా నేనే మొదటి ర్యాంకు విద్యార్థిగా నిలిచి ఆ కార్యక్రమం నిర్వహించాను. నేను క్రీస్తును నమ్మిన విశ్వాసిగా ప్రతి అవకాశం ఉపయోగించుకొని సువార్త బోధించేవాడిని. మనం దేవునిని మోస్తే ఆయన మన అవసరాలన్ని తీర్చగలడు. తల్లి బిడ్డ అవసరాన్ని చూడగలదు అలాగే మన సృష్టికర్త మనకు అన్నింటిని సమకూర్చి అవసరాలు గమనించి తీర్చువాడు. నా చదువు పూర్తి కాగానే లెక్చరరుగా ఉద్యోగం చేయాలని చాలా ఆశ ఉండేది. నాకు సహాయపడిన కరస్పాండెంట్ తన కాలేజిలో ఉద్యోగిగా నన్ను చూడాలని చాలా ఆశించాడు. అనుకోని రీతిగా ఆ పోస్టు వేరే వ్యక్తికి ఇచ్చారు ఆ ఖాళీ పూర్తయింది. నా మార్కులు క్వాలిఫికేషన్ చూచి ఇంటర్వ్యు లేకుండనే మెరిట్ స్టూడెంట్‌గా గౌరవించి టెలికమ్యూనికేషన్‌లో ఒక్క రూపాయి అప్లికేషన్ సహాయంతో మంచి ఉద్యోగం లభించింది. నా పేదరికం నాతోనే ఉంది ధరించుటకు సరైన చొక్కాలేదు. కాలేజి వార్షికోత్సవ సమయంలో కరస్పాండెంట్ తన కారులో నన్ను ఎక్కించుకొని వేదికకు చేరారు. దారిలో కుశల ప్రశ్నల వేస్తూ మార్కులు బాగా వస్తాయా; క్లాసులో అల్లరి చేస్తావా అని అడిగారు.

73% మార్కులు వచ్చాయి అని చెప్పాను. బాగా చదువుకో అన్నారు. నా చదువులో వారు ఆర్థికంగా సహాయపడ్డారు. అనామకుడనైన పేదవాని పట్ల గొప్ప అధికారుల ప్రసన్నత లభించుట దేవుని వాగ్దానం నెరవేర్పు అని నమ్మాను. నీతిని వెదకితే అన్ని ఇవ్వబడతాయి అంతే కాదు ఆయన మహిమలో ప్రతి అవసరం తీర్చగలరు. అది నా ప్రథమ ఆశీర్వాదంగా గుర్తించాను. దేవుని పని నమ్మకంగా చేస్తే ఆయన మన పని చేస్తారు. నేను యూత్ మీటింగుకు వెళ్ళుటలో క్రమం పాటించేవాడిని. పౌలు బ్రదర్ నా అవసరాలన్ని తీర్చేవారు. ఆత్మీయంగా అభివృద్ధి పొంది క్రీస్తును నమ్మిన విశ్వాసులతో ఆనందించాను.

**నా క్రొత్త జీవితం క్రీస్తుకు సాక్షిగా జీవించుట:**

టెలి కమ్యూనికేషన్ ఉద్యోగం ప్రయాస లేకుండా దేవుడే ఇప్పించారు. ట్రైనింగు సమయంలో 220 రూపాయలు స్టైపెండులో దశమ భాగం అనగా 25 రూపాయలు క్రమంగా దేవునికి ఇచ్చేవాడిని. 160 రూపాయలు భోజనానికి ఖర్చు పెట్టెవాడిని. 15 రూపాయలు ప్రయాణ ఖర్చులకు చాలనందున

నడుచుకుంటూ వెళ్ళేవాడిని. ఈ రీతిగా అనేక అనుభవాలను ఇచ్చాడు. నాకు మరొక ఉద్యోగం శ్రీహరి కోటలో సైంటిస్టుగా లభించింది. గతంలో పనిని 2సంవత్సరాలు చేసి ఆప్రాంతం వెళ్ళాను. అక్కడ క్రైస్తవ సహవాసం లేదు. విజయవాడలో మంచి సహవాసముండేది. యూత్ కొరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగేవి.

నేను నా ఉద్యోగం నిమిత్తం ప్రభువు చిత్తం గ్రహించగా వాక్యం చూపారు. మీరు తిరిగి ప్రయాణమై అమోరీయుల మన్నెమునకును, అరాబా లోను, మన్నెములోను, లోయలోను, దక్షిణదిక్కున సముద్రతీరములోనున్న స్థలములన్నిటికిని, కనానుదేశము నకును, లెబానోనుకును, మహానదియైన యూఫ్రటీసువరకును వెళ్లుడి. ద్వితి 1:7

గతంలో కర్మెలు మందిరము విజయవాడలో విశ్వాస యాత్ర ఆనందంగా సాగింది. రాబడిలో క్రీస్తుకు పదవ భాగం ఇవ్వాలి. దేవునికి నమ్మదగిన వారముగా ఉండాలి. ప్రభువు మమ్ములను దీవించి నలుగురు బిడ్డలనిచ్చాడు. అత్తగారు మాతోనే ఉండేవారు. ఆర్థికంగా సరిగా లేని రోజుల్లో సైకిలు మీద చర్చికి వెళ్ళేవారము. వీరందరిని ఎలా చదివించి పోషిస్తారని ప్రశ్నించేవారు. 1985లో నా ఉద్యోగం శ్రీహరి కోటలో ఆరంభించినపుడు చిన్న కూడికగా స్కూలులో కూడుకునేవారము. నన్ను సైంటిస్టు అనేవారు. ఆదివారం చీపురుతో శుభ్రం చేసి ప్రార్థన ఆరంభించాము. కొందరు రక్షణ పొందారు. సహ ఉద్యోగులు కొందరు నమ్ముకున్నారు. నా సేవ స్థిరపడిన తరువాత నాకు బెంగళూరు బదిలీ అయింది. మేముండే టీములో 5 మందిమి ఉండేవారం 4 గురు వెళ్ళిపోయారు. నేను దేవుని సేవలో ఉన్నాను. ఆ నలుగురు జర్మనీ వెళ్ళి అక్కడ డబ్బులు సంపాదించారు. నన్ను కూడ పంపుతామన్నారు నేను దేవుని సేవ చేయాలా వెళ్ళాలా అని ఆలోచించాను. జర్మనీ ప్రయాణం వదులుకొని దేవుని సేవ ముఖ్యమని ఉండిపోయాను. ఆ తరువాత దేవుడు తన ఐశ్వర్యము చొప్పున అవసరాలు తీర్చగలరని నా నమ్మకము వ్యర్థం కాలేదు. దేవుని చిత్తంలో ఆయన సమయంలో నన్ను ఇండోనేషియాకు 40 రోజులు పంపారు అక్కడ నుండి మరొక దేశంలో 6 నెలలు గడిపాను. నేను సంపాదించిన డబ్బు పిల్లలకు చదువు ఖర్చులకు సరిపోయింది. దేవుని సేవలో

ఆయనకు అందుబాటులో ఉంటే ఆయన తప్పక దీవిస్తారు.

మీరు మందులు కాక, విశ్వాసము చేతను ఓర్పుచేతను వాగ్దానములను స్వతంత్రించుకొను వారిని పోలి నడుచుకొనునట్లుగా మీలో ప్రతివాడును మీ నిరీక్షణ పరిపూర్ణమగు నిమిత్తము మీరిదివరకు కనుపరచిన ఆసక్తిని తుదమట్టుకు కనుపరచవలెనని అపేక్షించు చున్నాము. హెబ్రీ 6:12

నా ప్రయాణాల కొరకు దేవుని చిత్తమును స్పష్టంగా గుర్తించి దేవుని స్తుతించాను. గతంలో కూలి చేసి డబ్బులు సంపాదించి చాలి చాలని భోజనంతో ఇబ్బందులు పడిననూ నేడు సైంటిస్టుగా విదేశీ ప్రయాణాలు చేసే స్థాయికి నన్ను అభివృద్ధి పరచి ఘనపరిచారు. నిండు మనస్సుతో దేవుని స్తుతించాను.

ప్రభువు మాట మార్చుటకు నరుడు కాదు. మనలను మర్చిపోజాలడు. పిల్లల చదువు కొరకు డబ్బు అవసరమైనపుడు నాకు అరియర్స్ వచ్చినపుడు 20 వేలు సొమ్ము అందించిన దేవుని స్తుతించుచూ తన మహిమలో ప్రతి అవసరం తీర్చునని గ్రహించాను. ఆ సమయంలో ఆయన ధన నిధిలో నుండి ప్రతి అవసరం తీర్చాడు. 19 సంవత్సరాలుగా దేవుని సేవ చేసినందున ఎందరో సేవకులు వచ్చి పోవుట వల్ల మా ఇల్లు ఆతిథ్యానికి యోగ్యంగా ఉండేది. వి.బి.యస్ నిర్వాహకులు సిస్టర్స్ మాతోనే ఉండేవారు. ఎంత మంది వచ్చినా వారికి ప్రేమతో ఆతిథ్యమిచ్చేవారము. నాకెపుడు అప్పుచేసే అవసరత రాలేదు. మా ఇద్దరు పిల్లల వివాహము అప్పు లేకుండా చేయగలిగాము. పిల్లల వివాహాల కొరకు ప్రార్థించాము. ప్రభువు నమ్మదగినవాడు. సమయం తలాంతులు సంపదను దేవునికిచ్చినపుడు ప్రభువు పనికై వాడితే ప్రతి అవసరతను తీర్చువాడు ఏ ఉద్యోగం చేయాలో దేవునికి అప్పగించుకోవాలి. అక్రమ సంపాదన కోరుకోరాదు. చిన్న జీతం పొందిననూ దానిని విరచి ఆశీర్వదించి సంతృప్తిని ఇవ్వగలరు. ఆకాశ పక్షులను పోషించే దేవుడు నిన్ను నన్ను తప్పక పోషిస్తాడు ప్రభువు కొరకు జీవించి ఆయనను మహిమ పరచుట మన కర్తవ్యం కావాలి.

యెహోషువ "రేపు యెహోవా మీ మధ్య అద్భుతకార్యములను చేయును గనుక మిమ్మును మీరు పరిశుద్ధపరచు కొనుడని జనులకు ఆజ్ఞ ఇచ్చెను". యెహోషువ 3:5.

ఈ రోజు మన పనులలో మనం నమ్మకంగా ఉంటే రేపు అనగా భవిష్యత్తులో ఆయన మన అవసరాలను తీర్చగలడు. సోమరిగా ఉన్నవారికి దీవెనలు దూరం కాగలవు. శ్రద్ధగలవాడు ఐశ్వర్యవంతుడగును. దేవుని రుచి చూచి ఎరిగి ఉన్నచో బలముగలవారగుదురు. యెహోవా కొరకు ఎదురుచూచువారు నూతన బలం పొందుదురు. అట్టివారు గొప్ప కార్యాలు చేస్తారు. సామాన్యులమైన మనం గొప్ప కార్యాలు చేయవచ్చు ఓర్పు, నేర్పు, ప్రతిభ, పరిశుద్ధాత్మ ద్వారా అందించగలరు. నా జీవితం దేవుని చేతిలో ఆయన నిర్ణయాలపై ఆధారపడి యున్నది. మన జీవితాలలో శారీరక అవసరాలు ఆత్మీయ అక్కరలు భావోద్వేగాల నియంత్రణ దేవుని హస్తాలలో ఇమిడి ఉంది. నిన్ను తన చిత్త సారూప్యములోనికి మలచుకోవాలంటే ఆయనకు అందుబాటులో ఉండాలి. లోబడి తగ్గింపుతో యేసును సేవించాలి. నా జీవితంలో ప్రతి అవసరత తీర్చిన రక్షకుని సదా స్తుతిస్తాను.

దేవునికే మహిమ కలుగును గాక ఆమెన్.

# 38. సుదీర్ఘ రోగంతో బాధలో ఉండగా క్రీస్తు ప్రేమ నన్ను తాకింది. క్రీస్తుకు సాక్షిగా మారాను.

**శ్రీమతి షారోన్ రోజా, కాటూరు కొండ, కర్నూలు**

**"మీరు ఆశీర్వాదమగునట్లు నేను మిమ్మును రక్షింతును" జెకర్యా 8:13**

**పరిచయం:** ప్రభువు కృప గల దేవుడు, శక్తిమంతుడు, ప్రార్థనలకు జవాబిచ్చు వాడని సదా స్తుతించి ఆరాధిస్తూ నా అనుభవ సాక్ష్యం మీతో పంచుకొను చున్నాను. రాతికి మొక్కు ప్రజలకు చాలా ధైర్యముంటుంది. జీవము గల క్రీస్తును ఆరాధించే ప్రజలు ఎంతో ధైర్య సాహసాలతో సాక్ష్యమివ్వవలసిన బాధ్యత ఉందని తెలుసు కున్నాను. నేను ఒక ఉపాధ్యాయినిగా ఉండగా నా భర్త బెన్నిదాస్‌గారు హెడ్ కానిస్టేబుల్‌గా ఉండేవారు. నామకార్థ క్రైస్తవ జీవితంలో బాల్యం కొనసాగింది. డియస్సి పరీక్షలు వ్రాసి 2010లో ఉద్యోగమునకు సెలెక్ట్ చేయగా కాటూరు కొండ కర్నూలు జిల్లాలో ఉద్యోగంలో చేరాను. ఆ రోజుల్లోనే నా తల్లి మరణాన్ని ఎదుర్కొన్నాను. తల్లి మరణం వల్ల దు:ఖ పడే రోజుల్లో పరీక్ష రాసి పాసయ్యానని తెలివిగలదాన్ని అని గర్వము నాలో ప్రవేశించింది. సౌలు రాజుకు కూడ అదే గర్వం కలిగింది కద!

**2. సాతాను చేతబడి ప్రభావము :**

నా ఉద్యోగం కొరకు రోజు రైలులో ప్రయాణము చేయు అవసరత కలిగేది. దైవజనులు క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా క్రీస్తును మానక ఘనపరుస్తూ సువార్త సేవకు అంకితమై ప్రతి చోట క్రీస్తుకు సాక్షిగా జీవించడం గమనిస్తాము. అదే దైవజనులను నాశనం చేయాలని సాతాను తన కుతంత్రాల తో అనేకులను శ్రమల పాలు చేస్తూ రోగగ్రస్తులను చేస్తుందని అందరూ వివేకంతో గ్రహించ లేరు. నా జీవితంలో సాతాను కార్యము ప్రయోగముగా ప్రవేశించుట వలన నా దుర్దినములు ఆరంభమై భయంకరమైన శోధన పాలయ్యాను. ఒక అపరిచిత వ్యక్తి కొబ్బరికాయ ఆకృతిలో ఉన్న బొమ్మను ఇచ్చి మేలు జరుగుతుందని చెప్పాడు. జాతకాలు తెలిసిన వ్యక్తిగా కనిపించాడు. నా డ్యూటి ముగించుకొని ఇల్లు చేరాను. అదే రాత్రి నా గుండెల్లో తెలియని అలజడి భయం దడ ఆరంభమైంది.

అది 2010వ సంవత్సరము ఏప్రిల్ నెల. భయంకరమైన మరణ భయం ఆవరించింది. నా భర్త నన్ను చూచి మాకు కాస్త అండగా ఉండాలని దగ్గరగా ఉన్న స్నేహితుడు సత్యమును పిలిచాము. నాకపుడు దేవుడు జ్ఞాపకం వచ్చాడు. ప్రభువా నాలో జరిగిన తప్పుల వల్ల నాకు ఈ గతి సంభవిస్తే తెలియచేయండి. మీముందు క్షమాపణ అడుగుతాను. నాకు ఈ బాధ తొలగించండి అని ప్రార్థించాను. పరిశుద్ధాత్మ నడిపింపుతో స్వపరీక్ష చేసుకున్నాను.

వెంటనే అపరిచితుడు ఇచ్చిన బొమ్మను పడవేసాను. తరువాత నా దగ్గర హిందీ సినిమా పాటల సి.డి.లు ఉన్నాయి. ప్రయాణ సమయంలో సి.డి లోని పాటలు వినే దాన్ని. అది పాపమని తోచి 500 పాటలు గల సి.డిలు పడవేసాను. మూడవది స్కూలులో సంస్థవారు జాతరకు అందరిని ఆహ్వానించగా విగ్రహార్పితమైన భోజనం చేశాను. వెంటనే తీవ్రమైన జబ్బు, జ్వరం ఆవరించాయి. ఎంతో బాధ. ఏమి లేదని డాక్టర్లు తెలిపారు. అపార్టుమెంటులో రెండవ అంతస్థులో ఉండేవారం. పరిచయమున్న క్రైస్తవ డాక్టరు హవీలా గారు భర్త ధనరాజ్‌గారు స్థానిక కాలేజిలో పని చేసేవారు. ఆయన తల్లి ప్రేమ గల క్రీస్తు విశ్వాసి. వీరంతా నన్ను దర్శించి కన్నీటితో ప్రార్థించి వాక్యం బోధించారు. నాకు తల్లి లేదు. తమ్ముడు రూఫస్ నన్ను చాలా ప్రేమతో కనిపెట్టి చూచుకునే వాడు. అతని స్నేహితుడు రాజేంద్ర కూడ నాతో ప్రేమగా ఉండేవాడు. స్కూలుకు సెలవులు ఇచ్చే రోజు ఏప్రిల్ 22వ తేది చివరిగా నా సంతకం కావాలి. లేనిచో జీతం లేదు. నా శరీరం చాలా నీరసంగా మారింది. వారంతా ఎత్తుకొని కారులో పెట్టారు. అప్పటికే చాలా రోజులుగా మంచంపై నుండుట వల్ల కురుపులు ఏర్పడ్డాయి. కాలకృత్యాలకు నడచి వెళ్ళలేని అసహాయత కల్గింది. రక్తం లేదని ఎక్కించారు. క్రీస్తును ప్రేమించే విశ్వాసులు ఎప్పుడు అవసరములో ఉన్నవారిపట్ల ప్రత్యేక ప్రేమ చూపించగలరని డాక్టరు హవీలా, ధనరాజ్ అన్న, ఆయన తల్లి నా పట్ల చూపిన ప్రేమ క్రమమైన శ్రద్ధ గల విజిట్స్, ఆదరణ, ప్రార్థన నాకు చాలా ఊరట కలిగించగా దేవుని ప్రేమను తలపోయుట కారంభించాను. హవీలా గారు నా గొంతు దగ్గర ఏదో ఉన్నట్లు భావించి స్కానింగు తీయించారు. ఏదో వ్యాధి ఉన్నట్లు ప్రక్కవారంతా గుసగుసలాడు తున్నారు. నాకు చెప్పలేదు గాని టి.బి. ట్రీటుమెంట్ చిన్న

మాత్రతో ఆరంభించారు. అప్పటికే ముగ్గురు డాక్టర్లను మార్చాము. ఏమి మార్పు లేదు చివరి రోజు సంతకం వల్ల వేసవి రోజుల్లో జీతంతో పాటు 40 రోజుల జీతం పొందాలనే ఆశతో శ్రమతో స్కూలుకు వెళ్ళి సంతకం చేసి రాగానే విపరీతమైన ఆయాసం ఆవరించింది. స్పృహ కోల్పోయే స్థితికి చేరాను. పైన రెండవ అంతస్తుకు ఎక్కలేక క్రింద సోనిగారింటిలో మంచంపై పడుకున్నాను. నన్ను ఆసుపత్రికి తీసుకెళ్ళి ఐ.సి.యు లో ఉంచారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నానని తెలిసిన వారంతా నన్ను దర్శించారు. స్థానిక చర్చి వారు యు.ఇ.సి.ఎఫ్ వారంతా వచ్చి పరామర్శించి ప్రార్థించారు.

నా స్నేహితురాలి తమ్ముడు  డానీ కూడ వచ్చి మమ్మలను ఆదరించాడు. నాకు టి.బి. వ్యాధి అని భావించి పిల్లలను దూరంగా ఉంచాలని నన్ను హైదరాబాదు ఆసుపత్రికి మార్చారు. ఐ.సి.యు నుండి నన్ను చూచి కలవరంగా మాట్లాడుట చూచాను. నాకు చాలా భయం వేసింది. తమ్ముడు రూఫస్ గారు కారు మాట్లాడారు. గత 8 నెలలు ట్రీటుమెంటు తప్పుగా చేశారు. హవీలా గారు మాత్రమే సరిగ్గా నిర్ణయించారన్నారు. నాకు మరణం తప్పదన్నారు. కానీ ఊపిరికి సంబంధించిన ట్రీట్మెంట్ కావాలన్నారు. ట్రీట్మెంట్ తరువాత బ్రతుకదు ఇంటికి తీసుకొని వెళ్ళమన్నారు. ఒక భక్తి గల అంకుల్ గారు నాకు కనిపించి అమ్మా అన్ని పరిస్థితులకు చాలిన దేవుడు యేసయ్య మంచి విషయాలు జ్ఞాపకం చేసుకొని ప్రార్థించుకో అన్నారు.

ఆయన 91 కీర్తన చదివారు ఆదరించారు గతంలో ఎన్నో కీర్తనలు నేర్చుకున్నాను ఆ సమయంలో ఏ వాక్యము జ్ఞాపకం రాలేదు. పరలోక ప్రార్థనలో ఉన్న మొదటి మాట పరలోకమందున్న మా తండ్రి అని జ్ఞాపకం రాగానే ప్రభువా నా పాపాలు క్షమించి కనికరించి నన్ను బ్రతికిస్తే నీ వాక్యం నేర్చుకోగలను. మెడపై నరం దొరుకుట లేదని ముస్లిం డాక్టరుకు చూపించారు. ఆయన హిందీలో మాట్లాడేవారు నరాన్ని కనుగొన్నాడు. అమ్మ నీవు బ్రతుకుతావు అని హిందీలో చెప్పాడు. నాకు బిడ్డలను చూడాలని ఉండేది. ఇంటికి వెళితే కాలు చేయి పడిపోవునని చెప్పారు. బిడ్డలను చూడాలి ఇంటికి పంపమని యేడ్చాను నా ఇష్టంతో డిశ్చార్జి చేస్తున్నామని వ్రాయించుకున్నారు. పైకి ఎక్కలేనని క్రింద ఇల్లు తీసుకున్నాము. నా వలె నాబిడ్డలు తల్లి లేని స్థితిని

అనుభవించరాదని నా ప్రార్ధన. నాకు వీల్ చైర్ ఇచ్చారు. శరీరంపై పుండ్ల వల్ల బాధ కలిగేది. అన్నం తినలేని స్థితి కలిగేది. ఆపత్కాలంలో దేవునికి మొఱ్ఱపెట్టుట మాత్రమే అవసరము గనుక నా ధ్యానమంతా ప్రభువుపై ఉంచి ప్రార్ధన మానలేదు.

**3. లోతైన ప్రార్థనా జీవితం కోరుట :**

నా భర్త నా పరిస్థితిని చూచి ఎవరు దైవజనులు కనిపిస్తే వారందరినీ ఇంటికి ఆహ్వానించి వాక్య ధ్యానం ద్వారా ప్రార్థనలో కాలం గడిపేవారము. ఆంద్రూస్ పాస్టరు గారు తరచుగా వచ్చి ప్రార్థించేవారు. కొన్నిసార్లు శారీరక బలహీనతల వల్ల వారు నా కొరకు సమయం వెచ్చించుటకు అయిష్టంగా ఉండేది. నాకు సరైన స్నానం లేదు. సిగ్గుగా ఉండేది. ఆ పాస్టరు మొదట వెనుక ద్వారం నుండి లోపలికి వచ్చి ప్రార్ధన చేసి వెళ్తాను అన్నారు. నాకు ఆ ప్రార్ధన చాలా ఇష్టమయింది. అమ్మా, నీవు నీ భర్త చాలా మంచి వారు మీకు గొప్ప శ్రమ సంభవించింది. ప్రార్థన చేసి వాక్యం చదివారు.

నేను నిన్ను నిర్మూలము చేయకుండునట్లు నానామమును బట్టి నా కోపమును మానుకొనుచున్నాను. ఈ వాక్యం నీ కొరకు దేవుడందించారమ్మా, ధ్యానం చేసుకో అన్నారు. నాలో అసహనం, కోపం ఉండేది. అది తగ్గించుకున్నాను. నాకు ఆత్మీయంగా మంచి సలహా ఇచ్చారు. రెండంచులు గల ఖడ్గము వాక్యం మూడు పూటలు మందు వలె స్వీకరించి ఉదయం 3 మధ్యాహ్నం 3, రాత్రి 4 అధ్యాయాలు చదివి రోజుకు 10 అధ్యాయాలు ధ్యానించి రాత్రి నిద్రపొండి అని క్రమము పాటించండి అని చెప్పారు. నా శరీరంలోకి వాక్యం ప్రవేశించి నాలో ఆధ్యాత్మిక భావాలు అంచెలంచెలుగా అభివృద్ధి చెందాయి. బైబిలు నాలో లీనమయింది. నా స్థితి క్రమంగా మారింది. దేవునికే మహిమ కలుగును గాక. నా పడక మీద నుండి టి.వి. ప్రసంగాలు వినేదాన్ని. అనుదినము తగు వాక్యాన్ని ప్రభువు ప్రసంగీకుల ద్వారా నాకందించేవారు. నన్ను వదిన అని పిలిచే సత్యం గారు నా రిపోర్టులు డాక్టర్. సుధీర్ గారికి చూపించగా నా గుండె సరిలేదు ఆపరేషన్ చేయాలన్నారు. నా శరీరం చాలా బలహీనంగా ఉంది ఎలా సాధ్యము? మౌనంగా ప్రార్థించు సమయంలో ఒక వ్యక్తి బైబిలు పట్టుకొని నా ముందు నిలిచాడు. అయ్యా, నేను బ్రతుకలేను అని డాక్టర్లు

చెబుతున్నారు కానీ నేను బ్రతకాలని ఆశ ఉంది నాకు ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు ప్రార్థించండి అని అడిగాను. అమ్మా నేను మిమ్ములను చూచానమ్మా నా దగ్గర మందుంది కావాలా? అని అడిగారు సరే అన్నాను. నా దగ్గర బైబిలు ఉంది అదే గొప్ప కార్యం చేయగలదమ్మా అని సూటిగా చెప్పారు. 2012 నుండి 2015 వరకు యీ అనారోగ్యం కొనసాగింది. ఆయాసం ఎక్కువయింది. 2016 సంవత్సరంలో కాస్త నెమ్మది లభించింది. ఒక రాత్రి అవిత్రాత్మ నన్ను ఊపిరి ఆడకుండా విలవిలాడిస్తున్నట్లు గ్రహించి ప్రార్థన చేయసాగాను. నా చిన్న పాప నా పోరాటం గమనించి అమ్మ రాత్రి నిద్రపోలేదని అందరితో చెప్పింది. నా చికిత్స కొరకు చాలా డబ్బులు ఖర్చు అయ్యాయి. ఆరోగ్య కార్డు కొరకు ప్రయత్నించాము.చివరకు రవీంద్ర గారి ఆప్యాయతతో చేసిన చికిత్స ఫలితంగా 2017వ సం॥ నా ఆరోగ్యంలో గణనీయంగా మార్పు కలిగింది. ప్రతి క్షణం బైబిలు వాక్యం నాతో మాట్లాడేది. బైబిలు వాక్యాలు నన్ను బ్రతికించాయి. నెమ్మదిగా క్రైస్తవ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని ఆరాధనలలో పాల్గొని ఆనందించుటకారంభించాను.

6 సంవత్సరాల సుదీర్ఘమైన వైద్యంతో అనారోగ్య స్థితి నుండి కోలుకున్నాను. మళ్ళీ గుండెదడ రాగా డాక్టరు సోమరాజు గారిని కలిశాము. అమ్మా, నీ గుండె ఆపరేషన్ చేయాలి గాని లోపల పైపు పూర్తిగా పాడయింది. రక్త స్రావం ఆపలేము. డాక్టర్ రత్న ఉషా గారు మాత్ర ఇచ్చారు అది పని చేస్తే ఆపరేషన్ చేస్తామని అభయమిచ్చారు. అమ్మా, ఇంతకాలం బ్రతికింది చాలు ఇంతకాలం ఎలా బ్రతికావమ్మా అని అడిగారు. 15 రోజుల తరువాత రమ్మని చెప్పారు. ఎలాగు నాకు మరణం తప్పదని నమ్మారు. నేను నమ్మిన బైబిలు వాగ్ధానాలపై ఆధారపడ్డాను.

నా యెదుట నీతిమంతుడైనవాడు విశ్వాస మూలముగా బ్రతుకును గాని అతడు వెనుదీసిన యెడల అతనియందు నా ఆత్మకు సంతోషముండదు. సాతాను శక్తి ప్రభావము చివరకు గుండె ఆపరేషన్ నిర్ణయించారు. నా ప్రక్కనే ఉన్న రోగి పేరు విజయ కుమార్ అతను ధైర్యంగా ఆపరేషన్ చేయించుకొనుట గమనించి ఒక అన్యుడికి అంత ధైర్యం ఉంటే షద్రక్, మెషకు అబెద్నెగో అనువారు మరణానికి భయపడక ధైర్యంగా పరీక్షకు నిలిచారు కద. నేను

మరణించిన బ్రతికిన క్రీస్తు బిడ్డను ధైర్యంగా చేయించుకోగలను. నా బైబిలు వాక్యాలు బలపరచి నా ప్రభువు పొందిన గాయాలవల్ల నాకు స్వస్థత అని నమ్ముకున్నాను. యిర్మియాలో ఉన్న వాక్యం నన్ను బలపర్చింది. దైవమా అధైర్యం, అపనమ్మకం పుట్టించకు అవిశ్వాసాన్ని సరిచేసి ధైర్యం కలిగించేవాడవు. నీవే ప్రభువా అని ప్రార్థిస్తూ ధ్యానిస్తూ ధైర్యంగా ఆపరేషన్‌కు సిద్ధమయ్యాను ఏ స్థితిలోనైనా కంటిలో నీరు రానియ్యనని ప్రార్థిస్తానని నిర్ణయించుకున్నాను.

ధైర్యం తెచ్చుకొని గది పైకప్పు చూస్తూ పళ్ళ బిగువున ప్రార్థించుటకు నిర్ణయించాను. రాజేంద్ర వచ్చి పలుకరించి ధైర్యం చెప్పి ప్రార్థన చేశాడు. నన్ను దేవుడు బ్రతికిస్తాడు నిన్ను తప్పక చూస్తాను అని చెప్పాను. మౌనంగా ప్రార్థించు కున్నాను. దేవా, నీవే నాదిక్కు నాకెందుకు ఇంత కష్టం ఇచ్చావు. రకరకాల శ్రమల గుండా పోనిస్తున్నావు కద! నాలో విధేయతను కోరుతున్నావా? హన్నా బిడ్డలకై ఆశించి దు:ఖ భారంతో ప్రార్థించగా ఆలకించావు. ఆమె తన బిడ్డను నీ సేవకిస్తానని తీర్మానం చేసుకున్న తరువాతనే జవాబిచ్చావు కద! నేను నీ కొరకు ఎట్టి తీర్మానం చేయాలని కోరుతున్నావు. ప్రభూ గాయకురాలి గానా? బోధించేదానిగానా? సేవకురాలిగా ఉండనా లేదా కేవలం నీ ప్రేమకు సాక్షిగా సాక్ష్యం ప్రకటించనా? ఆపరేషన్ చేసాక మంచి నీరు త్రాగరాదన్నారు. ఓపెన్ హార్ట్ సర్జరి చేశారు. నాకెట్టి వివరాలు చెప్పలేదు. ప్రభువు నన్ను ఆదుకున్నారు.

సజీవంగా నిలిపి 4వ రోజు జనరల్ వార్డుకు మార్చారు. డాక్టర్ మాలిని గారు నన్ను సమీపించి తల నిమిరి అమ్మా నీ విశ్వాసం గొప్పది దేవుడు నిన్ను దీవించును గాక అని తెలిపింది. 22 స్థానిక చర్చి సభ్యులు ఎందరో దైవసేవకులు వచ్చి ప్రార్థించారు. డాక్టరు రవీంద్రగారు డిశ్చార్జి చేశారు. హిజ్కియా వ్యాధిని స్వస్థపరచినట్లు నాకు ప్రాణమిచ్చారు. ఎందరో ఆప్యాయతతో ఆదరించి ప్రార్థించిన వారికి నా నిండు కృతజ్ఞతలు తెలిపాను. ఈ జీవితం దేవుడిచ్చినదే దానిలో దేవుని కొరకు సాక్షిగా జీవిద్దాం. ఆమెన్.

# 39. ఎన్నికలేని పేద ముస్లింగా జీవించిన నన్ను క్రీస్తు రక్షించి విశ్వాసిని భార్యగా ఇచ్చి సేవలో నిలిపారు

**అబ్రహాము, దుబాయి.**

**“దరిద్రులను అధికారులతో కూర్చుండబెట్టుటకును మహిమగల సింహాసనమును స్వతంత్రింపజేయుటకును వారిని మంటిలోనుండి యెత్తువాడు ఆయనే. లేమిగలవారిని పెంటకుప్ప మీదినుండి లేవనెత్తు వాడు ఆయనే. భూమి యొక్క స్తంభములు యెహోవా వశము, లోకమును వాటిమీద ఆయన నిలిపియున్నాడు”. 1సమూ 2:8**

**పరిచయం:** ప్రభువు నామమునకు స్తుతి చెల్లిస్తున్నాను. నా పేరు అబ్రహాము. పేదరికంలో జీవించిన నన్ను బాల్యం నుండి దృష్టి ఉంచి తన బిడ్డగా మార్చి సహవాసంలో నిలిపారు. యేసు నామమునకే మహిమ కలుగును గాక. మా నాన్న బడే సాహెబ్, నా భార్య మీరాబీ. దరిద్రుడనైన నన్ను అధికారులతో కూర్చుండబెట్టు వాక్యం నాకు సరిపోతుంది. మా నాన్న బడె సాహెబ్ మా తల్లి హుస్సేన్‌బీ 1957 వ సంవత్సరం వివాహం జరిగింది. ముందు పాప తరువాత బాబు ఆ తరువాత ముగ్గురు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు వారిలో నలుగురు మరణించారు. మిగిలిన నలుగురము బ్రతికి ఉన్నాము.

పెద్ద కుమార్తె కలరాతో చనిపోయింది. తరువాత కుమారుడు ప్రమాదంలో కాళ్ళు విరిగి చనిపోయాడు. కలరాకు మందులు దొరకనందున చనిపోయారు. పిల్లలను మింగిందని నిందించి బాధించేవారు. అమ్మ ఉదయం నుండి సాయంత్రం వరకు స్మశానంలో ఏడుస్తూ గడిపి రాత్రికి ఇల్లు చేరేది. ఆ తరువాత 5 సంవత్సరాలకు అక్క పుట్టింది. చాలా అందంగా ఉండేది హజీబ్ అని పేరు పెట్టారు. అన్నయ్య, నేను, తమ్ముడు పుట్టాము. నేడు ముగ్గురు అబ్బాయిలు ఒక అమ్మాయి పుట్టగా అమ్మను గౌరవించసాగారు. నాలుగు కుటుంబాలు క్రీస్తును నమ్మి ఆయనను వెంబడిస్తున్నాము. చదువుల కొరకు పల్లెటూరు నుండి టౌను చేరాము. క్రైస్తవ సంస్థల స్కూలులో చదువుకోవాలని

చేరాము. అందరికి గిడియన్ బైబిలు బహుమతిగా ఇచ్చేవారు. మత్తయి సువార్త ఆరంభమంతా వంశావళి ఉండగా అర్థము కాలేదు. అది చదువలేక పడేసాము. అన్నయ్య పెద్ద రౌడి షీటరుగా మారాడు. హత్యలు చేసే స్థాయికి ఎదిగి జైలు పాలయ్యాడు. అప్పటికి మనస్సుకు నెమ్మది లేక పల్లెటూరుకి మకాం మార్చాము. అక్కకు వివాహం అయింది. నేను ఇంటరు చదివిన తరువాత ఐ.టి.ఐ కోర్సు పూర్తి చేశాను. ఆ రోజుల్లో డబ్బు లేక కూలి పని చేసి చదువుకున్నాను. ముస్లింగానే ఆచారాలలో ఉన్నాము.

అన్యజనులర్పించు బలులు దేవునికి కాదు దయ్యములకే అర్పించు చున్నారని చెప్పుచున్నాను. మీరు దయ్యములతో పాలి వారవుట నాకిష్టము లేదు. 1కొరింథీ 10:20

పీర్ల పండుగను ఆచరించేవారు మా ఇంటి ఎదురుగా ఉండేవారు. అది గమనించగా నాకు భయం, జ్వరం వచ్చింది. దురాత్మ ఉనికికి నిలయ మయ్యానని నాకు అర్థంకాలేదు. ప్రతి అమావాస్యకు తీవ్రమయ్యేది. అది 1992 లో నేను చనిపోవాలన్న ఆశ కలిగింది. కరెంటు తీగ తాకాలని ప్రయత్నించి విఫలమయ్యాను. రెండు సార్లు కత్తితో పొడుచుకున్నాను. రక్తం చాలా కారింది. కళ్ళు కనబడలేదు. తలుపు వేయలేదు. ఇక చనిపోతానని అనుకున్నాను. అమ్మ లోనికి వచ్చి చూచింది. రక్తంలో ఉన్న నన్ను చూచి చాలా ఏడ్చింది. ఆస్పత్రిలో చేర్పించగా గాయాలు మాని అన్నం తినే రోజు వరకు బాధపడ్డాను. మరలా అమావాస్యకు అదే భయం ఆవరించింది. మరలా ఆత్మహత్యా యత్నం చేశాను. కారు కింద పడాలనుకున్నాను, బావిలో పడాలని బయటికి వెళ్ళాను. నన్ను ఇంటికి తీసుకొని వచ్చి అమ్మకు అప్పగించారు. నాకు నిజంగానే దయ్యం ఆవరించింది. రాత్రి వేళ నిద్ర పట్టేది కాదు. మాట వచ్చేది కాదు నా సంగతి ఊరి వారందరికి తెలిసిపోయింది. కొందరు క్రైస్తవులు నా పట్ల ప్రేమ బాధ్యతలు కలిగి నన్ను చేరారు. అంత వరకు ఏ క్రైస్తవునితో పరియం లేదు. ఎవరు మమ్ములను చర్చికి ఆహ్వానించలేదు. ఇద్దరు విశ్వాసులు నన్ను చేరి బాబు ప్రార్థన ఉంది వస్తావా? మేము ముస్లిం జాతివారమని తెలుసు కద నన్ను ఎందుకు రమ్మంటున్నావు అని ప్రశ్నించాను. ఒకసారి వెళ్ళి చూద్దాం అని ఆశించి వెళ్ళాను. 70 మంది ఆ కూటానికి వచ్చారు.

హైదరాబాదు నుండి ప్రసంగించడానికి ముఖ్యమైన వ్యక్తి వచ్చాడన్నారు. రాత్రి 9 గంటల వరకు పాటలు పాడారు. యేసు ప్రభువు జీవితం, ఆశయాలు స్తుతి ఆరాధన పాటలు అర్థం అయ్యేలా పాడారు. కాళ్ళు కడుగుకునేపని లేదు, లోపలికి రా బాబు అని ఆహ్వానించారు. మరియ యేసు పాదాల చెంత చేరి ఆయన బోధ వింటున్నది అని ప్రసంగంలో చెప్పారు. యేసు అనే పదము నోటితో ఉచ్చరించగానే వింతైన శాంతి సమాధానం కలిగింది. చర్చికి మరలా ఆహ్వానించారు. మరలా వెళ్ళాను. ఆదివారం సాయంత్రం కూడ ఉంటుందని చెప్పారు. లోపలికి వెళ్లి అక్కడ ఉన్న వాక్యం చదివాను. అది ఆకర్షించింది. ప్రభువైన యేసు క్రీస్తు మూలముగా మనకు జయము. అదే మాటను 10సార్లు చదివాను. నాలో వింతైన ఆసక్తి కలిగింది. బైబిలు అడిగి తీసుకున్నాను. కృతజ్ఞత తెలిపాను. బైబిలు తెరచి చదివాను.

అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు ఎట్లనగా మనమింక పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను. గతంలో గాయాలు మరలా నొప్పి కలిగించగా అనంతపూర్ ఆస్పత్రికి వెళ్ళాను. కొందరు ఎదురొచ్చారు మీరు క్రైస్తవులా అని పలుకరించగా అవునన్నాను. మారు మనస్సు పాపక్షమాపణ గురించి అడిగారు. వారు పాపాల లిస్టు చెప్పారు.

అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి, జారులైనను, విగ్రహారాధకులైనను, వ్యభిచారులైనను, ఆడంగితనము గలవారైనను, పురుష సంయోగులైనను, దొంగలైనను, లోభులైనను, త్రాగుబోతులైనను, దూషకులైనను, దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు. 1 కొరింథి 6:9

పాపాలు ఎలా ఒప్పుకోవాలి, ప్రార్థన ఎలా చేయాలి అనేది చెప్పారు. ఈ రీతిగా మంచి హెచ్చరికలు పొందాను. ఆసుపత్రికి వెళ్ళుట మాని కొండ మీదకు వెళ్ళి ప్రార్థించుకున్నాను. ఒక్కొక్క పాపము జ్ఞాపకం వచ్చాయి పాపాలన్ని క్షమించమని రాత్రంతా కన్నీటితో ప్రార్థన చేశాను. నాలో నల్లని ఆకారము పారిపోయినట్లు చూచాను. నా భారమంతా తొలగిపోయింది. చాలా నెమ్మది కలిగింది. సమీపంలో ఉన్న హెబ్రోను సహవాసంలో పాల్గొన్నాను.

నా ప్రార్థన నా విశ్వాసం గమనించిన నా తల్లి క్రొత్తగా చర్చికి

వెళ్తున్నావా? నన్ను చంపి నీవే వెళ్ళు అని ఆటంకం కల్గించింది. అల్లా నన్ను కొట్టి చంపుతాడని భయపడింది. ఆదివారము మరలా చర్చికి వెళ్ళాను. బైబిలు వాక్యాలు వ్రాయబడిన కరపత్రాలు తెచ్చుకున్నాను. మరణం వరకు నమ్మకముగా ఉండుము జీవ కిరీటమిచ్చెదను అని సెలవిచ్చాడు.

నాలో చీకటి శక్తుల ప్రభావం వెళ్ళిపోయిన తరువాత బైబిలు సందేశాలు బాగా అర్ధమయ్యాయి. నేను బైబిలు చదివి అర్థం చేసుకొను భాగ్యమిచ్చారు. మూడు రోజుల ఉపవాస ప్రార్ధన ఫలితంగా మా తల్లి, తమ్ముడు క్రీస్తును రక్షకునిగా స్వీకరించారు.

ప్రభువు నాకిచ్చిన రక్షణభారంతో ఇంటింటికి వెళ్ళి క్రీస్తే నిజమైన దేవుడు నమ్ముకోండి అని తెలిపాను. క్రీస్తు మనలను రక్షించడానికి ఈ లోకానికి వచ్చాడు. ఈ వాక్యం నమ్మదగినదని ఎలుగెత్తి చెప్పుటకు ఆరంభించాను. ఒక రెడ్డి కుటుంబానికి సువార్త చెప్పగా చర్చికి వస్తానన్నారు. నాయన రక్షింపబడి దేవుని సేవలో కొనసాగుట ప్రభువు మహా కృపగా భావించి స్తుతిస్తున్నాను.

**3. బాప్తిస్మ అనుభవం ఎదుర్కొనుట :**

నమ్మి బాప్తిస్మము పొందినచో రక్షింపబడగలమని నమ్మి బాప్తిస్మము పొందాను. కొంత కాలము కనిపెట్టిన తరువాత తీసుకోవాలన్నారు. నా ఆసక్తిని బట్టి ఆదివారం బాప్తిస్మం తిసుకోదలచి యూత్ క్యాంపు సమయంలో స్వీకరించుటకు ఆశించి కొద్ది డబ్బుతో లారి ఎక్కి వెళ్ళగా కాజిపేటలో దింపాడు. హెబ్రోను మందిరానికి వెళ్ళాను. నా పేరు అబ్దుల్ రహమాన్ ఉండగా అబ్రహాముగా మార్చారు. 200 మంది పురుషులు 150 మంది స్త్రీలు 350 మంది బాప్తిస్మం తీసుకున్నారు.

మే 30వ తేది 1993వ సంవత్సరం పెంట కుప్ప మీద నుండి లేవనెత్తి రాజుగా మార్చావు. అనే పాట నా జీవితం గురించి వ్రాయబడింది, లోకమంతా పెంట కుప్పతో సమానం అని భావించాలి. నేను సేవ చేయాలనే ఆసక్తి కలిగింది. 6 మంది ఉన్న సహవాసంలో చాలా ఆత్మీయత నేర్చుకోవాలన్నారు. బోధలు నేర్పుతారని తలస్తే కట్టెలు నరుకుట, బాత్ రూమ్‌లు శుభ్రం చేయుట, కూరగాయలు తరుగుట వంటి పరిచర్యలు చేయమనేవారు. వీటి ద్వారా తగ్గింపు విధేయత, వినయం నేర్పించారు. ఆదివారం చందా వేయుటకు ఒక్క రూపాయి చేతిలో ఉండేది కాదు. చాలా సిగ్గుగా ఉండేది. ఎన్ని

ఆటంకాలున్నా నాలో క్రీస్తు ప్రేమ వల్ల ఆనందముండేది.

కొందరు ముస్లిం సోదరులు నా దగ్గరకు వచ్చి నేను క్రీస్తును వెంబడిస్తున్నానని విమర్శించారు. నేను గతంలో అన్ని వ్యసనాలు కలిగి ఉండేవాడిని. నేడు పవిత్రంగా ఉన్నాను అబద్దాలు లేవు, సినిమాలు లేవు. చీకటి లేదు అన్ని మాయమైపోయాయి అని నా సాక్ష్యం చెప్పాను. ఇన్ని కష్టాలు పడుతూ మందిరంలో ఉండుట ఎందుకని నిరుత్సాహ పరిచారు. నిజముగా సేవా భారం ఉండగా 40 రోజులు ఉపవాసమున్నాను. ఆ తరువాత హెబ్రోను సహవాసానికి ఉత్తరం వ్రాసాను. చివరి రోజు రమ్మని జవాబిచ్చారు. సంతోషంగా చాలా పెద్ద సహవాసమున్న స్థలం చేరాను. ఎందరో గొప్ప విశ్వాసులు ఉండేవారు. చిత్రక్క చాలా ప్రేమతో చూచేవారు.

చిత్రక్క 100 రూపాయలు ఇచ్చి ఏమైనా కొనుక్కోమన్నది. మరొక సోదరి 50 రూ ఇచ్చినారు. భక్తిగా జీవిస్తున్న రీతిని బట్టి భక్తసింగుగారు అనారోగ్య స్థితిలో ఉండగా ఆయన పరిచర్య భారం వహించగలవా అన్నారు. నేను సంతోషంగా సమ్మతించి పరిచర్య నమ్మకంగా చేసాను. ఆ తరువాత తిరుపతిలో, కడపలో సేవ చేసాను. మంచి విశ్వాసితో నా వివాహం జరిపించారు. నా తల్లి కూడ ప్రభుని నమ్మింది. ఇద్దరు కుమార్తెలతో ఒక కుమారునితో ప్రభువు దీవించారు. నాన్న 78 సం॥ వరకు క్రీస్తును నమ్మలేదు. నీవు దేవుని చూచావా విసిగించకు అని కోపపడేవారు. అమ్మ, తమ్ముడు నేను ప్రార్థించాము. ఒకరు విశ్వసిస్తే ఇంటివారంతా రక్షింపబడగలమని నమ్మాము. నాన్నకు అనారోగ్యం వల్ల మంచం పాలయ్యారు చాలా పరిచర్య చేసి ప్రార్థించాను. రాత్రి భయంతో అరిచేవాడు. ఎలుగుబంటి వంటి వారు పిలుస్తున్నారని చెప్పేవాడు. పరిశుద్ధుడైన లాజరు మరణించగా దేవదూతలు తీసుకొని వెళ్ళుటకు వచ్చారు. నాన్న గర్వపు మనసును అణచుటకు క్రీస్తు చేతిలో పడుట రక్షణానుభవం పొందుటకు దేవుడే నాన్నకు బలహీనత భయం కలిగించాడని నమ్మి ప్రార్థించాను. ప్రేతల గుంపు నాన్నను ఆహ్వానించుచున్నారని గ్రహించాము. యేసయ్య రక్షించు అని ప్రార్థన చేశాను. అమ్మ కూడ ప్రార్థన నేర్పింది. నాన్న ఉదయాన్నే లేచి నెమ్మది పొంది క్రీస్తును నమ్మాడు. పాపాలు ఒప్పుకున్నాడు. తరువాత మరణించగా సమాధి చేసాము. నా భార్య గొప్ప విశ్వాసి ఆమె సాక్ష్యము వివరించాలని ఆశిస్తూ నా సాక్ష్యం ముగిస్తున్నాను

దేవుడు మిమ్మును దీవించును గాక. ఆమెన్.

# 40. నేను నమ్మిన నా రక్షకుడు క్యాన్సరు నుండి స్వస్థతనిచ్చాడు.

భాను సత్యం, కోదాడ

**"నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన వ్యసనములను వహించెను అయినను మొత్తబడినవానిగాను దేవునివలన బాధింపబడిన వానిగాను శ్రమనొందినవానిగాను మనమతనిని ఎంచితిమి. మన యతిక్రమ క్రియలనుబట్టి అతడు గాయపరచబడెను మన దోషములను బట్టి నలుగ గొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది". యెష 53:4**

**పరిచయం :** ప్రభువు నామములో మీకు వందనములు. నన్ను కను పాపగా కాపాడి సంరక్షించే క్రీస్తుకు సదా మహిమ కలుగును గాక. మేము కోదాడ మండలంలో ఎర్రారం గ్రామంలో బాల్యం గడిపాము. తండ్రి పేరు నరసయ్య తల్లి పేరు పుష్టకణమ్మ. ఏడుగురు సోదరులు, ఇద్దరు సోదరీలు ఉన్న పెద్ద కుటుంబం. హిందువులుగా అగ్ర జాతిలో జన్మించిననూ అందరు హీనంగా చూచే నిమ్న జాతివారు నమ్మిన క్రైస్తవుల దేవుడిని నమ్మాను. క్రీస్తు మతం కాదు మార్గం అని నమ్మాను. పాపముల కొరకు శిక్ష భరించి రక్షించాడని నమ్మాను. క్రైస్తవునిగా మారి క్రీస్తు ప్రేమతో అవసరంలో ఉన్న వారికి సహాయ పడుచూ టాటా సుమో బండి తోలుచూ జీవనం గడుపుతున్నాను. కోట్లు విలువ చేసే 8 ఎకరాల పొలం అమ్మి అవసరంలో ఉన్న వారికి డబ్బు సహాయం చేస్తూ ఆనందిస్తున్నాను. నేను టాటా సుమో వాహనం నడుపుటను బట్టి మా కుటుంబం వారు ఆర్డర్లు ఇచ్చేవారు. ఒక స్త్రీ పుట్టింటిలో పురుడుకు వచ్చి నా బండి అడిగింది. వారు కాకినాడలో ఉంటారు. భార్య, భర్త డాక్టర్లుగా ఉన్న ఆసుపత్రికి వారిని తీసుకువెళ్లాను. ఆ డాక్టరు గారు ఆస్పత్రిలో లేరు. ఆయన నిపుణుడు గాని అతని భార్యకు పని రాదు. నేను ఆపరేషన్ చేస్తానని బల్లపై పడుకోబెట్టింది. కడుపు 3 అంగుళాలు కోసింది. రక్తం చిందింది అలవాటు లేని ఆ డాక్టరు భయపడి ఆమెను బల్లపై వదిలి పెట్టి వెనుక ద్వారం గుండా పారిపోయింది. అధిక రక్త స్రావం వల్ల ప్రాణం పోయింది. ఆమె భారం

భరించి 2 లక్షల 50 వేలు ఖర్చు పెట్టి అంత్య క్రియలు చేసారు. కష్టాలలో ఆదరించి సహాయపడు ధన్యతనిచ్చారు. బస్సు డ్రైవరుగా పని చేస్తున్నాను ఒక రోజు తలనొప్పి తీవ్రంగా రాగా చాలా కలవరం కలిగింది.

సడెన్‌గా బ్రేకు వేసినందున బస్సులోని వారంతా నాపై దాడి చేశారు. డిపో మేనేజరుగారు డాక్టరు దగ్గరకు తీసుకొని వెళ్ళి పరీక్షలు చేయించారు. హైదరాబాదులో పెద్ద ఆసుపత్రిలో చూపించుకోవాలన్నారు. ఆటో కొరకు కనిపెట్టసాగాను. ఒక ఆటో వ్యక్తి 600 రూపాయలు బాడుగ అడిగాడు. నేను ఆటో ఎక్కగా రక్తము వాంతికి అయినది చాలా నీరసంగా ఉన్నాను. డాక్టరు సి.కె. నాయుడుగారిని అర్జంటుగా పిలువండి అన్నారు. ఎవరు అంగీకరించ నందున నెంబరు ఇస్తే నేనే మాట్లాడుకుంటాను అన్నాను. డాక్టరు వచ్చి 12 రకాల పరీక్షలు చేసాడు. వివరాలు చెప్పకుండా వెళ్ళిపోయారు. ఈ మందు వాడి 24 గంటల తరువాత కలవండి అన్నారు. మందులు చాలా వ్రాసారు నరక బాధ అనుభవం కల్గింది. నీ మెదడులో చాలా దోషముందని డాక్టరు తెలిపారు. నీతో ఎవరున్నారని అడిగారు. నేను ఒంటరిగా ఉన్నానని తెలిపాను. మెదడు క్యాన్సరు వ్యాధి ఉందన్నాడు. చాలా ఆవేశం కలిగింది. డాక్టరు చొక్కా పట్టుకొని క్యాన్సరు ఉందంటావా అని కోపపడ్డాను. ఆపరేషన్ ఒక్కటే మార్గము దానికి 80 వేలు కావాలన్నారు. డబ్బులు తరువాత ఇస్తాను ఆపరేషన్ చేయమని అడిగాను. ఇది అప్పులు పెట్టే ఆస్పత్రి కాదయ్యా అన్నారు. ఆ డాక్టరు నాకు ఒక సలహా ఇచ్చాడు మీ కులం వాళ్ళను అడుగు ఇస్తారు అని చెప్పాడు, దాన ధర్మాలపై ఆధారపడి అడుక్కునేవాడిని చేస్తారా అన్నాను. అప్పటికి నేను నడువలేని స్థితిలో ఉన్నాను. ఒక మంచి సమరయుడు సహాయము చేయదలచి నాకు ఆపరేషన్ ఖర్చు భరిస్తూ ఎంత కాలము స్పెషల్ వార్డులో ఉంచగలిగితే ఉంచమని దయ చూపారు. 6 గంటలకు ఆపరేషన్ కొరకు సిద్ధపరిచారు. నేను బ్రతికితే బ్రతుకుతాను గాని అవకాశం తక్కువ అన్నారు. ఆపరేషన్‌కు సమ్మతమని ఒక పేపరు మీద సంతకం తీసుకున్నారు. ఆపరేషన్ చేయించు కొనకుండా బయటికి రావాలని ఆశించాను. క్రీస్తుకు ప్రార్థన చేసి ధైర్యం పొందాలని ప్రార్థన చేశాను. మేము హిందువులుగా ఉన్నపుడు క్రైస్తవుల ప్రేమ వారి సందేశాల వల్ల క్రీస్తే నిజమైన రక్షకుడు అని మార్గము సత్యం జీవమని

ఎరిగి నరకం నుండి తప్పించువాడని నా పాపములు ఒప్పుకొని దేవుని బిడ్డనయ్యాను. ఎన్నో విమర్శలు నిరాదరణ ఎదుర్కొన్నాను. నా శ్రమలో నన్ను ఎవరు ఆదుకోగలరు? ఎవరు రక్షించగలరు? నా క్రీస్తే ఆశ్రయమని తలంచాను. ఆ రాత్రి యాకోబు పెనుయేలులో పోరాడి గెలిచిన రీతిగా ఏకాంతంగా గడిపాను. అప్పటికే 22 రోజులు కోమాలో ఉన్నానని తెలిపారు. ఆ రోజు నేను లేచి ఆకలిగా ఉంది, దాహంగా ఉంది అని వెదికాను. కోమాలో ఉండగా సత్యం నీవు లేచి రా అని రెండుసార్లు పిలిచారు. ఆ పిలుపు వైపు చూడగా దివ్య కాంతిని గమనించాను. నా కన్నులు ఆ వెలుగును చూడలేక పోయాయి. ప్రభువా నేనేమి తప్పు చేశాను? ఈ రోగం నాకు ఎందుకు సంభవించింది అని ప్రశ్నించగా సత్యం నీవు నాకు సాక్షిగా జీవించాలి వెంటనే లేచాను వెలుగు వెంటనే అదృశ్యమయింది.

వెంటనే వింత సత్తువ నాలో ప్రవేశించగా ప్రార్థన చేసి స్తుతించాను. ఆ తరువాత స్నానం చేసాను. ఒక బాలుడు ఆశ్చర్యపడి అందరికి చెప్పాడు 60 మంది వచ్చి చూచి ఇదెట్లు సాధ్యము చాలా రోజులుగా కోమాలో ఉన్న సత్యం నేడు మామూలు వ్యక్తిగా ఎలా మారాడు. నాకు పరీక్ష చేయించగా క్యాన్సరు లక్షణాలు లేవన్నారు. అందరు ఈ వింత అద్భుతం గూర్చి చర్చించుట గమనించాను. నేను నమ్మిన క్రీస్తు నిమ్న జాతివాడని మీరు తృణీకరించారు. నా దేవుడు మాట్లాడే దేవుడు లాజరు చనిపోయి 4 రోజుల తరువాత లెమ్ము అని పిలువగానే బ్రతికాడు. నేను కూడ 22 రోజులు కోమాలో ఉండగా సత్యం లెమ్ము అని రెండుసార్లు పిలిచాడు.

క్రీస్తే ఏకైక దేవుడు ప్రపంచమంతటికీ ఆయనే ప్రభువు తెలియక విగ్రహాలకు పూజ చేస్తున్నారు. ఆయన మహిమ గురించి మీకు అర్థం అవడం లేదు. నేనేమి అడిగినా ఒక్కరోజులో పని పూర్తి చేసే దేవుడు నా రక్షకుడు క్రీస్తు. సమస్య తీర్చమని అడిగితే ఏదైనా అనుగ్రహించే దేవుడు క్రీస్తు. అసాధ్యాలను సుసాధ్యం చేయువాడు దేవుడు పరమ వైద్యుడు. బ్రైన్ క్యాన్సర్ నుండి స్వస్థత పరచిన దేవుడు అంటే నాకు ప్రాణం ఇప్పటికే 6 సార్లు బైబిలు చదివాను. బైబిలు సందేశాలు నలుగురు ఉన్నచోట నేను కూడ క్రీస్తు గురించి చెప్పగలను. నా నోటికి ఆ దేవుడే మంచి మాటలనిస్తాడు. అవసరాలన్ని తీరుస్తూ మంచి

జీవితం జీవించే ధన్యత ఇస్తున్నారు.

అనేక చోట్ల దేవుడు నా పట్ల చేసిన గొప్ప కార్యాలు సాక్ష్యముగా చెపుతూ ఆనందిస్తున్నాను. ఇటీవల హైదరాబాదులో వాక్యం, సాక్ష్యం చెప్పు ధన్యత దైవజనులిచ్చారు. చాలా మంది సంతోషించారు. నాకు మందులు కొనుటకు సహాయపడ్డారు. యూట్యూబ్ ద్వారా నా సాక్ష్యం చెప్పుటకు గొప్ప అవకాశాన్ని దైవజనులైన గొప్ప ఇంజనీరు గారు కల్పించారు. వారు దైవ మార్గం అనే పేరుతో అనేక దైవ కార్యక్రమాలు నిర్వహిస్తూ అనామకుడుగా జీవించే దీన స్థితిలో ఉన్న నన్ను పిలిచి గొప్ప అవకాశం కల్పించినందుకు సదా కృతజ్ఞత చెల్లిస్తున్నాను దేవుని మహిమార్థం సాక్ష్యం చెప్పు అవకాశం కలిగించినందుకు అనేకులు ఆశీర్వదించబడుదురని నా నమ్మకము.

దేవుని కృప మీతో ఉండును గాక ఆమెన్.

# 41. అద్భుత స్వస్థత ఇచ్చిన రక్షకుడు సైతాను శక్తులపై జయమిచ్చి పడకలో నున్న నన్ను రక్షించాడు

**యం. సాత్వీకము, ఉయ్యూరు**

**"నాతో కూడి యెహోవాను ఘనపరచుడి మనము ఏకముగా కూడి ఆయన నామమును గొప్ప చేయుదము" కీర్తనలు 30:3**



**పరిచయం :** నా పేరు యం. సాత్వీకము. మా ఊరు ఉయ్యూరు. క్రీస్తు యేసు నామమున మీ అందరికి శుభములు. దేవుడు నా జీవితములో చూపిన ప్రేమ, కృపలు దేవుడు నా యెడల చేసిన అద్భుత కార్యములు మీకు తెలుపవలెనని ఆశపడుచున్నాను.

నేను ఒక సేవకుని కుమార్తెను. విశాఖపట్టణములో మా నాన్నగారు రెవ.యం.డి. ప్రేమానందం గారు సేవ చేయుచున్నారు. అక్కడ రాతి ప్రదేశం చోడవరంలో ఉన్నప్పుడు ఆ నీళ్ళు పడక దగ్గు వచ్చినది. స్వంత ప్రదేశమునకు వెళ్ళమని డాక్టరు సలహానిచ్చారు. అప్పుడు నాకు నాలుగు సంవత్సరములు. నాకు ఇద్దరు అక్కలు, ఒక అన్న. మా అమ్మగారు మా నాన్నగారు ఉయ్యూరు సి.బి.యం. దేవాలయము పాస్టరుగా పని చేయుచున్నారు. నేను సి.బి.యం. బోర్డింగు స్కూలులో చదివాను తరువాత హైస్కూల్‌లో చదివాను. తరువాత గుంటూరు ఎ.సి. కాలేజిలో పి.యు.సి. చదువుటకు ఒక హాస్టల్లో ఉన్నాను. పి.యు.సి. చదివిన తరువాత పరీక్షలు వ్రాయుటకు నన్ను మా నాన్నగారు గుంటూరు తీసుకొని వచ్చారు. మా బంధువుల ఇంటిలో ఉన్నాము. ఉయ్యూరులో నాతో చదివిన అమ్మాయి గుంటూరు వచ్చింది. ఒకరాత్రి వారి ఇంటిలో ఉండమని అడిగినది. అన్యజనుల ఇంటిలో ఉండుట ఇష్టము లేక మా నాన్నగారు వద్దని చెప్పారు. బ్రతిమాలినందుకు ఆ రాత్రి ఇంటి దగ్గర ఉన్నాను. వారు నన్ను ఎంతో ప్రేమతో చూశారు. వారి ఇంటి నిండా విగ్రహాలు ఉన్నవి. వాళ్ళు పాట పాడమన్నారు, ప్రార్థన చేయమన్నారు. పాటపాడి ప్రార్థన చేశాను. ఆ రాత్రి నాకు నిద్ర పట్టలేదు. ఉదయమునే మా నాన్నగారు వచ్చారు. నన్ను ఉయ్యూరు తీసుకువచ్చారు.

వచ్చిన ఐదు రోజులకే నా గుండె బాగుండలేదు గనుక సి.బి.యం హాస్పిటల్‌లో చేరినాను. నా బలహీనతకు వారు ఇచ్చిన మందులు సరిపడలేదు. ఇంటి దగ్గరకు వచ్చి మందువాడినా నా బలహీనత తగ్గలేదు. నా ఇంటివారు స్వస్థత వరము గల దైవజనులు, సేవకులు నా కొరకు ప్రార్థన చేశారు. అయితే కొంత తగ్గినది పూర్తిగా బాగుపడలేదు. ఆ రోజులలో టి.వి.లు లేవు కాని రేడియోలు ఉన్నవి. వాటి ద్వారా సువార్తికులు దేవుని వాక్యం చెప్పేవారు. ఒక రేడియో కొని వాక్యం వింటున్నాను. శబ్దము విన్న నాకు గుండెదడ వచ్చేది బలహీనత వచ్చేది.

నా శరీరములో ఎన్నోసార్లు బలహీనత బాధలు వచ్చేవి. నా బాధలు చూస్తూ మా ఇంటివారు నాకు ఎంతో పరిచర్య చేసేవారు. రేడియో వాక్యం విన్న తరువాత నేను రక్షణ మార్గము తెలుసుకున్నాను. నా తప్పులు ఒప్పుకొని ప్రార్థన చేసుకున్నాను. 40 రోజులు పాలు మాత్రమే త్రాగి అన్నం తినకుండా అదే శక్తితో ఉండగలిగాను. ఇలా రేడియో వాక్యం వింటూ ప్రార్థన చేసుకుంటూ ఉండగా పైనుండి ఒక స్వరం వినిపించింది.

యేసుప్రభువు నీ గుండెను బాగు చేస్తున్నాడు అని వినిపించింది. నా ఆత్మకు ఆయన ప్రభువు అని తెలియజేసినది. వెంటనే గుండె దడ తగ్గి క్షేమముగా ఉన్నాను. నా శరీరములో నీరసము లేదు. బలమును నా ప్రభువే ఇచ్చినాడు. లేచి కూర్చుంటున్నాను గాని లేచి నడవడానికి భయపడ్డాను. అప్పుడు తొమ్మిదిన్నర గంటలు అయినది ప్రభువే పై నుండి దిగి వచ్చి ఇంటి ముందు ఆగి అమ్మా పాదిరిగారి ఇల్లు ఇదేనా అని అడిగి నా దగ్గరకు వచ్చి నా పెదవులపై వేలు వేసి ప్రార్థన చేసి నేను నడిపిస్తాను నడుస్తావా అని ఆయన చేయి అందించి నడిపించారు. ఆ దర్శనము తరువాత నా శరీరములో శక్తి స్వస్థత అన్ని కలిగినవి. అప్పుడు నడవాలని ఆశ ఉన్నది ధైర్యము చాలలేదు. ఒకరోజు బయటకు నడచి వచ్చి ఇంటిలో ఉన్న గదిదాకా నడిచాను. దేవుని నామమునకు ఘనత కలుగును గాక దేవునికి స్తోత్రములు నా దేవుడు తన సేవ చెయ్యమని గొప్ప స్వరంతో చెప్పాడు. అప్పటి నుండి నేను వివాహము చేసికోను దేవుని సేవ చేస్తాను అని వాక్యపరిచర్య చేస్తున్నాను. దేవాధి దేవునికి కృతజ్ఞతలు మీ అందరికి నా వందనములు.

# శుభాభివందనములు

ప్రభువు దివ్య చరణాలకు నమస్కరిస్తూ నా 47వ పుస్తకాన్ని ప్రచురణ చేసే భాగ్యమిచ్చిన నా ప్రభువు రక్షకునికి కృతజ్ఞత అర్పిస్తున్నాను. ఈ పుస్తక ప్రచురణకు ప్రయాసపడి సహకారమందించిన ప్రముఖులకు సాక్షులకు, చదువరులకు నా నిండు కృతజ్ఞతలు. దేవుని మహా కృప ఈ పరిచర్య కొనసాగించే ధన్యతనిచ్చింది.
uecf.net వెబ్‌సైట్ ద్వారా పుస్తక పరిచర్య చేస్తున్న జాషువ ఫణి గారికి కృతజ్ఞతలు, గమాలియేల్ పబ్లిషర్స్ వసంత గారికి వందనాలు. విభిన్న ప్రాంతాల నుండి విభిన్న సాక్షులు ప్రభువైన యేసు క్రీస్తును విశ్వసించిన వారి అనుభవాలన్ని ముందు గా నా ఆత్మీయ జీవితాన్ని పదును పెట్టాయి. ప్రతి విశ్వాసి ఆత్మీయయాత్రలో సాగిపోవాలని గురి యొద్దకు చేరి నిత్యత్వం అందుకోవాలని నా దీన ప్రార్థన.
ప్రభువు దీవెన సదా మనతో ఉండును గాక.






ఈ పుస్తక ప్రచురణకు ఆర్థిక సహాయం అందించిన డా॥ బ్యూలా, హేమంత్ గార్లకు ధన్యవాదములు

# కుటుంబస్థుల జ్ఞాపకాలు









శ్రీ డాక్టర్ సుందర్ రావు, గ్రేస్ విజయ మొదటి సారి అమెరికా వచ్చినపుడు

# క్రీస్తు అనంత ప్రేమకు సాక్షులు



దేవుడు ప్రేమాస్వరూపి. కృపామయుడు. ఆయనే (దేవుడు) మొదట మనలను ప్రేమించెను. ఆ అపారమైన అద్భుతమైన ప్రేమను రుచించి, అనుభవించిన ప్రియులందరు అభినంద నీయులు. "మీ హృదయమందు వ్రాయబడి యుండి, మనుష్యులందరు తెలిసికొనుచు చదువుకొనుచున్న మా పత్రికలు మీరే కారా !" (2 కొరింథీ 3:2) అంటూ అపొస్తలుడైన పౌలు సంతోషంతో చెప్తున్నాడు. దేవుడు తమ యెడల చూపిన మహా కృపలో యేసుక్రీస్తు ప్రభువు సిలువ బలియాగంలో చూపిన అనంత ప్రేమకు సాక్షులుగా వేనవేలమందిలో కొందరిని ఏరి ఒక్కో సాక్ష్యం ఒక్కో పువ్వుగా కూర్చి చక్కని పరిమళ పుష్పాల మాలగా మార్చి మనకందించిన శ్రీమతి గ్రేస్ విజయగారు ఎంతైనా అభినందనీయులు. ఈ సాక్ష్యాలన్నీ చదువరులకు ఉత్తేజాన్నిచ్చి, విశ్వాసంలో బలపరచి, సేవలో ముందుకు సాగిపోవుటకు సహాయపడగలవన్న ఆశ కలిగి యున్నాను.

"ఇంత గొప్ప సాక్షి సమూహము (పాత నిబంధన, కొత్త నిబంధన మరియు ఇప్పటి) మేఘము వలె మనలను ఆవరించి యున్నందున మనము కూడా ప్రతి భారమును సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు వాడునైన యేసువైపు చూచుచూ, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము..." - హెబ్రీ 12:1,2.

ప్రభువైన క్రీస్తునందు మీ సహోదరి

**వసంత మనష్షే**

గమలీయేల్ ప్రింటర్స్, సికింద్రాబాద్

ఫోన్ : 9912862800, 9391159657